అనుదినం... జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
గురువారం 5-10-2023
సమగ్ర తెలుగు దినపత్రిక

ఇదే మన తెలంగాణ

సంపుటి : 9 | సంచిక : 274 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 16 పేజీలు | వెల : 6.50

ఇదే మన తెలంగాణ



మహానగరాన్ని సంకల్పించాం

విశ్వనగరాన్ని నిర్మించాం

తెలంగాణ ప్రగతి పథంలో పయనిస్తున్నది. రాష్ట్ర ప్రగతితోనే తెలంగాణ ప్రజల అభివృద్ధి సాధ్యమని మనసా, వాచా, కర్మణా నమ్మి నడిచింది తెలంగాణ ప్రభుత్వం. దేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగిన స్వరాష్ట్ర పోరాట సారథి, ప్రియతమ ముఖ్యమంత్రి **శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు** గారి ముందుచూపే నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు శ్రీరామరక్ష.

తెలంగాణ మారుమూల పల్లెలను కూడా రాష్ట్ర రాజధానితో అనుసంధానం చేయాలన్న ఆలోచనను రాష్ట్ర ప్రభుత్వం ఆచరణలో పెట్టింది. రహదారులు, మౌలిక వసతుల కల్పనతో నగర ప్రజల ఆశలకు రెక్కలు తొడిగింది.

సమగ్ర, సమ్మిళిత, సమీకృత, సమతుల్య అభివృద్ధే అంతిమ లక్ష్యంగా, మానవతా విలువలతో పాలన కొనసాగిస్తున్నాం.

అదే స్ఫూర్తితో, అవే విలువలతో నాలుగు వందల యేండ్ల చరిత్ర గల హైదరాబాద్ నగరాన్ని విశ్వనగరంగా తీర్చిదిద్దుకున్నాం.

తెలంగాణ రాష్ట్రం సుసంపన్నమైంది
తెలంగాణ ప్రజల స్వప్నం సాకారమైంది

జారీ చేసినవారు : స్పెషల్ కమీషనర్, సమాచార పౌరసంబంధాల శాఖ, తెలంగాణ ప్రభుత్వం

భావితరాల భాగ్యప్రదాతగా పురోగమిస్తున్నది మన హైదరాబాద్



ఇదే మన తెలంగాణ



మహానగరంలో మరింత సాఫీగా ప్రయాణం

అభివృద్ధికి ఆనవాళ్ళుగా రహదారులు

- వ్యూహాత్మక రహదారుల అభివృద్ధి ప్రాజెక్టు (ఎస్.ఆర్.డి.పి) కింద 36 ప్రాజెక్టుల పూర్తి (ఫ్లై ఓవర్లు, అండర్ పాస్‌లు, ఆర్వోబీలు, ఆర్యూబీలు)
- అంతర్జాతీయ ప్రమాణాలతో దుర్గం చెరువు కేబుల్ బ్రిడ్జి
- ట్రాఫిక్ కష్టాలు తీర్చడానికి కొత్త లింక్ రోడ్లు.. మూసీ నదిపై 15 వంతెనల నిర్మాణానికి శంకుస్థాపన



నగర రవాణా వ్యవస్థలో విప్లవాత్మక మార్పు

హైదరాబాద్ మెట్రోరైలు

- దేశంలోనే రెండవ అతిపెద్ద మెట్రో రైలు వ్యవస్థ
- మెట్రోరైలులో రోజూ 5 లక్షల మంది ప్రయాణం
- మూడు కారిడార్లలో 69 కిలో మీటర్ల లైను
- రాయదుర్గం నుంచి విమానాశ్రయానికి మెట్రోరైలు విస్తరణ పనులు ప్రారంభం
- 400 కిలోమీటర్ల మేరకు విస్తరణ ప్రణాళికలు



అధునాతన పోలీసు వ్యవస్థ

ప్రజాభద్రతే మన ప్రభుత్వ ప్రాధాన్యత

- రాష్ట్ర ప్రజల భద్రత కోసం సమీకృత నిఘా వ్యవస్థగా కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ (సీసీసీ) నిర్మాణం
- సర్వహంగులతో హైదరాబాద్ కమీషనరేట్
- విపత్తుల సమయంలో ఇతర శాఖలతో కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ సమన్వయం



ప్రతి ఇంటికి రక్షిత మంచినీరు

అర్బన్ మిషన్ భగీరథ

- హైదరాబాద్ త్రాగునీటి అవసరాలు తీర్చేందుకు 62 రిజర్వాయర్లు, 2,100 కిలోమీటర్ల పైపులైన్ నిర్మాణం
- నగరానికి నిరంతర నీటిసరఫరాకు నాగార్జునసాగర్ వద్ద సుంకిశాల ఇన్‌టేక్ ప్రాజెక్ట్ నిర్మాణం
- కాళేశ్వరం, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుల ద్వారా జంట నగరాలకు త్రాగునీరు
- ప్రతి ఇంటికి ఉచితంగా 20,000 లీటర్ల త్రాగునీటి సరఫరా





పెట్టుబడులకు స్వర్గధామం

తెలంగాణ పారిశ్రామిక ప్రగతి TS ఐ-పాస్

- టీఎస్ఐపాస్ - పరిశ్రమల అనుమతులకై సింగిల్ విండో విధానం
- 24,000 పరిశ్రమలకు అనుమతులు
- రూ. 4 లక్షల కోట్ల పెట్టుబడుల రాక
- 9 జిల్లాలలో 109 పారిశ్రామిక వాడలు, ఆహార శుద్ధి మండలాలు
- 2014 లో రూ. 57, 258 కోట్లుగా ఉన్న ఐటీ ఎగుమతుల విలువ 2023 నరికి రూ. 2,41,275 కోట్లు



ప్రతి పౌరుడికి రక్షణ, రాష్ట్రంలో సుస్థిర శాంతి

ప్రశాంత హైదరాబాద్ నగరం

- హైదరాబాద్ నగర మహిళల భద్రత కోసం 100 షీ టీమ్స్
- మహిళలు, పిల్లలపై లైంగిక, భౌతికదాడులను అరికట్టేందుకు భరోసా సహాయక కేంద్రాలు
- పోలీసులకు ఆధునిక సదుపాయాలు, శిక్షణ
- గత 9 ఏండ్లలో కర్ఫ్యూ, మత ఘర్షణలు అన్న మాటలు వినిపించని పాలన
- రోడ్డుభద్రత, ట్రాఫిక్ నిర్వహణ, షీ టీమ్స్, భరోసాకేంద్రాలు, CCTV ప్రాజెక్టులకు ప్రతిష్ఠాత్మక SKOCH అవార్డులు



స్వచ్ఛ హైదరాబాద్

హైదరాబాద్ మురుగుకు శాశ్వత పరిష్కారం

- 100 శాతం మురుగు శుద్ధి వసతి కలిగిన నగరం కానున్న హైదరాబాద్
- 1,259 MLD సామర్థ్యంగల 31 మురుగు శుద్ధి ప్లాంట్లు నిర్మించనున్న హైదరాబాద్ జలమండలి
- నగరంలో పరిశుభ్రత కోసం వివిధ ప్రాజెక్టుల అమలు



ఆవిష్కరణల గమ్యస్థానం

అంకుర సంస్థల రాజధాని హైదరాబాద్

- టీ హబ్, టీఎస్ఐసీ, వీ హబ్, టీ వర్క్స్, రిచ్ మరియు టాస్క్ వంటి సంస్థల ఏర్పాటుతో పటిష్ఠ ఆవిష్కరణల వ్యవస్థ
- సిద్ధమవుతున్న ప్రపంచపు అతి పెద్ద ఆవిష్కరణల ప్రాంగణం
- ఆవిష్కరణ సంస్కృతికి అత్యధిక ప్రోత్సాహం



అభివృద్ధిలో ప్రపంచ నగరాలతో పోటీ

హైదరాబాద్ నగరానికి అవార్డుల పంట

- భారతదేశంలో అత్యంత నివాసయోగ్యమైన నగరంగా మెర్సర్ సంస్థచే వరుసగా 5 సార్లు ఎంపికైన హైదరాబాద్
- ప్రపంచ హరిత నగరంగా 2022లో AIPH గుర్తింపు
- హైదరాబాద్ ను ప్రపంచ వృక్ష నగరంగా గౌరవించిన ఆర్బర్ డే ఫౌండేషన్
- అంతర్జాతీయ సుందర కట్టడాల విభాగంలో ఐదు గ్రీన్ ఆపిల్ అవార్డులు

జారీ చేసినవారు : స్పెషల్ కమీషనర్, సమాచార పౌరసంబంధాల శాఖ, తెలంగాణ ప్రభుత్వం

అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

గురువారం 5-10-2023 సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 9 | సంచిక : 274 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 16 పేజీలు | వెల : 6.50

తెలంగాణ ఓటర్లు 3,17,32,727

కొత్త ఓట్లు 17.01 లక్షలు తుది జాబితా విడుదల

నవ తెలంగాణ- హైదరాబాద్ బ్యూరో

తెలంగాణలో ఓటర్ల తుది జాబితాను కేంద్ర ఎన్నికల సంఘం బుధవారం విడుదల చేసింది. రాష్ట్రంలో సర్వీసు ఓటర్లతో కలిపి మొత్తం 3కోట్ల17లక్షల 32వేల 727 మంది ఓటర్లు ఉన్నట్లు వెల్లడించింది. ఈ ఏడాది జనవరితో పోలిస్తే 5.8 శాతం ఓట్లు పెరిగినట్లు పేర్కొంది. పురుష ఓటర్లు - 1,58,71,493 మంది కాగా మహిళా ఓటర్లు 1,58,43,339 మంది ఉన్నారు. ట్రాన్స్‌జెండర్ ఓటర్లు - 2,557 మంది. సర్వీస్ ఓటర్లు 15,338 మంది. ఇందులో కొత్త ఓటర్ల సంఖ్య 17.01 లక్షలు కాగా తొలగించిన ఓట్లు - 6.10 లక్షలు. ఓటర్ల జాబితా ప్రకారం లింగ నిష్పత్తి - 998:1000గా ఉన్నట్లు సీఈసీ వెల్లడించింది. 6,98,133 మంది ఓట్లతో అత్యధిక ఓటర్లు కలిగిన నియోజకవర్గంగా శేరిలింగంపల్లి నమోదయింది. ఎల్‌బీ నగర్‌లో 5,66,866 మంది ఓటర్లు, రాజేంద్రనగర్ నియోజకవర్గంలో 5,52,455 మంది ఓటర్లు ఉన్నారు.



బీహార్‌లో మారిన ముఖచిత్రం

కులగణనతో బీజేపీకి కలవరం

అనేక అవరోధాలను అధిగమిస్తూ బీహార్ ప్రభుత్వం నిర్వహించిన కులగణన దేశ రాజకీయాలలో ప్రకంపనలు సృష్టిస్తోంది. కులగణనకు ప్రతిపక్ష పార్టీలు ఇప్పటికే మద్దతు తెలపగా బీజేపీ మాత్రం సందిగ్ధంలో పడింది. బీహార్‌లో వివిధ కులాల జనాభాపై స్పష్టత వచ్చిన నేపథ్యంలో దేశంలో ఏ కులం వారు ఎంత సంఖ్యలో ఉండవచ్చునన్న విషయంపై ఊహాగానాలు వినవస్తున్నాయి. ఎందుకంటే దేశంలోని పలు ప్రాంతాలలో కులాలే రాజకీయాలను ప్రభావితం చేస్తున్న విషయం తెలిసిందే. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా అనేక రాష్ట్రాలలో సం'కుల' సమరం తప్పడం లేదు.

న్యూఢిల్లీ : దేశంలో పది సంవత్సరాలకు ఒకసారి జరగాల్సిన జనగణనను సకాలంలో నిర్వహించడంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం విఫలమైంది. 2021లో జనగణన జరగాల్సి ఉండగా కోవిడ్ కారణంతో వాయిదా పడింది. ఆ తర్వాత పరిస్థితులు చక్కబడినప్పటికీ ప్రభుత్వం మాత్రం జనాభా లెక్కల సేకరణకు శ్రీకారం చుట్టలేదు. అదే సమయంలో బీహార్‌లోని నితీష్ కుమార్ ప్రభుత్వం కులగణనను విజయవంతంగా పూర్తి చేసింది. తద్వారా జాతీయ స్థాయిలో సైతం కులగణన జరపవచ్చునని రాజకీయ సంకేతాలు పంపింది. ఒడిషా, జార్ఖండ్ రాష్ట్రాలలో ఇప్పటికే సామాజిక, ఆర్థిక కుల సర్వేలు జరుగుతున్నాయి. మరి దేశంలో అలాంటి కసరత్తు ఎందుకు చేపట్టలేకపోతోందో బీజేపీ వివరణ ఇవ్వాల్సి ఉంటుంది.

ఓబీసీల డిమాండ్ పెరిగితే...

ఇప్పటివరకూ బీజేపీ నేతలు హిందూత్వ వాదనను గట్టిగా విన్పించారు. అయితే ఇప్పుడు వారిలో భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. దేశ జనాభాలో ఓబీసీలు, ఎస్సీలు, ఎస్టీలు కలిపి 84% వరకూ ఉండవచ్చునని ప్రతిపక్షాలు అంటున్నాయి. ఇది బీజేపీని కలవరపెడుతోంది. మత ప్రాతిపదికన ప్రజలను విభజించి రాజకీయ లబ్ది పొందుతున్న బీజేపీకి ఇది కొరుకుడు పడని విషయమే. ఎందుకంటే హిందూ మతంలోని అనేక సామాజిక, ఆర్థిక అంతరాలు.... అగ్రవర్ణ ఆధిపత్యాలు బటబయలవుతాయి. కనుక హిందువులంతా ఒకటేనని నినదిస్తున్న మనువాద అనుచరులకు కులగణన అనేది మింగుడు పడని అంశం. 2019లో మోడీ ప్రభుత్వం ఆర్థికంగా వెనుకబడిన తరగతుల వారికి 10శాతం రిజర్వేషన్లు కల్పించింది. న్యాయ వ్యవస్థ కూడా దీనిని ఆమోదించి, రిజర్వేషన్లపై అమలులో ఉన్న 50 శాతం సీలింగ్‌ను తొలగించింది. బీహార్ తరహాలోనే దేశవ్యాప్తంగా కులగణన జరిపితే ఓబీసీల జనాభా ఎంతో కచ్చితంగా తేలిపోతుంది. అప్పుడు జనాభాకు అనుగుణంగా తమకు రిజర్వేషన్లు ఇవ్వాలని వారు పట్టుపట్టే అవకాశం ఉంది. దేశ జనాభాలో ఓబీసీలు 63.13 శాతం ఉండవచ్చునని ఓ అంచనా. వీరికి ఇప్పుడు కేవలం 27శాతం రిజర్వేషన్లు మాత్రమే అమలవుతున్నాయి. వాటిని పెంచితే దేశ రాజకీయ ముఖచిత్రమే మారిపోతుంది. ఇది హిందూ ఆధిపత్య వర్గాలు

బలం పెంచుకుంటున్న ప్రతిపక్షం

గత దశాబ్ద కాలంలో ఓబీసీలలో బీజేపీ బలం కొంతమేర పెరిగింది. దానిని నిలుపుకుంటేనే రాబోయే లోక్‌సభ ఎన్నికలలో ...6లో

అణచివేయడం కోసమే



పదేండ్లకోసారి జరిగే జనగణన దేశ చరిత్రలో ఎన్నడూ ఆగలేదు.... 1881లో జనాభా లెక్కలు మొదలైనప్పటి నుంచి ఎప్పుడూ వాటిని నిర్వహించకుండా ఉండలేదు... ప్రపంచ యుద్ధాల సమయంలోనూ వాటిని ఆపలేదు. కానీ మోడీ ఆ పని చేశారు! మనువాద సామాజిక అణచివేతను బలపరిచేందుకు కుల గణనను తిరస్కరిస్తున్నారు. అదే సమయంలో ఓబీసీల ప్రయోజనాలను కాపాడేది తామేనని ప్రగల్భాలు పలుకుతున్నారు. ఈ క్రూరమైన కపటత్వాన్ని ఓడించాలి.

\- సీతారాం ఏచూరి,
ప్రధాన కార్యదర్శి సీపీఐ(ఎం)

తేలని న్యాయ పంచాయితీ

తుది తీర్పు ఇవ్వని సుప్రీంకోర్టు

వివరాలు 6లో

బీహార్ బాటలో ఒడిశా..!

కుల గణన షురూ

వివరాలు 6లో



హైదరాబాద్‌లో

ఐక్య పోరాటానికి తలొంచిన సర్కార్

అంగన్‌వాడీల సమస్యల పరిష్కారానికి హామీ

- 24 రోజుల సమ్మె ఫలితం
- మాట తప్పితే మరో ఉద్యమం తప్పదు : అంగన్‌వాడీ జేఏసీ హెచ్చరిక
- సమ్మె విరమిస్తున్నట్టు ప్రకటన
- 'చలో హైదరాబాద్' అందోళన విజయవంతం



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

అంగన్‌వాడీల ఐక్య పోరాటానికి సర్కారు తలొంచింది. వారి సమస్యల్ని పరిష్కరిస్తామని హామీ ఇచ్చింది. మరికొన్ని సమస్యల పరిష్కారానికి కొంత సమయం కావాలని అభ్యర్థించింది. గతంలో మాదిరి నమ్మించి మోసం చేసే చర్యలకు పాల్పడితే, ఈసారి సహించేది లేదని జేఏసీ నేతలు తేల్చిచెప్పారు. రిటైర్‌మెంట్ బెనిఫిట్స్‌తో పాటు ఇతర అంశాలపై గతంలో ఇచ్చిన ఉత్తర్వుల్ని సవరించి, మళ్లీ కొత్త ఉత్తర్వులు ఇస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. దీనితో 24 రోజుల నుంచి అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు చేస్తున్న సమ్మెను విరమిస్తున్నట్టు జేఏసీ నేతలు ప్రకటించారు. అయితే పోరాటానికి ఇది తాత్కాలిక విరామమేననీ, ఇచ్చిన హామీలు అమలు చేయకుంటే భవిష్యత్ ఐక్య ఉద్యమాలకు అందరూ సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు. తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ (సీఐటీయూ-ఏఐటీయూసీ) బుధవారం 'చలో హైదరాబాద్'కు పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. తొలుత ఇందిరాపార్కు వద్ద మహా ధర్నా నిర్వహించాలని నిర్వాహకులు భావించారు. అయితే రాష్ట్రం నలుమూలల నుంచి వందలాదిమంది అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు తరలివచ్చారు. దీనితో ధర్నా శిబిరాన్ని సుందరయ్య విజ్ఞాన కేంద్రం వద్దకు మార్చారు. అయితే అంతకుముందు జేఏసీ నేతల్ని ప్రభుత్వం చర్చలకు ఆహ్వానించింది. ఆర్థికమంత్రి టీ హరీశ్‌రావు, ఐసీడీఎస్ మంత్రి సత్యవతిరాథోడ్‌తో పాటు ఉన్నతాధికారులు ఈ చర్చల్లో పాల్గొన్నారు. జేఏసీ తరపున అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ)/ అసోసియేషన్ (ఏఐటీయూసీ) అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సునీత, పీ జయలక్ష్మి / సాయి ఈశ్వరి, ఎన్ కరుణకుమారి, సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, ఉపాధ్యక్షులు ఎస్ వీరయ్య, భూపాల్, రాష్ట్ర కార్యదర్శి జే వెంకటేష్, ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎమ్‌డీ యూసుఫ్, కార్యదర్శులు సమ్మయ్య, సీతా మహాలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు అంశాలపై మంత్రులతో జేఏసీ నేతలు చర్చించారు. గతంలో ఇలాగే చర్చలకు ఆహ్వానించి, ఇచ్చిన హామీలకు భిన్నంగా ప్రభుత్వ ఉత్తర్వులు ఇచ్చిన అంశాన్ని జేఏసీ నేతలు ప్రస్తావించారు. అయితే ఈసారి అలా జరగదని ఆర్థికమంత్రి హరీశ్‌రావు హామీ ...15లో

నేను సీఎం కావాలంటే మోడీ ఎన్‌ఓసీ అక్కర్లేదు

మేం ఎవరికీ బీ టీం కాదు



- కాంగ్రెస్ సచ్చిన పాముతో సమానం : నిర్మల్ సభలో మంత్రి కేటీఆర్

నవతెలంగాణ- దిలావర్‌పూర్

తెలంగాణకు నేను ముఖ్యమంత్రి కావాలంటే ప్రధాని మోడీ ఎన్‌ఓసీ(నిరభ్యంతర పత్రం) ఇవ్వాల్సిన అవసరం లేదని పురపాలక, ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. నిజామాబాద్ సభలో ప్రధాని చేసిన వ్యాఖ్యలపై ఆయన స్పందించారు. మేము ఢిల్లీకి గులాం కొట్టబోమని.. ఎవరికీ బీ టీం కాదని స్పష్టం చేశారు. గాలి మోటరు మీద వచ్చిన మోడీ గాలి మాటలు మాట్లాడి వెళ్లారని ఎద్దేవా చేశారు. బుధవారం నిర్మల్ జిల్లా పర్యటనకు వచ్చిన కేటీఆర్ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డితో కలిసి రూ.1157కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. అనంతరం బహిరంగ సభలో మంత్రి కేటీఆర్ ప్రసంగించారు. 2014లో గ్యాస్ ...5లో

గరీబోళ్లపై నిర్బంధాన్ని ఆపాలి

- ప్రభుత్వ భూమిని కబ్జా చేసినోళ్లపై చర్యలు తీసుకోవాలి : ఎస్.వీరయ్య,జి.నాగయ్య

వివరాలు 15లో

రసాయనశాస్త్రంలో ముగ్గురికి నోబెల్

వివరాలు 5లో

ఆర్టీసీ ఉద్యోగులకు 4.8 శాతం డిఏ

వివరాలు 5లో

గిరిజన వర్సిటీ బిల్లుకు ఓకే

- పసుపు బోర్డుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్

వివరాలు 6లో

కేసీఆర్‌కు అధిష్టానం మోడీనే



సీట్ల సర్దుబాటు కూడా జరిగింది

- బీజేపీ, బీఆర్ఎస్ పొత్తు కుదిరింది
- ఎంఐఎం ఎటువైపో తేల్చుకోవాలి : రేవంత్‌రెడ్డి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి బీజేపీ, బీఆర్ఎస్ పొత్తు కుదిరిందని టీపీసీసీ అధ్యక్షులు, ఎంపీ ఎనుముల రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ విషయాన్ని బీఆర్ఎస్ ఎంపీ ఒకరు చెప్పారని తెలిపారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ ...15లో

అసత్య ఆరోపణలు

గతంలోనూ విచారించి భంగపడ్డారు

- న్యాయస్థానానికి ఆదాయ వ్యయాలను సమర్పించాం
- న్యూయార్క్ టైమ్స్‌ది బూటకపు, ప్రేరేపిత కథనం
- ప్రజావాణిని వినిపించనీయకుండా గొంతు నొక్కుతున్నారు
- పత్రికా స్వేచ్ఛ కోసం తుదికంటా పోరాడతాం : న్యూస్‌క్లిక్ ప్రకటన

నవ తెలంగాణ - న్యూఢిల్లీ బ్యూరో

తమపై ఢిల్లీ పోలీసులు రుజువుకు నిలవని, నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని న్యూస్‌క్లిక్ పోర్టల్ విమర్శించింది. గతంలో అనేకసార్లు ఈడీ, ఐటీ, ఢిల్లీ పోలీసులు తమను విచారించారని, కానీ వారు ఆశించినది ఏమీ లేకపోవడంతో భంగపడ్డారని వ్యాఖ్యానించింది. తమ ఆదాయ వ్యయాలు న్యాయస్థానం ముందే ప్రకటించామని, ఆర్బీఐ నిబంధనలకు అనుగుణంగానే నిధుల సమీకరణ జరిగిందని వివరించింది. ఢిల్లీ పోలీసులు తమ కార్యాలయంలో, ఉద్యోగుల నివాసాలలో సోదాలు నిర్వహించడం, అరెస్టులు చేయడంపై బుధవారం ఆ సంస్థ ఓ ప్రకటన విడుదల చేసింది. "న్యూస్‌క్లిక్ కార్యాలయం, జర్నలిస్టుల నివాసాలు, న్యూస్‌క్లిక్‌తో సంబంధమున్న ...15లో



ఈ దాడులపై జోక్యం చేసుకోండి

- సీజేఐ చంద్రచూడ్‌కు 18 మీడియా సంస్థల లేఖ 15లో..



మనుషులను చంపగలరేమో కానీ
వారి ఆదర్శాలను మాత్రం కాదు - భగత్‌సింగ్

హైదరాబాద్ | గురువారం 5 అక్టోబర్ 2023
www.navatelangana.com

సంపాదకీయం

'న్యూస్‌క్లిక్'పై దుర్మార్గం

మేకపిల్లను తినదలచుకున్న తోడేలు ఏం చేసింది అన్న కథ తెలిసిందే. తోడేలుకు తర్కంతో పని లేదు, నీళ్ల మురికి చేసిందన్న మేకపిల్ల కాలువ చివరన ఉందన్న వాస్తవంతో నిమిత్తం లేదు. గత మూడేండ్లుగా వేటాడుతున్నప్పటికీ ఒక్క కారణం కూడా దొరకక పోవటంతో చివరకు నిరం కుశ అధికారంతో న్యూస్‌క్లిక్ సంస్థ మీద

> అరచేతిని అడ్డుపెట్టి సూర్యకాంతిని ఆపలేరు - పురచేతిని ముందుకు చాచి తిరగబడిన జనాన్ని నిలువరించలేరు అన్న వాస్తవాలు తెలిసినప్పటికీ అధికార మదం, దానికి మతోన్మాదం తోడైన పాలకులకు తాము అనుకున్నదాన్ని చేశామా లేదా అని తప్ప పర్యవసానాలతో పనిలేదు. దేనికైనా సమయం వస్తుంది. తొలి స్వాతంత్ర్య సమరం విఫలమైన 90 ఏండ్లకు జనప్రభంజనంతో బ్రిటీష్ వాడు తోక ముడిచాడు. న్యూస్‌క్లిక్ వ్యాపార సంస్థకాదు, ప్రజా ఉద్యమాల గొంతుకగా ఉన్నదాన్ని జనం కాపాడుకుంటారు.

ఉగ్రవాద ముద్రవేసి అణచివేతకు పూనుకుంది, అంతే! ప్రభుత్వం, దాన్ని తెర వెనుక నుంచి ఆడించే సంఘ పరివార్ సంస్థల భావ జాలం, కుట్రలు, దుండగాల గురించి జనాన్ని చైతన్యం చేస్తున్న మీడియా సంస్థల సంగతి చూడాలని ఎప్పుడో నిర్ణయించుకున్న కేంద్ర ప్రభుత్వ దురంతాన్ని చూసి దేశంలోని యావత్ జర్నలిస్టులు నివ్వెర పోతున్నారు. తాము పని చేస్తున్న ఏ సంస్థ అయినా ప్రభుత్వాన్ని విమర్శిస్తూ రాస్తే లేదా టీవీల్లో చూపితే తమకూ ఇదే గతి పడుతుందా అని భయపడుతున్నారు. న్యూస్‌క్లిక్ మీద దాడి ద్వారా సంఘ పరివార్ పెద్దలు తమ మీద రాసే విమర్శనాత్మక మీడియా సంస్థలకు వాటిలో పని చేసే జర్నలిస్టులకూ పంపదలచిన సందేశమదే. బహుశా ప్రపంచంలో ఏ మీడియా కంపెనీ మీదా ఇంత దుర్మార్గానికి ఏ ప్రభుత్వమూ పాల్పడి ఉండదు. ఏవైనా అక్రమాలు జరిగితే సంస్థ యజమానులు, కీలకమైన బాధ్యతల్లో ఉన్న వేళ్ల మీద లెక్కించదగిన ముఖ్యుల మీద కేసులు మామూలే. కానీ వందల మంది ఢిల్లీ పోలీసులు ఒక్కసారిగా తెగబడి వంద ఇళ్ల మీద దాడులు చేసి యాభై మందిని నిర్బంధించటం స్వతంత్ర భారత చరిత్రలో ఇంత వరకు జరిగి ఉండదు. దాడులకు గురైన ఇండ్లలో జర్నలిస్టులు, మాజీ సిబ్బంది, సంస్థ కోసం పని చేసే కాంట్రాక్టర్లవి ఉన్నాయి.



న్యూస్‌క్లిక్ చైనా నుంచి నిధులు పొంది దేశవ్యతిరేక రాతలు రాస్తున్నదన్న ఆరోపణకు ఒక్కటంటే ఒక్క ఆధారం లేదు. ఫలానా తేదీ, ఫలాన విశ్లేషణ అలా ఉంది అనేందుకు ఒక్క ఉదాహరణ కూడా లేదు. గాలిపోగేసి జరుపుతున్న ప్రచారదాడి, ఆ సాకుతో అణచివేతకు ఎప్పటి నుంచో చూస్తున్నారు. ఆర్థికరపరమైన అవకతవకలేమీ దొరక్క చివరకు ఉగ్రవాద ముద్రవేశారు. భీమా కొరెగావ్ కేసులో నిందితుల కంప్యూటర్లలో పోలీసు ఏజంట్లు కట్టుకథల సమాచారాన్ని చేర్చి దాన్నే సాక్ష్యాలుగా చూపిన దుర్మార్గం తెలిసిందే. ఇప్పుడు న్యూస్‌క్లిక్ కార్యాలయం, సిబ్బంది నుంచి స్వాధీనం చేసుకున్న వాటిలో అదే పునరావృతం అయినా ఆశ్చర్యం లేదు. చైనా నిధుల గురించి నిర్దిష్టమైన సమాచారం ఉంటే అక్కడి ప్రభుత్వానికి రాసి వివరాలు తెలుసుకోవచ్చు. చైనాతో సంబంధాలున్నట్లు వచ్చిన వార్తలను చూశామని వాటి ప్రామాణికత మీద మాట్లాడలేమని అమెరికా వ్యాఖ్యానించింది. నిజానికి ఈ కుట్రలో అమెరికా పత్రిక న్యూయార్క్ టైమ్స్ కూడా తన పాత్ర పోషించింది. అమెరికా ప్రభుత్వం అదే నాటకం ఆడుతున్నది.

తమ అవినీతి, విధానాల మీద రాసినందుకు బ్రిటీష్ పాలకులు 1807లోనే బెంగాల్ గజెట్ పత్రికను తొలిసారిగా మూసివేశారు. తరువాత అనేక పత్రికల ముద్రణా యంత్రాలు, కార్యాలయాలను స్వాధీనం చేసుకున్న చరిత్ర తెలిసిందే. 1910లో తెచ్చిన చట్టంతో వెయ్యికి పైగా పత్రికలను మూసివేశారు. ఎందరో జర్నలిస్టులు మీద, పని చేస్తున్న పత్రికల మీద దేశద్రోహ నేరాలు మోపి కేసులు పెట్టారు, జైలుపాలు చేశారు. హితవాద పత్రికలో ప్రభుత్వ వ్యతిరేక విమర్శలు రాసిన జర్నలిస్టు పేరు చెప్పాలని వేధించింది, హిందూస్థాన్ టైమ్స్ పత్రిక కార్యాలయాల మీద దాడులు చేసింది. న్యూస్‌క్లిక్ మీద దాడులు చేసిన తీరు నాటి ఉదంతాలను కళ్ల ముందుంచింది. తెల్ల వారి పాలనలో ఎంత నిర్బంధం పెరిగితే అంతగా కొత్త పత్రికలు రంగంలోకి వచ్చాయి. ఐదేళ్ల జైలు, అధికారిక రహస్యాల వెల్లడినేర చట్టం పేరుతో చివరికి మరణశిక్ష విధించేందుకు పూనుకుంది. రౌలట్ చట్టం ద్వారా ఎలాంటి విచారణ లేకుండానే నిర్బంధించే నిరంకుశ చర్యలకూ దిగింది. దానిలో పత్రికల రాతలను అడ్డుకోవటం ఒక ప్రధాన లక్ష్యం. ఇప్పుడు న్యూస్‌క్లిక్ సంస్థ మీద మోపిన ఉపా ఉగ్రవాద చట్టం కూడా అలాంటిదే. నాడు వలస పాలకులు- నేడు మన స్వంత పాలకులు అన్న తేడా తప్ప అణచివేత సేమ్ సేమ్. అర చేతిని అడ్డుపెట్టి సూర్యకాంతిని ఆపలేరు - పురచేతిని ముందుకు చాచి తిరగబడిన జనాన్ని నిలువరించలేరు అన్న వాస్తవాలు తెలిసినప్పటికీ అధికార మదం, దానికి మతోన్మాదం తోడైన పాలకులకు తాము అనుకున్నదాన్ని చేశామా లేదా అని తప్ప పర్యవసానాలతో పనిలేదు. దేనికైనా సమయం వస్తుంది. తొలి స్వాతంత్ర్య సమరం విఫలమైన 90 ఏండ్లకు జన ప్రభంజనంతో బ్రిటీష్ వాడు తోక ముడిచాడు. న్యూస్‌క్లిక్ వ్యాపార సంస్థకాదు, ప్రజా ఉద్యమాల గొంతుకగా ఉన్నదాన్ని జనం కాపాడుకుంటారు. బ్రిటీష్ పాలకులు ఒక పత్రికను మూసివేస్తే మరోపేరుతో కొత్త పత్రిక రంగంలోకి వచ్చినట్లు మరో పేరుతో ప్రజాగళం పురుడు పోసుకుంటుంది. ఇది చరిత్ర చెప్పిన సత్యం.

సనాతన ధర్మంపై పోరాటం ఆగకూడదు...



ఆర్.రఘు
9490098422


సనాతన ధర్మం ఓ అధర్మమని, ఆ అధర్మంపై పోరాటం అది పుట్టినప్పటి నుండి ఏదో ఒక రూపంలో జరుగుతూనే ఉన్నదన్న వాస్తవాన్ని మర్చిపోరాదు. వాస్తవానికి సనాతన ధర్మం అనేది ప్రగతిశీల ధర్మాలపైన సాంఘిక వ్యవస్థలోని క్రూరమైన ఆచారాలను అంగీకరింపచేయడానికి లేవబడ్డ ప్రతిఘాత అభివఅద్ధి నిరోధక భావజాలానికి ప్రతీక. గత కొంతకాలంగా మన దేశంలో జరుగుతున్న సనాతన ధర్మంపై చర్చ 3000 యేండ్ల క్రితంతో పోలిస్తే పూర్తి భిన్నమైన భౌతిక పరిస్థితులలో జరుగుతున్నది. కానీ, నాటికి నేటికీ ఈ సనాతన ధర్మం అన్నది స్పష్టమైన దోపిడీ వర్గాల ప్రయోజనాల నిమిత్తం లేవనెత్తబడుతున్నది. మార్క్సిస్టు మహోపాధ్యాయుడు ఏంగెల్స్ "16వ శతాబ్దంలో మత యుద్ధాలుగా చెప్పబడిన వాటిలో కూడా నిర్దిష్టమైన భౌతికవర్గ ప్రయోజనాలు ఉన్నాయి. ఆ తర్వాత కాలంలో ఇంగ్లాండు, ఫ్రాన్స్‌లలో జరిగిన ఘర్షణలన్ని కూడా వర్గ యుద్ధాలే. మత గురువుల చేతుల్లో ఇతర అన్ని విజ్ఞాన శాఖల వలనే రాజకీయాలు, న్యాయశాస్త్రం కూడా మతశాస్త్రంలో అంతర్భాగాలు. ఈ పరిస్థితులలో భూస్వామ్య విధానానికి వ్యతిరేకంగా ఉద్దేశితమైన సాధారణ విమర్శలన్నీ చర్చికి వ్యతిరేక విమర్శలు. అన్ని సామాజిక రాజకీయ విప్లవ సిద్ధాంతాలు తప్పనిసరిగా మతశాస్త్రంపై తిరుగుబాటులుగా కూడా ఉండక తప్పదు. నాటి సామాజిక పరిస్థితులను ఎదిరించాలంటే వాటిపై ఉన్న గౌరవభావాన్ని ముందుగా తొలగించాలి" అని జర్మనీలో రైతు యుద్ధం అనే తన ప్రసిద్ధ గ్రంథంలో పేర్కొన్నారు. అలానే 1961లో ఢిల్లీ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ ఎం.ఎస్.శ్రీనివాస్ "కార్యాచరణ ప్రాధాన్యాన్ని భగవద్గీత యోగవైశిష్టం, గీతా రహస్యం, బంకించంద్ర చటర్జీ ఆనంద మఠం, వివేకానంద, గాంధీ, రాధాకృష్ణన్ లాంటి వారందరూ నొక్కి చెప్పారు. కానీ ఇదంతా వేదాంత భావాల పరిధికి లోబడే జరిగింది. మతానికి వ్యతిరేకంగా శాస్త్ర జ్ఞాన ప్రాతిపదికపై కార్యాచరణ కొనసాగించవలసిన ఆవశ్యకతను పరిశీలించవలసిన సమయం ఆసన్నమైంది" అని అన్నారు.

సనాతనాన్ని నిలబెట్టిన త్రిమూర్తులు

సనాతన ధర్మాన్ని నిలబెట్టిన వారు ఒకరు చాణుక్యుడు. రెండవవాడు మనువు. మూడవ వాడు శంకరాచార్యుడు. చాణుక్యుడు ఆర్థిక, రాజకీయ రంగంలో, మనువు సామాజిక రంగంలో, శంకరుడు తాత్విక రంగంలో సనాతన ధర్మం పేరిట హిందూ మతాన్ని, దానికి జవసత్వాలను పొందుపరిచే చాతుర్వర్ణ వ్యవస్థను నిలబెట్టారు. అందుకు నాటికి ఉన్న బ్రాహ్మణ లేక వైదిక మతానికి వ్యతిరేకంగా సామాజిక విప్లవంలా సాగుతున్న బౌద్ధ, జైనాలను, సాంఖ్యతత్వాన్ని, చార్వాక లేదా లౌకికవాదులను, వారి వాదనలను వివిధ రకాలుగా అంతం చేశారు. వర్ణ వ్యవస్థను ఒక శాశ్వతమైనదిగా, అది భగవంతుని సృష్టిగా నమ్మించారు. క్రీస్తు పూర్వం 6, 5 శతాబ్దాల నుండి ప్రారంభమైన ఈ ముప్పేట దాడి క్రీస్తు శకం 8, 9 శతాబ్దాల వరకు సాగింది. అంటే దాదాపు 1500 సంవత్సరాల పాటు తాత్విక, సామాజిక రంగంలో ఘర్షణ జరిగింది. ఈ క్రమంలో బలమైన రాజ్యాంగ వ్యవస్థగా బ్రాహ్మణ క్షత్రియ ద్వయం వ్యవహరించింది. తర్వాత కాలంలో మధ్య ఆసియా నుండి వచ్చి స్థిరపడ్డ మొఘలులు, మహమ్మద్ తుగ్లక్ తదితర ఇస్లాం ఆరాధకుల పాలన, అనంతరం బ్రిటిష్ పెట్టుబడిదారుల పాలన 6, 7 వందల ఏండ్లు సాగినప్పటికీ పై త్రయం నిర్మించిన కుల వ్యవస్థ దానికి అండగా ఉన్న సనాతన హిందూ ధర్మం పెద్దగా చెక్కు చెదరలేదు. కానీ స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో మత సామరస్యం, లౌకికవాదం, సామాజిక న్యాయం వంటి నినాదాలు ఊపందుకున్నాయి. బలమైన కుల వ్యవస్థ వ్యతిరేక పోరాటాలు, బ్రాహ్మణ వ్యతిరేక పోరాటాల రూపంలో పెల్లుబికాయి. వాటి పర్యవసానంగానే దేశ విభజన అనంతరం భారత దేశం ఒక లౌకిక రాజ్యంగా ఏర్పడింది. అయినప్పటికీ సనాతన ధర్మం సమాజాన్ని వెంటాడుతూనే ఉంది. తాజాగా హిందుత్వ ఫాసిస్టు శక్తులు అధికారంలోకి వచ్చిన తరువాత మరలా తిరిగి 3వేల ఏండ్ల నాటి చర్చ ఆధునిక పద్ధతులలో పునరుద్ధరించబడుతున్నది.

సనాతనం ఆధారంగా అధికారం

తమిళనాడు రాష్ట్ర మంత్రి స్టాలిన్ వ్యాఖ్యలపై బహిరంగ దుమారం బీజేపీ రేపినా, అది తమకే నష్టమని భావించి వెనక్కి తగ్గినట్లు కనబడుతుంది. కానీ చాప కింద నీరులా సనాతన ధర్మ ప్రచారాన్ని అసంఖ్యాక పద్ధతులలో హిందుత్వ శక్తులు ప్రేరేపిస్తున్నాయి. సాంఘిక మాధ్యమాన్ని పెద్ద ఎత్తున వినియోగిస్తున్నారు. తాజాగా ఆర్ఎస్ఎస్ అధికార పత్రిక 'ది ఆర్గనైజర్'లో సంపాదకత్వాలు వస్తూనే ఉన్నాయి. సనాతన ధర్మం వెలుగులో మహిళా బిల్లు, సనాతన ధర్మం వెలుగులో మతమార్పిడి బిల్లు... ఇలా ప్రతి దానికి 'సనాతన ధర్మం వెలుగు'ని కలిపి చెప్పటం కనబడుతున్నది. క్రైస్తవ మతానికి జీసస్ క్రీస్తు చెప్పినది ఆచరించడం. ఇస్లాం మతానికి మహమ్మద్ ప్రవక్త చెప్పినది ఆచరించడం. అటువంటిది హిందూ మతంలో ఉండదు. ఈ మతం ఆచరించేది వేదాలను. వేదాలు ఎవరూ రాసినవి కాదు. అవి ఆకాశవాణి ద్వారా చెప్పబడ్డవి. వినబడ్డవి. ఆ తర్వాత కాలంలో రాయబడ్డవి. అందు వలనే అవి అన్నింటికన్నా గొప్పవి అని వారు ఊదరగొడుతున్నారు. హిమాలయాల నుండి హిందూ మహాసముద్రం వరకు ఉన్న భూభాగంలో ఉన్న వారందరూ హిందువులే అని, ఈ మధ్య అమిత్ షా, మోడీలు చెబుతున్నారు. భారతీయులందరూ హిందువులే అంటే హిందువులు కాని వారు భారతీయులు కాదు అని అర్థం. ఈ దేశంలో ఉన్న వారందరూ సనాతన ధర్మాన్ని గౌరవించాల్సిందే. గౌరవించని వారికి ఈ దేశంలో పౌరులుగా ఉండే హక్కు లేదు. ఈ విధంగా ఇండియా అంటే భారత్ అని, భారత్ అంటే హిందూ అని, హిందూ అంటే వైదిక ధర్మం ఆచరించే వారని, వైదిక ధర్మం అంటే సనాతన ధర్మం అని కాబట్టి సనాతన ధర్మాన్ని వ్యతిరేకించేవారు భారతీయులు కానేరరని వారి వాదన. ఈ వాదనను వివిధ పద్ధతులలో సమాజంలోకి తీసుకెళ్తున్నారు. దీనిని ఖండించకుంటే, వ్యతిరేకించకుంటే, పూర్తిగా పూర్వపక్షం చేసి అంతం చేయకుంటే మన దేశం ఒక హిందూ తాలిబాన్ల దేశంగా, అడవుల్లో, గుహల్లో నివసించే కాలం నాటికీ వేగంగా వెనక్కి మళ్ళి పోతుంది.



వేదమంత్రాల్లో ఎంత గొప్ప ఉంది, ఎంత మంచి ఉంది అని వెతకటంలో ఉపయోగం లేదు. వేదాలను వివరించే వేదాంతం, బ్రాహ్మణికాలు, అరణ్యకాలు, పురాణాలు వంటివన్నీ ఒక్క మాటలో చెప్పాలంటే క్రూరమైన వర్ణ వ్యవస్థని బలపరిచేవి. సమాజంలో నూటికి 80శాతంగా ఉండే శ్రామిక జనాన్ని శూద్రులుగా ముద్రించారు. 'శూద్ర నయేషా జన్మత:' అంటే శూద్రుడు పుట్టుకతో శూద్రుడు. శూద్రుడు గానే చావాలి. 'శూద్రంతు కరియేతా దాస్యం' అంటే బానిసత్వం చేయడానికి శూద్రుడు పుట్టాడు. శూద్రునికి జ్ఞానం అందించ కూడదు వంటివి ఈ సనాతన ధర్మం సారాంశం. శూద్రులను, మహిళలను హింసించడం తప్పు కాదని, ఏ వైదిక హింస హింసే కాదని మనువు స్పష్టంగా చెప్పాడు. అందువలన సనాతన వాదులకు సామాజిక హింస, హింసలా కనపడదు. అది ఒక గొప్ప ధర్మంగా, అది కూడా సనాతనమైనదిగా కనబడుతుంది. ఈ వాదన బలపడిందంటే ఏం జరుగుతుందో తెలుసుకోవడానికి ప్రముఖ పురాతన చరిత్ర పండితుడు పి.సి.రే "బౌద్ధంపై శంకరాచార్యుడు విజయం మనదేశంలో మేదో స్తబ్దతకు బీజాలు నాటింది. అప్పటి నుండి భౌతిక వాదానికి భావవాదానికి మధ్య తీవ్రంగా సాగిన పోరాటం బౌద్ధంపై భావవాదం విజయం సాధించటంతో ముగిసింది. ఈ విధంగా భౌతిక వాదం అన్ని రకాల సహజ ఆలోచనలకి, వివిధ భావాల మధ్య సంఘర్షణలకి ముగింపు అయింది. అందువలన 9వ శతాబ్దము నుండి భారత సమాజం, భారతీయ శాస్త్ర పరిజ్ఞానం, భారతీయ కళలు, భారతీయ సాహిత్యం అన్ని మూలపడటం మొదలైంది. స్వాతంత్ర్యోద్యమం దాని ఫలితంగా ఏర్పడిన స్వతంత్ర దేశంలో మెరుగవుతున్న ఈ విలువలన్నింటినీ ధ్వంసం చేయడం పునరావృతం కానున్నది. దేశానికి అత్యంత ప్రయోజనంగా ఉండే నమ్మకాన్ని పాలకులు తెలుసుకొని, దాన్ని తమ అధీనంలో ఉన్న ప్రచార సాధనాల ద్వారాను, ఉపన్యాసాల ద్వారాను, కథల ద్వారాను, పాటల ద్వారాను ప్రచారం చేసి ప్రజలను వాటికి వంత పాడేటట్లు చేయటమే పాలకులు చేయవలసింది అని ఏనాడో ప్లేటో చెప్పాడు. దీనినే మన దేశ ప్లేటో అయిన చాణుక్యుడు చెప్పడం మనం చూస్తాం. వాటిని వర్ణిస్తూ కార్ల్ మార్క్స్... "భారతదేశం గురించి ప్రస్తావిస్తూ ఇక్కడ గ్రామీణ వ్యవస్థలో పైకి చూడ్డానికి స్తబ్దుగా, దూకుడు లేనివిధంగా కనబడుతున్నా, ఇవి ఆసియా తరహా నిరంకుశత్వానికి బలమైన పునాదులుగా ఉన్నాయి. అవి మానవ మేధస్సును ఒక చిన్నపెట్టెలో పెట్టినట్లుగా చేసి మూఢనమ్మకాలకు సాధనాలుగా, సాంప్రదాయ నియమాలకు ఊడిగం చేసేలా చేస్తున్నాయి. ఈ చిన్న సమూహాలు, కులాలు బానిసత్వంతో మలినమైపోయి ఉన్నాయి. తన చుట్టూ ఉన్న పరిస్థితులపై ఆధిక్యత సాధించాల్సిన మానవున్ని బాహ్య కారణాలకు బానిసగా మార్చేస్తున్నాయి." అని పేర్కొన్నారు.

ఆధునికతత్వానికి, అభివృద్ధికి, సనాతనానికి పొసగదు

సుదీర్ఘ భారత దేశ చరిత్రను పరిశీలిస్తే సనాతన ధర్మం, హిందూ మతం, ఒక మతంగా ఆవిర్భవించిన నాటి నుండి అంటే కులవ్యవస్థ పటిష్టీకరించిన నాటి నుండి దేశంలో అభివృద్ధి అంతరించిపోవడం మొదలైంది అని పైన చెప్పుకున్నాం. ఇప్పుడు ఉదారవాద ఆర్థిక విధానాలు ఓ మూడు

> ఈ మధ్యనే జగద్గురు రామభద్రాచార్య అనే పీఠాధిపతి ఏడుగురు జాతీయ పత్రికా సంపాదకులతో నడిపిన ఇంటర్వ్యూ ఒక ప్రముఖ ఛానల్లో వచ్చింది. అందులో ఆ సంపాదకులు రాజ్యాంగం ముఖ్యమా, సనాతన ధర్మం ముఖ్యమా అంటే సనాతన ధర్మమే ముఖ్యం. ఈ సనాతన ధర్మం ఆదేశాల మేరకే మేము అయోధ్యలో రామ మందిరాన్ని సాధించుకున్నాం. రేపు కాశీలో జ్ఞానవాపీ మసీదుని ఈశ్వరాలయంగా మారుస్తాము. మధురలోనే కాదు మరికొన్ని వేల మసీదులుగా మార్చబడిన దేవాలయాలను పునరుద్ధరిస్తామని ప్రకటించాడు.

దశాబ్దాలు అమలు చేయబడి ఆర్థిక రంగం తీవ్ర సంక్షోభంలోకి కుదించుకుపోయి, బయటపడే అవకాశం లేక కొట్టుమిట్టాడుతున్న భారత పాలకవర్గాలకు మిగిలిన ఆశ ఈ సనాతన ధర్మాన్ని పట్టుకు వేలాడటమే. అందుకు బీజేపీ హిందుత్వ శక్తులు వారికి అంది వచ్చాయి. కార్పొరేట్ శక్తుల పాలనలో మతోన్మాదం కీలక అంశమైంది. ఆధునిక విద్యా వ్యవస్థ మీద దాడి, తిరోగమన మూఢవిశ్వాసాలను, పుక్కిట పురాణాలను శాస్త్ర విజ్ఞానంగా పాలకులే ప్రశంసించే పరిస్థితి. లౌకికవాదం, సామాజిక న్యాయంపై ఎడతెరిపి లేని దాడి వంటివన్నీ మరలా మన సమాజాన్ని స్తబ్దతలోకి నెట్టేస్తున్నాయి. ఈ ప్రమాదాన్ని నిలవరించాలి. ఇప్పటికే సాధువులు, సన్యాసులు మీడియాలో ప్రచారం ప్రారంభించారు. ఈ మధ్యనే జగద్గురు రామభద్రాచార్య అనే పీఠాధిపతి ఏడుగురు జాతీయ పత్రికా సంపాదకులతో నడిపిన ఇంటర్వ్యూ ఒక ప్రముఖ ఛానల్లో వచ్చింది. అందులో ఆ సంపాదకులు రాజ్యాంగం ముఖ్యమా, సనాతన ధర్మం ముఖ్యమా అంటే సనాతన ధర్మమే ముఖ్యం. ఈ సనాతన ధర్మం ఆదేశాల మేరకే మేము అయోధ్యలో రామ మందిరాన్ని సాధించుకున్నాం. రేపు కాశీలో జ్ఞానవాపీ మసీదుని ఈశ్వరాలయంగా మారుస్తాము. మధురలోనే కాదు మరికొన్ని వేల మసీదులుగా మార్చబడిన దేవాలయాలను పునరుద్ధరిస్తామని ప్రకటించాడు. ఈ పరిస్థితి రానున్న కాలంలో మరింత పెరగనుంది. మఠాధిపతులు, సాధు సన్యాసుల ఆదేశాల మేరకు ఇరాన్‌లో లేదా ఆఫ్ఘనిస్తాన్లో లాగా పరిపాలన సాగే పరిస్థితి మన దేశానికి రానివ్వకూడదు.

నేడు మనం 3వేల సంవత్సరాల క్రితం కాలంలో లేము. బ్రాహ్మణ/ వైదిక మతాన్ని, మతాచారాల్ని, ద్విజుల సిద్ధాంతాన్ని, వారి రాజ్యాన్ని, ప్రతిఘటించిన కాలంతో పోలిస్తే మనం ఎంతో ముందుకు వచ్చాం. 19వ శతాబ్దం చివరి వరకు జరిగిన సంఘసంస్కరణ ఉద్యమాల్ని, వైదిక రాజ్యాధికారాన్ని తిరస్కరించడంలో, ప్రతిఘటించడంలో, ఉన్న భౌతిక పరిస్థితులలోనూ, పూర్వ రంగంలోనూ ఎంతో మార్పు వచ్చింది. నేడు లౌకిక రాజ్యాంగం ఉంది. దళిత, శూద్ర, మహిళా, అభ్యుదయ సాహిత్యం మనముందుంది. అంతేకాదు వాటి కోసం పోరాడే జనం అసంఖ్యాకంగా ఉన్నారు. పోరాడుతున్నారు. అనేక కారణాల రీత్యా ఈ వైదిక మతం, దాని ప్రధాన ఆయుధమైన సనాతన ధర్మంపై పోరాటం తుదికంటా, విజయం సాధించేంత బలంగా గతంలో సాగలేదు. అందువల్ల నేడు ఈ పోరాటం విరామం లేకుండా, నిరంతరాయంగా, తుదికంటా సాగిస్తేనే భారత సమాజం అభివృద్ధి వైపు శాశ్వతంగా మరలుతుంది. ఆ బాధ్యత లౌకిక, ప్రగతిశీల, వామపక్ష, విప్లవ శక్తుల మీద ఉంది.

'క్రాంతి ప్రధాతలు ఉపాధ్యాయులు'

ప్రపంచాన్ని మార్చే శక్తివంతమైన ఆయుధం విద్య మాత్రమే అని నల్లజాతి సూరీడు నెల్సన్ మండేలా అన్నారు. ఈ శక్తివంతమైన ఆయుధాన్ని ప్రజలకు అందించేవారు, మనిషిని పరిపూర్ణమైన వ్యక్తిగా తీర్చిదిద్దే క్రాంతి ప్రధాతలు ఉపాధ్యాయులు. అందుకే సమాజంలో తల్లిదండ్రుల తర్వాత గురువులకు విశిష్ట స్థానం ఉంది. సాధారణంగా మన దేశంలో 5 సెప్టెంబర్‌న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంటాం. అయితే ప్రపంచ వ్యాప్తంగా అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని మాత్రం అక్టోబర్ 5న జరుపుకుంటారు. దీనికి ఓ ప్రత్యేకత ఉంది. ఉపాధ్యాయుల హక్కులు, బాధ్యతలు, విద్య, నియామకం, ఉపాధి, బోధనాభ్యసనాలకు సంబంధించి నిర్దేశించే ఉపాధ్యాయుల ప్రమాణాలను 1966లో అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్ఓ), యునైటెడ్ నేషన్స్ ఇంటర్నేషనల్ చిల్డ్రన్స్ ఎమర్జెన్సీ ఫండ్ (యూనిసెఫ్), ఎడ్యుకేషన్ ఇంటర్నేషనల్(ఈఐ) సిఫార్సులను పారిస్‌లో ఆమోదించారు. దీన్ని పురస్కరించుకొని ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఉపాధ్యాయులు 1994 అక్టోబర్ 5న ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు.

ప్రపంచ దశ, దిశను మార్చిన ఎందరో మహనీయులు డాక్టర్లు, ఇంజనీర్లు, కవులు కళకారులు మేధావులు వ్యాపారవేత్తలు సామాజికవేత్తలు, రాజకీయ నాయకులను అందించిన ఘనత ఉపాధ్యాయులదే. "మనకు విద్యకు అందించేందుకు ఉపాధ్యాయులు కావాలి, ఉపాధ్యాయుల కొరతను అధిగమించడం ప్రపంచ ఆవశ్యకత" అనే థీమ్‌తో 2023 ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు యునెస్కో ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించనున్నారు. ఉపాధ్యాయుల సంఖ్య తగ్గకుండా, ఆ సంఖ్యను పెంచడం, ప్రజలకు నాణ్యమైన విద్యను అందించడం లక్ష్యాలుగా ఈ థీమ్ ఉంది.




అందరికీ నాణ్యమైన విద్యను అందించడానికి 2030 యునెస్కో ఎజెండాలోని విద్యా లక్ష్యాలను చేరుకోవడానికి సుశిక్షితులైన ఉపాధ్యాయులు అవసరం. ప్రపంచ వ్యాప్తంగా 69 మిలియన్ల ఉపాధ్యాయుల కొరత ఉంది. మానవాళి గ్లోబల్ టీచర్ల కొరతను ఎదుర్కొంటోంది. ఉపాధ్యాయుల కొరత వల్ల విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారు. ప్రపంచ మానవాళి ఎదుర్కొంటున్న కీలక సవాళ్లను పరిష్కరించే నిపుణుల తయారీ సుశిక్షుతులైన ఉపాధ్యాయులతోనే సాధ్యం. టీచర్ల కొరతను తగ్గించడానికి, ప్రతి విద్యాసంస్థ సాంకేతికతను ఉపయోగించుకునేలా ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడంతోపాటు, ప్రభావవంతమైన పాఠాలను అందించడానికి వారి బోధనా శైలిని మెరుగుపర్చడానికి కృషి చేయడం చాలా ముఖ్యం. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని టీచర్లు ఉపయోగించేలా చూడడం ద్వారా నాణ్యమైన విద్య విద్యా ర్థులకు అందే అవకాశం ఉంది. 26.5 కోట్ల మంది విద్యార్థులు,14.9 లక్షల పాఠశాలలు, 95 లక్షల మంది ఉపాధ్యాయులతో భారతీయ విద్యా వ్యవస్థ ప్రపంచంలోనే అతిపెద్ద విద్యావ్యవస్థగా గుర్తింపు పొందింది. అతి పెద్ద ప్రజాస్వామిక దేశం, అతిపెద్ద విద్యావ్యవస్థలో ఉన్న మనం విద్యారంగంలో అనేక సంస్కరణలు తీసుకొచ్చినప్పటికీ దేశ ప్రజలకు పూర్తి స్థాయిలో నాణ్యమైన విద్య అందించడంలో సఫలీకృతం కాలేక పోయాం. మన దేశంలో ఉపాధ్యాయులకు అత్యధిక డిమాండ్ ఉంది. భారత ప్రభుత్వం 2030 నాటికి ప్రాథమిక విద్యలో వంద శాతం స్థూల నమోదు (ఎన్రోల్మెంట్) లక్ష్యంగా పెట్టుకుంది. దీని కోసం ఎక్కువ మంది ఉపాధ్యాయుల అవసరం ఉంది. నేటి బాలలే రేపటి పౌరులు. వారికి నైతిక విలువలు, మానవీయత, శాస్త్రీయ పరిజ్ఞానం పర్యావరణ పరిరక్షణ, ప్రగతిశీల భావనలు, ఆధు నిక శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం వంటి అంశాలు బోధించి రాబోయే తరాలను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే గురుతర బాధ్యత ఉపాధ్యాయులపై ఉంది. నూతన జాతీయ విద్యావిధానానికి అనుగుణంగా ఉపాధ్యాయ నియామకాలు చేస్తే ఉపాధ్యాయుల, అధ్యాపకుల మార్గదర్శనంలో నవ భారత నిర్మాణం జరుగుతుందని, ప్రపంచంలో భారతదేశం అగ్రస్థానం నిలుస్తుందని ఆశిద్దాం.

(నేడు ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం)

- పాకాల శంకర్ గౌడ్, 9848377734

'బిచ్చగాళ్లు' అంటే, 'క్షీణ' కార్మికులే!



రంగనాయకమ్మ

ఆ మధ్య, ఒక నెల కిందట, 'బెగ్గింగ్ మాఫియా' అనే పేరుతో, దాదాపు అన్ని టీవీ చానళ్ళలోనూ, హైదరాబాదు నగరంలో, 'బిచ్చగాళ్ళ బెడద' ఎంతగా వుందో, ఒక వార్తని చాలా సేపు ప్రసారం చేశారు. వేరే రాష్ట్రం నించీ ఇక్కడికి వచ్చి, భిక్షాటననే ఒక పెద్ద వ్యాపారంగా నిర్వహిస్తున్న ఒక వ్యక్తిని అరెస్టు చేశారట 'పోలీసులు'. ఆ వ్యక్తి పిల్లల్నీ, వృద్ధుల్నీ, ఆడవాళ్ళనీ, హిజ్రాల వేషాలు వేయించి మగవాళ్ళనీ, భిక్షాటనలోకి దింపి వ్యాపారం చేస్తున్నాడట! ఆ అడుక్కునే వాళ్ళందరూ, ఉదయం నించీ, రాత్రి చీకటి పడేవరకూ, రద్దీ ప్రాంతాల్లో నిలబడి, అడుక్కు తెచ్చుకున్న డబ్బుల్లో నించి, రోజుకి రెండో, మూడో వందలు, వాళ్ళకి కూలిగా ఇచ్చి, మిగతా వేల, వేల రూపాయలు తను వుంచుకుని,పెద్దఎత్తున వాళ్ళని దోపిడీ చేస్తున్నాడని అతని మీద కేసు!

భిక్షాటనని ఒక వ్యాపారంగా నడపడానికి వీలునిచ్చిన పరిస్థితులు ఏమిటి? అసలు భిక్షాటన చెయ్యవలసిన అగత్యం ఎవరికైనా ఎందుకు వస్తుందీ?- అనే ప్రశ్నలు, ఏ చానలు వారూ వేసుకోలేదు. కేవలం పోలీసులు ఇచ్చిన సమాచారాన్నే తిరిగి వల్లించారు. అనాథలైన పిల్లలూ, ఆడవాళ్ళూ, వృద్ధులూ, పనీ పాటా లేని సోమరి మగవాళ్ళూ భిక్షాటన మీద ఆధారపడి బ్రతుకుతున్నారని చెప్పుకొచ్చారు. భిక్షాటనే బతుకుతెరువుగా ఎందుకు మారిందో, తెలుసుకోవడానికి జరిగిన కొన్ని సర్వేలు కూడా, దానికి గల మూల కారణాలను పట్టుకుని, సరిఅయిన పరిష్కారాలను సూచించే పని చెయ్యలేదు. చానళ్ళ వారే కాక, ప్రభుత్వ శాఖల వారూ, సంఘసంస్కరణవాదులుగా వున్న స్వచ్ఛంద సంస్థల వారూ కూడా, పై పై కారణాలను మాత్రమే చూసి, చిట్టిపొట్టి సంస్కరణలనే సూచించారు!

తల్లిదండ్రులు లేని అనాథ పిల్లలూ, పోషించే భర్తలు లేని స్త్రీలూ, కుటుంబసభ్యుల ఆదరణ లేని వృద్ధులూ, బొత్తిగా పనులు దొరకని పేదలూ, ఉన్న పనులు పోయిన నిరుద్యోగులూ, చాలీచాలని పైసలతో చితికిపోయి, అప్పులపాలై ఊళ్ళు వదిలేసి తిరిగే వాళ్ళూ, అన్యాయంగా సంఘ చీత్కారానికి గురై వేరే దారిలేని 'హిజ్రా'లూ... ఇలా అనేక రకాలుగా దిక్కులేని వాళ్ళు, గత్యంతరం లేక ఈ భిక్షాటన అనే 'ఆత్మ గౌరవం' లేని జీవితాల్ని గడపవలసి వస్తున్నదని సర్వేలు చెబుతున్నాయి.

సర్వేలు గానీ, స్వచ్ఛంద సంస్థలు గానీ, ప్రభుత్వాలు గానీ చూపే పరిష్కారాలు సమస్యని తిరిగి తలెత్తకుండా చేసేవికాదు. పిల్లలకు అనాథాశ్రమాలూ, వృద్ధులకు పెన్షన్లూ, వృద్ధాశ్రమాలూ, స్త్రీలకు చిట్టి చిట్టి స్వయం ఉపాధి పథకాలూ, పనులు లేనివారికి నిరుద్యోగ భృతీ... వంటివి కొంత ఉపశమనం కలిగించే పరిష్కారాలు మాత్రమే! ఇవి కూడా, అవసరమైన వారిలో అతి కొద్దిమందికి మాత్రమే అందుతాయి! ఎంత సక్రమంగా అమలు పరిచినా! పైగా, భిక్షాటన మీద ఆధారపడి బతకవలిసిన జనాల సంఖ్య సాధారణంగా పెరుగుతూనే వుంటుంది.

ఈ భిక్షాటన అనేది బ్రతుకుతెరువుగా వుండడం ప్రపంచంలో అన్ని దేశాలలోనూ, తరతమ భేదాలతో కనిపి స్తుంది. మానవ సమాజ చరిత్రలో, ఈ భిక్షాటన అనేది ఎప్పుడు తలెత్తిందీ, ఏ రూపాల్లో, ఏ స్థాయిల్లో వుండేదీ... అదంతా ఇక్కడ చూడలేము. పెట్టుబడిదారీ ఆర్థిక విధానం మొదలైనప్పటినించీ మాత్రం భిక్షాటన ఒక బ్రతుకుతెరువు మార్గంగా స్థిరపడి పోయింది! ఈ సంగతిని, పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థ గురించి, లోతుగా పరిశోధించిన మార్క్సు, ఎంగెల్సుల రచనల్లో చూడవచ్చు.

పెట్టుబడిదారీ విధాన లక్ష్యం అంతా'లాభం'! ఆ లాభం కోసం ఒకర్ని ఒకరు నాశనం చేసేటంత పోటీ! లాభాల కోసం జరిగే ఈ పోటీలో, మధ్య స్థాయి పెట్టుబడిదారులు, కార్మికులు గానూ, కార్మికులలో ఒక సెక్షను పనులు పోయి బిచ్చగాళ్ళుగానూ మారతారని నిరూపించాడు మార్క్సు. ('1844 నాటి ఆర్థిక, తాత్విక రాత ప్రతులు')

మార్క్సు : "పెట్టుబడిదారీ ఉత్పత్తి విధానం ఏమి చేస్తుందంటే, శ్రమజీవుల జనాభాలో ఒక భాగంతో శక్తికి మించిన పని చేయించుతుంది. ఇంకోభాగాన్ని, పూర్తిగానో పాక్షికంగానో నిరుపేదలుగా ఉంచుతుంది." ('అదనపు విలువ సిద్ధాంతాలు-2'లో). ఆ నిరుపేద జనాలు, పెట్టుబడి దృష్టిలో అవసరంలేని "అదనపు జనాభా"! అంటే, వారితో ఇక పెట్టుబడికి అవసరం లేదని! ఉన్నవారితోనే ఎక్కువ పని చేయించుతారు గనక! దీని వల్ల పని దొరకని వారికి నిరంతరం బ్రతుకు తెరువుకి దారి మూసుకుపోతుంది. ఇంక అప్పుడు, భిక్షాటనా, దొంగతనాలూ, వ్యభిచారమూ వంటి దుర్భరమైన పనులే బ్రతుకు తెరువులు



అవు తాయి. ఈ పనుల్లో వుండే వారిని 'అలగా జనం' అని అంటారు. 'అలగా' అనే అర్థం, హిందీలో 'అలగ్' (వేరు) అనే మాటనించీ తెలుగులోకి వచ్చింది. అంటే, ఆ పనులు చేసే వారు, మామూలు మనుషుల నించీ 'వేరు'గా, పనికిరానివారిగా వుండే వారు- అని వ్యతిరేక అర్థం. కానీ, వీళ్ళని "క్షీణించిన" ("రూయిన్డ్") కార్మికులుగా మార్క్సు ప్రస్తావిస్తాడు, ఒక చోట! అంటే, వీళ్ళంతా, తమ గతంలో, కార్మికులుగా పని చేసిన వారే. కానీ, పెట్టుబడిదారీ ఉత్పత్తి విధానం వల్ల, పనులు పోయి, చేద్దామన్నా ఏ చిన్న పనులూ దొరక్క, జీవితాలు నాశనం అయ్యి, కటిక దారిద్ర్యం వల్ల వేరే దారేలేక, ఈ బాట పట్టారు.

మార్క్సుని వినండి : "కటిక దారిద్ర్య పరిస్థితులకు సంబంధించిన గణాంక వివరాలను పరిశీలిస్తే, ప్రతీ పారిశ్రామిక సంక్షోభంతో పాటు, కటిక దరిద్రుల సంఖ్య పెరుగుతుందనీ, ప్రతీ పారిశ్రామిక పునరుద్ధరణతో బాటుగా వీరి సంఖ్య తగ్గుముఖం పడుతుందనీ, ఎవరైనా గమనించగలరు... అదనపు జనాభాతో పాటు, 'కటిక దారిద్ర్యం' అనేది, పెట్టుబడి దారీ ఉత్పత్తికీ, పెట్టుబడి దారీ తరహా సంపదకూ, ఒక షరతు. ... అయితే, ఈ కటిక దరిద్రులలో అత్యధిక సంఖ్యాకులను, తన భుజస్కంధాల మీద నుంచీ తీసేసి, కార్మిక వర్గపు భుజస్కంధాల మీదకూ, దిగువ మధ్య తరగతి భుజస్కంధాల మీదకూ, ఎలా విసిరి వెయ్యాలో పెట్టుబడికి తెలుసు." ('కాపిటల్-1', చాప్టర్-25).అంటే, బిచ్చగాళ్ళుగా మారిన నిరుపేదలకు బిచ్చాలు దొరికేది ఎవరి వల్ల? ఏదో ఒక వేతన శ్రమలోనూ, స్వతంత్ర శ్రమల్లోనూ బ్రతికే శ్రామిక జనాల కొంపల ముందే గానీ, మహా భవనాల ముందు మాత్రం కాదు. అంటే, బిచ్చాలు వేసి, బిచ్చగాళ్ళని పోషించేది కార్మిక జనాభాయే!

మనుషులు తమ పోషణను భిక్షాటన వంటి అవమానకరమైన పద్ధతిలో కాక, "గౌరవంగా" సంపాదించుకునే వీలుని, పెట్టుబడిదారీ సమాజం కల్పించదు. ఈ వాస్తవాన్ని, 1845 నాటి ఒక ఉపన్యాసంలో, **ఎంగెల్సు** ఎంత గొప్పగా చెప్పాడో చూడండి: "ప్రతి నాగరిక సమాజంలోనూ, సంతోషంగా పని చేయడానికి యిష్టపడినా, పని సంపాయించుకోజాలనట్టి నిరుద్యోగ కార్మికులు పెద్ద సంఖ్యలో వున్నారు. సాధారణంగా అనుకునే దానికంటే వాళ్ళ సంఖ్య యెక్కువగా వుంది. ఇలా వీళ్ళు యేదో ఒక మార్గాన, తమని తాము నీచపరుచుకునే కార్యాలు సాగించడం మనకు కనపడుతుంది- బిచ్చమెత్తుకోవడమో, అడుక్కుంటూ వీధులూడ్వడమో, వీధి మలుపుల్లో నిలుచుకోవడమో, అప్పుడప్పుడు దొరికే చిన్న పనుల ద్వారా ప్రాణం నిలుపుకోవడమో, వీధులు తిరిగి రక రకాల చిల్లర సరుకులు అమ్ముకోవడమో, లేదా, ఈ సాయంత్రం ఇద్దరు బీద

> మన ప్రయత్నాలు ఫలించాలంటే, దీర్ఘకాలం పట్టే మాట నిజమే! అందుకే, ప్రస్తుతం తాత్కాలిక ఉపశమనాన్ని అయినా కల్పించే పథకాల్నీ, ఏర్పాట్లనీ, పెద్ద స్థాయిలోనూ, సక్రమం గానూ అమలయ్యేలా ప్రభుత్వాల మీద వత్తిడి తేవాలి. కానీ, ఈ ఉపశమనాలతో సంతృప్తి పడకూడదు. పడితే, సమస్య ఎన్నటికీ పరిష్కారం కాదు అని గ్రహించలేమా? మానవ సమాజంలో భిక్షాటన ఒక శాశ్వత ధర్మంగా వుండవలిసిందేనా?

అమ్మాయిలు చేసిన దానిని మనం చూసినట్లు, గిటార్ పట్టుకొని ఒక చోట నుండి మరొక చోటికి పోతూ, డబ్బు కోసం ఆడుతూ, పాడుతూ, నాలుగు పైసలు సంపాయించుకోడానికి రకరకాల సిగ్గుమాలిన మాటలనూ, ప్రతి అవమానకరమైన సూచననూ భరించడమో! చివరకు యెంత మంది నిజమైన సాని వృత్తికి లోబడుతారో! మిత్రులారా, యేదో ఒక మార్గాన సానితనం సాగించడం తప్ప గత్యంతరం లేని యీ బీద జనుల సంఖ్య చాలా పెద్దదిగా వుంది... మరి, సమాజం వీళ్ళ పోషణ ఖర్చును భరించవలసి వుంటే, యీ నిరుద్యోగులు తమ తిండి ఖర్చును తామే గౌరవంగా సంపాయించుకోవడం వీలయ్యేటట్లు సమాజం చేయాలి. కానీ, ప్రస్తుత పోటీ సమాజం యిది చేయజాలదు." (ఎంగెల్స్)

మరి ఈ భిక్షాటన వంటి దుస్థితికి పరిష్కారం ఏమిటి? ప్రతీ మనిషీ, తన తిండిని గౌరవంగా సంపాయించుకోవడానికి వీలునిచ్చే సమాజం కోసం ప్రయత్నాలు ప్రారంభించడమే కదా? అవి ఎంత చిన్న చిన్న ప్రయత్నాలైనా!

మన ప్రయత్నాలు ఫలించాలంటే, దీర్ఘకాలం పట్టే మాట నిజమే! అందుకే, ప్రస్తుతం తాత్కాలిక ఉపశమనాన్ని అయినా కల్పించే పథకాల్నీ, ఏర్పాట్లనీ, పెద్ద స్థాయిలోనూ, సక్రమం గానూ అమలయ్యేలా ప్రభుత్వాల మీద వత్తిడి తేవాలి. కానీ, ఈ ఉపశమనాలతో సంతృప్తి పడకూడదు. పడితే, సమస్య ఎన్నటికీ పరిష్కారం కాదు అని గ్రహించలేమా? మానవ సమాజంలో భిక్షాటన ఒక శాశ్వత ధర్మంగా వుండవలిసిందేనా?

సన్న బియ్యం పిరం

15రోజుల్లో 25కిలోల బస్తాపై రూ.200పైనే పెంపు

- వరిసాగు విస్తీర్ణం తగ్గుదల.. మార్కెట్‌లో డిమాండ్
- స్టాక్ బ్లాక్ చేస్తున్న మిల్లర్లు, ట్రేడర్లు
- ధరలు పెంచుతూ సామాన్యుడి నడ్డివిరుస్తున్న వైనం
- కొన్నింటిలో రేషన్ బియ్యాన్ని కలుపుతూ సొమ్ము చేసుంటున్న తీరు..

సన్న బియ్యం పిరమయ్యాయి. పక్షం రోజుల్లోనే క్వింటాల్ బియ్యంపై రూ.800 నుంచి రూ.1200వరకు ధర పెరిగింది. బీపీటీ రకం బియ్యం 25కిలోల బస్తా రూ.వెయ్యి నుంచి రూ.1250పైనే పలుకుతోంది. హెచ్ఎంటీ, జైశ్రీరాం రకాలు రూ.1450 నుంచి రూ.1650 వరకు పలుకుతున్నాయి. దీనంతటికీ రాష్ట్ర వ్యాప్తంగా వరి సన్నాల సాగు విస్తీర్ణం తగ్గడం ఒకెత్తయితే.. ఇదే అదనుగా మిల్లర్లు, ట్రేడర్లు స్టాక్ బ్లాక్ చేసి మరీ వారం రోజులకోమారు ధరలు పెంచుతున్నారు. ఇందులో కొత్తవి, పాతవి అంటూ అయోమయానికి గురి చేస్తున్నారు. మరోవైపు బీపీటీలాంటి సన్నరకం బియ్యంలో రేషన్ బియ్యాన్ని కూడా కలుపుతూ సొమ్ము చేసుకుంటున్నారు. ఇంతలా ధరలు పెరిగి సామాన్యుడి నడ్డి విరుగుతున్నా.. ఆ ధరలను నియంత్రించాల్సిన ప్రభుత్వం చేష్టలుడిగి చూస్తోంది.

నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

సాధారణంగా వానాకాలంలో 60:40నిష్పత్తిలో సన్న, దొడ్డు రకం వరిసాగు చేస్తారు. యాసంగిలో సన్నరకాలపై వాతావరణ ప్రభావం ఎక్కువగా ఉండటంతో 30:70నిష్పత్తిలో వరి వేస్తారు. ప్రస్తుతం వరి ధాన్యానికి ప్రభుత్వమే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి కొంటోంది. అయితే దొడ్డు రకానికి, సన్న రకానికి మధ్య పెద్దగా తేడా లేకుండా మద్దతు ధర చెల్లిస్తోంది. ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా సీజన్‌తో సంబంధం లేకుండా వానాకాలం, యాసంగి సీజన్లలో 70శాతం దొడ్డు రకాలే పండిస్తున్నారు. ఇందుకు కారణం లేకపోలేదు.. దొడ్డు రకాలు పండిస్తే ఎకరాకు రూ.23వేల పెట్టుబడి అవుతుండగా 25క్వింటాళ్ల నుంచి 28 క్వింటాళ్ల వరకు ధాన్యం దిగుబడి వస్తోంది. సన్నరకం సాగు ఖర్చు చూస్తే రూ.30వేలు దాటుతుండగా.. దిగుబడి 18క్వింటాళ్ల నుంచి 20క్వింటాళ్లు కూడా రావడం లేదు. శ్రమకోర్చి, పెట్టుబడి పెట్టి మరీ సన్నాలు సాగు చేసే బదులు దొడ్డు రకం సాగువైపే మొగ్గు చూపుతున్నారు. ఈ వానాకాలంలో వరి సాగు చూస్తే.. కరీంనగర్ జిల్లాలో 2,66,778 ఎకరాలు, పెద్దపల్లి జిల్లాలో 2,01,408, జగిత్యాల జిల్లాలో 3,02,517, రాజన్నసిరిసిల్ల జిల్లాలో 1,74,181 ఎకరాల్లో సాగవుతుండగా.. అందులో 70శాతం మేర దొడ్డురకం పంటనే పండుతున్నట్టు అధికారులు చెబుతున్నారు. ఈ క్రమంలో వినియోగదారులు తినే సన్నాలే కావడం, దిగుబడి లేక మార్కెట్‌లో ఆ బియ్యానికి డిమాండ్ పెరిగింది.



బ్లాక్ చేస్తున్న మిల్లర్లు, ట్రేడర్లు

నెల రోజుల వ్యవధిలోనే సన్నరకం ధరలు అమాంతంగా పెరిగాయి. బీపీటీ, హెచ్ఎంటీ బియ్యం క్వింటాల్‌కు రూ.400పైగానే పెంచి అమ్ముతున్నారు. నెల కిందట క్వింటాల్ జైశ్రీరాం బియ్యం పాతవి రూ.5800ఉండగా వ్యాపారులు దాని ధర రూ.6200వేలకు పెంచి విక్రయిస్తున్నారు. హెచ్ఎమ్‌టి రూ.4600గా ఉన్న ధరను రూ.5వేలకు పెంచారు. బీపీటీ రూ.4400గా ఉన్న ధరను రూ.4800కు పెంచి అమ్ముతున్నారు. మార్కెట్‌లో 25కిలోల బీపీటీ బియ్యం బస్తా ధర మొన్నటి వరకు రూ.1100గా ఉండేది. ప్రస్తుతం రూ.1250కి పెంచారు. కొన్నిచోట్ల పాత బియ్యం పేరుతో రూ.1400వరకూ అమ్ముతున్నారు. ఒక్కసారిగా పెరిగిన సన్న బియ్యం ధరలతో ఏం కొనాలో ఏం తినాలో తెలియడం లేదని సామాన్యులు వాపోతున్నారు. ఇదే సమయంలో సన్నరకం బియ్యం (ప్రధానంగా బీపీటీ, జైశ్రీరాం) రకాల్లో రేషన్ బియ్యాన్ని కలుపుతున్నారు. 25కిలోల బస్తాలో కనీసంగా కిలో నుంచి 2కిలోల వరకూ కలుపుతున్నట్టు తెలుస్తోంది. మరోవైపు బియ్యం స్టాక్‌ను మిల్లర్లు, ట్రేడర్లు బ్లాక్ చేస్తున్నారు. కొత్త బియ్యాన్నే పాత బియ్యం కింద చూపుతూ విక్రయిస్తున్నారు. ఇలా మాయ చేసి మరీ దోచుకుంటున్న తీరు ప్రస్తుతం మార్కెట్‌లో రాజ్యమేలుతోంది. దీన్ని అరికట్టాల్సిన అధికారులు, ధరలను నియంత్రించాల్సిన ప్రభుత్వం చేష్టలూడిగి చూస్తోంది.



పథకాల అమలులో చిత్తశుద్ధి లేదు

- ఓట్ల కోసం ప్రజాధనం దుర్వినియోగం
- ఎమ్మెల్యే వ్యాఖ్యలు అహంకారానికి నిదర్శనం : విలేకరుల సమావేశంలో జూలకంటి

నవతెలంగాణ-మిర్యాలగూడ

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటిస్తున్న సంక్షేమ పథకాలకు నిధుల కేటాయింపు.. అమలు విషయంలో ఏమాత్రం చిత్తశుద్ధి లేదని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. బుధవారం నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణ కేంద్రంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల సమయంలో ప్రజలను మభ్యపెట్టేందుకు.. మళ్లీ మోసం చేసేందుకు మోడీ, కేసీఆర్ కొత్త పథకాలు, నిధులు ప్రకటిస్తున్నారని చెప్పారు. క్షేత్రస్థాయిలో వాటిని అమలు చేయడం లేదన్నారు. ఓట్ల కోసం ప్రజాధనం దుర్వినియోగం చేస్తున్నారని, ఆ పార్టీల కార్యకర్తలకే సంక్షేమ పథకాలు అందిస్తూ నిజమైన అర్హులకు అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. యూనిట్ల వారీగా పథకాలు మంజూరు చేసి ఆ సామాజిక తరగతి మొత్తం డబ్బులను పంచుకోవాలని సూచించడం సరైంది కాదన్నారు. అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటును చీల్చేందుకు, కాంగ్రెస్‌ను అడ్డుకునేందుకు బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు నాటకాలు ఆడుతున్నాయని విమర్శించారు. గల్లీలో కుస్తీ.. ఢిల్లీలో దోస్తీ చేసుకుంటున్నారన్నారు. అధికార పార్టీ ఎమ్మెల్యేలు అహంకారంతో ప్రజలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాసమస్యలపై సమాధానం చెప్పలేక దుర్భాషలాడుతున్నారని ఆరోపించారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కమిటీ సభ్యులు డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, రాగిరెడ్డి మంగారెడ్డి, తిరుపతి రామ్మూర్తి, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలి

- రాష్ట్ర ఉన్నత విద్యామండలి భవనం ముందు కాంట్రాక్ట్ లెక్చరర్ల ధర్నా



నవతెలంగాణ-అంబర్‌పేట

రాష్ట్రంలోని 12 విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న 1445 మంది కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి భవనం ముందు ధర్నా చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆల్ యూనివర్సిటీ కాంట్రాక్ట్ టీచర్స్ జేఏసీ చైర్మెన్ డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోధ్ మాట్లాడుతూ.. కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలని 153 రోజుల నుంచి విశ్వవిద్యాలయాల్లో అనేక విధాలుగా సదస్సులు, రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్‌లు, నిరసనలు, రిలే నిరాహార దీక్షలు చేసినా సమస్య పరిష్కారం కాలేదన్నారు. అనేకసార్లు యూనివర్సిటీ అధికారులను, ప్రభుత్వ అధికారులను, విద్యాశాఖ మంత్రిని కలిసినా ప్రయోజనం లేదన్నారు. గత్యంతరం లేని పరిస్థితుల్లోనే 12 విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులందరూ విధుల్ని బహిష్కరించి నిరవధిక సమ్మెకు వెళ్లారని తెలిపారు.

తెలంగాణ ఆల్ యూనివర్సిటీ కాంట్రాక్ట్ టీచర్స్ జేఏసీ వర్కింగ్ చైర్మెన్ డాక్టర్ ఎం.రామేశ్వరరావు మాట్లాడుతూ.. డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాలల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులను ఏ విధంగా అయితే రెగ్యులరైజ్ చేశారో అలాగే యూనివర్సిటీల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులను కూడా చేయాలని డిమాండ్ చేశారు.

జేఏసీ కన్వీనర్ డాక్టర్ రాజేష్ ఖన్నా మాట్లాడుతూ.. ఉన్నత విద్యామండలి చైర్మెన్ స్పందించి కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులరైజ్ చేసే విధంగా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ టీచర్స్ అసోసియేషన్ నాయకులు, 12 యూనివర్సిటీల ప్రతినిధులు డాక్టర్ జి.వెంకటేశ్వర్లు, జరుపుల చందులాల్, డాక్టర్ వి.వెంకటేష్, డాక్టర్ హరీష్, సుదర్శన్‌రెడ్డి, ఆర్‌డి.ప్రసాద్, డాక్టర్ సోమేశ్ డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ సంగీత్ కుమార్, కల్పనా, స్వప్న, మంజుల, శశిధర్, గాదె కిషన్, వాణిశ్రీ, డాక్టర్ సతీష్ కుమార్, రేఖశ్రీ, డాక్టర్ ఉష తదితరులు పాల్గొన్నారు.



రసాయనశాస్త్రంలో ముగ్గురికి నోబెల్

బహుమతి గ్రహీతల పేర్లు ప్రకటనకు ముందే లీక్

స్టాక్‌హోం :రసాయనశాస్త్రంలో ముగ్గురు శాస్త్రవేత్తలకు నోబెల్ పురస్కారం దక్కింది. మోంగి బావెండి, లూయిస్ బ్రుస్, అలెక్సీ ఎకిమోవ్‌లను ఈ ఏడాది నోబెల్ పురస్కారానికి ఎంపిక చేసినట్లు కమిటీ బుధవారం ప్రకటించింది. క్వాంటమ్ డాట్స్ విశ్లేషణ, ఆవిష్కరణలో, నానో పార్టికల్స్ అభివద్ధిలోనూ ఈ ముగ్గురు శాస్త్రవేత్తలు కీలక పాత్ర పోషించినట్లు నోబెల్ కమిటీ తెలిపింది. క్వాంటమ్ డాట్స్, నానో పార్టికల్స్‌కు విశిష్టమైన గుణాలు ఉన్నాయి. ఎల్‌ఈడీ టెలివిజన్ స్క్రీన్‌లు, సోలార్ ప్యానెల్‌లు, వైద్య చికిత్సలో క్వాంటం డాట్‌లను అధికంగా వినియోగిస్తుంటారు. శస్త్ర చికిత్సలో కణితులను తొలగించడంలో వైద్యులకు సహాయపడతుంటాయి. భవిష్యత్తులో జరగబోయే క్వాంటమ్ కమ్యూనికేషన్ కోసం క్వాంటమ్ డాట్స్ కీలకం కానున్నట్టు నోబెల్ కమిటీ ప్రకటనలో తెలిపింది. అయితే రసాయన శాస్త్రంలో బహుమతి గ్రహీతల పేర్లు ప్రకటనకు ముందే లీక్ అయినట్టు.. కొన్ని గంటల ముందు స్వీడిష్ మీడియా సంస్థలు ప్రకటించాయి. ఇలాంటి ఘటనలు అరుదుగా జరుగుతుంటాయని, నోబెల్ కమిటీ ప్రకటించేంతవరకు విజేతల పేర్లు బయటకు రాకుండా చూసేందుకు తీవ్రంగా యత్నిస్తుంటాయని సంబంధిత వర్గాలు తెలిపాయి.

నేను సీఎం కావాలంటే మోడీ ఎన్‌ఓసీ అక్కర్లేదు

(మొదటిపేజీ తరువాయి)

సిలిండర్ రూ.400 ఉండగా మోడీ ప్రధాని అయ్యాక ఏకంగా రూ.1450కి చేరిందని తెలిపారు. అప్పట్లో సిలిండర్ ధర పెరిగితే అప్పటి ప్రధాని మన్మోహన్‌ను మోడీ తీవ్రంగా విమర్శించారని, మరి ఈ రోజు బీజేపీని ఏమని తిట్టాలని ప్రశ్నించారు. రైతుబంధు, రైతుబీమా, కేసీఆర్ కిట్, కల్యాణలక్ష్మీ, నిర్మల్ జిల్లా సాకారం, మెడికల్ కళాశాల, తదితర పథకాలు అందించిన కేసీఆర్‌ను బండి సంజయ్ దెయ్యంతో పోల్చడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. అధికారంలోకి రాగానే ఒక్కొక్కరి ఖాతాల్లో రూ.15లక్షల చొప్పున జమ చేస్తామని చెప్పిన మోడీ ఇంత వరకు ఒక్క రూపాయి వేయలేదని విమర్శించారు. ఆ రూ.15లక్షలు ఎక్కడ పోయాయో బీజేపీ నాయకులను నిలదీయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ సచ్చిన పాముతో సమానమని విమర్శించారు. ఆరు గ్యారంటీలతో సచ్చిన పామును లేపే ప్రయత్నం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. బీజేపీ, కాంగ్రెస్ దొందు దొందేనని విమర్శించారు. ఒక్కసారి అవకాశం ఇవ్వాలని కోరుతున్న కాంగ్రెస్ 70ఏండ్ల పాలనలో ఏం చేసిందో చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ముధోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ విజయలక్ష్మీ, ఎమ్మెల్సీ దండె విఠల్, నీటిపారుదలశాఖ కార్పొరేషన్ చైర్మెన్ వేణుగోపాలచారి, ఖానాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి జాన్సన్‌నాయక్, బోథ్ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్‌జాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ ఉద్యోగులకు 4.8 శాతం డిఏ



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్ఆర్టీసీ) ఉద్యోగులకు ఈ ఏడాది జులై నుంచి ఇవ్వాల్సిన 4.8 శాతం కరువుభత్యం (డిఏ)ను మంజూరు చేసినట్టు ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనార్ తెలిపారు. అక్టోబర్ నెల వేతనంతో కలిపి ఈ డిఏను సిబ్బందికి చెల్లిస్తామని బుధవారంనాడొక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. టీఎస్ఆర్టీసీ ఉద్యోగులు కష్టపడి పని చేస్తున్నారనీ, ప్రయాణీకులకు మెరుగైన, నాణ్యమైన సేవలందిస్తూ, వారిని సురక్షితంగా గమ్యస్థానాలకు చేరవేస్తున్నారని చెప్పారు. సంస్థ వృద్ధిలో ఉద్యోగుల పాత్ర కీలకమనీ, వారి సంక్షేమానికి యాజమాన్యం ప్రాధాన్యత ఇస్తుందన్నారు. 2019 నుంచి విడతల వారీగా ఇప్పటివరకు 9 డీఏలను మంజూరు చేశామ న్నారు. దీనితో ఉద్యోగులకు ఎలాంటి డిఏ బకాయిలు లేవని స్పష్టం చేశారు.

డిఏ బకాయిలు చెల్లించండి

- టీఎస్ఆర్టీసీ ఎమ్‌డీకి జేఏసీ వినతి

నవతెలంగాణ-హైదరబాద్‌బ్యూరో

ఆర్టీసీ కార్మికులకు రావల్సిన తొమ్మిది డిఏల బకాయిలు కూడా చెల్లించాలని టీఎస్ఆర్టీసీ కార్మిక సంఘాల జేఏసీ కన్వీనర్ వీఎస్ రావు సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనార్‌కు విజ్ఞప్తి చేశారు. డిఏ ప్రకటించినందుకు ధన్యవాదాలు తెలిపారు. 2019 జులై నుంచి 2023 వరకు తొమ్మిది డిఏలు అమలు చేసినట్టు అవుతున్నదే తప్ప, అవి అమలు కావాల్సిన రోజు నుండి అమలు కాలేదని తెలిపారు. మొత్తం 173 నెలల డిఏ బకాయిలు కార్మికులకు యాజమాన్యం చెల్లించాల్సి ఉందన్నారు. ఈ ప్రకారం ఒక్కో కార్మిక కుటుంబానికి సగటున రూ.1.70 లక్షలు రావల్సి ఉంటుందని వివరించారు. వాటిని కూడా త్వరలో చెల్లించాలని కోరారు. 2013 నాటి ఆర్‌పీఎస్ బకాయిల బాండ్ డబ్బులు కూడా చెల్లించాలని విజ్ఞప్తి చేశారు.

రవాణారంగ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

ఓలా,ఊబర్‌లకు ప్రత్యామ్నాయంగా కేంద్రం యాప్ తీసుకురావాలి

- 6న రాజ్‌భవన్ ముట్టడి : సీఐటీయూ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రవాణ రంగ కార్మికుల సంక్షేమ బోర్డును వెంటనే ఏర్పాటు చేయాలని తెలంగాణ పబ్లిక్, ప్రయివేటు రోడ్డు ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ ఫెడరేషన్ (ఏఐఆర్‌టీడబ్ల్యూఎఫ్ -సీఐటీయూ అనుబంధం) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శు లు ఎస్.వీరయ్య, పి.శ్రీకాంత్ డిమాండ్ చేశారు. ఓలా, ఊబర్‌లకు ప్రత్యా మ్నాయంగా కేంద్ర ప్రభుత్వమే ఆన్ లైన్ యాప్ తీసుకురావాలని కోరారు. మోటార్ వాహన చట్టం-2019ని సవరించాలని డిమాండ్ చేశారు. ఈ అంశాలపై ఈ నెల ఆరోతేదీన రాజ్ భవన్‌ను ముట్టడిస్తామని ప్రకటించా రు. ఈ మేరకు బుధవారం వారు ఒక ప్రకటన విడుదల చేశారు. అర్హులైన రవాణారంగ కార్మికులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలనీ, కార్మికశాఖలో వారి పేర్లను నమోదు చేసి గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని కోరారు. కార్మికులు కోరిన చోట అడ్డా లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రవాణా రంగంలో పని చేస్తున్న కార్మి కులందరికీ పీఎఫ్, ఈఎస్ఐ, పని భద్రత, సరైన పని గంటలు కల్పించి వారిని ఆదు కోవాలని కోరారు.

జాతీయ పిలుపులో భాగంగా రాజ్‌భవన్ ముట్టడికి ఆటో, ట్రాక్టర్, లారీ, ట్రాలీ, జీపు, ట్రక్కు, స్కూల్ బస్సు, అంబులెన్స్, హైర్ బస్, డీసీఎం, మినీ డీసీఎం, హార్వెస్టర్, ప్రోక్లైనర్, క్యాబ్ వాహనాలలో పనిచేసే కార్మికులందరూ వేలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

పలువురికి పదోన్నతులు

హైదరాబాద్

పలువురికి పదోన్న తులు కల్పిస్తూ వైద్యారోగ్య శాఖ కార్య దర్శి రిజ్వీ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఖైరతాబాద్ జోన్ డీఎంహెచ్‌ఓగా డాక్టర్ పుట్ల శ్రీని వాస్, చార్మినార్ జోన్ డీఎంహెచ్ఓ గా డాక్టర్ జీ.సీ. సుబ్బారా యుడు, కూకట్‌పల్లి డీఎం హెచ్‌ఓగా డాక్టర్ సభావత్ దుర్గా రామ్‌కుమార్‌తో పాటు మొత్తం 13 మందికి సివిల్ సర్జన్ పదోన్నతులు కల్పించారు.

హైదరాబాద్ నగరంలో డ్రగ్స్ సరఫరా

- ఐదుగురు నిందితుల అరెస్ట్
- రెండు లక్షల విలువగల డ్రగ్స్ పట్టివేత

నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ నగర శివార్లో డ్రగ్స్ సరఫరా చేస్తున్న ముగ్గురు అంతర్రాష్ట్ర నిందితులతోపాటు నగరానికి చెంది న మరో ఇద్దరిని నార్కొటెక్ బృందాలు, చందానగర్ పోలీ సులు సంయుక్తంగా అరెస్టు చేశారు. నిందితుల నుంచి 18గ్రాముల ఎండీఎంఏ, ద్విచక్ర వాహనం స్వాధీనం చేసు కున్నారు. వాటి విలువ రూ. రెండు లక్షలుంటుందని ఎస్పీ జీ.చక్రవర్తి తెలిపారు. బుధవారం విలేకరుల సమా వేశంలో వివరాలు వెల్లడించారు. గోవాకు చెందిన అఖిల్ ఎం.జీ, ఈస్ట్ గోదావరి జిల్లాకు చెందిన సూర్య కిషన్, రోహన్ పౌల్ ఒక ముఠాగా ఏర్పడ్డారు. గోవాలో ఓ హోట ల్‌లో పనిచేస్తున్న నిందితులు ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే టూరిస్టులకు డ్రగ్స్ సరఫరా చేసేవారు. ఈ క్రమంలో వారికి హైదరాబాద్ హబ్సిగూడకు చెందిన తోట సురేం దర్, బీలా అరుణ్ కుమార్ పరిచయమయ్యారు. డ్రగ్స్ సరఫరాతో వారి మధ్య స్నేహం బలపడింది. ఈ క్రమం లో గోవా నుంచి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంతోపాటు హైదరా బాద్‌కు చెందిన వారికి డ్రగ్స్ సరఫరా చేస్తున్నారు. హైద రాబాద్‌కు డ్రగ్స్ సరఫరా అవుతున్నాయని సమా చారం అందుకున్న నార్కొటెక్ పోలీసులు ప్రత్యేక నిఘా వేశారు.

నీటి వాటా తేల్చని అసమర్థుడు మోడీ

- ప్రతిపక్షాలకు దిమ్మతిరిగేలా బీఆర్ఎస్ మ్యానిఫెస్టో : మంత్రి తన్నీరు హరీశ్‌రావు

నవ తెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి/ కోస్గి

"రాష్ట్రం ఏర్పడి పది సంవత్సరాలు దాటినా నేటికీ తెలంగాణ జలాల వాటా తేల్చని అసమర్థుడు ప్రధాని మోడీ. పార్లమెంటులో తెలంగాణ అభివృద్ధిని మెచ్చుకుంటూ.. రాష్ట్రానికి వచ్చి పచ్చి అబద్ధాలు మాట్లాడారు.. బీజేపీకి అసలు తెలంగాణలో స్థానమే లేదు" అని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. బుధవారం వనపర్తి జిల్లా కొత్తకోట మండల కేంద్రంలో, నారాయణపేట జిల్లా కోస్గి మున్సిపాలిటీ కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రగతి నివేదన సభల్లో మంత్రి ప్రసంగించారు.రైతు సంక్షేమానికి కట్టుబడి ఉన్న తాము వచ్చే ఎన్నికల సందర్భంగా మహిళల కోసం కూడా బృహత్తర పథకాన్ని ప్రవేశపెట్టబోతున్నామని చెప్పారు. దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి నిరంతరం సాగునీటి కోసమే పరితపించేవారని గుర్తు చేశారు. ఇప్పుడు కొత్తకోటలో 30 పడకలు, దేవరకద్రలో వంద పడకల ఆస్పత్రిని నిర్మించి మెరుగైన వైద్యాన్ని ప్రజలకు అందుబాటులోకి తెచ్చామన్నారు. మెడికల్ కళాశాలలో నర్సింగ్ కళాశాలలు ఏర్పాటు చేయడం ద్వారా ఈ ప్రాంత విద్యార్థులకు ఉన్నత విద్య అందించినట్టు అవుతుందన్నారు. పార్లమెంట్‌లో సీఎం కేసీఆర్‌ని మెచ్చుకున్న మోడీ తెలంగాణలోకి రాగానే తిట్టడం ఆయనకు అలవాటే అని విమర్శించారు.

మధ్యాహ్న భోజన కార్మికుల నిరసన

- ఎమ్మెల్యేల కార్యాలయాల ముట్టడి
- రోడ్లు ఊడ్చిన ఆశాలు



రోడ్లు ఊడ్చిన ఆశాలు

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బాలానగర్ మండల కేంద్రంలోని నర్సాపూర్ చౌరస్తాలోఆశావర్కర్లు రోడ్లు ఊడుస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లా ఖమ్మం రూరల్ మండలం పెద్దతండా వద్ద ఆశాలు మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట, అల్లపల్లిలో భిక్షాటన చేశారు.

నవతెలంగాణ- విలేకరులు

సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సమ్మె చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు, ఆశాలు బుధవారం వివిధ రూపాల్లో నిరసన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేల కార్యాలయాలను ముట్టడించారు. ఎమ్మెల్యేలకు వినతిపత్రాలు అంద జేశారు. ఖమ్మం జిల్లా ఎర్రుపాలెంలో మధ్యాహ్న భోజన కార్మికులు కంఠకు గంతలు కొట్టుకొని నిరసన తెలిపారు. భద్రా చలంలో ఎమ్మెల్యే పొదెం వీరయ్య క్యాంపు కార్యాల యాన్ని ముట్టడించారు. కార్మికుల సమస్యలు విన్న ఎమ్మెల్యే పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. దమ్మపేట మండలం, తాటిసుబ్బనగూడెంలో ఎమ్మెల్యే నివాసాన్ని ముట్టడించారు. మధ్యాహ్న భోజన కార్మికులు చేపట్టిన సమ్మె నల్లగొండ జిల్లా కేంద్రం లోని డీఈఓ కార్యా లయం ఎదుట సూర్యా పేట జిల్లా కోదాడ పట్ట ణంలో నూతన ఆర్డీఓ కార్యాలయాన్ని ప్రారం భించేం దుకు వచ్చిన ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్‌ను మధ్యా హ్నభోజన కార్మికులు అడ్డు కున్నారు. వినతి పత్రాన్ని అంద జేశారు. స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మధ్యా హ్న భోజన కార్మికుల సమస్యలపై సీఎం కేసీ ఆర్‌తో మాట్లాడి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

మఠంపల్లి మండ లంలో కార్మికులు భిక్షాటన చేశారు. సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండ లంలో ఆశాల సమ్మెకు సీఐటీయూ మండల కన్వీనర్ నీలా రామ్మూర్తి మద్దతు తెలిపారు. మున గాల మండ లంలో మాజీ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డి సంఘీభావం తెలిపారు.


హిట్లర్ అహంకారం, గోబెల్స్ అబద్ధం కలబోస్తే నరేంద్రమోడీ

డాక్టర్ దాసోజు శ్రవణ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

హిట్లర్ అహంకారం, గోబెల్స్ అబద్ధం కలబోస్తే నరేంద్రమోడీ అని బీఆర్ఎస్ సీనియర్ నేత డాక్టర్ దాసోజు శ్రవణ్ విమర్శించారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు.

బీజేపీ ద్వేషపూరిత ప్రచారాలకు గురికాకుండా రాష్ట్ర ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో సొంతంగా మేయర్‌ను ఎన్నుకునేంత బలం బీఆర్ఎస్‌కు రాగా బీజేపీ మద్దతు కోరామంటూ మోడీ పచ్చి అబద్ధాలాడారని విమర్శంచారు. వంశపారంపర్య రాజకీయాలకు బీజేపీ వ్యతిరేకమైతే అమిత్ షా కుమారుడు బీసీసీఐ కార్యదర్శి ఎలా అయ్యారనీ, అదే విధంగా వంశపారంపర్యంగా వచ్చిన వారు పలు పదవులను ఎలా అనుభవిస్తున్నారని ప్రశ్నించారు.



కేర్ హాస్పిటల్స్ ఎందరికో ఆత్మీయ నేస్తం మరియు స్నేహ హస్తం. గత 25 సం॥లుగా వేలాదిమందికి గొప్ప వైద్య సేవలు అందిస్తోన్న మహాసంస్థ. ఎందరిలోనో ఆత్మవిశ్వాసం నింపి, బాధలని, భయాలని పోగొట్టి, వారి జీవితాలలో కొత్త ఆశలు చిగురింపజేసింది. భారతదేశంలోని అగ్రగామి వైద్య నిపుణులచే, ప్రపంచస్థాయి అత్యాధునిక ఆరోగ్య, వైద్య పరిరక్షణా సేవలని అందిస్తోంది. అంకితభావంతో కూడిన వ్యక్తిగత శ్రద్ధతో సంపూర్ణ సంరక్షణను కల్పిస్తోంది. అందుకే, మా వద్ద వైద్యం చేయించుకున్న పేషెంట్స్, వారి కుటుంబాలకూ, సన్నిహితులకూ ఆరోగ్య సంరక్షణ కోసం మమ్మల్ని ఎంతగానో ఆదరిస్తున్నారు.

CARE HOSPITALS
25+ YEARS OF REDEFINING CARE

తరతరాలుగా నమ్మకమైన సంరక్షణ.

040 61 65 65 65
www.carehospitals.com

బంజారాహిల్స్ | హైటెక్ సిటీ | మలక్‌పేట్ | ముషీరాబాద్ | నాంపల్లి

గిరిజన వర్సిటీ బిల్లుకు ఓకే

పసుపు బోర్డుకు గ్రీన్ సిగ్నల్

- కృష్ణా ట్రిబ్యునల్-2 ఏర్పాటు
- పీఎంయూవై వంట గ్యాస్ సిలిండర్ సబ్సిడీ రూ.100 పెంపు
- కేంద్ర మంత్రివర్గం నిర్ణయాలు



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

తెలంగాణలో గిరిజన యూనివర్సిటీ ఏర్పాటుకు సంబంధించిన బిల్లుకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అలాగే పసుపు బోర్డు ఏర్పాటుతో పాటు రెండు తెలుగు రాష్ట్రాల మధ్య నీటి పంపిణీకి సంబంధించిన కృష్ణా ట్రిబ్యునల్-2 ఏర్పాటుకు కూడా కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ప్రధాని మోడీ అధ్యక్షతన కేంద్ర మంత్రివర్గం బుధవారం సమావేశమైంది. ఢిల్లీలోని ప్రధాని నివాసంలో జరిగిన ఈ మంత్రివర్గ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఇందులో భాగంగా తెలంగాణలోని పలు ప్రాజెక్టులకు కేంద్ర క్యాబినెట్ ఆమోద ముద్ర వేసింది. అనంతరం నేషనల్ మీడియా సెంటర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేంద్ర మంత్రి వర్గం నిర్ణయాలను కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్ వెల్లడించారు. "ప్రధాన మంత్రి ఉజ్వల యోజన లబ్దిదారులకు ఎల్‌పీజీ సిలిండర్‌పై మరో రూ.100 సబ్సిడీ పెంచుతూ క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది. అయితే ఇటీవల తగ్గించిన రూ.200 తో కలిపి మొత్తం ఇప్పుడు రూ. 300 మేర ఉపశమనం కల్పించినట్టయ్యింది" అని అన్నారు.

రూ.889.07 కోట్లతో గిరిజన యూనివర్సిటీ

"తెలంగాణలో సమ్మక్క సారక్క సెంట్రల్ గిరిజన యూనివర్సిటీ ఏర్పాటుకు కేంద్ర వర్గం ఆమోదం తెలిపింది. ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ చట్టం-2014లోని 13 షెడ్యూలులో పేర్కొన్నదాని ప్రకారం తెలంగాణలోని ములుగు జిల్లాలో సమ్మక్క సారక్క కేంద్రీయ గిరిజన విశ్వ విద్యాలయాన్ని స్థాపించడం కోసం కేంద్రీయ విశ్వ విద్యాలయాల చట్టం-2009లో సవరణ నిమిత్తం కేంద్రీయ విశ్వ విద్యాలయాల సవరణ బిల్లు-2023 పేరిట పార్లమెంటులో బిల్లును ప్రవేశపెట్టడానికి కేంద్ర మంత్రివర్గ సమావేశం ఆమోదాన్ని తెలిపింది. దీనికోసం రూ.889.07 కోట్ల నిధులను సర్దుబాటు చేయనున్నది" అని అన్నారు.

పసుపు బోర్డుకు మోక్షం

నిజామాబాద్‌లో పసుపు బోర్డు ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదం తెలిపిందన్నారు.. జాతీయ పసుపు బోర్డు ఏర్పాటుతో పసుపుపై అవగాహనతో పాటు వినియోగం, ఎగుమతులను పెంచడం, అంతర్జాతీయంగా కొత్త మార్కెట్లను అభివృద్ధి చేసేందుకు దోహదపడుతుందని కేంద్ర మంత్రి అనురాగ్ సింగ్ ఠాకూర్ పేర్కొన్నారు. నూతన ఉత్పత్తుల్లో పరిశోధనాభివృద్ధిని ప్రోత్సహించేందుకు, సంప్రదాయ పరిజ్ఞానాన్ని జోడించి పసుపు ఆధారిత ఉత్పత్తులకు అదనపు విలువను జోడించేందుకు ఉపయోగపడనుంది. భారత్ నుంచి పసుపు ఎగుమతులు 2030 నాటికి 1 బిలియన్ అమెరికా డాలర్లకు పెరుగుతాయని అంచనా వేస్తున్నట్టు పేర్కొన్నారు.

కృష్ణా ట్రిబ్యునల్-2కి ఆమోదం

"తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అభ్యర్థన మేరకు అంతర్ రాష్ట్ర నదీ జలాల వివాదాల (ఐఎస్ఆర్‌డబ్ల్యూడి) చట్టం-1956 కింద కృష్ణా జల వివాద ట్రిబ్యునల్-2కి సంబంధించిన నిబంధనలకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఐఎస్ఆర్‌డబ్ల్యూడి చట్టంలోని సెక్షన్ 5(1) కింద తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య ప్రస్తుతం ఉన్న కృష్ణా జలాల వివాదాల ట్రిబ్యునల్-2 (కెడబ్ల్యూడిటి-2)కి మరింత టెర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్ (టిఒఆర్) జారీకి ఆమోదం తెలిపింది. ఇది చట్టపరమైన అభిప్రాయాన్ని స్వీకరించడం, దాని ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం ఫిర్యాదులో అంతర్ రాష్ట్ర నదీ జలాల వివాదాల (ఐఎస్ఆర్‌డబ్ల్యూడి) చట్టం-1956 సెక్షన్ (3) కింద లేవనెత్తిన సమస్యలపై ఆధారపడి ఉంటుంది. కృష్ణా నదీ జలాల వినియోగం, పంపిణీ, నియంత్రణపై రెండు రాష్ట్రాల మధ్య వివాదాల పరిష్కారం తెలంగాణ, ఏపీ రెండు రాష్ట్రాలలో అభివృద్ధికి కొత్త మార్గాలను తెరుస్తుంది. ఈ రెండు రాష్ట్రాల ప్రజలకు ప్రయోజనకరంగా ఉంటుంది" అని తెలిపారు.

"ఐఎస్ఆర్‌డబ్ల్యూడి చట్టం-1956 సెక్షన్ 3 ప్రకారం రాష్ట్రాలు చేసిన అభ్యర్థనలపై కేంద్ర ప్రభుత్వం 2004 ఏప్రిల్ 2న కృష్ణా జల వివాదాల ట్రిబ్యునల్-2ని ఏర్పాటు చేసింది. తదనంతరం 2014 జూన్ 2న ఆంధ్రప్రదేశ్ విభజన జరిగి తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం (ఏపీఆర్ఏ)-2014లోని సెక్షన్ 89 ప్రకారం, ఏపీఆర్ఏ-2014లోని పేర్కొన్న సెక్షన్‌లోని క్లాజులు (ఎ), (బి)లను పరిష్కరించడానికి కెడబ్ల్యూడిటి-2 పదవీకాలం పొడిగించబడింది" అని అన్నారు.

"తదనంతరం, తెలంగాణ ప్రభుత్వం 2014 జులై 14న కేంద్ర జలవనరుల విభాగం, జలశక్తి మంత్రిత్వ శాఖలకు ఫిర్యాదును పంపింది. కృష్ణా నదీ జలాల వినియోగం, పంపిణీ, నియంత్రణపై వివాదాన్ని ఇది స్పష్టం చేసింది. 2015లో సుప్రీం కోర్టులో తెలంగాణ రాష్ట్రం రిట్ పిటీషన్ దాఖలు చేసింది. 2018లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య ట్రిబ్యునల్ పరిధిని మాత్రమే పరిమితం చేయాలని తెలంగాణ రాష్ట్రం కేంద్ర జలవనరుల విభాగం, జలశక్తి మంత్రిత్వ శాఖలను కోరింది.

ఆ తరువాత ఈ విషయం 2020లో జలశక్తి మంత్రి ఆధ్వర్యంలో జరిగిన రెండో అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో చర్చించారు. రెండో అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో చర్చించినట్లుగా తెలంగాణ రాష్ట్రం 2021లో రిట్ పిటిషన్‌ను ఉపసంహరించుకుంది. తదనంతరం ఈ విషయంలో జలవనరులు విభాగం న్యాయ మంత్రిత్వ శాఖను చట్టపరమైన అభిప్రాయాన్ని కోరింది" అని తెలిపారు.

కులగణనతో బీజేపీకీ కలవరం

(మొదటిపేజీ తరువాయి)

విజయం సాధించే అవకాశం ఉంటుంది. అయితే ప్రతి పక్షాలు ఓబీసీలలోకి చొచ్చుకుపోతు న్నాయి. 2019 లోక్‌సభ ఎన్నికలలో ఓబీసీలలో 44% మంది బీజేపీకి ఓటు వేశారు. కొన్ని రాష్ట్రాల జనాభాలో ఓబీసీలే అధికం. వివిధ రాష్ట్రాలలో ముఖ్య మంత్రి పదవులు నిర్వహిస్తున్న సిద్ధరామయ్య, స్టాలిన్, పినరయి విజయన్, భూపేష్ బాఘేల్, అశోక్ గెహ్లాట్ ఓబీసీలే. అయితే ఓబీసీలలో కొన్ని కులాలే ఆధిపత్యం చెలాయిస్తున్నాయి. రాజస్థాన్‌లో తన కులానికి పెద్దగా ప్రాధాన్యత లేదని ముఖ్య మంత్రి గెహ్లాట్ గత వారం వ్యాఖ్యానించారు కూడా. ఇదిలావుంటే మోడీ ప్రభుత్వం ఓబీసీలకు పెద్దగా ప్రాధాన్యత ఇవ్వడం లేదని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ ఇటీవల గణాంకాలతో సహా ఆరోపించారు. కేంద్రంలో 90 మంది కార్యదర్శులుంటే వారిలో ముగ్గురు మాత్రమే ఓబీసీలని గుర్తు చేశారు. తాను ఓబీసీల పార్టీనని గొప్పలు చెప్పుకునే బీజేపీకి ఈ గణాంకాలు మింగుడు పడడం లేదు.

ముస్లిం రిజర్వేషన్లపై తప్పటడుగులు

ముస్లింలకు వ్యతిరేకంగా దేశ ప్రజలందరినీ సంఘటితపరచి, తద్వారా ఎన్నికలలో ప్రయోజనం పొందాలని బీజేపీ ఎత్తుగడలు వేస్తో ంది. ముస్లింలకు రిజర్వేషన్లు అవసరమే లేదని వితండవాదం చేస్తోం ది. అయితే అదృష్ట వశాత్తూ ఆ పార్టీ పాచిక పార లేదు. ముస్లింలలో వెనుక బడిన వారికి రిజర్వేషన్లు ఎందుకు ఇవ్వ కూడదని సుప్రీంకోర్టు ప్రశ్నిం చింది. కర్నాటకలో మొన్నటి వరకూ అధికారం చెలాయించిన బసవ రాజ్ బొమ్మై ప్రభుత్వం సుప్రీం కోర్టు ధర్మాసనం అడిగిన ప్రశ్నలకు జవాబు చెప్పలేక ముస్లింలకు రిజర్వేషన్లు ఇవ్వరాదన్న తన విధానాన్ని పక్కన పెట్టింది. ముస్లింలకు రిజర్వేషన్లు ఇవ్వడం రాజ్యాంగ విరుద్ధమని సాక్షాత్తూ కేంద్ర హోం మంత్రి అమిత్ షా చెప్పారు.

ఉప-వర్గీకరణ జరిపితే...

ఓబీసీలకు సంబంధించి జాతీయ స్థాయిలో రోహిణి కమిషన్ ఇచ్చిన నివేదిక, ఉత్తరప్రదేశ్‌లో సామాజిక న్యాయ కమిటీ ఇచ్చిన నివేదిక ప్రస్తుతం బీజేపీ పరిశీలనలో ఉన్నాయి. ఈ రెండూ ఓబీసీలలో ఉప-వర్గీకరణ జరపాలని సిఫార్సు చేశాయి. అయితే ఒకప్పుడు జనసంఘ్ దీనిని వ్యతిరేకించింది. అయినప్పటికీ బీహార్, కేరళ, కర్నాటకలో దీనిని అమలు చేశారు. ప్రస్తు తం 11 రాష్ట్రాలలో ఓబీసీలలో ఉప-వర్గీకరణ అమలులో ఉంది. 2019 ఎన్నికల తర్వాత దేశంలో రాజకీయ ముఖచిత్రం మారిపోయింది. 2019లో బీజేపీకి వచ్చిన ఓట్లలో 44% ఓట్లు ఓబీసీలలోని అన్ని కులాల వారివీ కలిసి ఉన్నా యి. ఇప్పుడు ఓబీసీలలో ఉప -వర్గీకరణ జరి పితే బీజేపీకి లేనిపోని తల నెప్పులు ఎదురవుతాయి. ఓబీసీలను ఓ తరగతి గా విభజించేం దుకు ఆ పార్టీ చేస్తున్న ప్రయత్నాలు ఇప్పటి వర కూ విజయవంతమే అయ్యాయి. ఆ పార్టీ చిన్న చిన్న ఓబీసీలను ఆకర్షిస్తోంది. అదే సమయంలో ఓబీసీలు సంఘటితం కాకుండా ప్రయత్ని స్తోంది.

ఆర్థిక సమాచారం ఏది?

సర్వే వివరాలు బయటపెట్టని నితీష్ ప్రభుత్వం

దేశంలోనే మొట్టమొదటిసారిగా బీహార్ లోని నితీష్ కుమార్ ప్రభుత్వం కులగణన నిర్వ హించి, ఫలితాలు ప్రకటించింది. అయితే కుల గణనతో పాటు సామాజిక- ఆర్థిక సమాచా రాన్ని కూడా సేకరించినప్పటికీ దానిని బయట పెట్టలేదు. ఇందుకు నితీష్ ప్రభుత్వం ఎలాంటి కారణాలు చెప్పడం లేదు. కులగణన వివరాలు వెల్లడించి, సామాజిక ఆర్థిక సర్వే సమాచారాన్ని గోప్యంగా ఉంచడం వల్ల ఏ కులం వారు అభివృద్ధి చెందారో, ఏ కులం వెనుక బడి ఉన్నదో తెలియడం లేదు. కుల గణాంకాలు కేవలం రాజకీయ ప్రయోజనాలకు మాత్రమే ఉపయోగ పడతాయి తప్పించి వాటివల్ల వేరే ఉపయోగం ఏమీ ఉండదు. కులాల ఆర్థిక పరిస్థితులు తెలిసి నప్పుడే దానికి అనుగుణంగా ప్రభుత్వం సంక్షేమ పథకాలను రూపొందించుకొని, అమ లు చేయడం సాధ్యపడుతుంది. ఆర్థిక సమాచా రాన్ని బయటపెడితే కుల రాజకీయాల స్థానంలో 'ఆర్థిక' రాజకీయాలు ముందుకు వస్తాయి. ఆయా కులాల వారు తమకు ఎన్నికల రాజకీ యాల్లో సముచిత ప్రాధాన్యత కల్పించాలని, ప్రభుత్వ పథకాలు వర్తింపజేయాలని డిమాండ్ చేస్తారు. కులగణన వివరాలు విడుదల చేసిన తర్వాత ముఖ్యమంత్రి నితీష్ కుమార్ అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో పాల్గొన్న ప్రతిపక్ష పార్టీలు సామాజిక-ఆర్థిక సర్వే వివరాలు కూడా బయటపెట్టాలని డిమాండ్ చేశాయి. మైనారిటీ లలో చీలిక తెచ్చేందుకు నితీష్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని కొన్ని పార్టీలు ఆరోపించాయి కూడా. దీనిపై నితీష్ సమాధాన మిస్తూ 45 రోజుల్లో ఆర్థిక సర్వే వివరాలు బయటపెడతామని చెప్పారు. నవంబర్- డిసెంబర్ నెలల్లో జరిగే బీహార్ శాసనసభ శీతాకాల సమావేశాల్లో సామాజిక-ఆర్థిక సర్వే వివరాలు ప్రవేశపెట్టే అవకాశం ఉంది. బీహార్ రాజ కీయాల్లో ఓబీసీల ఆధిపత్యం కొనసాగుతోంది. రాష్ట్రంలో ఓబీసీల జనాభా 10% పెరిగింది. ఓబీసీలలో కుర్మీలు, యాదవుల సంఖ్య అధికం. ముఖ్యమంత్రి నితీష్ కుమార్ కుర్మీ కాగా ఉప ముఖ్యమంత్రి తేజస్వి యాదవ్ యాదవ కులానికి చెందిన వారు.

న్యూస్‌క్లిక్‌పై దాడి ఫాసిస్టు చర్య : ప్రజాపంథా

నవతెలంగాణ బ్యూరో- హైదరాబాద్

ప్రముఖ వార్తా పోర్టల్ న్యూస్‌క్లిక్‌పై ఢిల్లీ పోలీసులు దాడి చేయడం ఫాసిస్టు చర్య అని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు విమర్శించారు. 37 చోట్ల సోదాలు చేసి, ఎడిటర్ పుర్కాయస్థను అరెస్టు చేయడం అక్రమమని బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇది మీడియా హక్కుల మీద, పత్రికా స్వేచ్ఛ మీద జరిగిన దౌర్జన్యమని విమర్శించారు. మోడీ ప్రభుత్వం స్వతంత్ర గొంతులను, కలాలను నలిపేయాలనే పథకం అమల్లో భాగమే ఈ దాడులని తెలిపారు. మోడీ మీడియాగా ఉండాలన్నది వారి ఆలోచనఅని పేర్కొన్నారు. ప్రశ్నించడాన్నే భరించలేక పోతున్నారని తెలిపారు. మీడియా, జర్నలిస్టులు, ప్రజాస్వామిక కార్యకర్తలపై జరుగుతున్న ఈ దాడులు, అక్రమ కేసులకు వ్యతిరేకంగా పౌర, ప్రజాస్వామిక సమాజం గొంతెత్తి నిరసించాలని కోరారు.

తేలని న్యాయ పంచాయితీ

న్యూఢిల్లీ : బీహార్‌లో జరిగిన కులగణన వివరాలను గాంధీ జయంతి రోజున ప్రభుత్వం ప్రకటించింది. అయితే కులగణన జరపాలని నితీష్ కుమార్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని సవాలు చేస్తూ న్యాయస్థానాలలో దాఖలైన పిటిషన్లపై ఇప్పటికీ నిర్ణయం వెలువడలేదు. దీనిపై సుప్రీంకోర్టు తుది తీర్పు ఇవ్వాల్సి ఉంది. గోప్యతకు సంబంధించి గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును కులగణన ఉల్లంఘిస్తోందని, పైగా సర్వే పేరుతో గణాంక సేకరణ జరిపారని, ఇది రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో లేని విషయమని పిటిషనర్లు వాదించారు.

కులగణనను వ్యతిరేకిస్తూ జనవరిలో సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలైనప్పటికీ వాటిపై విచారణ జరిపేందుకు న్యాయస్థానం నిరాకరించింది. ముందుగా హైకోర్టును ఆశ్రయించాలని సూచించింది. దీంతో సర్వే నోటిఫికేషన్‌ను రద్దు చేయాలని కోరుతూ పాట్నా హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై ఏప్రిల్ 18న విచారణ జరిపిన హైకోర్టు తాత్కాలిక ఊరట కల్పించాలన్న పిటిషనర్ల అభ్యర్థనను మౌఖికంగా తోసిపుచ్చింది. దీనిని వ్యతిరేకిస్తూ పిటిషనర్లు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనిని విచారించిన అత్యున్నత న్యాయస్థానం పిటిషనర్ల తాజా దరఖాస్తుపై సాధ్యమైనంత త్వరగా నిర్ణయం తీసుకోవాలని హైకోర్టుకు సూచించింది.

దీనిపై మే 4న విచారణ జరిపిన పాట్నా హైకోర్టు సర్వేను నిలిపి వేయాలంటూ ఆదేశించింది. బీహార్ ప్రభుత్వ చర్య పార్లమెంట్ అధికారాలలో జోక్యం చేసుకోవడమే అవుతుందని, ఈ ప్రక్రియ గణాంకాల సేకరణే అవుతుందని స్పష్టం చేసింది. కుల ఆధారిత సర్వేను నిర్వయించే అధికారం రాష్ట్రాలకు లేదని తెలిపింది. హైకోర్టు ఆదేశాలను బీహార్ ప్రభుత్వం సుప్రీంలో సవాలు చేసింది. అయితే స్టే ఎత్తివేతకు న్యాయమూర్తులు నిరాకరించారు. సర్వే పేరుతో గణాంక సేకరణ జరిగిందా లేదా అనే విషయాన్ని పరిశీలించాల్సి ఉన్నదని తెలిపింది. ఈ వ్యవహారంపై పాట్నా హైకోర్టు ఆగస్ట్ 1న మరోసారి విచారణ జరిపింది. సర్వేను సమర్థిస్తూ ఆదేశాలు జారీ చేసింది. దీనిపై పిటిషనర్లు మరోసారి సుప్రీంకోర్టు తలుపు తట్టారు. ప్రస్తుతం వీటిపై న్యాయస్థానం తీర్పు ఇవ్వాల్సి ఉంది.

బీహార్ బాటలో ఒడిశా..!

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ బాటలో ఒడిశా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ నడుస్తున్నారు. బీహార్ లో ఇటీవల కుల గణన నివేదికను ఆ రాష్ట్ర ప్రభుత్వం బయటపెట్టింది. లోక్‌సభ ఎన్నికలకు ముందే నవీన్ పట్నాయక్ ప్రభుత్వం కుల గణన చేపట్టి సర్వే వివరాలు విడుదల చేయాలని భావిస్తోంది. ఇందులో భాగంగా తొలుత వెనకబడిన తరగతుల జనాభా గణనకు పూనుకుంది. ఇప్పటికే రంగంలోకి దిగిన అధికారులు విస్తృతంగా సర్వే చేస్తున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను త్వరలో విడుదల చేయనున్నట్టు తెలుస్తోంది. ఓబీసీ గణనపై తమ ప్రభుత్వం కమిట్ మెంట్ తో ఉందని బిజు జనతాదళ్ ఎమ్మెల్యే ఒకరు వ్యాఖ్యానించారు. అదే సమయంలో బీహార్ ప్రభుత్వం కుల గణన సర్వే నివేదిక విడుదల చేయడంతో దేశ వ్యాప్తంగా మళ్లీ చర్చ మొదలైంది. ఆ సర్వే ప్రకారం.. బీహార్ లో 63 శాతం జనాభా ఓబీసీ, ఈబీసీలే ఉన్నారు. ఒడిశాలో ఈ ప్రక్రియ పూర్తయ్యాక మిగతా రాష్ట్రాలపై సైతం కుల గణన చేయాలని ఒత్తిడి చేసే అవకాశం ఉంది. అసోంలో మాత్రం మైనార్టీల(ముస్లిం) జన గణనను ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ చేపట్టారు.

15 శాతం ఐఆర్ ప్రకటించాలి

సీఎస్ ఓఎస్డీ విద్యాసాగర్‌కు యూఎస్‌పీసీ వినతి

నవతెలంగాణబ్యూరో- హైదరాబాద్



రాష్ట్రంలోని ఉద్యోగులు, ఉపా ధ్యాయులు, పెన్షనర్లకు ఐదు శాతం మధ్యంతర భృతి (ఐఆర్) ప్రకటిం చడం పట్ల తీవ్ర అసంతృప్తి ఉందని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఎస్‌పీసీ) విమర్శించింది. 15 శాతానికి తగ్గకుండా ఐఆర్ ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్య దర్శి (సీఎస్) ఓఎస్డీ విద్యాసాగర్‌ను బుధవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో యూఎస్‌పీసీ స్టీరింగ్ కమిటీ సభ్యులు కె జంగయ్య, చావ రవి, వై అశోక్‌కుమార్, పి నాగిరెడ్డి, టి లింగారెడ్డి, రామకృష్ణ, టి లక్ష్మారెడ్డి కలిసి వినతిపత్రం సమర్పించారు. రెండో పీఆర్సీ కమిటీని నియమించ డాన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు. ఐదు శాతం ఐఆర్ ప్రకటించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని పేర్కొన్నారు. ఇప్పుడున్న జీవన వ్యయ ప్రమాణాలు, పెరిగిన నిత్యావసరాల ధరలకు అనుగుణంగా ఉద్యోగులు గౌరవప్రదంగా జీవించడానికి వీలుగా వేతనాలను నిర్ణయించాలని కోరారు.

2023, జులై ఒకటి నుంచి అమలు జరగాల్సిన పీఆర్సీ ఆలస్యం అవుతున్న సందర్భంగా ఐఆర్ ప్రకటించా రని తెలిపారు. ముఖ్య మంత్రి కేసీఆర్ పలు సందర్భాల్లో ఉద్యోగుల గౌరవప్రదమైన జీవితం కోసం మంచి వేతనాలు ఇస్తామని ప్రకటించారని గుర్తు చేశారు. కానీ ఇటీవల ప్రకటిం చిన ఐఆర్ అందుక నుగుణంగా లేకపోగా ఉద్యోగులను అవమా నించేలా ఉందని విమర్శించారు. ఐదు శాతం ఐఆర్‌ను సవరించి కనీసం 15 శాతం మంజూరు చేయాలని కోరారు.

తెలంగాణ ప్రభుత్వం
రహదారులు & భవనముల శాఖ
ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (ఆర్&బి) వారి కార్యాలయం, ఈస్ట్ బిల్డింగ్స్ డివిజన్, ఎస్ గార్డ్స్, హైదరాబాద్
ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన
నిట్ నెం.05/ఏఇఇ2/బిబి/ఇబిడి/2023-24/ఇ-ప్రొకు/1062, తేది: 30.09.2023
పని పేరు: తెలంగాణ సెక్రటేరియేట్ ఆవరణ, హైదరాబాద్‌లో క్యాంటీన్ సౌత్ ఎన్సిల్లరీ బిల్డింగ్స్‌లో న్యూ క్యాంటీన్, ఆర్.ఓ. ప్లాంట్ మరియు ఇతర సివిల్ పనులను చేపట్టుటకు అవసరమైన ఈక్విప్‌మెంట్ సరఫరా, ఫ్యాబ్రికేషన్, ఇన్‌స్టాలేషన్. ఈసీవి: రూ.35,59,471/-, బిడ్ సమర్పించు ప్రారంభ తేది& సమయం: 05.10.2023న మ.2.30గం.ల నుండి, బిడ్ సమర్పించు ముగింపు తేది& సమయం: 13.10.2023న మ.2.30గం.ల వరకు. బిడ్ ఎవల్యూషన్ తెరుచు తేది& సమయం: 18.10.2023న మ.3.00గం.ల తరువాత. తదుపరి వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ అనగా www.tender.telangana.gov.in ను దర్శించండి.
ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (ఆర్&బి), ఈస్ట్ బిల్డింగ్స్ డివిజన్, హైదరాబాద్
DIPR R.O.No.1960-DP/CL/ADVT/1/2023-24, Dt: 04.10.2023

DAVID MEMORIAL INSTITUTE OF MANAGEMENT
(Pioneer in Management Education (MBA), Estd. 1997)
12-13-1275, Lalapet Road, Tarnaka, Secunderabad - 17
Approved by AICTE Affiliated to O.U. (Ch-Minority)
Ph: 040-27016340 / 6303403300 Web: www.davidmemorial.in
NOTIFICATION FOR CAT - B (MANAGEMENT) SEATS – 2023.
Students are invited to apply by submitting the prescribed application to be purchased from our campus or download from the web for Rs 500/-. Eligibility norms strictly as prescribed by TSCHE.
LAST DATE : ON OR BEFORE 10.10.2023 PRINCIPAL

nido HOME FINANCE
నిడో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్
(గతంలో ఎడెల్వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ అని పిలిచేవారు)
రిజిస్టర్డ్ ఆఫీస్ : 5వ అంతస్తు టవర్ 3, వింగ్ 'బి', కోహినూర్ సిటీ మాల్, కోహినూర్ సిటీ, కిరోల్ రోడ్, కుర్లా (పశ్చిమ), ముంబై - 400070
బ్రాంచ్ తరలింపు నోటీసు
బ్రాంచ్ తరలింపుకు సంబంధించి ఫైనాన్షియల్ ఎక్స్‌ప్రెస్‌లో జూలై 13, 2023న ప్రచురించబడిన మా మునుపటి నోటీసుకు కొనసాగింపుగా, మేము, నిడో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో ఎడెల్‌వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ అని పిలువబడింది), దీని ద్వారా మేము సాధారణ ప్రజలకు మరియు మా కస్టమర్‌లకు తెలియచేస్తోంది ఏమి అనగా అక్టోబర్ 16, 2023 నుండి అమల్లోకి వచ్చేలా దిగువ పేర్కొన్న చిరునామాలో మా హైదరాబాద్ శాఖను కొత్త ప్రాంగణానికి మార్చడం.
నిడో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్
(గతంలో ఎడెల్వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ అని పిలిచేవారు)
శ్రీ ప్రశాంత్ సాయి టవర్స్, 3 వ మరియు 4 వ అంతస్తు,
ప్లాట్ నెం.68,మున్సిపల్ నెంబరు 8-2-248,
నాగార్జున హిల్స్, రోడ్ నెం.1, బంజారాహిల్స్,
పంజాగుట్ట దగ్గర, హైదరాబాద్, పిన్ కోడ్ : 500 082, రాష్ట్రం : తెలంగాణ
ఒకవేళ ఏవైనా సందేహాలున్నట్లయితే, మా ప్రస్తుత కస్టమర్ లు దిగువ పేర్కొన్న సంప్రదింపు వివరాలపై మా కేంద్రీకృత కస్టమర్ సర్వీస్ డెస్క్ ని సంప్రదించవచ్చు:
ఇమెయిల్: assistance@nidohomefin.com
కాల్ సెంటర్: 1-800-1026371
(సోమవారం - శుక్రవారం, ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు)
మీ నిరంతర మద్దతు కోసం ఎదురు చూస్తున్నాను.

VAMA INDUSTRIES LIMITED
CIN: L72200TG1985PLC041126.
Regd. Office: Door No. 8-2-248/1/7/78/12,13, Ground Floor, Block-A, Lakshmi Towers, Nagarjuna Hills, Punjagutta, Hyderabad - 500082.
website: www.vamaind.com, E-mail: cs@vamaind.com
ప్రకటన
ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా కంపెనీ యొక్క సభ్యుల 38వ వార్షిక సర్వసభ్య సమావేశం (ఏజిఎం) తేది:30, అక్టోబర్,2023, సోమవారం సాయంత్రం 4-00గంటలకు (ఐఎస్‌టి) వీడియో కాన్ఫరెన్స్ (విసి)/ దృశ్య శ్రవణ మాధ్యమాల ద్వారా (ఓఎవిఎం) ఏజిఎం నోటీసులో పేర్కొన్న నియమాలకు అనుగుణంగా వాణిజ్య నిర్వహణలో భాగంగా నిర్వహించబడును. కంపెనీ యొక్క సభ్యులకు అనగా ఎవరైతే వారి యొక్క ఇ-మెయిల్ ఐడీలను కంపెనీ/డిపాజిటరీల వద్ద రిజిస్టర్ చేసుకున్నారో వారికి ఎలక్ట్రానిక్ మాధ్యమం ద్వారా మరియు ఎవరైతే వారి యొక్క ఇ-మెయిల్ ఐడీలను రిజిస్టర్ చేసుకోలేకపోయారో వారికి భౌతిక రూపంలో ఏజిఎం నోటీసు మరియు 2022-23 ఆర్థిక సంవత్సరం యొక్క వార్షిక నివేదికను పంపబడును.
కంపెనీల చట్టం,2013లోని వర్తింపదగిన నిబంధనలకు అనుగుణంగా విసి/ఓఎవిఎం ద్వారా మాత్రమే సమావేశం నిర్వహించబడును, సెబి (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్, 2015 మరియు సర్క్యులర్స్‌కు అనుగుణంగా 25,సెప్టెంబర్,2023, 28,డిసెంబర్, 2022, 05,మే,2022, 14,డిసెంబర్,2021, 13,జనవరి,2021 మరియు 5,మే,2020 మరియు దీనితో పాటుగా చదవదగిన సర్క్యులర్స్ తేది:8,ఏప్రిల్, 2020, 13,ఏప్రిల్,2020 కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ద్వారా జారీ చేయబడిన సర్క్యులర్స్ (ఎంసిఎ) (వీటన్నింటిని కలుపుకొని 'ఎంసిఎ సర్క్యులర్స్'గా పిలవాలి) మరియు సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా ద్వారా జారీ చేయబడిన సర్క్యులర్స్, ఎప్పటికప్పుడు జారీ చేయబడిన సర్క్యులర్స్‌కు అనుగుణంగా నిర్వహించబడును. ఏజిఎం నోటీసు మరియు వార్షిక నివేదిక కంపెనీ యొక్క కార్పొరేట్ వెబ్‌సైట్ www.vamaind.com వద్ద స్టాక్ ఎక్స్ఛేంజ్ యొక్క వెబ్‌సైట్ www.bseindia.com వద్ద మరియు సీడీఎస్ఎల్ యొక్క వెబ్‌సైట్ www.cdslindia.comలో అందుబాటులో ఉన్నది.
కంపెనీలో భౌతిక రూపంలో వాటాలను కలిగివున్న వారు లేదా కంపెనీ వద్ద ఎవరైనా వారి యొక్క ఇ-మెయిల్ ఐడీలను రిజిస్టర్ చేసుకోలేదో వారంతా కంపెనీ వద్ద యొక్క ఏజిఎం నిర్వహణ నిమిత్తం నిర్వహించాలి, ఈ క్రమంలో పేరు మరియు ఫోలియో నెం./డిపి ఐడి మరియు క్లయింట్ ఐడిని bsshyd@bigshareonline.com వద్ద మెయిల్ చేయాలి (కంపెనీ యొక్క రిజిస్ట్రార్ అండ్ ట్రాన్స్‌ఫర్ ఏజెంట్ యొక్క ఇ-మెయిల్).
వాటాదారులంతా ఎవరైతే వారి యొక్క ఇ-మెయిల్ అడ్రస్‌లను డిపాజిటరీల వద్ద రిజిస్టర్ చేసుకోలేకపోయారో వారంతా ఇ-ఓటింగ్ కోసం పొందాల్సిన లాగిన్ క్రెడెన్షియల్స్ పొందేందుకు అనుసరించాల్సిన పద్ధతులు నోటీసులో పేర్కొనబడినవి.
భౌతిక రూపంలో వాటాలను కలిగివున్నవారు:
కంపెనీలో భౌతిక రూపంలో వాటాలున్నవారంతా ఫోలియో నెంబర్,వాటాదారుడి పేరు, స్కాన్ చేసిన షేర్ సర్టిఫికేట్ (ముందు మరియు వెనుక భాగం), పాన్ (స్వీయ ధ్రువీకరణతో కూడిన స్కాన్ చేసిన పాన్ కార్డు), ఆధార్ (స్వీయధ్రువీకరణతో కూడిన స్కాన్ చేసిన ఆధార్ కార్డు కాపీ)ని కంపెనీ యొక్క సెక్రెటరీకి cs@vamaind.comమెయిల్ వద్ద పంపించాలి. లేదా కంపెనీ యొక్క రిజిస్ట్రార్ అండ్ షేర్ ట్రాన్స్‌ఫర్ సర్టిఫికేట్‌ను bsshyd@bigshareonline.com వద్ద నమోదు చేయాలి.
డీమాట్ రూపంలో వాటాలను కలిగివున్నవారు:
దయచేసి డీమాట్ అకౌంట్ వివరాలను నమోదు చేయాలి (సిడిఎస్‌ఎల్-16 అంకెల లబ్దిదారులైన ఐడి లేదా ఎన్ఎస్‌డిఎల్-16 డిజిట్ డిపిఐడి+సిఎల్ఐడి), పేరు, క్లయింట్ సర్వర్ యొక్క కాపీ లేదా కన్సాలిడేటెడ్ అకౌంట్ స్టేట్‌మెంట్ యొక్క కాపీ, పాన్ (స్వీయ ధ్రువీకరణతో కూడిన పాన్ కార్డు యొక్క కాపీ), ఆధార్ (స్వీయ ధ్రువీకరణతో కూడిన స్కాన్ చేసిన ఆధార్ కార్డు)ను కంపెనీ యొక్క సెక్రెటరీ యొక్క మెయిల్ ఐడి cs@vamaind.com వద్ద పంపించాలి (లేదా) కంపెనీ యొక్క రిజిస్ట్రార్ అండ్ ట్రాన్స్‌ఫర్ ఏజెంట్ bsshyd@bigshareonline.com వద్ద పంపించాలి. దీనికి ప్రత్యామ్నాయంగా, సంబంధిత డిపాజిటరీ పార్టిసిపెంట్స్ వద్ద ఇ-మెయిల్ ఐడి& మొబైల్ నెంబర్‌ను అప్డేట్ చేసుకోవాలి, డిపాజిటరీల ద్వారా వర్చువల్ మీటింగ్‌కు హాజరయ్యేందుకు ఇ-ఓటింగ్ కోసం ఇది కచ్చితంగా అనుసరించాల్సి ఉంటుంది. కంపెనీ సెక్రెటరీ వారు సిడిఎస్ఎల్ వారితో సమన్వయం చేసుకోవాలి మరియు పైన పేర్కొన్న వాటాదారులందరికీ లాగిన్ క్రెడెన్షియల్స్ ఏర్పాటు చేయాల్సి ఉంటుంది.
పూర్తి వివరాల కోసం, వాటాదారులంతా వార్షిక నివేదికలోని "ఇ-ఓటింగ్" సెక్షన్ వద్ద రిఫర్ చేసుకోవాలి. ఇంకనూ, సభ్యులంతా శ్రీ కల్లేపల్లి భరత్‌కుమార్ గారిని, కంపెనీ సెక్రటరీ మరియు కాంప్లియన్స్ అధికారి గారిని నోటీసు స్వీకరణకు సంబంధించి మరియు వార్షిక నివేదిక గురించి సంప్రదించాలి లేదా ఇ-మెయిల్ ఐడి: cs@vamaind.com పై సంప్రదించవచ్చును.
బోర్డు ఆదేశాల మేరకు
సం/-
వి. అచ్యుత రామ రాజు
మేనేజింగ్ డైరెక్టర్
డిఐఎన్: 00997493
తేది:04-10-2023
ప్రదేశం : హైదరాబాద్

JM FINANCIAL
జెఎం ఫైనాన్షియల్ అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్
కార్పొరేట్ ఐడెంటి నెంబర్: యు67190ఎంహెచ్2007పిఎల్‌సి74287
రిజిష్టర్డ్ కార్యాలయం చిరునామా: 7వ అంతస్తు, సినెర్జీ, అప్పాసాహెబ్ మరాఠె మార్గ్, ప్రభాదేవి, ముంబయి-400025, టెలిఫోన్: +91 22 6630 3030,
ఫ్యాక్స్: +911 22 6630 3233, www.jmfinancialarc.com
డిమాండ్ నోటీసు
ఏదైతే, క్రింది సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002లోని సెక్షన్ 13(2) ప్రకారం మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ ద పిరామల్ క్యాపిటల్ & హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇంతకుముందు దీవాన్ హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్) యొక్క అధీకృత అధికారి లోన్ యొక్క పూల్‌ను పొందారు (దిగువ పేర్కొన్న రుణాలను కలుపుకొని) రెండింటిని కలుపుకొని దిగువ పేర్కొన్న సెక్యూరిటీ ఇంటరెస్ట్‌ను కలుపుకొని అన్ని రకాల హక్కులు, టైటిల్ మరియు ఇంటరెస్ట్‌తో పాటుగా ఎక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం,2002 ("సర్ఫేసి యాక్ట్")లోని సెక్షన్ 5(1)(బి) ప్రకారం జెఎంఎఫ్ఎఆర్‌సి(జెఎం) పేరిట (ఇప్పటి నుంచి దీన్ని అసైనీగా రిఫర్ చేసుకోవాలి). దిగువ సంతకందారు (జెఎం) అసైనీ యొక్క అధీకృత అధికారి, సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం,2002 (సంబంధిత చట్టం) ద్వారా సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, అధీకృత అధికారి సదరు యాక్ట్‌లోని సెక్షన్ 13(2) ప్రకారం బకాయిలను తిరిగి చెల్లించాలని కోరుతూ రుణగ్రహీత(లు) ("సంబంధిత రుణగ్రహీతలు") డిమాండ్ నోటీసు జారీ చేశారు.సంబంధిత డిమాండ్ నోటీసుల్లో చెల్లించాల్సిన బకాయి గురించి దిగువ చూపబడింది. పైన పేర్కొన్న దానికి అనుగుణంగా, ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమేమనగా, రుణగ్రహీత(లు) జెఎం వారికి చెల్లించాల్సిన బకాయిని ఈ ప్రకటన జారీ చేయబడిన తేదీ నుంచి 60రోజుల్లోపు తిరిగి చెల్లించాల్సి ఉంటుంది. చెల్లించాల్సిన బకాయిల మొత్తాలు దిగువ చూపబడినవి, సదరు మొత్తాన్ని భవిష్య వడ్డీతో పాటుగా కలుపుకొని డిమాండ్ నోటీసులో పేర్కొన్న విధంగా దిగువ పేర్కొన్న తేదీ/లకు అనుగుణంగా బకాయి చెల్లింపు తేదీ నాటికి లెక్కించి తిరిగి చెల్లించవలెను. సదరు మొత్తాన్ని రుణ ఒప్పందంలోని డాక్యుమెంట్లు/లేఖనములకు అనుగుణంగా ఒకవేళ రుణగ్రహీత(లు) ద్వారా జారీ చేయబడి ఉన్నట్టయితే దీనిలోని నిబంధనలకు అనుగుణంగా తిరిగి చెల్లించాల్సి ఉంటుంది. రుణాల యొక్క బకాయికి సంబంధించి సెక్యూరిటీగా దిగువ పేర్కొన్న రుణగ్రహీతలకు సంబంధించిన ఆస్తులు జెఎం వద్ద తనఖాపెట్టబడినవి.

రుణగ్రహీత(లు), హామీదారుడు(లు) యొక్క పేరు	డిమాండ్ నోటీసు తేదీ మరియు ఎన్‌పిఎ తేదీతో పాటుగా మొత్తం	సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరాలు (స్థిరాస్తి)
(ఎల్‌సి నెం.211హెచ్‌వైబి34721 హైదరాబాద్-అమీర్‌పేట్ (బ్రాంచ్) అతలూరి శ్రీకాంత్ (రుణగ్రహీత)	29-08-2023 / రూ.2033983/- (రూపాయలు ఇరవై లక్షల ముప్పై మూడు వేల తొమ్మిది వందల ఎనభై మూడు మాత్రమే) ఎన్‌పిఎ (09-07-2023)	యూనిట్ నెం.ఎ3-507, ఐదో అంతస్తు, ఎ3 బ్లాక్ ఇందు ఆరణ్య, సర్వే నెం.117, బండ్లగూడ, తట్టిఅన్నారం గ్రామం, హయత్‌నగర్ మండలం, హైదరాబాద్, తెలంగాణ-501505.
(ఎల్‌సి నెం.18600000521 ఎఎస్ రావు నగర్ (బ్రాంచ్) రామకృష్ణ రెడ్డి మారిఎన్‌ట్టిఇ (రుణగ్రహీత) అనసూయమ్మ మరికంటి (సహ-రుణగ్రహీత1)	29-08-2023 / రూ.1902705/- (రూపాయలు పందొమ్మిది లక్షల రెండు వేల ఏడు వందల ఐదు మాత్రమే) ఎన్‌పిఎ (05-01-2023)	ప్లాట్ నెం.35లోని నివాసం (డబ్ల్యుపి) ప్లాట్ నెం.36 (ఎస్.డబ్ల్యుపి) సర్వే నెం.83,84,107, చెంగిచర్ల, ఘట్‌కేసర్, రంగారెడ్డి, రంగారెడ్డి, తెలంగాణ-501301.
(ఎల్‌సి నెం.08500004004 హైదరాబాద్ మెట్రో (బ్రాంచ్) రోహిణి వ్యెంచర్స్ ప్రయివేట్ లిమిటెడ్ (రుణగ్రహీత) విద్యాసాగర్ రెడ్డి మదుద్వాసన్ ముద్దసాని (సహ-రుణగ్రహీత 1) రమాదేవి ముద్దసాని (సహ-రుణగ్రహీత) అపూర్వ రెడ్డి అనంతుల (హామీదారుడు1) మకరంద్ ముద్దసాని (హామీదారుడు2)	29-08-2023 / రూ.13501658/- (రూపాయలు ఒక కోటి ముప్పై ఐదు లక్షల ఒక వేయి ఆరు వందల యాభై ఎనిమిది మాత్రమే) ఎన్‌పిఎ (09-12-2022)	ప్లాట్ నెం.10,11,17&18, వార్డు నెం.2, బ్లాక్ నెం.3, న్యూ నాగోల్ కాలనీ, నాగోల్ గ్రామం, ఉప్పల్ మండలం, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్, తెలంగాణ-500035.

పైన పేర్కొన్న విధంగా జెఎం వారికి సంబంధిత రుణగ్రహీతలు బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమైనట్టయితే, సంబంధిత యాక్ట్‌లోని సెక్షన్ 13(4) ప్రకారం జెఎం వారు సదరు సెక్యూరిటీ ఆస్తులకు సంబంధించి వర్తింపదగిన నిబంధనలకు అనుగుణంగా ముందుకెళ్తారని తెలియజేయనైనది. ఈక్రమంలో అయ్యే రిస్కులు, అయ్యే వ్యయప్రయాసలను రుణగ్రహీతలే భరించాల్సి ఉంటుందని తెలియజేయనైనది. సంబంధిత రుణగ్రహీతలు పైన పేర్కొన్న సంబంధిత యాక్ట్ ప్రకారం ఆస్తులను ఇతరుల పేరిట బదలాయించడం, విక్రయించడం, లీజుకు ఇవ్వడం లేదా మరేఇతర మార్గాల ద్వారా లావాదేవీలకు పాల్పడటం నిషేధించబడింది, ఎలాంటి కార్యకలాపాలను చేపట్టాలని భావించినా కచ్చితంగా జెఎం వారి నుంచి లిఖిత పూర్వకంగా అనుమతి పొందాల్సి ఉంటుంది. పైన పేర్కొన్న యాక్ట్‌లోని నిబంధనలను ఎవరైనా ఉల్లంఘించినా, అతిక్రమించినా సదరు యాక్ట్‌లోని నిబంధనల మేరకు వారంతా శిక్షించబడతారు మరియు/లేదా జరిమానా విధించబడతారని తెలియజేయనైనది.
సం/- (అధీకృత అధికారి)
జెఎం ఫైనాన్షియల్ అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్
ప్రదేశం: తెలంగాణ
తేది:05-10-2023

homefirst We'll take you home
Home First Finance Company India Limited,
CIN:L65990MH2010PLC240703, Website: homefirstindia.com
Phone No.: 18003008425 Email ID: loanfirst@homefirstindia.com
అనుబంధం-4-ఎ (రూల్ 8(6)కి నియమాలను చూడండి)
స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన
ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)తో చదువబడే ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన ఇందుమూలంగా సర్వజనులకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలకు ప్రకటన ఇవ్వడమేమనగా, కాలం (3) ప్రకారం దిగువ నిర్దిష్ట ఆస్తులను కాలం (2) ప్రకారం సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తాకట్టుపెట్టబడినది/ చార్జ్‌చేయబడినది, ఇందు దిగువ వివరించిన దానిబకాయి ప్లస్ వడ్డీ రియలైజేషన్ కొరకు హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిచే భౌతికంగా స్వాధీనంచేసుకోబడినది మరియు ఆ విధంగా బకాయిలను తిరిగి చెల్లించుటలో విఫలంచెందినట్లైతే, క్రింది సంతకందారు ఇందు దిగువ వివరించినట్లు "ఏది ఎక్కడ ఎలా ఉన్నది మరియు అది అక్కడ అలాగే" ప్రాతిపదికన సదరు ఆస్తులను అమ్మటు ద్వారా బకాయిలను రాబట్టుదురు. హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్ వారికి బకాయి కాలం (1) ప్రకారం రుణగ్రహీత/ మరియు సహ-రుణగ్రహీత నుండి బకాయిని రాబట్టుటకు సదరు చట్టం యొక్క సెక్షన్ 13(12) క్రింద క్రింది సంతకందారు అధికారాలను వినియోగిస్తారు.

క్ర. సం.	రుణగ్రహీత(లు) మరియు సహ-రుణగ్రహీత(లు)	ఆస్తి చిరునామా	డిమాండ్ నోటీసు తేది	డిమాండ్ నోటీసు మొత్తం	స్వాధీనతా తేది	మార్కెట్ విలువ	ధరావత్తు మొత్తం	ఈ వేలం తేది & సమయం	ఇఎండి & పత్రాలు దాఖలుచేయుటకు చివరి తేది& సమయం	అధీకృత అధికారి నెంబరు
1.	గుండు శ్రీనివాస్ గౌడ్, గుండు పద్మ	బ్లాక్ నెం.8, ప్లాట్ నెం.589/పార్ట్ (సౌత్‌వెస్ట్ పార్ట్), సర్వే నెం.305, 306, 308 మరియు 312/పార్ట్, బ్లాక్ నెం.8, సుభాష్‌నగర్, జీడిమెట్ల గ్రామం, కుత్బుల్లాపూర్ మండలం, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, హైదరాబాద్, తెలంగాణ-500064	06-02-2023	39,40,761	30-09-2023	57,78,000	5,77,800	06-11-2023 (11am-2pm)	04-11-2023 (upto 5 pm)	9030441188

ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్	వివరాలు, ఇతర నియమ నిబంధనల కొరకు ఇ-వేలం వెబ్‌సైట్	ధరావత్తు/ ఇతర మొత్తాలను డిపాజిట్ చేయుటకు ఖాతా నెం:	బ్రాంచి ఐఎఫ్ఎస్‌సి కోడ్	లబ్దిదారుని పేరు
కంపెనీ పేరు: ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్-ఆక్షన్ టైగర్, హెల్ప్‌లైన్ నెం: 079-35022160/149/182 సంప్రదించాల్సిన వ్యక్తి: రామ్‌శర్మ-8000023297 E-mail id:ramprasad@auctiontiger.net and Support@auctiontiger.net	http://www.homefirstindia.com https://homefirst.auctiontiger.net	912020036268117- హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్- యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, ఎంఐడిసి, అంధేరి ఈస్ట్.	UTIB0000395	అధీకృత అధికారి, హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్

బిడ్ పెంపుదల మొత్తం- రూ.10,000/-. వెబ్‌పోర్టల్: https://homefirst.actiontiger.net వద్ద సమకూర్చిన ఇ-వేలం ప్లాట్‌ఫారం ద్వారా క్రింది సంతకందారుచే విక్రయించబడుతుంది. ఆన్‌లైన్ ఇ-వేలం బిడ్ ఫారం, డిక్లరేషన్, ఆన్‌లైన్ వేలం అమ్మకం యొక్క సాధారణ నియమాలు & నిబంధనలతో కలిగియున్న ఇ-వేలం టెండరు పత్రం పోర్టల్ సైటు వద్ద అందుబాటులో ఉంటుంది. అధీకృత అధికారి తెలిసినంతవరకు ఆస్తిపై రుణభారాలు ఏవీ లేవు. అయితే, ఆసక్తిగల బిడ్డరుదారులు రుణభారాలకు సంబంధించి వారి స్వతంత్ర విచారణ జరుపుకోవలెను. వేలం కొరకు పెట్టు ఆస్తిల టైటిల్ మరియు వారి బిడ్ దాఖలుకు ముందు ఆస్తికి సంబంధించిన క్లెయింలు/ హక్కులు/బకాయిలును సరిచూసుకోవలెను. ఇ-వేలం ప్రకటన అనునది హోమ్ ఫస్ట్ యొక్క ఏదేని ఆఫర్ ఏదేని బాధ్యతను తీసుకోదు లేదా కాన్‌స్టిట్యూట్ ఏదేని కామిట్‌మెంట్‌గా భావించబడదు. హోమ్ ఫస్ట్ వారికి తెలిసిన లేదా తెలియని ప్రస్తుత మరియు తదుపరి రుణభారాలు అన్నింటితో విక్రయించబడుతుంది. అధీకృత అధికారి/ సెక్యూర్డ్ క్రెడిటర్ ఏదేని థర్డ్ పార్టీ క్లెయింలు/ హక్కులు/బకాయిల బాధ్యత తీసుకోదు. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద సిఫారసు చేసిన నియమాలు& నిబంధనల ప్రాతిపదికన విక్రయించబడుతుంది.
SARFAESI చట్టం, 2002 క్రింద చట్టబద్ధమైన 30 రోజుల అమ్మకపు ప్రకటన
రుణగ్రహీత/హామీదారులు ఇ-వేలం తేదికి ముందు అప్‌టు డేట్ వడ్డీ మరియు అన్సిలరీ వ్యయాలతోపాటు డిమాండ్ నోటీసులో పేర్కొన్నట్లుగా చెల్లించవలసిందిగా గమనించగలరు, విఫలం చెందినచో, వడ్డీ మరియు ఖర్చులతో వసూలుచేయుటకు కొరకు ఆస్తి వేలం వేయబడుతుంది / విక్రయించబడుతుంది.
తేది: 05-10-2023
ప్రదేశం: హైదరాబాద్
సం/- అధీకృత అధికారి
హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్

చంద్రబాబు అరెస్టు బాధాకరం

- తలసాని శ్రీనివాస్ యాదవ్

నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్

మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఖండించారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటనను విడుదల చేశారు. చంద్రబాబు నాయుడు అరెస్ట్ చాలా బాధాకరం అని పేర్కొన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు నాయుడి నాయకత్వంలో మంత్రిగా పని చేసిన తనకు ఈ ఘటన వ్యక్తిగతంగా ఎంతో బాధను కలగించిందని తెలిపారు.

గిరిజన సంక్షేమ ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు చేపట్టాలి

టీఎస్‌యూటీఎఫ్ నేతలు చావ రవి, జంగయ్య డిమాండ్

- సంక్షేమ భవన్‌ను ముట్టడించిన టీచర్లు
- గిరిజన సంక్షేమ ప్రధానోపాధ్యాయుల సంఘం మద్దతు



నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్

గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు, ప్రాథమిక పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్‌ను వెంటనే ప్రకటించాలని డిమాండ్ టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కె జంగయ్య, ప్రధాన కార్యదర్శి చావ రవి డిమాండ్ చేశారు. పాఠశాల విద్యాశాఖలో చేపట్టినట్టుగానే గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతులు నిర్వహించాలని కోరారు. అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడాన్ని వారు ఖండించారు. బుధవారం టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో చలో గిరిజన సంక్షేమ కమిషనర్ కార్యాలయాన్ని ముట్టడించారు. గిరిజన సంక్షేమ ఉపాధ్యాయులు పెద్దసంఖ్యలో తరలొచ్చి ఆందోళన చేపట్టారు. 'వియ్ వాంట్ ప్రమోషన్స్, ట్రాన్స్‌ఫర్స్, పదోన్నతులు, బదిలీల షెడ్యూల్‌ను వెంటనే విడుదల చేయాలి, గిరిజన ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి, గిరిజన సంక్షేమ ఉపాధ్యాయుల ఐక్యత వర్ధిల్లాలి' అని పెద్దఎత్తున నినాదాలు చేశారు. ప్లకార్డులు ప్రదర్శించారు. ఈ నిరసనకు గిరిజన ఆశ్రమ పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సంఘం రాష్ట్ర కమిటీ సంపూర్ణ మద్దతు తెలిపింది. ఈ సందర్భంగా చావ రవి, జంగయ్య మాట్లాడుతూ గిరిజన ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల విషయంలో కమిషనర్ నిర్లక్ష్యాన్ని తీవ్రంగా ఖండించారు. రాష్ట్ర వ్యాప్తంగా గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో 1,800 పాఠశాలల్లో ఆరు వేల మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారని వివరించారు. ప్రతిసారీ పాఠశాల విద్యాశాఖలో ఉపాధ్యాయుల బదిలీలు నిర్వహించిన సందర్భంలోనే గిరిజన ఉపాధ్యాయుల బదిలీలు నిర్వహిస్తున్నారని గుర్తు చేశారు. ఈ ఏడాది జనవరిలోనే విద్యాశాఖ జీవో విడుదల చేసినా, ఇప్పుడు బదిలీలు జరుగుతున్నా గిరిజన సంక్షేమ శాఖ మాత్రం నిమ్మకు నీరెత్తినట్టు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. ఐదేండ్లుగా బదిలీల్లేక అవసరమైన ఉపాధ్యాయులు ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. పదోన్నతుల్లేకపోవటంతో అర్హతగల ఉపాధ్యాయులు నష్టపోతున్నారనీ, విద్యార్థులు ఇబ్బంది కలుగుతున్నదని అన్నారు. గతే డాది జనవరి నుంచి టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో అనేక ప్రాతినిధ్యాలు చేసినప్పటికీ, ఎమ్మెల్సీ నర్సిరెడ్డి లేఖ రాసినప్పటికీ గిరిజన సంక్షేమ కమిషనర్ స్పందించకపోవటం విచారకరమని చెప్పారు. గిరిజన ఆశ్రమ పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీరాములు మాట్లాడుతూ ఎన్నికల ప్రకటన వెలువడకముందే ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. టీఎస్ యూటీఎఫ్ కోశాధికారి టి లక్ష్మారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి శాంత కుమారి, నాయకులు లావణ్య, కిషోర్ సింగ్, పి నాగేశ్వర రావు, ఎస్ కృష్ణ, వాసుదేవరెడ్డి, రాందాస్, బాలు, భద్రు, అనసూయ, డి నాగేశ్వరరావు, ప్రధానోపాధ్యాయులు చందన్, సనత్ కుమార్ శాస్త్రి పాల్గొన్నారు.

పదోన్నతుల్లేని బదిలీలు సమంజసం కాదు

పీఆర్టీయూ తెలంగాణ

నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్

ఉపాధ్యాయులకు పదోన్నతుల్లేని బదిలీలు చేపట్టడం సమంజసం కాదని పీఆర్టీయూ తెలంగాణ అధ్యక్షులు ఎం చెన్నయ్య బుధవారం ఒక ప్రకటనలో విమర్శించారు. పదోన్నతులపై కోర్టు కేసు ఉన్నందున వాటి పరిష్కారానికి కొంత సమయం కేటాయించాలని కోరారు. పదోన్నతుల తర్వాతే బదిలీలు చేపట్టాలనీ, వీలు కాని పక్షంలో వేసవి సెలవుల్లో బదిలీలు చేయాలని సూచించారు. అంతే తప్ప హడావుడిగా షెడ్యూల్ ప్రకటించడం సరైంది కాదని తెలిపారు.

ఆ కాంట్రాక్టు అధ్యాపకులను క్రమబద్ధీకరించాలి

- ఆర్థిక మంత్రికి టీజీజేఎల్‌ఏ-475 వినతి

నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్

రాష్ట్రంలో ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కాలేజీల్లో పనిచేస్తూ ఇంకా క్రమబద్ధీకరణ కాని కాంట్రాక్టు అధ్యాపకులను క్రమబద్ధీకరించాలని తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్ల సంఘం (టీజీజేఎల్‌ఏ-475) డిమాండ్ చేసింది. అధ్యాపకుల పెండింగ్ వేతనాలను విడుదల చేయాలని కోరింది. ఈ మేరకు ఆర్థిక మంత్రి టి హరీశ్‌రావు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుకు బుధవారం ఆ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ వస్కుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కొప్పిశెట్టి సురేష్ ఆన్‌లైన్ ద్వారా వినతిపత్రం సమర్పించారు. చిన్న కారణాలతో కాంట్రాక్టు అధ్యాపకుల తప్పు లేకపోయినా అధికారుల సమాచార లోపం, నిబంధనల పేరుతో జూనియర్ కాలేజీల్లో 449 మంది, డిగ్రీ కాలేజీల్లో 600 మంది ఇంకా క్రమబద్ధీకరణ కాలేదని తెలిపారు. వారి విషయంలో తగిన మినహాయింపులిచ్చి క్రమబద్ధీకరణ చేయాలని కోరారు. చాలా జిల్లాల్లో కాంట్రాక్టు అధ్యాపకులకు సంబంధించి వేతనాలు ఈకుబేర్‌లో పెండింగ్‌లో ఉంటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ఈ కుబేర్‌లో పెండింగ్‌లో ఉన్న మే వేతనాలను చెల్లించాలని కోరారు.

PRINCETON COLLEGE OF PHARMACY

(Approved by PCI, New Delhi & Affiliated to JNTU Hyderabad)

Chowdariguda (V), Ghatkesar (M), Medchal - Malkajgiri (D). Ph. No. 6305324412, 9959289089, 9394544566

ADMISSION NOTIFICATION FOR CATEGORY-B SEATS 2023-24

Applications are invited for admission into 1st year B. Pharmacy, Pharm.D & M. Pharmacy from the eligible candidates for the following courses

Course	B. Pharmacy	Pharm.D	M. Pharmacy Reg. Aff.	P' Analysis	P'Ceutics	P' Chem	P' Cology	P' Practice
'B' Cat. Seats	30	9	4	4	4	4	3	1

E-mail: princeton.pharmacy@gmail.com | www.pcop.org.in | Sd/- Principal

ఫారం యుఆర్‌సి-2

ఛాప్టర్ XXI యొక్క పార్ట్ I క్రింద రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన నోటీసు ఇవ్వవలసిన ప్రకటన (కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 374(బి) మరియు కంపెనీల (రిజిస్టర్ చేయుటకు అధికారం ఇవ్వబడిన) రూల్స్, 2014 లోని రూల్ 4(1)నకు అనుగుణంగా)

1) ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా వాటాల ద్వారా పబ్లిక్ కంపెనీ లిమిటెడ్‌గా కంపెనీల చట్టం,2013 లోని ఛాప్టర్ XXI యొక్క పార్ట్ I క్రింద భాగస్వామ్య సంస్థగా నమోదుకాబడుతున్న మెసర్స్ తిరుమల క్యాబ్స్‌కు సంబంధించి రిజిస్ట్రార్, రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్ వారి కార్యాలయం, సెంట్రల్ రిజిస్ట్రేషన్ సెంటర్, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కార్పొరేట్ అఫైర్స్ (ఐఐసిఎ), ప్లాట్ నెం.6, 7, 8, సెక్టార్ 5, ఐఎంటి మనేసర్, గుర్గామ్, హర్యానా, ఇండియా-122050 వారికి దరఖాస్తు చేయుటకు ప్రతిపాదించచున్నదని కంపెనీలచట్టం, 2013లోని సెక్షన్ 366లోని ఉప-సెక్షన్ (2)నకు అనుగుణంగా ఇందుమూలంగా తెలియజేయడమైనది.

2) కంపెనీ యొక్క ప్రధాన ఉద్దేశ్యాలు దిగువ విధంగా కలవు : గోయింగ్ కన్‌సర్న్ ఆధారంగా మెసర్స్ తిరుమల క్యాబ్స్ (భాగస్వామ్య సంస్థ) యొక్క ప్రస్తుతమున్న వ్యాపారాన్ని కొనసాగించుటకు మరియు నిర్వహించుటకు.

3) ప్రతిపాదిత కంపెనీ యొక్క డ్రాఫ్ట్ మెమొరాండం మరియు ఆర్టికల్స్ ఆఫ్ అసోసియేషన్ యొక్క ముసాయిదా ప్రతిని ఆఫీసు డోర్ నెం.15-15/ఎ/1, సర్వే నెం.580& 581, దుండిగల్ గ్రామం, దుండిగల్ గండిమైసమ్మ, మేడ్చల్, తెలంగాణ-500043 వద్ద పరిశీలించుకోవచ్చును.

4) ఈ దరఖాస్తును వ్యతిరేకించదలచిన ఏ వ్యక్తి అయినా వ్రాతపూర్వకంగా వారి అభ్యంతరాలను ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుండి ఇరవై ఒక (21 రోజుల) లోపల రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్ వారి కార్యాలయం, సెంట్రల్ రిజిస్ట్రేషన్ సెంటర్, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కార్పొరేట్ అఫైర్స్ (ఐఐసిఎ), ప్లాట్ నెం.6, 7, 8, సెక్టార్-5, ఐఎంటి మనేసర్ జిల్లా, గుర్గామ్, హర్యానా, ఇండియా-122050 వారికి వ్రాతపూర్వకంగా కంపెనీకి దీని ఆఫీసుకు వద్ద ఒక ప్రతితో మరియు రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్, తెలంగాణ రాష్ట్రం కొరకు 2వ అంతస్తు, కార్పొరేట్ భవన్, బండ్లగూడ, నాగోల్, తట్టిఅన్నారం గ్రామం, హయత్‌నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్-500068 వారికి తెలియజేయవలెను.

దరఖాస్తుదారు పేరు
మెసర్స్ తిరుమల క్యాబ్స్
సం/-
సునీల్ కుమార్ ముత్యాల
పార్టనర్

తేది: 4 అక్టోబర్, 2023

ఫారం నెం.ఎన్‌సిఎల్‌టి 3A
గౌరవ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ బెంచ్, హైదరాబాద్ వారి సమక్షంలో
కంపెనీ పిటిషన్ (సిపి) నెం.51/230/హెచ్‌డిబి/2023
ఇన్
కంపెనీ దరఖాస్తు (సిఏ) నెం.34/230/హెచ్‌డిబి/2023

వీరి మధ్య

వాసు ఫార్మా డిస్ట్రిబ్యూటర్స్ ప్రైవేట్ లిమిటెడ్, CIN: U51909TG2017PTC121037, రిజిస్టర్డు ఆఫీసు: డోర్ నెం.3-6-515/4,ఫస్ట్ ఫ్లోర్, వాసు ఫార్మా హౌస్, హర్బిబర్ భాగ్,రోడ్ నం.6,హిమాయత్ నగర్, హైదరాబాద్, తెలంగాణ, ఇండియా-500029 ....పిటిషనర్ కంపెనీ నెం.1/ ట్రాన్స్‌ఫరర్ కంపెనీ

కీమెడ్ ప్రైవేట్ లిమిటెడ్ (గతంలో కీమెడ్ లిమిటెడ్‌గా తెలిసినది) CIN:U72200TG2000PTC033837
రిజిస్టర్డు ఆఫీసు: 10-3-316/ఎ, మాసబ్ ట్యాంక్, హైదరాబాద్, తెలంగాణ, ఇండియా-500028. .... పిటిషనర్ కంపెనీ నెం.2/ట్రాన్స్‌ఫెరీ కంపెనీ

పిటిషన్ యొక్క ప్రకటన

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా కీమెడ్ ప్రైవేట్ లిమిటెడ్ ("ట్రాన్స్‌ఫెరీ కంపెనీ" లేదా "కెపిఎల్") మరియు వారి సంబంధిత వాటాదారులు మరియు రుణదాతలు ("స్కీమ్")తో వాసు ఫార్మా డిస్ట్రిబ్యూటర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ("ట్రాన్స్‌ఫెరర్ కంపెనీ" లేదా "వాసు ఫార్మా") మధ్య స్కీమ్ ఆఫ్ అమల్గమేషన్ మంజూరు కొరకు కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 230 నుండి 232 క్రింద పై పేర్కొన్న పిటిషనర్ కంపెనీస్ ద్వారా ఉమ్మడిగా కంపెనీ పిటిషన్ దాఖలు చేయబడినది మరియు 13 సెప్టెంబర్, 2023న గౌరవ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ బెంచ్ ("ఎన్‌సిఎల్‌టి")చే అడ్మిట్ చేయబడినది మరియు సదరు కంపెనీ పిటిషన్‌ను 8 నవంబర్, 2023న విచారించుటకు నిర్ణయించారు.

సదరు కంపెనీ పిటిషన్‌కు మద్దతిస్తున్న లేదా వ్యతిరేకిస్తున్న లేదా రిప్రజెంటేషన్స్ చేస్తున్న ఎవరైనా వ్యక్తి, వారు లేదా వారి అడ్వకేట్ ద్వారా సంతకం చేయబడిన అతని ఉద్దేశ్యపు నోటీసును, పిటిషన్ విచారించుటకు నిర్ణయించిన తేదీకి రెండు రోజుల (2) ముందుగా ఆలస్యం కాకుండా పిటిషనర్ కంపెనీస్ వారి రిజిస్టర్డు చిరునామాకు పంపించాలి. అట్టి నోటీసుతో పిటిషన్‌ను వ్యతిరేకిస్తూ, అభ్యంతరాలకుగల కారణాలను అఫిడవిట్ రూపంలో దాఖలు చేయవలెను.

అన్ని ఎగ్జిబిట్లతో పాటు కంపెనీ పిటిషన్ కాపీని పిటిషనర్ కంపెనీలు తమ రిజిస్టర్డ్ కార్యాలయంలో అందజేస్తాయి, దీని కోసం నిర్దేశిత రుసుము చెల్లించిన తర్వాత ఏదైనా వ్యక్తికి అందించబడుతుంది.

తేది: 04-అక్టోబర్ -2023 సం/- సం/-
ప్రదేశం: హైదరాబాద్ వాసు ఫార్మా డిస్ట్రిబ్యూటర్స్ ప్రైవేట్ లిమిటెడ్ కీమెడ్ ప్రైవేట్ లిమిటెడ్

ఫారం నెం.ఎన్‌సిఎల్‌టి 3A
గౌరవ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ బెంచ్, హైదరాబాద్ వారి సమక్షంలో
కంపెనీ పిటిషన్ (సిపి) నెం.48/230/హెచ్‌డిబి/2023
ఇన్
కంపెనీ దరఖాస్తు (సిఏ) నెం.32/230/హెచ్‌డిబి/2023

వీరి మధ్య

న్యూ అమర్ ఏజెన్సీస్ హైదరాబాద్ ప్రైవేట్ లిమిటెడ్, CIN: U85100TG2019PTC170177, రిజిస్టర్డు ఆఫీసు: డోర్ నెం.7-2-1740, కె సుబ్బయ్య పిళ్లై గోడౌన్స్, మెయిన్ రోడ్, సనత్‌నగర్, హైదరాబాద్, తెలంగాణ, ఇండియా-500018 ....పిటిషనర్ కంపెనీ నెం.1/ ట్రాన్స్‌ఫరర్ కంపెనీ

కీమెడ్ ప్రైవేట్ లిమిటెడ్ (గతంలో కీమెడ్ లిమిటెడ్‌గా తెలిసినది) CIN:U72200TG2000PTC033837
రిజిస్టర్డు ఆఫీసు: 10-3-316/ఎ, మాసబ్ ట్యాంక్, హైదరాబాద్, తెలంగాణ, ఇండియా-500028. .... పిటిషనర్ కంపెనీ నెం.2/ట్రాన్స్‌ఫెరీ కంపెనీ

పిటిషన్ యొక్క ప్రకటన

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా కీమెడ్ ప్రైవేట్ లిమిటెడ్ ("ట్రాన్స్‌ఫెరీ కంపెనీ" లేదా "కెపిఎల్") మరియు వారి సంబంధిత వాటాదారులు మరియు రుణదాతలు ("స్కీమ్")తో న్యూ అమర్ ఏజెన్సీస్ ప్రైవేట్ లిమిటెడ్ ("ట్రాన్స్‌ఫెరర్ కంపెనీ" లేదా "ఎన్ఏఏహెచ్‌పిఎల్") మధ్య స్కీమ్ ఆఫ్ అమల్గమేషన్ మంజూరు కొరకు కంపెనీల చట్టం, 2013 లోని సెక్షన్ 230 నుండి 232 క్రింద పై పేర్కొన్న పిటిషనర్ కంపెనీస్ ద్వారా ఉమ్మడిగా కంపెనీ పిటిషన్ దాఖలు చేయబడినది మరియు 13 సెప్టెంబర్, 2023న గౌరవ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ బెంచ్ ("ఎన్‌సిఎల్‌టి")చే అడ్మిట్ చేయబడినది మరియు సదరు కంపెనీ పిటిషన్‌ను 8 నవంబర్, 2023న విచారించుటకు నిర్ణయించారు.

సదరు కంపెనీ పిటిషన్‌కు మద్దతిస్తున్న లేదా వ్యతిరేకిస్తున్న లేదా రిప్రజెంటేషన్స్ చేస్తున్న ఎవరైనా వ్యక్తి, వారు లేదా వారి అడ్వకేట్ ద్వారా సంతకం చేయబడిన అతని ఉద్దేశ్యపు నోటీసును, పిటిషన్ విచారించుటకు నిర్ణయించిన తేదీకి రెండు రోజుల (2) ముందుగా ఆలస్యం కాకుండా పిటిషనర్ కంపెనీస్ వారి రిజిస్టర్డు చిరునామాకు పంపించాలి. అట్టి నోటీసుతో పిటిషన్‌ను వ్యతిరేకిస్తూ, అభ్యంతరాలకుగల కారణాలను అఫిడవిట్ రూపంలో దాఖలు చేయవలెను.

అన్ని ఎగ్జిబిట్లతో పాటు కంపెనీ పిటిషన్ కాపీని పిటిషనర్ కంపెనీలు తమ రిజిస్టర్డ్ కార్యాలయంలో అందజేస్తాయి, దీని కోసం నిర్దేశిత రుసుము చెల్లించిన తర్వాత ఏదైనా వ్యక్తికి అందించబడుతుంది.

తేది:04-అక్టోబర్ -2023 సం/- సం/-
ప్రదేశం:హైదరాబాద్ న్యూ అమర్ ఏజెన్సీస్ ప్రైవేట్ లిమిటెడ్ కీమెడ్ ప్రైవేట్ లిమిటెడ్

ఫారం నెం.ఎన్‌సిఎల్‌టి 3A
గౌరవ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ బెంచ్, హైదరాబాద్ వారి సమక్షంలో
కంపెనీ పిటిషన్(సిపి) నెం.47/230/హెచ్‌డిబి/2023
ఇన్
కంపెనీ దరఖాస్తు(సిఏ)నెం.24/230/హెచ్‌డిబి/2023

వీరి మధ్య

అజైల్ ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్ (CIN: U24200TS2016PTC172691) రిజిస్టర్డు ఆఫీసు: డోర్ నెం.7-2-1740, కె సుబ్బయ్య పిళ్లై గోడౌన్స్, మెయిన్ రోడ్, సనత్‌నగర్, హైదరాబాద్, తెలంగాణ, ఇండియా-500018. ....పిటిషనర్ కంపెనీ నెం.1/ ట్రాన్స్‌ఫరర్ కంపెనీ

కీమెడ్ ప్రైవేట్ లిమిటెడ్ (గతంలో కీమెడ్ లిమిటెడ్‌గా తెలిసినది) CIN:U72200TG2000PTC033837
రిజిస్టర్డు ఆఫీసు:10-3-316/ఎ, మాసబ్ ట్యాంక్, హైదరాబాద్, తెలంగాణ, ఇండియా-500028. .... పిటిషనర్ కంపెనీ నెం.2/ట్రాన్స్‌ఫెరీ కంపెనీ

పిటిషన్ యొక్క ప్రకటన

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా కీమెడ్ ప్రైవేట్ లిమిటెడ్ ("ట్రాన్స్‌ఫెరీ కంపెనీ" లేదా "కెపిఎల్") మరియు వారి సంబంధిత వాటాదారులు మరియు రుణదాతలు ("స్కీమ్")తో అజైల్ ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్ ("ట్రాన్స్‌ఫెరర్ కంపెనీ" లేదా "ఏపిపిఎల్") మధ్య స్కీమ్ ఆఫ్ అమల్గమేషన్ మంజూరు కొరకు కంపెనీల చట్టం, 2013 లోని సెక్షన్ 230 నుండి 232 క్రింద పై పేర్కొన్న పిటిషనర్ కంపెనీస్ ద్వారా ఉమ్మడిగా కంపెనీ పిటిషన్ దాఖలు చేయబడినది మరియు 13 సెప్టెంబర్, 2023న గౌరవ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ బెంచ్ ("ఎన్‌సిఎల్‌టి")చే అడ్మిట్ చేయబడినది మరియు సదరు కంపెనీ పిటిషన్‌ను 8 నవంబర్, 2023న విచారించుటకు నిర్ణయించారు.

సదరు కంపెనీ పిటిషన్‌కు మద్దతిస్తున్న లేదా వ్యతిరేకిస్తున్న లేదా రిప్రజెంటేషన్స్ చేస్తున్న ఎవరైనా వ్యక్తి, వారు లేదా వారి అడ్వకేట్ ద్వారా సంతకం చేయబడిన అతని ఉద్దేశ్యపు నోటీసును, పిటిషన్ విచారించుటకు నిర్ణయించిన తేదీకి రెండు రోజుల (2) ముందుగా ఆలస్యం కాకుండా పిటిషనర్ కంపెనీస్ వారి రిజిస్టర్డు చిరునామాకు పంపించాలి. అట్టి నోటీసుతో పిటిషన్‌ను వ్యతిరేకిస్తూ, అభ్యంతరాలకుగల కారణాలను అఫిడవిట్ రూపంలో దాఖలు చేయవలెను.

అన్ని ఎగ్జిబిట్లతో పాటు కంపెనీ పిటిషన్ కాపీని పిటిషనర్ కంపెనీలు తమ రిజిస్టర్డ్ కార్యాలయంలో అందజేస్తాయి, దీని కోసం నిర్దేశిత రుసుము చెల్లించిన తర్వాత ఏదైనా వ్యక్తికి అందించబడుతుంది.

తేది: 04-అక్టోబర్ -2023 సం/- సం/-
ప్రదేశం: హైదరాబాద్ అజైల్ ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్ కీమెడ్ ప్రైవేట్ లిమిటెడ్

ఫారం నెం.ఎన్‌సిఎల్‌టి 3A
గౌరవ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ బెంచ్, హైదరాబాద్ వారి సమక్షంలో
కంపెనీ పిటిషన్ (సిపి) నెం.50/230/హెచ్‌డిబి/2023
ఇన్
కంపెనీ దరఖాస్తు (సిఏ) నెం.30/230/హెచ్‌డిబి/2023

వీరి మధ్య

లక్ష్మీ ఫార్మాస్యూటికల్స్ ప్రైవేట్ లిమిటెడ్, CIN:U24232TS2008PTC176772, రిజిస్టర్డు ఆఫీసు: డోర్ నెం.7-2-1740, కె సుబ్బయ్య పిళ్లై గోడౌన్స్, మెయిన్ రోడ్, సనత్‌నగర్, హైదరాబాద్, తెలంగాణ, ఇండియా-500018 ....పిటిషనర్ కంపెనీ నెం.1/ ట్రాన్స్‌ఫరర్ కంపెనీ

కీమెడ్ ప్రైవేట్ లిమిటెడ్ (గతంలో కీమెడ్ లిమిటెడ్‌గా తెలిసినది) CIN:U72200TG2000PTC033837
రిజిస్టర్డు ఆఫీసు:10-3-316/ఎ, మాసబ్ ట్యాంక్, హైదరాబాద్, తెలంగాణ, ఇండియా-500028. .... పిటిషనర్ కంపెనీ నెం.2/ట్రాన్స్‌ఫెరీ కంపెనీ

పిటిషన్ యొక్క ప్రకటన

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా కీమెడ్ ప్రైవేట్ లిమిటెడ్ ("ట్రాన్స్‌ఫెరీ కంపెనీ" లేదా "కెపిఎల్") మరియు వారి సంబంధిత వాటాదారులు మరియు రుణదాతలు ("స్కీమ్")తో లక్ష్మీ ఫార్మాస్యూటికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ ("ట్రాన్స్‌ఫెరర్ కంపెనీ" లేదా "ఎల్‌పిపిఎల్") మధ్య స్కీమ్ ఆఫ్ అమల్గమేషన్ మంజూరు కొరకు కంపెనీల చట్టం, 2013 లోని సెక్షన్ 230 నుండి 232 క్రింద పై పేర్కొన్న పిటిషనర్ కంపెనీస్ ద్వారా ఉమ్మడిగా కంపెనీ పిటిషన్ దాఖలు చేయబడినది మరియు 13 సెప్టెంబర్, 2023న గౌరవ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ బెంచ్ ("ఎన్‌సిఎల్‌టి")చే అడ్మిట్ చేయబడినది మరియు సదరు కంపెనీ పిటిషన్‌ను 8 నవంబర్, 2023న విచారించుటకు నిర్ణయించారు.

సదరు కంపెనీ పిటిషన్‌కు మద్దతిస్తున్న లేదా వ్యతిరేకిస్తున్న లేదా రిప్రజెంటేషన్స్ చేస్తున్న ఎవరైనా వ్యక్తి, వారు లేదా వారి అడ్వకేట్ ద్వారా సంతకం చేయబడిన అతని ఉద్దేశ్యపు నోటీసును, పిటిషన్ విచారించుటకు నిర్ణయించిన తేదీకి రెండు రోజుల (2) ముందుగా ఆలస్యం కాకుండా పిటిషనర్ కంపెనీస్ వారి రిజిస్టర్డు చిరునామాకు పంపించాలి. అట్టి నోటీసుతో పిటిషన్‌ను వ్యతిరేకిస్తూ, అభ్యంతరాలకుగల కారణాలను అఫిడవిట్ రూపంలో దాఖలు చేయవలెను.

అన్ని ఎగ్జిబిట్లతో పాటు కంపెనీ పిటిషన్ కాపీని పిటిషనర్ కంపెనీలు తమ రిజిస్టర్డ్ కార్యాలయంలో అందజేస్తాయి, దీని కోసం నిర్దేశిత రుసుము చెల్లించిన తర్వాత ఏదైనా వ్యక్తికి అందించబడుతుంది.

తేది:04-అక్టోబర్ -2023 సం/- సం/-
ప్రదేశం: హైదరాబాద్ లక్ష్మీ ఫార్మాస్యూటికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ కీమెడ్ ప్రైవేట్ లిమిటెడ్

ఫారం నెం.ఎన్‌సిఎల్‌టి 3A
గౌరవ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ బెంచ్, హైదరాబాద్ వారి సమక్షంలో
కంపెనీ పిటిషన్ (సిపి) నెం.49/230/హెచ్‌డిబి/2023
ఇన్
కంపెనీ దరఖాస్తు (సిఏ) నెం.28/230/హెచ్‌డిబి/2023

వీరి మధ్య

వెంకటసాయి ఏజెన్సీస్ హైదరాబాద్ ప్రైవేట్ లిమిటెడ్, CIN: U51909TG2017PTC121099, రిజిస్టర్డు ఆఫీసు: డోర్ నెం.3-6-515/4,ఫస్ట్ ఫ్లోర్, వాసు ఫార్మా హౌస్, హర్బిబర్ భాగ్,రోడ్ నం.6,హిమాయత్ నగర్, హైదరాబాద్ - 500029, తెలంగాణ, ఇండియా. ....పిటిషనర్ కంపెనీ నెం.1/ ట్రాన్స్‌ఫరర్ కంపెనీ

కీమెడ్ ప్రైవేట్ లిమిటెడ్ (గతంలో కీమెడ్ లిమిటెడ్‌గా తెలిసినది) CIN:U72200TG2000PTC033837
రిజిస్టర్డు ఆఫీసు:10-3-316/ఎ, మాసబ్ ట్యాంక్, హైదరాబాద్,-500028, తెలంగాణ, ఇండియా. .... పిటిషనర్ కంపెనీ నెం.2/ట్రాన్స్‌ఫెరీ కంపెనీ

పిటిషన్ యొక్క ప్రకటన

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా కీమెడ్ ప్రైవేట్ లిమిటెడ్ ("ట్రాన్స్‌ఫెరీ కంపెనీ" లేదా "కెపిఎల్") మరియు వారి సంబంధిత వాటాదారులు మరియు రుణదాతలు ("స్కీమ్")తో వెంకటసాయి ఏజెన్సీస్ హైదరాబాద్ ప్రైవేట్ లిమిటెడ్ ("ట్రాన్స్‌ఫెరర్ కంపెనీ" లేదా "వెంకటసాయి") మధ్య స్కీమ్ ఆఫ్ అమల్గమేషన్ మంజూరు కొరకు కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 230 నుండి 232 క్రింద పై పేర్కొన్న పిటిషనర్ కంపెనీస్ ద్వారా ఉమ్మడిగా కంపెనీ పిటిషన్ దాఖలు చేయబడినది మరియు 13 సెప్టెంబర్, 2023న గౌరవ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ బెంచ్ ("ఎన్‌సిఎల్‌టి")చే అడ్మిట్ చేయబడినది మరియు సదరు కంపెనీ పిటిషన్‌ను 8 నవంబర్, 2023న విచారించుటకు నిర్ణయించారు.

సదరు కంపెనీ పిటిషన్‌కు మద్దతిస్తున్న లేదా వ్యతిరేకిస్తున్న లేదా రిప్రజెంటేషన్స్ చేస్తున్న ఎవరైనా వ్యక్తి, వారు లేదా వారి అడ్వకేట్ ద్వారా సంతకం చేయబడిన అతని ఉద్దేశ్యపు నోటీసును, పిటిషన్ విచారించుటకు నిర్ణయించిన తేదీకి రెండు రోజుల (2) ముందుగా ఆలస్యం కాకుండా పిటిషనర్ కంపెనీస్ వారి రిజిస్టర్డు చిరునామాకు పంపించాలి. అట్టి నోటీసుతో పిటిషన్‌ను వ్యతిరేకిస్తూ, అభ్యంతరాలకుగల కారణాలను అఫిడవిట్ రూపంలో దాఖలు చేయవలెను.

అన్ని ఎగ్జిబిట్లతో పాటు కంపెనీ పిటిషన్ కాపీని పిటిషనర్ కంపెనీలు తమ రిజిస్టర్డ్ కార్యాలయంలో అందజేస్తాయి, దీని కోసం నిర్దేశిత రుసుము చెల్లించిన తర్వాత ఏదైనా వ్యక్తికి అందించబడుతుంది.

తేది:04-అక్టోబర్ -2023 సం/- సం/-
ప్రదేశం: హైదరాబాద్ వెంకటసాయి ఏజెన్సీస్ హైదరాబాద్ ప్రైవేట్ లిమిటెడ్ కీమెడ్ ప్రైవేట్ లిమిటెడ్

షెడ్యూల్-1
ఫామ్-ఎ
బహిరంగ ప్రకటన

(ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్సీ బోర్డు ఆఫ్ ఇండియా (వాలంటరీ లిక్విడేషన్ ప్రాసెస్) రెగ్యులేషన్స్, 2017లోని రెగ్యులేషన్ 12 ప్రకారం)

సిస్టోపియా ఇండియా ప్రయివేట్ లిమిటెడ్ యొక్క స్టేక్‌హోల్డర్లు శ్రద్ధ వహించడం కోసం

క్ర.సం.	సంబంధిత వివరాలు	వివరాలు
1.	కార్పొరేట్ వ్యక్తి యొక్క పేరు	సిస్టోపియా ఇండియా ప్రయివేట్ లిమిటెడ్
2.	కార్పొరేట్ వ్యక్తి యొక్క వ్యవస్థాపన తేది	22/10/2018
3.	కార్పొరేట్ వ్యక్తి వ్యవస్థాపన జరిగిన/ రిజిస్టర్ అయిన అథారిటీ	రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్, హైదరాబాద్ మినిస్ట్రీ ఆఫ్ కార్పొరేట్ అఫైర్స్
4.	కార్పొరేట్ ఐడెంటీ నెం./ కార్పొరేట్ వ్యక్తి యొక్క లిమిటెడ్ లయబిలిటీ ఐడెంటిఫికేషన్ నెం.	U72200TG2018PTC127780
5.	కార్పొరేట్ వ్యక్తి యొక్క ప్రధాన (ఒకవేళ ఉన్నట్లయితే) మరియు రిజిస్టర్ కార్యాలయం చిరునామా	ఫ్లాట్ నెం.604, ఓ-బ్లాక్, క్వార్ట్జ్, రెయిన్‌బో విస్టా, హరి రామ్ హిల్స్, మూసాపేట్, కూకట్‌పల్లి, హైదరాబాద్-500018, తెలంగాణ, ఇండియా.
6.	కార్పొరేట్ వ్యక్తి యొక్క లిక్విడేషన్ ప్రారంభం తేది	30.09.2023
7.	పేరు చిరునామా ఇ-మెయిల్ ఐడీలు టెలిఫోన్ నెంబర్ లిక్విడేటర్ యొక్క రిజిస్ట్రేషన్ నెంబర్	మలిరెడ్డి రమణారెడ్డి 8-3191/155 (16/ఎ), వైష్ణవిస్ సాయి సురభి రెసిడెన్సీ, వెంగళ్‌రావు నగర్, సాయి దర్శిని టిఫిన్ సెంటర్ పక్కన, హైదరాబాద్-500038, తెలంగాణ. ramanareddycsrp@gmail.com; systopiavoluntaryliquidation@gmail.com +91-9059779006 Reg No. IBBI/IPA-003/IP-N00308/2020-2021 /13452.
8.	క్లెయిమ్‌ల సమర్పణ కోసం చివరి తేది	లిక్విడేషన్ ప్రారంభ తేదీ నుండి అనగా 29-10-2023 నుండి 30 రోజులు

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా సిస్టోపియా ఇండియా ప్రయివేట్ లిమిటెడ్ యొక్క వాలంటరీ లిక్విడేషన్ తేది:20-09-2023 నుండి ప్రారంభమైనది.

సిస్టోపియా ఇండియా ప్రయివేట్ లిమిటెడ్ యొక్క స్టేక్ హోల్డర్లకు ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా వారి యొక్క క్లెయిమ్‌ను నిర్ధారించే ధ్రువీకరణలను 29-10-2023 తేదీ లోపు పైన పేర్కొన్న క్రమ సంఖ్య 7 ఎదురుగా ఉన్న లిక్విడేటర్ యొక్క చిరునామాలో సమర్పించాలని కోరడమైనది. ఫైనాన్షియల్ క్రెడిటార్లంతా వారి యొక్క క్లెయిమ్‌లను ఎలక్ట్రానిక్ మాధ్యమం ద్వారా మాత్రమే సమర్పించాలి. మిగతా స్టేక్ హోల్డర్లంతా వారి యొక్క క్లెయిమ్‌లను ధ్రువీకరణలతో పాటు వ్యక్తిగతంగా, పోస్ట్ ద్వారా లేదా ఎలక్ట్రానిక్ మాధ్యమాల ద్వారా సమర్పించవచ్చును.

తప్పుడు పత్రాలతో క్లెయిమ్స్‌ను సమర్పించిన వారికి మరియు తప్పుడు ధ్రువీకరణ పత్రాలను సమర్పించిన వారికి జరిమానా విధించబడును.

తేది:03-10-2023 సం/- (మలిరెడ్డి రమణా రెడ్డి)
ప్రదేశం: హైదరాబాద్ లిక్విడేటర్

బహిరంగ ప్రకటన

ICICI Home Finance రిజిస్టర్డ్ కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ టవర్స్, బాంద్రా-కుర్లా కాంప్లెక్స్, బాంద్రా (ఈస్ట్), ముంబయి-400 051.

కార్పొరేట్ కార్యాలయం: ఐసిఐసిఐ హెచ్‌ఎఫ్‌సి టవర్, జెబి నగర్, అంధేరి కుర్లా రోడ్డు, అంధేరి ఈస్ట్, ముంబయి-400 059.
బ్రాంచ్ చిరునామా: మొదటి అంతస్తు, ఆఫీస్ నెం.16-11-20/7/ఎ, టీవి టవర్ ఎదురుగా, మలక్‌పేట్, హైదరాబాద్-500036.
బ్రాంచ్ చిరునామా: హైదరాబాద్ ఎస్‌డిఎంఎ-బ్రాంచ్.
బ్రాంచ్ చిరునామా: పార్-ఎ, రెండో అంతస్తు, ఎంబిజి, ధర్మారెడ్డి కాలనీ, జెఎన్‌టీయూ ఎదురుగా, కెపిహెచ్‌బి, హైదరాబాద్-500072.

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా దిగువ పేర్కొన్న రుణగ్రహీత/లు ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ ("ఐసిఐసిఐ హెచ్‌ఎఫ్‌సి") నుంచి పొందిన రుణాలకు సంబంధించి అసలు మరియు వడ్డీని తిరిగి చెల్లించడంలో విఫలమైన కారణంగా వారి యొక్క రుణాలను నాన్ పెర్ఫామింగ్ అసెట్స్ (ఎన్‌పిఏ)గా వర్గీకరించడం జరిగింది. సెక్యూరిటైజేషన్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) ప్రకారం వారి యొక్క చివరిగా తెలిసిన చిరునామాలకు నోటీసులు పంపడం జరిగింది. అయితే, అవి బట్వాడా కాకుండా తిరుగు రశీదు లేకుండా వచ్చిన కారణంగా బహిరంగ ప్రకటన ద్వారా ఇందుమూలంగా తెలియజేయనైనది.

క్ర. సం.	రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత/ హామీదారుడు పేరు/ లోన్ అకౌంట్ నెంబర్ & చిరునామా	సెక్యూర్డ్ అసెట్ యొక్క ఆస్తి చిరునామా/ ఎన్‌ఫోర్స్ చేయాల్సిన ఆస్తి	నోటీసు పంపిన తేది/ నోటీసు తేది నాటికి బకాయి ఉన్న మొత్తం	ఎన్‌పిఏ తేది
1.	హరీష్ నాయుడు బండి(రుణగ్రహీత), బండి ప్రతిభ (సహ-రుణగ్రహీత), ఫ్లాట్ నెం.602, సుప్రభాత్ రెసిడెన్సీ, యునైటెడ్ బిల్డర్స్, ఎస్‌డిఎంఎ ఫంక్షన్ హాల్, మల్లాపూర్, ఉప్పల్, కెవిఆర్ రంగారెడ్డి, తెలంగాణ-500076. LHNDH00001402930	ఆస్తికి సంబంధించి నెం.403, ఎస్‌ఎంఆర్ అపార్ట్‌మెంట్స్, నీలాద్రి, బ్లాక్ నెం.3, సర్వే నెం.139పార్ట్, అమీన్‌పూర్ &గ్రామం మరియు మండలం, సంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం, అమీన్‌పూర్ 139పార్ట్, హైదరాబాద్, తెలంగాణ-502138. హద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నెం.404,దక్షిణం: మెట్లు, తూర్పు: కారిడార్, పడమర: ఓపెన్ టు స్కై	12-09-2023 Rs. 23,87,676/-	03/09/ 2023
2.	హరీష్ నాయుడు బండి(రుణగ్రహీత), బండి ప్రతిభ (సహ-రుణగ్రహీత), ఫ్లాట్ నెం.602, సుప్రభాత్ రెసిడెన్సీ, యునైటెడ్ బిల్డర్స్, ఎస్‌డిఎంఎ ఫంక్షన్ హాల్, మల్లాపూర్, ఉప్పల్, కెవిఆర్ రంగారెడ్డి, తెలంగాణ-500076. LHNDH00001403124	ఆస్తికి సంబంధించి నెం.403, ఎస్‌ఎంఆర్ అపార్ట్‌మెంట్స్, నీలాద్రి, బ్లాక్ నెం.3, సర్వే నెం.139పార్ట్, అమీన్‌పూర్ &గ్రామం మరియు మండలం, సంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం, అమీన్‌పూర్ 139పార్ట్, హైదరాబాద్, తెలంగాణ-502138. హద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నెం.404,దక్షిణం: మెట్లు, తూర్పు: కారిడార్, పడమర: ఓపెన్ టు స్కై	12-09-2023 Rs. 1,01,721.48/-	03/09/ 2023
3.	బండి ప్రతిభ (రుణగ్రహీత),హరీష్ నాయుడు బండి(సహ-రుణగ్రహీత), ఫ్లాట్ నెం.602, సుప్రభాత్ రెసిడెన్సీ, యునైటెడ్ బిల్డర్స్, ఎస్‌డిఎంఎ ఫంక్షన్ హాల్, మల్లాపూర్, ఉప్పల్, కెవిఆర్ రంగారెడ్డి, తెలంగాణ-500076. LHNDH00001474070	ఆస్తికి సంబంధించి 307, ఫ్లాట్ నెం.307, మూడో అంతస్తు, ఎస్‌ఆర్‌ఎం అపార్ట్‌మెంట్స్, నీలాద్రి, బ్లాక్ నెం.3, సర్వే నెం.139పార్ట్, అమీన్‌పూర్ &గ్రామం మరియు మండలం, సంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం, అమీన్‌పూర్ 139పార్ట్, హైదరాబాద్, తెలంగాణ-500505. హద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నెం.306, దక్షిణం: ఫ్లాట్ నెం.308, తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: కారిడార్.	12-09-2023 Rs. 30,99,369/-	03/09/ 2023
4.	కొంపల్లి రాజా రమేష్ (రుణగ్రహీత), కొంపల్లి బాలాశ్రీ (సహ-రుణగ్రహీత), 16 212 67, పర్తిగుట్ట, నెహ్రూ నగర్, ముషీరాబాద్, హైదరాబాద్, హైదరాబాద్, తెలంగాణ-500020. LHDSK00001405934	ఆస్తికి సంబంధించి 2 11 52 1, ఇంటి నెం.2 11 52 1 దక్షిణ భాగం, దాశరి బస్తీ, ఉప్పల్ గ్రామం, మండలం మరియు జిహెచ్‌ఎంసి, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, తెలంగాణ, ఉప్పల్ ఎస్‌ఓ, హైదరాబాద్, తెలంగాణ-500039. హద్దులు: ఉత్తరం: ఇంటి నెం.2-11-52/1 ఎం.శ్రీకాంత్ యొక్క ఉత్తర భాగం, దక్షిణం: 11 అడుగుల వెడల్పు రోడ్డు, తూర్పు: ఇంటి నెం.11-53/2 మరియు 5 అడుగుల వెడల్పు దారి, పడమర: ఇంటి నెం.11-52.	20-09-2023 Rs. 42,94,818.6/-	08/09/ 2023
5.	జంగం విమల్ చంద్ (రుణగ్రహీత), జంగం స్వాతి ప్రియా (సహ-రుణగ్రహీత), ఫ్లాట్ నెం.104, ఫ్లాట్ నెం.105 మరియు 106, మొదటి అంతస్తు, ఎస్‌హెచ్‌ఆర్ వైట్ ఫీల్డ్ అపార్ట్‌మెంట్, (ఫ్రెండ్స్) కాలనీ, చందా నగర్, హైదరాబాద్, తెలంగాణ-500050. 500050./ LHKKY00001330608	ఆస్తికి సంబంధించి 401, నాలుగో అంతస్తు, అధ్య హిల్స్, బ్లాక్-బి, ఫ్లాట్ నెం.46/పార్ట్ (తూర్పు భాగం), గాజులరామారం గ్రామం, కుతుబుల్లాపూర్ మండలం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, గాజులరామారం 307/2/6/7 14 16 మరియు 26, హైదరాబాద్, తెలంగాణ-500090, హద్దులు: ఉత్తరం: కారిడార్, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: కారిడార్, మెట్లు మరియు లిఫ్టు.	20-09-2023 Rs. 2,35,0191/-	08/09/ 2023

సబ్‌స్టిట్యూటెడ్ విధానాల ద్వారా నోటీసులు పంపేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవడం జరిగింది. పైన పేర్కొన్న రుణగ్రహీత/లు)/ మరియు/లేదా వారి యొక్క హామీదారులకు (వర్తింపదగినట్లయితే) ఇందుమూలంగా కోరడమేమనగా నోటీసు ప్రకటన తేదీ నుంచి బకాయి ఉన్న మొత్తాన్ని 60 రోజుల్లోపు తిరిగి చెల్లించాలి, ఒకవేళ నిర్దిష్ట గడువులోపు బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమైనట్లయితే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేయనైనది.

తేది:05, అక్టోబర్, 2023 అధీకృత అధికారి
ప్రదేశం : హైదరాబాద్ ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

బహిరంగ ప్రకటన

ICICI Bank బ్రాంచి ఆఫీసు: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రీ టవర్స్, బొమ్మనహల్లి హోసూర్, మెయిన్ రోడ్, బెంగళూరు-560068.

దిగువ పేర్కొన్న రుణగ్రహీత/లు వారు బ్యాంకు నుండి పొందిన రుణ సదుపాయాలకు సంబంధించి అసలు మరియు వడ్డీని తిరిగి చెల్లించుటలో డిఫాల్ట్ చెందినందున మరియు రుణాలు నాన్- పెర్ఫామింగ్ అసెట్స్ (ఎన్‌పిఏ)గా వర్గీకరించబడినవి. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్-2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద నోటీసును వారి గతంలో తెలిసిన చిరునామాలు కలిగిన వారికి నోటీసు జారీచేయబడినది, అయితే, అది వారికి చేరకుండానే వెనుదిరిగింది కావున, ఈ బహిరంగ ప్రకటన రూపేనా తెలియజేస్తున్నాము.

క్ర. సం.	రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత/ హామీదారు పేరు/ (రుణ ఖాతా నెంబరు) & చిరునామా	సెక్యూర్డ్ అసెట్/ స్వాధీనం చేసుకొను ఆస్తి చిరునామా	నోటీసు పంపిన తేది/ నోటీసు తేది నాటికి బకాయి మొత్తాలు	ఎన్‌పిఏ తేది
1.	అఖిలాష్ గ్లోబల్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్, అఖిలాష్ తుముల, లక్ష్మి తుముల, సీతారామ రావు & చింత సరస్వతి/ ఫ్లాట్ నెం.102, గ్రౌండ్ ఫ్లోర్, మున్సిపల్ పాత నెం.10-12, న్యూ నెం.10-1-16, ఏ.సి.గార్డ్స్, గంగా అపార్ట్‌మెంట్స్, సైఫాబాద్, హైదరాబాద్-500028/ 038205500180/ 038255000014.	ఆస్తి 1: ఏసి గార్డ్స్, సైఫాబాద్, హైదరాబాద్ వద్దగల గంగాఅపార్ట్‌మెంట్స్, మున్సిపల్ నెం.16-42(పాతది) మరియు 10-116 (న్యూ), గ్రౌండ్ ఫ్లోర్, ఫ్లాట్ నెం.102. సరిహద్దులు: తూర్పు: ఫ్లాట్ నెం.103, పడమర: ఓపెన్ టు స్కై, ఉత్తరం: కారిడార్&ఫ్లాట్ నెం.101, దక్షిణం:ఓపెన్ టు స్కై ఆస్తి 2: ఏసి గార్డ్స్, సైఫాబాద్, హైదరాబాద్ వద్దగల గంగా అపార్ట్‌మెంట్స్, మున్సిపల్ నెం.16-42 (పాతది) మరియు 10-116 (న్యూ), గ్రౌండ్ ఫ్లోర్, ఫ్లాట్ నెం.104. సరిహద్దులు: తూర్పు: ఖాళీ స్థలం, పడమర: కారిడార్ మరియు మెట్లు, ఉత్తరం: ఫ్లాట్ నెం.105, దక్షిణం: ఫ్లాట్ నెం.103. ప్రస్తుత మరియు భవిష్యత్తు రెండింటితో భూమికి జతచేబడు లేదా శాశ్వతంగా జతచేసిన లేదా భూమికి జతచేయబడు అన్ని ప్లాంట్ మరియు మెషినరీ మరియు దానిపై అన్ని భవనాలు మరియు నిర్మాణాలతోకలిపి.	17-08-2023 Rs. 89,48,136.00/-	29/06/ 2023
2.	భగత్ షాపింగ్ మాల్, ప్రతినిధియైన దీని ప్రొప్రైటర్ సునీత భారత్ వజీర్ & భారత్ వజీర్/ ఫ్లాట్ నెం.103, ఇ.నెం.1-8-95/102, సింధి కాలనీ, సికింద్రాబాద్-500003/ 333451000002.	ఇ.నెం.1-8-95/102, సింధి కాలనీ, సికింద్రాబాద్, హైదరాబాద్ మరియు తెలంగాణ-50003 వద్దగల ఫ్లాట్ నెం.103 కవరుచేస్తున్న రుణ పత్రం/ ఆస్తి పత్రంలో వివరించినట్లుగా, ప్రస్తుత మరియు భవిష్యత్తు రెండింటితో భూమికి జతచేబడు లేదా శాశ్వతంగా జతచేసిన లేదా భూమికి జతచేయబడు అన్ని ప్లాంట్ మరియు మెషినరీ మరియు దానిపై అన్ని భవనాలు మరియు నిర్మాణాలతోకలిపి. సరిహద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నెం.104, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: ఫ్లాట్ నెం.102.	18-08-2023 Rs. 75,89,487.00/-	05/06/ 2023
3.	మంజీరా సీడ్స్ ప్రతినిధియైన దీని పార్టనర్స్ నూతవరపు సత్యనారాయణ & ప్రవీణ్ కుమార్ కొల్లి & కె.భవాని/ 4-3-184/2, సర్వే నెం.15, 16, 61, సీతారాంపురం పౌల్ట్రీ కాంప్లెక్స్, హయత్‌నగర్, కె.వి.రంగారెడ్డి/ 501505/ 333305500273.	ఇ.నెం.4-3-184/2, సీతారాంపురం కాలనీ, హయత్‌నగర్, ఎల్‌బి నగర్, రంగారెడ్డి, హైదరాబాద్, తెలంగాణ-501505 వద్దగల ఆస్తి మొత్తం కవరుచేస్తున్న రుణ పత్రం/ ఆస్తి పత్రంలో వివరించినట్లుగా, సరిహద్దులు దిగువ విధంగా: మరియు ప్రస్తుత మరియు భవిష్యత్తు రెండింటితో భూమికి జతచేబడు లేదా శాశ్వతంగా జతచేసిన లేదా భూమికి జతచేయబడు అన్ని ప్లాంట్ మరియు మెషినరీ మరియు దానిపై అన్ని భవనాలు మరియు నిర్మాణాలతోకలిపి. సేల్ డీడ్ ప్రకారం విస్తీర్ణపు ఏరియా: సరిహద్దులు: ఉత్తరం: 15అ.వెడల్పు రోడ్, దక్షిణం: ఖాళీ స్థలం, తూర్పు: పొరుగువారి స్థలం, పడమర: జి.మాధవ్ స్థలం.	25-08-2023 Rs. 1,54,83,069.00/-	27/06/ 2023
4.	శ్రీకార్ యార్న్స్ ప్రతినిధియైన పార్టనర్స్ కురపాటి వీరయ్య చౌదరి & సుజాత కురపాటి/ 3వ ఫ్లోర్, 7-1-621/263/ఎఫ్/302, కమలా నివాస్, ఎస్‌ఆర్ నగర్, హైదరాబాద్-500038/ 236305500156.	సంజీవరెడి నగర్ కాలనీ, వార్డు నెం.7, బ్లాక్ నెం.1, సర్కిల్ 5, హైదరాబాద్ వద్దగల 120 చ.అ.ల విస్తీర్ణపు సెల్లార్ వద్ద కార్ పార్కింగ్‌తోకలిపి మున్సిపల్ నెం.7-1-621/263 (52/3ఆర్‌టి) యొక్క ఫార్కింగ్ పార్ట్ "కమలా నివాస్"గా తెలిసిన బిల్డింగ్ కాంప్లెక్స్‌లోని ఫార్కింగ్ పార్ట్ 50చ.గ.ల విస్తీర్ణపు విడదీయలేని స్థలభాగంతోసహా 400చ.అ.ల ఓపెన్ అన్‌కవర్డు టెర్రస్‌తోసహా ఉమ్మడి ఏరియాతోకలిపి 1200చ.అ.ల విస్తీర్ణపు టాప్ ఫ్లోర్‌పై మున్సిపల్ నెం.7-1-621/263/ఎఫ్/301కు సంబంధించి ఫ్లాట్ నెం.301లో 1/3వ అంతస్తు విడదీయలేని వాటాహక్కుతో మొత్తం కవరుచేస్తున్న రుణ పత్రం/ ఆస్తి పత్రంలో వివరించినట్లుగా మరియు సరిహద్దులు:ఉత్తరం: రోడ్డు,దక్షిణం:ఫ్లాట్ నెం.302, తూర్పు: ఇ.నెం.53/ఎం3, పడమర: ఇ.నెం.51/ఎం1.	18-08-2023 Rs. 44,29,066.00/-	04/06/ 2023
5.	ఎస్ఎస్‌ఆర్ ఎంటర్‌ప్రైజెస్ ప్రతినిధియైన దీని ప్రొప్రైటర్ బేపూర్ చన్నప్ప కరుణాకర & అశ్విని జి/ 19-4-280/ఎ/11, హిలాల్ కాంప్లెక్స్, బిపిసి పెట్రోల్ పంప్ ప్రక్కన, తాడ్‌బన్ రోడ్, బహదూర్‌పుర, హైదరాబాద్-500064/ 665005601168.	బెపూరు గ్రామపంచాయతీ, మలూరు హాల్లి, చన్నపట్టణ తాలుకా, రాంనగర్ జిల్లా వద్దగల బెపూరు గ్రామపంచాయతీ ఆస్తి నెం.152900100400101189, ఇండస్ట్రియల్ కన్వర్టెడ్ ఆస్తి నెం.992/98 యొక్క మొత్తం భాగం కవరుచేస్తున్న రుణ పత్రం/ ఆస్తి పత్రంలో వివరించినట్లుగా విస్తీర్ణం తూర్పు నుండి పడమర: 36.990 మీటర్లు మరియు ఉత్తరం నుండి దక్షిణం: 40.386 మీటర్లు, పూర్తి విస్తీర్ణం 334.45 చ.మీ.ల విస్తీర్ణపు బిల్డింగ్‌తోసహా స్థలం యొక్క 1492.90చ.మీ.లు మరియు సరిహద్దులు: ఉత్తరం: స్వంత స్థలం, దక్షిణం: సిద్ధారామేశ్వర టెంపుల్ రోడ్, తూర్పు: స్వంత స్థలం, పడమర: స్వంత స్థలం.	'18-08-2023 Rs. 82,26,905.00/-	27/06/ 2023

నోటీసు సరిగా బట్వాడాఅగుట కొరకు తగిన చర్యలు తీసుకోబడుతున్నాయి. పై రుణగ్రహీతలు/ మరియు/లేదా వారి హామీదారులు (వర్తించినట్లుగా) సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క నియమాల ప్రకారం తగిన చర్యలు తీసుకోవటంతో పాటు ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజులు కాలవ్యవధిలోగా బకాయి మొత్తాలను చెల్లించవలసిందిగా సలహా ఇవ్వబడుచున్నది.

తేది: అక్టోబర్ 05, 2023 అధీకృత అధికారి
ప్రదేశం: హైదరాబాద్ ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్

ASTRA MICROWAVE PRODUCTS LIMITED

EXPLORE INNOVATE INVENT

Regd office: Astra Towers, Survey No: 12(P), Kothaguda Post, Opp. CII Green Building, Hitech City, Kondapur, Hyderabad, Telangana-500038
Phone: +91-40-46618000, 46618001Fax: +91-40-46618048
Email: secretarial@astramwp.com, Website:www.astramwp.com
CIN: L29309TG1991PLC013203

AMP

పోస్టల్ బ్యాలెట్ మరియు ఇ-ఓటింగ్ ప్రకటన

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, సెక్యూరిటీస్ & ఎక్ఛేంజి బోర్డ్ ఆఫ్ ఇండియా (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్& డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 44 మరియు దాని సమయానుసారం వర్తిస్తూ రి-ఎన్యాక్ట్‌మెంట్ లేదా ఏదేని చట్టబద్ధ అధునీకరణలతోసహా) కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ ("ఎంసిఏ సర్క్యులర్స్") వారిచేత జారీచేయబడిన జనరల్ సర్క్యులర్స్ నం.10/2021 తేది: జూన్ 23, 2021, నం.20/2021 తేది: డిసెంబర్ 8, 2021, నం.3/2022 తేది: మే 5, 2022 మరియు నం.10/2022 తేది: డిసెంబర్ 28, 2022తో సహా ఇతర సంబంధిత సర్క్యులర్స్‌తో చదువబడే, జనరల్ సర్క్యులర్స్ నం: 14/2020 తేది: ఏప్రిల్ 8, 2020, 17/2020, తేది: ఏప్రిల్ 13, 2020, 22/2020 తేది: జూన్ 15, 2020, 33/2020 తేది: సెప్టెంబర్ 28, 2020, 39/2020 తేది: డిసెంబర్ 31, 2020 యొక్క కంపెనీస్ (మేనేజ్‌మెంట్ & అడ్మినిస్ట్రేషన్) రూల్స్, 2014 ("మేనేజ్‌మెంట్ రూల్స్") యొక్క రూల్స్ 20&22తో చదువబడే కంపెనీల చట్టం, 2013 ("యాక్ట్") ఏదేని ఉన్నట్లైతే సెక్షన్లు 108, 110 మరియు ఇతర వర్తించు నియమాలననుసరించి, మరియు ఇతర వర్తించు చట్టాలు మరియు రెగ్యులేషన్స్ అనుసరించి, పోస్టల్ బ్యాలెట్ ద్వారా, ఎలక్ట్రానిక్ విధానాల ద్వారా ("రిమోట్ ఇ-ఓటింగ్") ద్వారా మాత్రమే ఆస్ట్రా మైక్రోవేవ్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ ("ది కంపెనీ") యొక్క ఆమోదం కొరకు దిగువ తీర్మానాలను ఆమోదించబడతాయి.

ఆమోదించిన తీర్మానాల వివరణ:

1. నాన్-ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా శ్రీ.సురేష్ కుమార్ సోమని (డిఐఎన్: 00031096) నియామకం
2. కంపెనీ యొక్క ఇండిపెండెంట్ డైరెక్టర్‌గా శ్రీ సెంగోట్టయన్ వరదరాజన్ డైరెక్టర్ (డిఐఎన్: 10328160)ను నియమించుటకు.
3. కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 185 ప్రకారం ఆస్ట్రా రాఫెల్ కామ్‌సిస్ ప్రైవేట్ లిమిటెడ్, జాయింట్ వెంచర్ కంపెనీకి హామీ ఇవ్వడం లేదా భద్రత కల్పించడం కోసం ఆమోదించడం.

పై పేర్కొన్న నియమాలు మరియు ఎంసిఏ సర్క్యులర్స్‌తో అనుసరించి, కటాఫ్ తేదీ నాటికి కంపెనీతో లేదా డిపాజిటరీ పార్టిసిపెంట్స్‌తో ఎవరి ఇమెయిల్ అడ్రస్ అయితే రిజిస్టరై ఉన్నవో వారికి మరియు శుక్రవారం, 29 సెప్టెంబర్, 2023 (కటాఫ్ తేది)న వ్యాపార గంటలు ముగింపు వరకు కంపెనీ/ డిపాజిటరీస్ ద్వారా నిర్వహించబడుచున్న బెనిఫిషల్ ఓనర్స్ జాబితా/సభ్యుల రిజిస్టర్‌లో ఎవరి పేర్లైతే కనిపించునో అట్టి సభ్యుడికి వాస్తవాలను మరియు సంబంధిత వివరాలు ఇవ్వబడిన సదరు తీర్మానాలకు సంబంధించి ఎక్స్‌ప్లెనేటరీ స్టేట్‌మెంట్‌తోసహా 22 సెప్టెంబర్, 2023 నాటి పోస్టల్ బ్యాలెట్ ప్రకటన యొక్క ఎలక్ట్రానిక్ కాపీలను 04 అక్టోబర్, 2023న కంపెనీ పంపకాలు చేసింది.

పోస్టల్ బ్యాలెట్ ప్రకటన కాపీ కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.astramwp.com పై మరియు బిఎస్‌ఇ లిమిటెడ్ ("బిఎస్‌ఇ") వెబ్‌సైట్: www. bseindia.com పై మరియు నేషనల్ స్టాక్ ఎక్ఛేంజి లిమిటెడ్ ("ఎన్‌ఎస్‌ఇ"): www.nseindia.com పై మరియు సిడిఎస్ఎల్ యొక్క వెబ్‌సైట్: www.evotingindia.com పై కూడా అందుబాటులో ఉంటుంది.

రిమోట్ ఇ-ఓటింగ్ కొరకు సూచనలు:

సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ & డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 44 మరియు కంపెనీల (మేనేజ్‌మెంట్ & అడ్మినిస్ట్రేషన్) రూల్స్, 2014 యొక్క రూల్ 20తో చదువబడే కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 108 అనుసరించి, సిడిఎస్ఎల్ యొక్క వెబ్‌సైట్: www.evotingindia.com ద్వారా ఇవ్వబడిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ విధానం (రిమోట్ ఇ-ఓటింగ్) ద్వారా వారు ఎలక్ట్రానిక్‌గా వారి ఓటును వినియోగించుకొనుటకు కటాఫ్ తేదీగా అనగా శుక్రవారం, 29 సెప్టెంబర్, 2023 నాటికి భౌతిక విధానంలో లేదా డిమెటిరియలైజ్డ్ విధానంలో కాని వాటాలు కలిగియున్న సభ్యులు సద్వినియోగం చేసుకొనుటకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా చేసిన ప్రతిపాదిత తీర్మానాల పై ఎలక్ట్రానిక్ విధానాల ద్వారా ఓటుకు హక్కును సభ్యులు వినియోగించుకొనుటకు కంపెనీ సదుపాయంను కల్పించుటకు సంతోషిస్తుంది.

కటాఫ్ తేది నాటికి మాత్రమే సభ్యుల రిజిస్టర్‌లో లేదా డిపాజిటరీస్‌చే నిర్వహించబడుచున్న బెనిఫిషల్ ఓనర్స్ రిజిస్టర్‌లో ఎవరి పేర్లైతే రికార్డుచేయబడినవో అట్టి వ్యక్తి మాత్రమే రిమోట్ ఇ-ఓటింగ్ సదుపాయం పొందుటకు అనుమతించబడుదురు.

రిమోట్ ఇ-ఓటింగ్ కాలవ్యవధి శుక్రవారం, 06 అక్టోబర్, 2023న ఉ॥ 9.00గం.లకు ప్రారంభమై మరియు శనివారం, 4 నవంబర్, 2023న సా॥ 5.00గం.లకు ముగించబడుతుంది. ఓటింగ్ కొరకు రిమోట్ ఇ-ఓటింగ్ మాడ్యూల్ శనివారం, 4 నవంబర్, 2023న సా॥ 5.00గం.లకు డిసేబుల్ చేయబడుతుంది. సభ్యులు తీర్మానంపై ఒకసారి ఓటును వినియోగిస్తే దాని తరువాత మార్చుటకు సభ్యులకు అనుమతింపబడదు.

పోస్టల్ బ్యాలెట్ ప్రకటన పంపించిన తరువాత ఎవరైనా వాటాలు కొన్న సభ్యులు, కాని కటాఫ్ తేదీకి ముందు, helpdesk.evoting@cdslindia.com or secretarial@astramwp.com వద్ద అభ్యర్థన పంపించుట ద్వారా యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను పొందవచ్చును. అయితే, సభ్యుడు ఇప్పటికే రిమోట్ ఇ-ఓటింగ్ కొరకు సిడిఎస్ఎల్‌తో రిజిస్టరై ఉంటే అప్పుడు మీరు మీ ప్రస్తుతమున్న యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను వినియోగించుకోవచ్చును మరియు వారి ఓటును వేయవచ్చును.

ఎలక్ట్రానిక్ ఓటింగ్ విధానం పోస్టల్ బ్యాలెట్ ప్రకటనలో అదే విధంగా పూర్వ షేర్ రిజిస్ట్రీ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా సభ్యులకు ఇమెయిల్ పంపుట జరిగింది. ఇ-ఓటింగ్‌కు సంబంధించిన ఏదేని సందేహాలు/ ఇబ్బందుల విషయంలో, శ్రీ టి. అంజనేయులు, (జి.ఎం. - కంపెనీ సెక్రటరీ మరియు కంప్లైన్స్ ఆఫీసర్)కు వారి డెసిగ్నేటెడ్ ఇమెయిల్ ఐడి:secretarial@astramwp.com కి పంపవచ్చును లేదా మీరు పూర్వ షేర్‌రిజిస్ట్రీ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్, యూనిట్ నం.9, శివ్ శక్తి ఇండస్ట్రియల్ ఎస్టేట్, జె.ఆర్.బోరిచ మార్గ్, లోయర్ ప్యారేల్ (ఈస్ట్) ముంబయి, మహారాష్ట్ర 400011 యొక్క వెబ్‌సైట్ ఇ-మెయిల్ ఐడి: support@purvashare.com పై తరుచుగా అడుగు ప్రశ్నలు (ఎఫ్ఏక్యూలు)ను పరిశీలించవచ్చును.

నోటీసుల లేదా పోస్టల్ బ్యాలెట్ యొక్క భౌతిక కాపీలు కంపెనీ యొక్క సభ్యులకు పంపబడలేదని దయచేసి గమనించండి. భౌతిక బ్యాలెట్‌ను కంపెనీ ఆమోదించుట లేదు.

న్యాయమైన మరియు పారదర్శక విధానంలో పోస్టల్ బ్యాలెట్ మరియు ఇ-ఓటింగ్ ప్రక్రియను నిర్వహించుటకు స్క్రూటినైజర్‌గా M/s. ఎల్.డి.రెడ్డి & కం. ప్రాక్టీసింగ్ కంపెనీ సెక్రటరీస్, యొక్క శ్రీ ఎల్.ధనంజయ్ రెడ్డి (ఎం.నం.-13104)ను బోర్డు ఆఫ్ డైరెక్టర్లు నియమించారు.

స్క్రూటినైజర్ నివేదికతోసహా పోస్టల్ బ్యాలెట్ ద్వారా (రిమోట్ ఇ-ఓటింగ్ ప్రక్రియ ద్వారా) నిర్వహించిన ఓటింగ్ ఫలితాలు మంగళవారం, 7 నవంబర్, 2023న లేదా ముందుగా చైర్మన్ వారిచే ప్రకటించబడుతుంది. ఈ ఫలితాలు కంపెనీ యొక్క వెబ్‌సైట్:www.astramwp.com పై మరియు బిఎస్‌ఇ లిమిటెడ్ ("బిఎస్‌ఇ") వెబ్‌సైట్: www.bseindia.com పై మరియు నేషనల్ స్టాక్ ఎక్ఛేంజి లిమిటెడ్ ("ఎన్‌ఎస్‌ఇ"): www.nseindia.com పై మరియు సిడిఎస్ఎల్ యొక్క వెబ్‌సైట్: www.evotingindia.com పై కూడా ఉంచబడుతుంది.

ఏదేని సందేహాల విషయంలో, మీరు వాటాదారుల కొరకు తరుచుగా అడుగు ప్రశ్నలు (ఎఫ్ఏక్యూలు) మరియు వాటాదారుల కొరకు www.evotingindia.com వద్ద అందుబాటులోని ఇ-ఓటింగ్ యూజర్ మాన్యువల్‌ను సరిచూడవచ్చును.

పోస్టల్ బ్యాలెట్ ప్రకటన బుధవారం, 4 అక్టోబర్, 2023న వాటాదారులందరికీ ఇమెయిల్ చేయబడినది.

ఇమెయిల్ అడ్రెస్ రిజిస్టరింగ్/అప్‌డేటింగ్ విధానం

భౌతిక విధానంలో వాటాలు కలిగియున్న సభ్యులు మరియు కంపెనీతో వారి ఇమెయిల్ అడ్రెస్ రిజిస్టర్/అప్‌డేట్ చేయని ఎవరైనా సభ్యుని చిరునామా మద్దతులో ఏదైనా పత్రం (ఉదాహరణ: డ్రైవింగ్ లైసెన్స్, ఎన్నికల కార్డు, పాస్‌పోర్టు)లోని ఏదైనా స్వంత ధృవీకరణ మరియు పాన్ కార్డు యొక్క స్వంత ధృవీకరణతో సంబంధిత డిపాజిటరీ పార్టిసిపెంట్స్‌తో వారి ఇమెయిల్ అడ్రెస్ రిజిస్టర్/అప్‌డేట్‌చేసుకోవలసిందిగా డిమెటిరియలైజ్డ్ విధానంలో వాటాలు కలిగియున్న సభ్యులను కోరబడుచున్నది.. వారి మెయిల్ అడ్రస్ రిజిస్టరింగ్‌లో సభ్యుని చిరునామాతో వారి పేరును తెలుపు సంతకంచేసిన అభ్యర్థన లేఖ కాపీతోపాటు company at secretarial @astramwp.com or support@purvashare.com కు వ్రాయవచ్చును. మెయిల్ అడ్రస్ రిజిస్టరింగ్ లో ఏదేని సందేహాలు/కష్టనష్టాల విషయంలో, సభ్యులు secretarial @astramwp.com or support@purvashare.com నకు వ్రాయవచ్చును.

ఆస్ట్రా మైక్రోవేవ్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ కొరకు
సం/-
ఎస్. గురునాథ రెడ్డి
మేనేజింగ్ డైరెక్టర్
DIN: 00003828

స్థలం : హైదరాబాద్
తేది : 03 అక్టోబర్, 2023

కుటుంబ పెన్షన్ 30 శాతానికి పెంచాలి

- ప్రభుత్వ రంగ సాధారణ బీమా కంపెనీలలో జాయింట్ ఫోరం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కుటుంబ పెన్షన్ ను 30 శాతానికి పెంచాలని నేషనల్, న్యూ ఇండియా, ఓరియంటల్, యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీలలో పనిచేస్తున్న ఆఫీసర్లు, ఉద్యోగుల జాయింట్ ఫోరం డిమాండ్ చేసింది. బుధవారం ఫోరం ఆధ్వర్యంలో బషీర్ బాగ్‌లోని యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ రీజినల్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ ధర్నాలో జంట నగరాలలో పనిచేస్తున్న ఆఫీసర్లు, ఉద్యోగులు మరియు పెన్షనర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ యాజమాన్యం వాటాను ఎన్‌పీఎస్ ఉద్యోగులకు 14 శాతానికి పెంచాలనీ, పెన్షన్ అప్డేషన్ సదుపాయం కల్పించాలనీ, ఉద్యోగులందరికీ 1995 పెన్షన్ స్కీం లోకి తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు. డిమాండ్లను పరిష్కరించకపోతే ఎన్ఎఫ్‌జీఐఇ ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి పీ.ఎస్.బాజ్ పేయి, జీఐఇఏఐఏ హైదరాబాద్ బ్రాంచి ప్రధాన కార్యదర్శి శివశంకర్, జీఐపీఏ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ విజయ భాస్కర్ రెడ్డి, హెచ్‌ఆర్ జీఐఇఏ ప్రధాన కార్యదర్శి వై సుబ్బారావు, ఎస్‌సీజెడ్ఐఇఎఫ్ సంయుక్త కార్యదర్శి జి తిరుపతయ్య, ఒఐసీఓఏ అధ్యక్షులు సబింద్రసింహ, వై సుధాకర్ రావు, జీఐపీఏ నాయకులు శంకరనారాయణ, హెచ్‌ఆర్‌జీఐఇఏ ప్రధాన కార్యదర్శి వై సుబ్బారావు తదితరులు ప్రసంగించారు.

పీఆర్సీ చైర్మెన్‌ను కలిసిన టీఎన్జీవో నేతలు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

నూతన వేతన సవరణ సంఘం (పీఆర్సీ) కమిటీ చైర్మెన్ ఎన్ శివ శంకర్‌ను బుధవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు మామిల్ల రాజేందర్, ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్ నేతృత్వంలో కలిశారు. ఉద్యోగుల ఆకాంక్షలను నెరవేర్చడంలో నూతన పీఆర్సీ కమిటీ కృషి చేయాలని కోరారు. పెరుగుతున్న నిత్యావసర ధరలను అనుసరించి అలాగే వివిధ శాఖల ఉద్యోగుల వేతన స్థిరీకరణ, మెరుగైన ఫిట్‌మెంట్ ఫార్ములాను రూపొందించేలా పీఆర్సీ నివేదిక ఉండాలని సూచించారు. అలాగే గడువులోగానే నివేదికను అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కస్తూరి వెంకట్, హైదరాబాద్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ముజీబ్, విక్రమ్, వివిధ జిల్లాల నాయకులు లక్ష్మణ్, శ్రీకాంత్, హరికృష్ణ, శ్రవణ్, కిరణ్, నర్సింహులు, గౌస్, శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మణ్ రావు, రాజుకుమార్, కొండల రెడ్డి, శైలజ, గోవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఉపాధ్యాయ సంఘాల జేఏసీ ఏర్పాటు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ ఉపాధ్యాయ సంఘాల జేఏసీ ఆవిర్భవించింది. బుధవారం హైదరాబాద్‌లో ఎస్సీ,ఎస్టీ, బహుజన ఉపాధ్యాయ సంఘాల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు కల్వదర్శి చైతన్య మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయుల పదోన్నతుల్లో అడిక్వసీ జీవో నెంబర్ రెండును అమలు చేయడం ద్వారా తీవ్ర నష్టం జరిగిందని చెప్పారు. ఆ జీవోను రద్దు చేయాలంటూ ప్రభుత్వాన్ని ఎన్నిసార్లు విన్నవించినా నిమ్మకునీరెత్తినట్టు వ్యవహరించిందని విమర్శించారు. ఆ జీవో రద్దయ్యే వరకు నిరంతరం పోరాటాలు చేపడతామని అన్నారు. పీఆర్సీ కమిటీని ప్రకటించిన సీఎం కేసీఆర్‌కు ధన్యవాదాలు ప్రకటించారు. బంగారు తెలంగాణలో మధ్యంతర భృతి (ఐఆర్) ఐదు శాతం ప్రకటించడం సరైంది కాదన్నారు. 22 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న డీఏలను విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీటీఎఫ్ నేత కొమ్ము రమేష్, ఎస్సీ,ఎస్టీయూఎస్ నేతలు పెంట అంజయ్య, సత్యనారాయణ, టీటీసీ నాయకులు ఆశీర్వాదం, టీఎస్‌టీటీఎఫ్ నేత శర్మన్, టీఎస్సీఎస్టీయూఎస్ నాయకులు కిషన్‌నాయక్, టీటీఏ నాయకులు హరికృష్ణ, బీటీఎఫ్ నాయకులు రామారావు తదితరులు పాల్గొన్నారు.

ఏఐసీటీఈ బకాయిలపై సీఎంకు నివేదించాలి

- టీజీవోకు టీజీపాలా వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పీఆర్సీ ఏఐసీటీఈ బకాయిలపై సీఎం కేసీఆర్‌కు నివేదించాలని టీజీవోకు తెలంగాణ గెజిటెడ్ పాలిటెక్నిక్ ఆల్ లెక్చరర్స్ అసోసియేషన్ (టీజీపాలా) కోరింది. టీజీవో అధ్యక్షురాలు వి మమత, ప్రధాన కార్యదర్శి ఎ సత్యనారాయణను బుధవారం హైదరాబాద్‌లో టీజీపాలా సీఈసీ సభ్యులు కలిసి వినతిపత్రం సమర్పించారు. పీఆర్సీ కమిటీని ఏర్పాటు చేయడంలో కృషి చేసినందుకు వారికి ధన్యవాదాలు తెలిపారు. సత్వరమే పీఆర్సీ బకాయిలు అమలయ్యేలా చూడాలని కోరారు. ఈ సమావేశంలో టీజీవో కోశాధికారి రవీందర్‌కుమార్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎంబీ కృష్ణయాదవ్, నగర శాఖ అధ్యక్షులు జి వెంకటేశ్వర్లు, హైదరాబాద్ కార్యదర్శి మహమ్మద్ ఖాదర్, నాయకులు జీఎస్ చంద్రజ్యోతి, టీజీపాలా అధ్యక్షులు వై నర్సయ్యగౌడ్, ప్రధాన కార్యదర్శి కెఎస్ చక్రవర్తి, నాయకులు డి వెంకటేశ్వర్లు, బి శ్రవన్‌గౌడ్, పి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

పదోన్నతుల తర్వాతే బదిలీలు చేపట్టాలి : టీఎస్టీయూ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఉపాధ్యాయులకు పదోన్నతులు చేపట్టిన తర్వాతే బదిలీలు నిర్వహించాలని టీఎస్టీయూ అధ్యక్షులు ఎండీ అబ్దుల్లా, ప్రధాన కార్యదర్శి చందూరి రాజిరెడ్డి డిమాండ్ చేశారు. పదోన్నతుల షెడ్యూల్‌ను మార్చి ఎస్జీటీ సమాంతర క్యాడర్ బదిలీలు చేపట్టాలని నిర్ణయించడం సరైంది కాదని బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బదిలీలు మాత్రమే చేపడితే ఉన్నత పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత ఏర్పడి విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధనకు ఆటంకం కలుగుతుందని పేర్కొన్నారు. న్యాయస్థానం ప్రత్యేక అనుమతి కోసం ప్రభుత్వం చర్యలు చేపట్టి ఉపాధ్యాయులు, విద్యార్థులకు మేలు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

పదోన్నతుల అనంతరమే బదిలీలు నిర్వహించాలి : టీటీయూ

ఉపాధ్యాయులకు పదోన్నతుల అనంతరమే బదిలీలు నిర్వహించాలని టీటీయూ అధ్యక్షులు ఎం మణిపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఏరుకొండ నరసింహస్వామి డిమాండ్ చేశారు.

నేటి ఛలో డైరెక్టరేట్ తాత్కాలికంగా వాయిదా

- జీవో 142 రద్దు పోరాట కమిటీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గురువారం తలపెట్టిన ఛలో డైరెక్టరేట్‌ను తాత్కాలికంగా వాయిదా వేసినట్టు జీవో 142 రద్దు పోరాట కమిటీ తెలిపింది. ఈ మేరకు బుధవారం ఆ కమిటీ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు కె.యాదానాయక్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఛలో డైరెక్టరేట్ పిలుపు నేపథ్యంలో రాష్ట్ర ప్రజారోగ్య సంచాలకులు డాక్టర్ గడల శ్రీనివాసరావు బుధవారం మధ్యాహ్నం 3 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు సంయుక్త సమావేశం నిర్వహించి జీవో 142కు సంబంధించిన పూర్తి వివరాలపై చర్చించినట్టు తెలిపారు. పూర్తి అనెక్షర్స్ ఇచ్చేందుకు డీహెచ్ అంగీకరించినట్టు తెలిపారు. క్యాడర్లకు సంబంధించిన సలహాలు, సూచనలను యూనియన్లు, అసోసియేషన్ల తరపున జీవో 142 రద్దు పోరాట కమిటీ లెటర్ హెడ్‌పై 15వ తేదీలోపు సమర్పించాలని డీహెచ్ సూచించినట్టు చెప్పారు. దీంతో కమిటీలోని నాయకులందరి ఏకాభిప్రాయం మేరకు ఛలో డైరెక్టరేట్‌ను తాత్కాలికంగా వాయిదా వేసినట్టు వివరించారు.

మండల పునరావాస కేంద్రాల్లోని సిబ్బందిని

ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

రద్దు చేసిన ఆసరా పెన్షన్లు మంజూరు చేయాలి

- సెర్ప్ హెచ్‌ఆర్ డైరెక్టర్‌కు ఎన్పీఆర్డీ వినతి పత్రం అందజేత



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రవ్యాప్తంగా మండల మహిళా సమాఖ్య నేతత్వంలో నడుస్తున్న మండల పునరావాస కేంద్రాల్లో పనిచేస్తున్న సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని బుధవారం సెర్ప్ హెచ్‌ఆర్ డైరెక్టర్ సునీతకు వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్పీఆర్డీ), తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమాఖ్య రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నాయకులు వినతి పత్రం అందజేశారు. హెచ్‌ఆర్ పాలసీ అమలు చేయాలనీ, రద్దు చేసిన ఆసరా పింఛన్లు మంజూరు చేయాలని వారు కోరారు. ఈ సందర్భంగా ఎన్పీఆర్డీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.అడివయ్యా, తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమాఖ్య రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మీసాల మోహన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 74 మండలాల పరిధిలో మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో నడుస్తున్న మండల పునరావాస కేంద్రాలలో పనిచేస్తున్న 221 మందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. గత 15 సంవత్సరాలుగా 221మంది ఈఐసీఆర్పీ, ఎన్‌హెచ్‌సీ కార్యకర్త, ఎన్‌హెచ్‌సీ ఆయాలుగా మహిళా వికలాంగులు పనిచేస్తున్నారు. వీరిలో 90 శాతం మంది శారీరక వికలాంగులున్నారు. రూ.1000 రూపాయల గౌరవ వేతనంతో పని చేస్తుంటే 2020లో ప్రభుత్వం గౌరవ వేతనాన్ని రూ.5000 పెంచిందని తెలిపారు. ఈ వేతనంతో కుటుంబం గడవగడం ఇబ్బందిగా ఉందనీ, దాన్ని కూడా మూడు నెలలకు ఒకసారి ఇస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలోని ఈ కేంద్రాల్లో పని చేస్తున్న కార్యకర్తలు, ఆయాలు గ్రామీణ ప్రాంతాలలో పునరావాసం అవసరమున్న వికలాంగులను గుర్తించి వారికి ఫిజియోథెరపీ చేయడం, మనసిక పరిస్థితి బాగలేని వారికి ప్రత్యేక శిక్షణ ఇచ్చి రోజువారీ పనులు నిర్వహించుకునే విధంగా వారికి అవసరమైన నైపుణ్యాన్ని నేర్పిస్తున్నారని తెలిపారు. ప్రతి 15 రోజులకు ఒక్కసారి గ్రామాలకు వెళ్లి టెక్నీషియన్స్ ద్వారా చికిత్స చేయించి వైకల్యం కలిగిన పిల్లలను సకలాంగులుగా మార్చి పాఠశాలలో చేర్పించడం జరుగుతుందన్నారు. కేంద్రాల ద్వారా పునరావాసం పొందుతున్న వారికి సర్టిఫికెట్స్ ఇప్పించడం, హాస్పిటల్స్‌లో చికిత్స అవసరమున్న వారికి అవసరమైన ఆపరేషన్లు చేపించడంలో కృషి చేస్తున్నారని తెలిపారు. వారికి హెచ్‌ఆర్ పాలసీ, గుర్తింపు కార్డులు, ప్రతి నెల వేతనాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. . అక్టోబర్ 15 లోపు సమస్త పరిష్కారం కాకుంటే సేర్ప్ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు.

వారం రోజుల్లో సిబ్బంది వివరాలు సేకరించి పరిష్కారం చేస్తాం : ...హెచ్‌ఆర్ డైరెక్టర్ సునీత హామీ

రాష్ట్రవ్యాప్తంగా నైబర్హుడ్ సెంటర్లలో పనిచేస్తున్న సిబ్బంది వివరాలను వారం రోజుల్లో సేకరించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హెచ్‌ఆర్ డైరెక్టర్ సునీత హామీ ఇచ్చారు. సిబ్బంది ఎవరు అధైర్యపడద్దని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని తెలిపారు డిఆర్డిఓ పిడిలకు ఎన్‌హెచ్‌సీ సెంటర్లో పనిచేస్తున్న సిబ్బంది వివరాలు సేకరించాలని ఆదేశాలు జారీ చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్పీఆర్డీ రాష్ట్ర కోశాధికారి ఆర్.వెంకటేష్, ఎన్‌హెచ్‌సీ సెంటర్లలో పనిచేస్తున్న కార్యకర్తలు శైలజ, లక్ష్మి మంగమ్మ, మశమ్మ జ్యోతి లక్ష్మి , అంజలి, తిప్పమ్మ ,రోజా, సునిత, పరమేశ్వరి, శిరీష తదితరులు పాల్గొన్నారు

ఏఐసీటీఈ బకాయిలపై

సీఎంకు నివేదించాలి

- టీజీవోకు టీజీపాలా వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పీఆర్సీ ఏఐసీటీఈ బకాయిలపై సీఎం కేసీఆర్‌కు నివేదించాలని టీజీవోకు తెలంగాణ గెజిటెడ్ పాలిటెక్నిక్ ఆల్ లెక్చరర్స్ అసోసియేషన్ (టీజీపాలా) కోరింది. టీజీవో అధ్యక్షురాలు వి మమత, ప్రధాన కార్యదర్శి ఎ సత్యనారాయణను బుధవారం హైదరాబాద్‌లో టీజీపాలా సీఈసీ సభ్యులు కలిసి వినతిపత్రం సమర్పించారు. పీఆర్సీ కమిటీని ఏర్పాటు చేయడంలో కృషి చేసినందుకు వారికి ధన్యవాదాలు తెలిపారు. సత్వరమే పీఆర్సీ బకాయిలు అమలయ్యేలా చూడాలని కోరారు. ఈ సమావేశంలో టీజీవో కోశాధికారి రవీందర్‌కుమార్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎంబీ కృష్ణయాదవ్, నగర శాఖ అధ్యక్షులు జి వెంకటేశ్వర్లు, హైదరాబాద్ కార్యదర్శి మహమ్మద్ ఖాదర్, నాయకులు జీఎస్ చంద్రజ్యోతి, టీజీపాలా అధ్యక్షులు వై నర్సయ్యగౌడ్, ప్రధాన కార్యదర్శి కెఎస్ చక్రవర్తి, నాయకులు డి వెంకటేశ్వర్లు, బి శ్రవన్‌గౌడ్, పి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

పదోన్నతుల తర్వాతే

బదిలీలు చేపట్టాలి : టీఎస్టీయూ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఉపాధ్యాయులకు పదోన్నతులు చేపట్టిన తర్వాతే బదిలీలు నిర్వహించాలని టీఎస్టీయూ అధ్యక్షులు ఎండీ అబ్దుల్లా, ప్రధాన కార్యదర్శి చందూరి రాజిరెడ్డి డిమాండ్ చేశారు. పదోన్నతుల షెడ్యూల్‌ను మార్చి ఎస్జీటీ సమాంతర క్యాడర్ బదిలీలు చేపట్టాలని నిర్ణయించడం సరైంది కాదని బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బదిలీలు మాత్రమే చేపడితే ఉన్నత పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత ఏర్పడి విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధనకు ఆటంకం కలుగుతుందని పేర్కొన్నారు. న్యాయస్థానం ప్రత్యేక అనుమతి కోసం ప్రభుత్వం చర్యలు చేపట్టి ఉపాధ్యాయులు, విద్యార్థులకు మేలు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

పదోన్నతుల అనంతరమే బదిలీలు నిర్వహించాలి : టీటీయూ

ఉపాధ్యాయులకు పదోన్నతుల అనంతరమే బదిలీలు నిర్వహించాలని టీటీయూ అధ్యక్షులు ఎం మణిపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఏరుకొండ నరసింహస్వామి డిమాండ్ చేశారు.

గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి దిశగా సింగరేణి

సాధ్యాసాధ్యాలపై నివేదికలు ఇవ్వండి : ఉన్నతాధికారులకు సీఎమ్‌డీ అదేశాలు



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

సింగరేణి కాలరీస్‌లోని విద్యుదుత్పత్తి ప్లాంట్ల నిర్వహణకోసం గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తిని ప్రారంభించాలని ఆ సంస్థ సీఎమ్‌డీ ఎన్ శ్రీధర్ నిర్ణయించారు. ప్రస్తుతం హైడ్రోజన్ ఉత్పత్తి చేస్తున్న ప్లాంట్‌ను గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్‌గా మార్చి, మరో కొత్త గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్ ఏర్పాటు సాధ్యాసాధ్యాలపై నివేదికలు ఇవ్వాలని ఆయన అధికారుల్ని ఆదేశించారు. బుధవారంనాడిక్కడి సింగరేణి భవన్‌లో ఆయన ఉన్నతాధికారులతో విద్యుదుత్పత్తి ప్లాంట్ల నిర్వహణపై సమీక్షా సమావేశం నిర్వహించారు. దేశంలో సోలార్ విద్యుత్తు రంగంలోకి అడుగుపెట్టిన తొలి బొగ్గు కంపెనీగా సింగరేణి కాలరీస్ రికార్డు సృష్టించిందనీ, ఇప్పుడు మరింత పర్యావరణ హిత ప్రాజెక్ట్ నిర్మాణాన్ని చేపట్టాల్సి ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. సింగరేణి ఆధ్వర్యంలో 224 మెగావాట్ల సోలార్ ప్లాంట్లను నిర్వహిస్తున్నారు. అయితే సంస్థ ఆధ్వర్యంలోని 1,200 మెగావాట్ల థర్మల్ విద్యుదుత్పత్తి కేంద్ర వినియోగానికి అవసరమైన హైడ్రోజన్‌ను ఇకపై సోలార్ విద్యుత్ వినియోగిస్తూ ఉత్పత్తి చేయాలని నిర్ణయించారు. ఇవి అమల్లోకి వస్తే దేశంలో గ్రీన్ హైడ్రోజన్ వాడే తొలి పవర్ స్టేషన్‌గా సింగరేణికి ఘనత దక్కనుంది. సాధారణంగా హైడ్రోజన్ వాయువు ఉత్పత్తిని థర్మల్ విద్యుత్ వినియోగించి ఎలక్ట్రాలసిస్ రసాయనిక పద్ధతిలో ఉత్పత్తి చేస్తుంటారు. ఈ ప్రక్రియలో థర్మల్ విద్యుత్‌కు బదులు సోలార్ విద్యుత్ వినియోగించి ఉత్పత్తి చేసే హైడ్రోజన్ ను 'గ్రీన్ హైడ్రోజన్' అని పేర్కొంటారని వివరించారు. సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రంలోని రెండు 600 మెగావాట్ల జనరేటర్లలో వేడిమిని తగ్గించడం కోసం శీతలీకరణ ధాతువుగా హైడ్రోజన్‌ను వినియోగిస్తున్నారు. దీనికోసం ప్లాంట్ ఆవరణలోనే ఒక హైడ్రోజన్ ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఏడాదికి దాదాపు 10 వేల క్యూబిక్ మీటర్ల హైడ్రోజన్ వాయువును ఈ ప్లాంట్ ఉత్పత్తి చేస్తున్నది. అయితే సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్ర ప్రాంగణంలోనే ప్రస్తుతం పది మెగావాట్ల సోలార్ విద్యుత్ కేంద్రం, ఐదు మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్లు ఉన్నాయి. అక్కడి నుండి ఉత్పత్తి అయ్యే విద్యుత్తును ప్రస్తుత హైడ్రోజన్ ప్లాంటుకు వినియోగించుకునేలా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. రామగుండం రీజియన్‌లో సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు అవకాశాలను పరిశీలించాలని ఆదేశించారు. సింగరేణిలో 170 మిలియన్ యూనిట్ల సోలార్ విద్యుదుత్పత్తి ద్వారా రు.108 కోట్లు ఆదా చేసినట్టు ఆ సంస్థ డైరెక్టర్ డీ సత్యనారాయణరావు వివరించారు. సమావేశంలో డైరెక్టర్ సీటీసీ సంజయ్ కుమార్ సూర్, చీఫ్ ఓ అండ్ ఎమ్ జే.ఎస్.సింగ్, సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్ర జనరల్ మేనేజర్ చినబసివిరెడ్డి, జనరల్ మేనేజర్ (సోలార్) జానకిరామ్, చీఫ్ ఆఫ్ పవర్ ఎన్వీకేవీ రాజు తదితరులు పాల్గొన్నారు.

24 గంటల కరెంట్ ఇస్తున్నట్టు నిరూపించు

ప్రజల కోసం కరెంట్ తీగలను పట్టుకునేందుకు సిద్ధం : మంత్రి కేటీఆర్‌కుకోమటిరెడ్డి వెంకటరెడ్డి సవాల్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో రైతులకు 24 గంటలు కరెంట్ ఇస్తున్నట్టు నిరూపించాలని ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కోరారు. సబ్‌స్టేషన్‌లో లాగ్‌బుక్ చూపించి, రుజువు చేస్తే కరెంట్ తీగలను పట్టుకునేందుకు తాము సిద్ధమని మంత్రి కేటీఆర్‌కు సవాల్ విసిరారు. రాష్ట్ర కోసం మంత్రి పదవిని వదులుకున్న వ్యక్తిని అని గుర్తు చేశారు. పార్టీలు మారితేనే పదవులిస్తామని ప్రలోభాలకు గురిచేస్తున్నారని విమర్శించారు. మరో రెండు రోజుల్లో కాంగ్రెస్‌లో టికెట్ నిర్ణయం అవుతుందనీ, వెంటనే యాదగిరి గుట్ట నుంచి ఎన్నికల ప్రచారం ప్రారంభిస్తానన్నారు. బుధవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో ఆలేరు ఇంచార్జీ బీర్ల ఐలయ్య నేతృత్వంలో బీఆర్ఎస్ నాయకులు కొమ్మిశెట్టి నర్సింలు, సింగిల్ విండో వైస్ చైర్మెన్ వంగాల కష్టయ్య, మాజీ సర్పంచ్ ఓంకార్ గౌడ్ తదితరులు కోమటిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ కొత్త సచివాలయం అవసరం లేకున్నా... వాస్తు లేదనే అపనమ్మకంతో కొత్త సచివాలయం నిర్మించారని ఎద్దేవా చేశారు. అన్ని వర్గాలకు సమానంగా కాంగ్రెస్ మ్యానిఫోస్టో ఉంటుందని తెలిపారు. కాంగ్రెస్ డబ్బులతో పోటీ పడలేదు కానీ పథకాలతో పోటీ పడుతోందన్నారు. పథకాలు అమలు కాకపోతే.. నా పదవులకు రాజీనామా చేస్తానన్నారు. 60 రోజులు కష్టపడి కాంగ్రెస్‌ను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఆలేరులో సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తామన్నారు.

అధికార ప్రతినిధులు అప్రమత్తగా ఉండాలి : మాణిక్‌రావు థాక్రే

ఎన్నికల సమయంలో అధికార ప్రతినిధుల పాత్ర చాలా కీలకమని రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మాణిక్‌రావు థాక్రే చెప్పారు. నిరంతరం అప్ర మత్తంగా ఉండాలని సూచించారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఎప్పటికప్పుడు బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. బీజేపీ, బీజేపీ అవినీతికి సంబంధించిన అన్ని అంశాలను సరైన ఆధారాలతో ప్రజలకు వివరిం చాలని సూచించారు.బుధవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో అధికార ప్రతినిధులతో ఆయన సమావేశమయ్యారు.

టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, మీడియా కమిటీ చైర్మెన్ కుసుమ కుమార్, ఏఐసీసీ కార్యదర్శి రోహిత్ చౌదరీ, మన్సూర్ అలీఖాన్, వార్ రూమ్ ఇంచార్జ్ రోహన్ గుప్తా తదితరులు పాల్గొన్నారు. అన్ని రకాల సామాజిక మధ్యమాలను ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాల్లో ప్రచార కార్యక్రమాలు చేపట్టాలన్నారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలను, డిక్లరేషన్లు, గ్యారంటీలు ప్రజలకు చేరవేయడంలో అధికార ప్రతినిధులు విజయవంతంగా చేపట్టాలని పిలుపునిచ్చారు.

న్యూస్ క్లిక్‌పై దాడి పత్రికా స్వేచ్ఛను హరించటమే..

- డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు కోట రమేష్, అనగంటి వెంకటేష్
- ఆర్టీసీ క్రాస్ రోడ్డులో నిరసన ప్రదర్శన



నవతెలంగాణ - ముషీరాబాద్

ఆన్‌లైన్ పోర్టల్ న్యూస్ క్లిక్ కార్యాలయంపై పోలీసులు దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, అది పత్రిక స్వేచ్ఛను హరించడమేనని డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు కోట రమేష్, అనగంటి వెంకటేష్ అన్నారు. డీవైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్డులో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా కోట రమేష్ మాట్లాడుతూ.. దేశంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రశ్నించే వ్యక్తులపైనా, సంఘాలు, మీడియా సంస్థలపైనా అక్రమంగా కేసులు పెట్టి జైల్లో పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. న్యూస్ క్లిక్ కార్యాలయంపైనా, సిబ్బంది ఇండ్లపైనా ఢిల్లీ పోలీసులు తెల్లవారుజాము నుంచి రాత్రి వరకు దాడులు నిర్వహించి.. ఉగ్రవాద నిరోధక చట్టం కింద న్యూస్ క్లిక్ ఎడిటర్ ప్రబీర్ పుర్కయాస్థ, పోర్టల్ హెచ్‌ఆర్ విభాగం అధిపతి అమిత్ చక్రవర్తిని అరెస్టు చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. నిజాలు చెప్పే న్యూస్ క్లిక్‌పై మోడీ సర్కార్ కక్షగట్టిందన్నారు. ఏమాత్రం పసలేని చైనా కుట్ర థియరీని తెరపైకి తీసుకొచ్చి న్యూస్ క్లిక్‌తో సంబంధం ఉన్న జర్నలిస్టులను, కళాకారులను, చరిత్రకారులను అరెస్టు చేయడం దేశంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని అన్నారు. అనగంటి వెంకటేష్ మాట్లాడుతూ.. స్వతంత్ర మీడియా గొంతు నొక్కేందుకు దానిపై బనాయించిన తప్పుడు కేసులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో దేశవ్యాప్తంగా అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ బషీరుద్దీన్, డి.తిరుపతి, గడ్డం వెంకటేష్,పి.జగన్, శివ వర్మ, సహాయ కార్యదర్శులు జావేద్, భాస్కర్, తిరుపతి, నవీన్, హరిక్రిష్ణ, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్, కాంగ్రెస్ ఒకే తానుముక్కలు

- ప్రకాష్ జవదేకర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బీఆర్ఎస్, కాంగ్రెస్ ఒకే తానుముక్కలని బీజేపీ తెలంగాణ ఎన్నికల ఇన్‌ఛార్జీ ప్రకాష్ జవదేకర్ విమర్శించారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ బీఆర్ఎస్, కాంగ్రెస్ గతంలో కలిసి పోటీ చేశాయనీ, కాంగ్రెస్‌లో గెలిచిన ఎమ్మెల్యేలు బీఆర్ఎస్‌లో చేరారనీ, బీఆర్ఎస్‌ను ఎన్డీఏలో చేర్చుకునేది లేదని స్పష్టమైందని తెలిపారు. బీఆర్ఎస్‌పై పోరాడేది ఒక్క బీజేపీ మాత్రమేనని చెప్పారు.

సీఎం కేసీఆర్ విశ్వాసఘాతకుడు

- ఈటల రాజేందర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

దళితున్ని సీఎం చేస్తాననీ, దళిత బంధు కింద రూ.10 లక్షలు ఇస్తానని మోసం చేసిన సీఎం కేసీఆర్ విశ్వాస ఘాతకుడని బీజేపీ రాష్ట్ర ఎన్నికల ప్రచార కమిటీ చైర్మెన్ ఈటల రాజేందర్ విమర్శించారు. మోసకించడంలో కేసీఆర్ నెంబర్ వన్ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాని మోడీ ఫ్లెక్సీని చింపి మంత్రి హరీశ్ రావు కుసంస్కారానికి ఒడిగట్టారని తెలిపారు.

ఏపీకి విద్యుత్ బకాయిల కేసులో తీర్పు రిజర్వు

ముగిసిన వాదనలు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఏపీకి విద్యుత్ బకాయిలు చెల్లించాలని తెలంగాణకు కేంద్రం ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేసిన కేసులో హైకోర్టులో మంగళవారం వాదనలు ముగిశాయి. తీర్పును రిజర్వు చేస్తున్నట్టు ప్రధాన న్యాయమూర్తి ఆలోక్ ఆరాదే, జస్టిస్ ఎన్ వి.శ్రవణ్ కుమార్‌ల డివిజన్ బెంచ్ ప్రకటించింది. ఏపీకి విద్యుత్ బకాయిలు రూ.344178 అసలు, చెల్లించకపోవడంతో సర్‌చార్జి రూ.3315 14 కోట్లతో కలిపి మొత్తం రూ. 6756.92 కోట్లను 30 రోజుల్లో చెల్లించాలంటూ గత ఆగస్ట్ 20న కేంద్రం ఉత్తర్వులిచ్చింది. దీనిని తెలంగాణ ప్రభుత్వం, తెలంగాణ విద్యుత్ సంస్థలు హైకోర్టులో సవాల్ చేశాయి. గతంలో హైకోర్టు స్టే ఇచ్చింది. మంగళవారం వాదనలు పూర్తయ్యాయి. రాష్ట్రం తరపున సుప్రీం కోర్టు సీనియర్ న్యాయవాది సీఎస్ వైద్యనాథన్, విద్యుత్తు సంస్థల తరపున వై.రామారావులు వాదనలు వినిపిస్తూ, రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ చట్టంలోని సెక్షన్ 12 ప్రకారం రెండు రాష్ట్రాల మధ్య వివాదం ఏర్పడితే కేంద్రం జోక్యానికి వీల్లేదన్నారు. దక్షిణ ప్రాంత మండలిలో చర్చల ద్వారా పరిష్కరించుకోవాలన్నారు. ఏపీ నుంచి తమకు బకాయిలు రావాలన్నారు. కేంద్రం పెత్తనం చేసే క్రమంలోనే ఉత్తర్వులు ఇచ్చిందని తెలిపారు. ఆ ఉత్తర్వులను రద్దు చేయాలన్నారు. దీనిపై ఏపీ తరపు సీనియర్ లాయర్ సీవీ మోహన్‌రెడ్డి, ఏపీ విద్యుత్తు సంస్థల తరపున సీనియర్ లాయర్ ఎం. విద్యాసాగర్ ప్రతివాదన చేస్తూ గతంలో మాదిరిగా విద్యుత్‌ను తెలంగాణకు ఇవ్వాలని కేంద్రం చెప్పినట్టుగా చేశామనీ, విద్యుత్ బకాయిలు చెల్లించకపోవడంతో తమ విద్యుత్ సంస్థలు ఆర్థిక సంక్షోభంలోకి వెళ్లిపోతున్నాయని చెప్పారు. కేంద్రం చెప్పిందని 2017 వరకు ఏపీ విద్యుత్ సరఫరా చేసిందన్నారు. కేంద్రం తరపున అదనపు సొలిసిటర్ జనరల్ సుందరేశన్ వాదిస్తూ విద్యుత్, బొగ్గు వంటి అంశాలపై వివాదం ఏర్పడితే కేంద్రం జోక్యం చేసుకోవచ్చునని చెప్పారు. అందుకే తెలంగాణ ప్రభుత్వానికి నోటీసులిచ్చినట్టు చెప్పారు. వాదనల తర్వాత హైకోర్టు తీర్పును వాయిదా వేసింది.

16లోగా మానవ హక్కుల కమిషన్ చైర్మెన్ నియామక ప్రక్రియను వివరించండి

రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్మెన్, సభ్యుల నియామకంపై ఈ నెల 16లోగా సీఎం, విపక్ష నేతలతో కూడిన కమిటీ ఏం నిర్ణయం తీసుకున్నది చెప్పాలని హైకోర్టు కోరింది. కమిషన్ చైర్మెన్, సభ్యుల నియామకాలు చేసేలా ఉత్తర్వులివ్వాలంటూ సికింద్రాబాద్‌కు చెందిన అద్నాన్ మహ్మద్ వేసిన పిల్‌ను ప్రధాన న్యాయమూర్తి లోక్ అరాదే, జస్టిస్ ఎన్. వి.శ్రవణ్ కుమార్‌లతో కూడిన ధర్మాసనం మంగళవారం విచారించింది. రెండు వారాల గడువిస్తే నియామకం గురించి చెబుతామని ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది హరేందర్ పరిషద్ అన్నారు. చైర్మెన్ పోస్టుకు 4, జ్యుడిషియల్ సభ్యుల పోస్టుకు 10, నాన్ జ్యుడిషియల్ సభ్యుల పోస్టుకు 64 చొప్పున అప్లికేషన్లు వచ్చాయని తెలిపారు. సీఎం, హెూం మంత్రి, ప్రతిపక్ష నేతతో కూడిన కమిటీ పేర్లను ఎంపిక చేయాల్సి ఉందన్నారు. గడువు ఇవ్వరాదని పిటిషనర్ లాయర్ కోరారు. గత 10 నెలలుగా ప్రభుత్వం వాయిదా వేస్తూనే ఉందన్నారు. ఈసారి గడువిస్తే ఎలక్షన్ నోటిఫికేషన్ వచ్చేస్తుందన్నారు. విచారణను ఈనెల 16వ తేదీకి వాయిదా వేస్తున్నామనీ, అప్పటికి కమిటీ నిర్ణయాలు చెప్పాలని ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది.

చెంచు గ్రామాల గుర్తింపు ప్రక్రియ పూర్తి చేయండి

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని షెడ్యూల్డ్ ప్రాంతాల్లోని చెంచు గ్రామాలను రెవెన్యూ గ్రామాలుగా గుర్తించే ప్రక్రియను 4 నెలల్లోగా పూర్తి చేయాలని రాష్ట్రానికి హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ఆ జిల్లా సంక్షేమ శాఖ చేసిన ప్రతిపాదనలు ఆమోదించలేదని పేర్కొంటూ 2005లో స్వచ్ఛంద సంస్థ శక్తి హైకోర్టులో పిటిషన్ వేసింది. దీనిని ప్రధాన న్యాయమూర్తి అలోక్ ఆరాదే, జస్టిస్ ఎన్.వి.శ్రవణ్ కుమార్‌లతో కూడిన డివిజన్ బెంచ్ మంగళవారం విచారించింది. పిటిషనర్ తరపు సీనియర్ న్యాయవాది కె.ఎస్.మూర్తి వాదిస్తూ, 2005 నుంచి ఈ పిటిషన్ పెండింగ్‌లో ఉందనీ, ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదన్నారు. 2006లో ఎస్టీ, ఇతర సంప్రదాయ అటవీ నివాసితులు (అటవీ హక్కుల గుర్తింపు) చట్టం రూపొందిందదని చెప్పారు. ఇది 2007 నుంచి అమల్లో ఉందన్నారు. అటవీ ప్రాంతంలో ఆవాసం ఉంటున్నవారు అటవీ ఉత్పత్తులను, వనరులను వినియోగించుకునేందుకు చట్టంలో అవకాశం ఉందన్నారు. అటవీ హక్కుల చట్టం అనులు చేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ప్రభుత్వానికి 4 నెలల గడువిచ్చిన హైకోర్టు విచారణను వాయిదా వేసింది.

ఏఐసీటీఈ బకాయిలపై సీఎంకు నివేదించాలి

- టీజీవోకు టీజీపాలా వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పీఆర్సీ ఏఐసీటీఈ బకాయిలపై సీఎం కేసీఆర్‌కు నివేదించాలని టీజీవోకు తెలంగాణ గెజిటెడ్ పాలిటెక్నిక్ ఆల్ లెక్చరర్స్ అసోసియేషన్ (టీజీపాలా) కోరింది. టీజీవో అధ్యక్షురాలు వి మమత, ప్రధాన కార్యదర్శి ఎ సత్యనారాయణను బుధవారం హైదరాబాద్‌లో టీజీపాలా సీఈసీ సభ్యులు కలిసి వినతిపత్రం సమర్పించారు. పీఆర్సీ కమిటీని ఏర్పాటు చేయడంలో కృషి చేసినందుకు వారికి ధన్యవాదాలు తెలిపారు. సత్వరమే పీఆర్సీ బకాయిలు అమలయ్యేలా చూడాలని కోరారు. ఈ సమావేశంలో టీజీవో కోశాధికారి రవీందర్‌కుమార్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎంబీ కృష్ణయాదవ్, నగర శాఖ అధ్యక్షులు జి వెంకటేశ్వర్లు, హైదరాబాద్ కార్యదర్శి మహమ్మద్ ఖాదర్, నాయకులు జీఎస్ చంద్రజ్యోతి, టీజీపాలా అధ్యక్షులు వై నర్సయ్యగౌడ్, ప్రధాన కార్యదర్శి కెఎస్ చక్రవర్తి, నాయకులు డి వెంకటేశ్వర్లు, బి శ్రవన్‌గౌడ్, పి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఎల్బీనగర్ -మహేశ్వరం- చార్మినార్
గురువారం | అక్టోబర్ 05, 2023 | www.navatelangana.com

వికలాంగుడికి వీల్ సైకిల్ అందజేత



నవతెలంగాణ- వనస్థలిపురం

శ్రీశ్రీశ్రీ సద్గురు భం అన్వరానంద బాబా వనస్థలిపురం సేవా సమితి ఆధ్వర్యంలో బుధవారం వికలాంగుడికి వీల్ సైకిల్ అందజేశారు. ఈ సందర్భంగా సేవా సమితి నాయకుడు బద్దం వినోద్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వికలాంగులకు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. సేవా సమితి ఆధ్వర్యంలో ఇకముందు కూడా వికలాంగులను ఆదుకుంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సంజీవ్ రెడ్డి, సుబ్బా రెడ్డి, నాయుడు, శ్రీ రామ్ తదితరులు పాల్గొన్నారు.

డ్రయినేజీ పైపులైన్‌ను పరిశీలించిన కార్పొరేటర్



నవతెలంగాణ - వనస్థలిపురం

బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సాయి రామ్ కాలనీలో డ్రయినేజీ పైప్ లైన్ పొంగి..మురుగు నీరు రోడ్లపై చేరి ఇబ్బం దికరంగా ఉందని కాలనీ వాసులు కార్పొరే టర్ మొద్దు లచ్చిరెడ్డి దృష్టికి తీసు కెళ్లారు. వెంటనే స్పందించిన కార్పొరేటర్ బుధవారం సంబంధిత జలమండలి మేనేజర్ సిరి వెన్నెలతో కలిసి డ్రైనేజ్ పైప్ లైన్లను పర్యవేక్షించారు. తర్వాత సంబంధిత వాహనంతో డ్రయినేజీని శుభ్రం చేయించారు. మరల ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని జలమండలి అధికారికి సూచించారు. పార్టీ డివిజన్ ప్రధాన కార్యదర్శి ముడుపు సందీప్ రెడ్డి, కాలనీ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, సెక్రటరీ వెంకటేశ్వర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ సంజీవరెడ్డి, జాయింట్ సెక్రెటరీ కోటేశ్వరరావు, అడ్వైజర్ చౌదరి,ఆర్గనైజింగ్ సెక్రటరీ గిరిధర్, గౌస్ పాల్గొన్నారు.

'ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకం'



నవతెలంగాణ - ధూల్‌పేట్

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకం అని జీహెచ్ఎంసీ చార్మినార్, మలక్ పేట్ స్వీప్ (సిస్టమాటిక్ వోటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్) నోడల్ అధికారులు శ్రీనివాస్ రెడ్డి, రామచందర్ రెడ్డి అన్నారు. ప్రభుత్వ సిటీ కళాశాల సోషల్ సైన్సెస్ విభాగాలు ఓటు నమోదు, వినియోగంపై అవగాహన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం 18 ఏండ్లు నిండిన దేశ పౌరులందరికీ కుల, మత, ప్రాంత, లింగ, జాతి, భాష భేదం లేకుండా కల్పించిన ఓటు హక్కును బాధ్యతగా వినియోగించుకోవాలన్నారు. మెరుగైన సమాజం కోసం యువత కృషి చేయాలని పిలుపునిచ్చారు. భారత ఎలక్షన్ కమిషన్ ఇటీవల సాంకేతికతను వినియోగించి స్కానర్ ద్వారా, మొబైల్ యాప్ ద్వారా ఓటు హక్కును ఎలా నమోదు చేసుకోవచ్చో వివరించారు. ఓటు హక్కు అవగాహన, నమోదు కోసం ప్రతి కళాశాలలో అధ్యాపకులు, విద్యార్థులతో ఒక క్లబ్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్. ఐజాజ్ సుల్తానా మాట్లాడుతూ.. రాజ్యాంగం ఇచ్చిన ఓటు హక్కు వలననే ప్రజాస్వామ్యపాలన ఏర్పడిందని, ఆ హక్కును ఎటువంటి ప్రలోభాలకు లోను కాకుండా నిష్పక్షపాతంగా ఉపయోగించుకోవాలని అన్నారు. మనం ఎన్నుకునే నాయకులను బట్టి మన భవిష్యత్ బాగోగులు ఉంటాయని, అందువలన విద్యార్థులు ప్రజాస్వామ్య పరిరక్షణ చోదకులు కావాలని అన్నారు. డాక్టర్.ఏ.శంకర్ కుమార్, డాక్టర్.కృష్ణవేణి నిర్వహించిన ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్.రత్న ప్రభాకర్, డాక్టర్.భాస్కర్, లతారాణి, పి.శాంతి, డాక్టర్.తిరుపతి, డాక్టర్.ఝాన్సీరాణి, డాక్టర్.జయా కాగడా, డాక్టర్.రవికుమార్, ఎన్‌సీసీ కాడెట్లు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

మున్సిపల్ జోన్ కార్యాలయం ఎదుట ధర్నా



నవతెలంగాణ - ఎల్బీనగర్

ఎల్బీనగర్ జీహెచ్ఎంసీ మున్సిపల్ జోన్ కార్యాలయం ఎదుట ఏఐటీయూసీ ఆధ్వర్యంలో బుధవారం మున్సిపల్ కార్మికులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ అండ్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. యేసు రత్నం మాట్లాడుతూ ఎల్బీనగర్ జోన్ ప్రాంతంలో మున్సిపల్ కార్మికులకు కట్ చేసిన తొమ్మిది రోజుల వేతనాన్ని వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎల్బీనగర్ జోన్ ప్రాంతంలో జనాభాకు అనుగుణంగా పారిశుద్ధ్య కార్మికులను కూడా పెంచాలని అధికారులను కోరారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ విధానాన్ని రద్దు చేస్తానని..తెలంగాణ ఉద్యమంలో సీఎం కేసీఆర్ అన్నారని గుర్తు చేశారు. ఇప్పటివరకూ రెండు సార్లు సీఎం అయిన కేసీఆర్..జీహెచ్ఎంసీలో పనిచేసే కార్మికులను ఏ ఒక్కరిని కూడా పర్మినెంట్ చేయలేదని మండిపడ్డారు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ సిబ్బందిని హైకోర్టు తీర్పు ప్రకారం పర్మినెంట్ చేయాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికులను బానిసత్వంలోకి నెట్టే 4 లేబర్ కోడ్‌లను చేయాలని డిమాండ్ చేశారు. పారిశుద్ధ సేవలలో ప్రైవేటీకరణ చర్యలను ఉపసంహరించాలన్నారు. రాంకీ తదితర ప్రైవేట్ కంపెనీలతో చేసుకున్న ఒప్పందాలను రద్దు చేయాలని అన్నారు. బయోమెట్రిక్ హాజరు పట్టికలో జరుగుతున్న అవకతవకలను అరికట్టాలని, కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. కార్మికులందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించి, ఉచిత బస్సు పాస్ సౌకర్యం కల్పించాలని అన్నారు. కార్మికులకు ప్రమాదం జరిగి మరణిస్తే..వారి కుటుంబానికి రూ.20 లక్షల ఎక్స్ గ్రెసియా ఇవ్వాలన్నారు. కార్మిక సమస్యలను పరిష్కరించకపోతే ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ ధర్నాలో తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ అండ్ ఔట్‌సోర్సింగ్ వర్కర్స్ యూనియన్, రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు డి. రాములు ఎల్బీనగర్ జోన్ ఏఐటీయూసీ నాయకులు మద్దిలేటి, కార్మికులు భాగ్యమ్మ సుమతమ్మ, లక్ష్మమ్మ, కృష్ణవేణి, అరుణ, గుణమ్మ, సుగుణమ్మ ,యాదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టికెట్లు కేటాయించకపోతే ఉద్యమమే

- తెలంగాణ గాడ్గే రజక సంఘం రాష్ట్ర అధ్యక్షులు బ్రహ్మయ్య



నవతెలంగాణ- నాగోల్

రజక మహిళలకు టికెట్లు కేటాయించకపోతే ఉద్యమం చేస్తామని తెలంగాణ గాడ్గే రజక సంఘం రాష్ట్ర అధ్యక్షులు బ్రహ్మయ్య హెచ్చరించారు. ఈ మేరకు బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీలు రజకులపై దృష్టిసారించాలన్నారు. రజక మహిళలు చట్టసభల్లో వెళ్లేందుకు రాబోయే ఎన్నికలలో టికెట్లను కేటాయించాలని డిమాండ్ చేశారు. 75 ఏండ్లుగా రజకుల పట్ల అన్ని ప్రధాన రాజకీయ పార్టీలు సవతి ప్రేమను చూపాయని..దీంతో రజక సామాజిక వర్గానికి చెందిన వారు రాజకీయంగా ముందుకు వెళ్లలేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని రంగాలలో మహిళలు స్వశక్తితో రాణిస్తున్నా రాజకీయాలలో ఎదగకుండా చూస్తున్నారని అన్నారు. అనంతరం రజక మహిళా విభాగం గ్రేటర్ ప్రధాన కార్యదర్శిగా పెదవురే కవిత, సంయుక్త కార్యదర్శి నియోజకవర్గం అధ్యక్షురాలుగా కే. లత, ఎల్బీనగర్ ఉపాధ్యక్షురాలుగా ఎన్. సరిత, ఉప్పల్ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి బి.భాగ్య, ఉపాధ్యక్షులుగా సుజాతలను నియమించారు. తర్వాత వారికి బ్రహ్మయ్య నియామక పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కన్వీనర్ నాగిళ్ల యాదగిరి, గ్రేటర్ ప్రధాన కార్యదర్శి పగిళ్ల వెంకటేష్, గీత, రేణుక తదితరులు పాల్గొన్నారు.

'ఆటో వ్యాపారులపై చర్యలు తీసుకోవాలి'



నవతెలంగాణ - చైతన్యపురి

సరూర్ నగర్ రైతు బజార్ ముందు రిలయన్స్ పెట్రోల్ బంక్ నుండి పారమిత చిల్డ్రన్స్ హాస్పిటల్ వరకు నేషనల్ హైవేపై ఆటోలో కూరగాయలు తీసుకువచ్చి అమ్ముతున్న వారిపై చర్యలు తీసుకోవాలని సరూర్నగర్ రైతు బజార్లో కూరగాయలు విక్రయించే రైతులు కోరారు. ఈ మేరకు వారు బుధవారం ఎస్టేట్ అధికారిని స్రవంతి రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ సరూర్నగర్ రైతు బజార్ ప్రారంభమైనప్పటి నుండి ఇబ్రహీంపట్నం, యాచారం, ఆరుట్ల, జాపాల, చౌదర్పల్లి తదితర గ్రామాల 40-50 కిలోమీటర్ల దూరం నుండి కూరగాయలు తీసుకువచ్చి అమ్ముకొని జీవనం కొనసాగిస్తున్నామన్నారు. రైతు బజార్ పరిధిలో రెండు మూడు కిలోమీటర్ల దూరం వరకు ఎలాంటి కూరగాయల అమ్మకూడదని ఉందని అన్నారు. రోడ్డుపై ఆటోలో కూరగాయలు విక్రయించడం వలన రైతు బజార్లో అమ్మకాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. తెచ్చిన కూరగాయలు అమ్ముడు పోక సాయంత్రం సమయంలో పారబోసి ఇంటికి పోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని వాపోయారు. సాయంత్రం సమయంలో రోడ్డుపై ఆటోల విక్రయించడం వలన పెద్ద ఎత్తున ట్రాఫిక్ జామ్ అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు తిరుమలమ్మ, లక్ష్మమ్మ, సుగుణ, కొమరమ్మ, బోగరమ్మ, ధనరాజ్ అంజయ్య, శ్రీశైలం, స్వామి గౌడ్, ప్రసాద్, లక్ష్మీనారాయణ, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

ప్రధాన సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కారం

- ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



నవతెలంగాణ-హయత్ నగర్

ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలోని ప్రధాన సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కారం అవుతున్నాయని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. హయత్ నగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలల్లో దాదాపు రూ.9 కోట్లా 50 లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులకు బుధవారం కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారత్ బెంజ్ షోరూం నుండి జగదాంబ కాలనీ మీదుగా రాఘవేంద్ర నగర్ వరకు సీవరేజ్ వాటర్ లైన్స్, నేషనల్ హైవే కాలనీ నుంచి జగదాంబ కాలనీ వరకు సీసీ రోడ్డు, శారద నగర్ కాలనీ నందు 300 ఏం.ఏం.డయా ఎస్.డబ్ల్యూ.జీ పనులు, ముదిరాజ్ కాలనీ నందు 300/250 ఏం.ఏం.డయా యూ.జీ.డి.పనులు, పీ అండ్ టీ కాలనీ నందు యూ.జీ.డి.పైప్ లైన్లు, సాయిబాబా కాలనీ నందు 200 ఏం.ఏం.డయా ఎస్.డబ్ల్యూ.జీ, హనుమాన్ నగర్ నందు యూ.జీ.డి.పనులు, విద్యానగర్ కాలనీ నందు యూ.జీ.డి, లక్ష్మీప్రియ కాలనీ నందు 450 ఏం.ఏం.డయా.ఆర్.సి.సి.ట్రంక్ లైన్, గజ్జి పుల్లయ్య కాలనీ నందు 200 ఏం.ఏం.డయా ఎస్.డబ్ల్యూ.జీ, సత్యనారాయణ కాలనీ నందు యూ.జీ.డి, మారం అపార్ట్మెంట్ వెంకటాద్రి కాలనీ నుంచి గాయత్రి నగర్ కాలనీ వరకు సీ.సీ.రోడ్డు, సావిత్రి భాయ్ పూలే కాలనీ నందు 200 ఏం.ఏం.డయా యూ.జీ.డి, సూర్య నగర్ కాలనీ నందు 200 ఏం.ఏం.డయా యూ.జీ.డి, పరమేశ్వర కాలనీ నందు 250/200 ఏం.ఏం.డయా యూ.జీ.డి, సత్య నగర్ కాలనీ నందు 200 ఏం.ఏం.డయా యూ.జీ.డి, వసంత్ నగర్ కాలనీ నందు 300,200 ఏం.ఏం.డయా ఎస్.డబ్ల్యూ.జీ, కాస్ బాగ్ కాలనీ నందు 300 ఏం.ఏం.డయా ఎస్.డబ్ల్యూ.జీ పనులకు శంకుస్థాపన చేసినట్లు వివరించారు. ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలో చేస్తున్న అభివృద్ధిని ఇతర నియోజకవర్గ ఎమ్మెలు చూసి..తమ తమ నియోజకవర్గాలను ఇలాగే అభివృద్ధి చేసుకోవాలని అంటున్నారని సుధీర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఎల్బీనగర్ నుంచి హయత్ నగర్ వరకు మెట్రో రైలు పొడిగిస్తున్నట్లు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సామ తిరుమలరెడ్డి, డివిజన్ అధ్యక్షులు చెన్నగొని శ్రీధర్ గౌడ్, ఎల్బీనగర్ వాటర్ వర్క్స్ 10ఏ జనరల్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, మేనేజర్ రాజ్ గోపాల్, నాయకులు భాస్కర్ సాగర్, గుడాల మల్లేష్ ముదిరాజ్, మల్లీశ్వరి రెడ్డి, రాకేశ్, గుత్తా లక్ష్మణ్ రెడ్డి, గుజ్జ జగన్ మోహన్, దీపావళి శ్రీకాంత్, స్కైలాబ్, ఇంద్రకరణ్ రెడ్డి, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ చీరల పంపిణీతో 'చేనేత'లో వెలుగులు



నవతెలంగాణ- నాగోలు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన బతుకమ్మ చీరల పంపిణీ.. చేనేత కళాకారుల జీవితాలలో వెలుగులు నింపుతుందని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. నాగోలు డివిజన్‌లోని ఫతుల్లగూడ 58 సర్వే నెంబర్ కాలనీలో బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మన ఆడపడుచులను తోబుట్టువులు గా భావించి బతుకమ్మ పండుగ కానుకగా చీరలను పంపిణీ చేయడం గర్వించదగ్గ విషయమని అన్నారు. తెల్ల రేషన్ కార్డు కలిగి ఉండి, అర్హులైన ప్రతి ఒక్క మహిళ బతుకమ్మ చీరలను తీసుకోవాలని సూచించారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా పండగలను పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాతే కేసీఆర్ నాయకత్వంలో బతుకమ్మ పండుగను అధికారికంగా ఘనంగా నిర్వహిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అనంతుల రాజిరెడ్డి, బీఆర్ఎస్ నాగోల్ డివిజన్ అధ్యక్షులు తూర్పాటి చిరంజీవి, నాగోలు డివిజన్ మాజీ కార్పొరేటర్ చెరుకు సంగీత ప్రశాంత్ గౌడ్, ఆయా శాఖల అధికారులు, మహిళలు పాల్గొన్నారు.

ఎల్బీనగర్ నియోజకవర్గం ఓటర్లు 5,66,814



నవతెలంగాణ - ఎల్బీనగర్

ఢిల్లీ ఎన్నికల కమిషన్ అధికారులు తెలంగాణ రాష్ట్రంలో పర్యటించనున్న నేపథ్యంలో అధికారులు ఎల్బీనగర్ నియోజకవర్గం ఓటర్స్ జాబితాను విడుదల చేశారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలోని అసెంబ్లీ ఎన్నికల ఓటర్ల సంఖ్యను అధికారులు బుధవారం ప్రకటించారు. ఎల్బీనగర్‌లో మొత్తం ఓటర్ల సంఖ్య 5 లక్షల 66 వేల 814 ఓటర్లు ఉన్నట్లు అధికారులు తెలిపారు. అందులో పురుషుల ఓట్లు రెండు లక్షల 96, 17, మహిళల ఓట్లు 2 లక్షల70 వేల 6 96, ఇతరుల ఓట్లు 101 ఉన్నట్లు అధికారులు వివరించారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో మొత్తం పోలింగ్ స్టేషన్స్ సంఖ్య 570 ఉన్నట్లు పేర్కొన్నారు. పోలింగ్ స్టేషన్స్ లొకేషన్స్ 235 ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఎన్నికల కమిషన్ అధికారులు రాష్ట్రంలో పర్యటిస్తున్న నేపథ్యంలో ఎల్బీనగర్ జీహెచ్ఎంసీ అధికారులు నియోజకవర్గంలోని ఓటర్ల సంఖ్యను, వాటి వివరాలను ప్రకటించారు. ఓటర్ల జాబితాను రాజకీయ పార్టీలకు అందుబాటులో ఉంచారు.

మలక్‌పేట్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతా



- ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల

నవతెలంగాణ - సంతోష్ నగర్

మలక్‌పేట్ నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల అన్నారు. అక్బర్ బాగ్ డివిజన్ జీహెచ్ఎంసీ పట్టణ ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ, సీసీ రోడ్డు, డ్రైనేజీ, వాటర్ పైపులైన్, విద్యుత్ ట్రాన్స్ఫారం పలు అభివృద్ధి పనులు, పార్కులో ఓపెన్ జిమ్‌లకు బుధవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యలు తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత జీహెచ్ఎంసీ అధికారులదే అని అన్నారు. అనంతరం జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి కాలనీ పరిశ్రమల ప్రాంతాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పలు జీహెచ్ఎంసీ అధికారులు, సిబ్బంది, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బడంగ్‌పేట్‌లో డిజిటల్ సర్వే ప్రారంభం



నవతెలంగాణ - బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో దావూద్ ఖాన్ సర్వే 2.లో డీ.జీ.పీ.ఎస్.డిజిటల్ సర్వే ప్రారంభమైనట్లు ఏ.డి.కార్యాలయం ఇన్‌స్పెక్టర్ బలిరాం తెలిపారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా కలెక్టర్ హరీష్, కందుకూరు ఆర్.డీ.ఓ.సూరజ్ కుమార్ ఆదేశం మేరకు సర్వే ప్రారంభమైనట్లు తెలిపారు. బడంగ్ పేట్ లోని సర్వే నెంబర్.2లోని 40.16గుంటల భూమిని పూర్తి స్థాయిలో సర్వే నిర్వహించి..నివేదికను జిల్లా అధికారులకు సమర్పించనున్నట్లు తెలిపారు. ఆయన వెంట బాలాపూర్ మండల సర్వేయర్ శ్రీనివాస్ తదతరులు ఉన్నారు.

ఇంద్రారెడ్డి సేవలు చిరస్మరణీయం

నవతెలంగాణ - బడంగ్ పేట్

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ హోం మంత్రి స్వర్గీయ పట్లోళ్ల ఇంద్రారెడ్డి సేవలు చిరస్మరణీయం అని జల్‌పల్లి మాజీ ఎంపీటీసీ దూడల శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ యూత్ వింగ్ అధ్యక్షులు యంజాల అర్జున్‌లు అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం జల్ పల్లి మున్సిపల్ పరిధిలోని సబితా ఇంద్రారెడ్డి కాలనీలో పట్లోళ్ళ ఇంద్రారెడ్డి జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సబితా ఇంద్రారెడ్డి కాలనీ ప్రెసిడెంట్ చంద్రం చారి, వెంకటేష్ నాయక్, బెలగాం సిద్దు, వీరేశం గుప్తా, విష్ణు వర్ధన్ రెడ్డి, రత్నం, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



మరో రెండు ఎస్టీపీలను పరిశీలించిన ఎండీ దానకిశోర్



నవతెలంగాణ - సిటీబ్యూరో

మురుగు నీటి శుద్ధి కేంద్రాలను జలమండలి ఎండీ దానకిశోర్ తనిఖీలు చేపడుతున్నారు. గత నెలలో పలుమార్లు వాటిని పరిశీలించిన ఆయన ఈ నెలలో కూడా వాటిని కొనసాగిస్తున్నారు. బుధవారం కూడా ఫతే నగర్, ఖాజాకుంట ఎస్టీపీలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్టీపీల నిర్మాణం చివరి దశకు చేరి తుది మెరుగులు దిద్దుకుంటున్నందున అన్ని పనులూ త్వరితగతిన చేపట్టాలన్నారు. యంత్రాల బిగింపు పనుల్లో వేగం పెంచాలని సూచించారు. మిగిలిన అంతర్గత రహదారుల నిర్మాణం, గార్డెనింగ్, పెయింటింగ్ పనులూ పూర్తి చేయాలని ఆదేశించారు. పని ప్రదేశాల్లో కార్మికులందరూ భద్రతా చర్యలు తప్పకుండా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈడీ డా.ఎం. సత్యనారాయణ, ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధర్ బాబు, ఎస్టీపీ సీజీఎంలు రఘు, పద్మజ, జీఎంలు, ఇతర అధికారులు సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

స్వయం ఉపాధి వైపు అడుగులెయ్యాలి : చిలుక ఉపేందర్ రెడ్డి



నవతెలంగాణ- చైతన్యపురి

స్వయం ఉపాధి వైపు అడుగులు వేసినప్పుడే భవిష్యత్ బంగారు మయంగా ఉంటుందని రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం ఆర్కే డివిజన్‌లో టెలిఫోన్ కాలనీ క్రాస్ రోడ్డులో అర్బన్ స్నిపర్ ఎయిర్ గన్ గేమ్ జోన్‌ను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ సొంత కాళ్ళ పై నిలబడి.. కొద్ది మందికైనా ఉపాధి కల్పించే విధంగా ఎదగాలని ఆకాంక్షించారు. చిన్నారులు, యువత ఎయిర్ గన్ గేమును ఎంతో ఆస్వాదిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో యజమాని పరమేశ్వరీ, వంగాల శ్రీకాంత్ రెడ్డి, రఘు, నగేష్, విప్లవ్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు తవ్వి వదిలేస్తున్నారు.. : సామ రంగా రెడ్డి



నవతెలంగాణ - ఎల్బీనగర్

ఎల్బీనగర్ ఓల్డ్ విలేజ్‌లోని ఆర్టీసీ కాలనీ మెయిన్ రోడ్డులో మూడు నెలల కిందట రోడ్డు మరమ్మతుల కోసం కాంట్రాక్టర్లు రోడ్డు తవ్వి కంకర పోసి వదిలేశారు. ఈ విషయం తెలుసుకున్న రంగారెడ్డి జిల్లా బీజేపీ అర్బన్ అధ్యక్షులు సామ రంగారెడ్డి బుధవారం స్థానికులతో కలిసి ఆ రోడ్డును సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో మేము చెప్పినట్టుగానే నిధులు లేకుండా శిలాఫలకాలు వేసి పనులను ప్రారంభించి.. మధ్యలోనే వదిలేస్తున్నారని ఆరోపించారు. జీహెచ్ఎంసీ కాంట్రాక్టర్లకు రూ.1000 కోట్ల బకాయిలే చెల్లించడం లేద న్నారు. ఎన్నికల కోసం శిలాఫలకాలు వేసి ప్రారం భోత్సవాలు చేస్తున్నారన్నారని విమర్శించారు. ఒక ఫ్లైఓవర్ల తోనే అభివృద్ధి చేశామని గొప్పలు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఆర్. కృష్ణయ్య ఎమ్మెల్యేగా ఉన్న సందర్భం లోనే ఫ్లైఓవర్లు సాంక్షన్ అయ్యాయని, అది తెలియక మేమే తీసుకొచ్చామని గొప్పలు చెప్పుకుంటున్నారన్నారని అన్నారు. రూ.1000 కోట్ల బిల్లులు రాక కాంట్రాక్టర్లు సమ్మె బాట పడితే..కాంట్రాక్టర్లు పని చేయడం లేదని నింద మోపి తప్పించుకుంటున్నారని విమర్శించారు. ఇంకా కాలనీలో డ్రైనేజీలు పొంగి పొర్లుతున్నా జీహెచ్ఎంసీ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ఈ రోడ్డు గుండా ప్రయాణం చేస్తున్న స్కూల్ విద్యార్థులు ఈ 3 నెలల సమయంలో ఎన్నోసార్లు ప్రమాదాలకు గురయ్యారన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పనులు మొదలు పెట్టకపోతే జీహెచ్ఎంసీ ఆవరణలో వంటావార్పు చేసి, జీహెచ్ఎంసీ కార్యాలయాన్ని దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విజయ్ భాస్కర్, పల్లె గణేష్ గౌడ్, కిరణ్, జగదీష్ , రమేష్ గుప్తా, వెంకటేష్ గుప్తా పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మెన్, సభ్యుల ప్రమాణ స్వీకారం





నవతెలంగాణ- సంతోష్ నగర్

తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ అనంతయ్య, సభ్యులు నేనావత్ రాంబాబు బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా పలు పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, తెలంగాణ రాష్ట్ర అంతర్జాతీయ హైదరాబాద్ మలక్ పేట్ డివిజన్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అంగోత్ అనితా నాయక్ నూతన చైర్మన్, సభ్యులకు పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు యాదగిరి, శ్రావణ్ పాల్గొన్నారు.

నేడు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

నవతెలంగాణ - అబ్దుల్లాపూర్‌మెట్

పెద్ద అంబర్‌పేట మున్సిపాలిటీలోని వివిధ వార్డుల్లో పలు అభివృద్ధి పను లకు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి గురువారం శంకుస్థాపనలు చేయనున్నట్లు బుధవారం మున్సిపల్ కమిషనర్ రవీందర్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. రూ.15.52 కోట్ల నిధులతో చేపట్టిన సీసీ రోడ్లు, భూగర్భ డ్రయినేజీ, కమ్యూనిటీ హాల్ భవనాలు, మంచి నీటి ఓవర్ హెడ్ ట్యాంక్ లు, గ్రేవ్ యార్డ్స్, బీటీ రోడ్లు మొదలగు అభివృద్ధి పనులను ప్రారంభించనున్నట్లు వివరించారు. మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్, కౌన్సిలర్లు హాజరుకావాలని కోరారు.

నవతెలంగాణ
మేడ్చల్-ఉప్పల్
గురువారం | అక్టోబర్ 05. 2023 | www.navatelangana.com

మృతురాలి కుటుంబానికి లక్ష్మారెడ్డి ఆర్థిక సాయం



నవతెలంగాణ-కాప్రా

మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ కి చెందిన మాల్యాల సరోజ (టీచర్) క్యాన్సర్‌తో మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఉప్పల్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ఆదేశాలతో గుమ్మడి జంపా లోరెడ్డి మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజే శారు. బండారి లక్ష్మారెడ్డి చారిటబుల్ ట్రస్టు ద్వారా అనేక సేవా సామాజిక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ మహిళా ప్రెసిడెంట్ పర్వీన్, రమేశ్, కాలనీ ప్రెసిడెంట్ రాజ్‌కుమార్, భారతి, అంజయ్య, నర్సింగ్‌రావు, పాల్గొన్నారు.

మంత్రి హరీశ్‌రావును కలిసిన బీఎల్ఆర్



నవతెలంగాణ-కాప్రా

గత కొన్నేండ్లుగా ఉప్పల్ ప్రజలు ఎదురుచూస్తున్న 100 పడకల ఆస్పత్రి ఏర్పాటుకు జీవో రావడంతో ఆర్థిక మంత్రి హరీష్‌రావును ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి బుధవారం కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఆయన వెంట బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి తాడూరు శ్రీనివాస్, మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ రామారావు, డివిజన్ ప్రెసిడెంట్లు ఉన్నారు.

కమిషనర్ నెం.5 అయినా అంతేనోయ్..!!

- స్థిరమైన అధికారి లేక మారని బోడుప్పల్ కథ
- ఐదు నెలల కిందే లెక్కల్లో తేడా.. ఎవరికీ పట్టని బాధ
- బయటపడింది రూ.32 లక్షలే.. బయటకు రాని లెక్కలెన్నో?
- ఉన్నతస్థాయి విచారణతో మరిన్ని బయటకు వచ్చే అవకాశం



నవతెలంగాణ-బోడుప్పల్

అధికారుల పర్యవేక్షణ లోపం, స్థిరమైన కమిషనర్ లేకపోవడమే బోడుప్పల్ కార్పొరేషన్ అభివృద్ధికి శాపంగా మారిందా? అంటే అవుననే సమాధానమే వస్తుంది. 2020 జనవరిలో పాలకవర్గం ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు బోడుప్పల్ కార్పొరేషన్‌కు నలుగురు కమిషనర్లు వచ్చి వెళ్లారు. ప్రస్తుతం పనిచేస్తున్న కమిషనర్ ఐదో వ్యక్తి..! గతంలో జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన బోడుప్పల్ నేడు అనేక అంశాల్లో కనుమరుగైంది. పాలక మండలి ఏర్పాటు గ్రహచారమో.. అవినీతి పాపమో గానీ కమిషనర్లు ఎవ్వరూ స్థిరంగా ఉండలేకపోతున్నారు. సమన్వయం లేకపోవడం ఒక కారణమైతే.. పాలకుల ఒత్తిడితో ఎవరూ పనిచేయలేకపోతున్నారనేది స్పష్టం.

బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలో 28 డివిజన్లు ఉన్నాయి. అన్ని డివిజన్లలో ఉన్న ఇండ్ల నుంచి వివిధ రకాల పన్నులను వసూళ్లు చేయడానికి 10 మంది బిల్ కలెక్టర్లు ఉన్నారు. (అవుట్ సోర్సింగ్) వారికి వార్డులు కేటాయించి ప్రతీ రోజు వారి నుంచి వర్క్ రిపోర్ట్ తీసుకుంటారు ఉన్నతాధికారులు. 2023 ఏప్రిల్ నెలలో బిల్ కలెక్టర్లు వసూళ్లు చేసిన అమౌంట్ ఎప్పటికప్పుడు కార్యాలయంలో అకౌంట్ సెక్షన్‌లో జమ చేయాలి. వసూలైన లెక్కలు కూడా రోజువారీగా కమిషనర్, ఆర్వో, మేనేజర్, అకౌంట్ మేనేజర్‌లకు సమాచారం ఇచ్చి మిషన్ అప్పగించాలి. అలా అన్ని సరి చూసుకున్నాకనే మరుసటి రోజు సదరు బిల్ కలెక్టర్లకు మిషన్ ఇవ్వాల్సి ఉంటుంది. కానీ ఐదు నెలలుగా ప్రజల నుంచి వసూళ్లు చేసిన డబ్బు రూ.32 లక్షలు కార్పొరేషన్ ఖాతాలో జమ చేయకుండా ఒక అవుట్ సోర్సింగ్ ఉద్యోగి వాడుకున్నాడంటే ఉన్నత స్థాయి అధికారుల పర్యవేక్షణ ఎక్కడ పోయిందనే విమర్శలు గుప్పుమంటున్నాయి. అది కుడా లైబ్రరీ సెస్ చెల్లింపు విషయంలో లెక్కల్లో తేడా రావడంతో ప్రస్తుత కమిషనర్ ఇంటర్నల్ ఆడిట్ చేయిస్తే విషయం బయటకు రాలేదంటే కార్పొరేషన్‌లో ఇంకా బయటపడని అవినీతి అక్రమాలేన్నో అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

అన్ని విభాగాల్లోనూ అంతే..

కార్పొరేషన్‌లోని విభాగాల్లోనూ ఎవరికి వారే యమునా తీరే అన్న చందంగా ఉంది. నగర ప్రణాళిక విభాగంలో స్థిరమైన అధికారులు లేకపోవడం, విభాగం పై పట్టు లేకపోవడంతో వందలాది అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా నిలువరించే పరిస్థితి అధికారులకు లేకుండా పోయింది. ఇంజనీరింగ్ విభాగంలోనూ అదే పరిస్థితి. ఎవరూ ఏ పనులు చూస్తున్నారో వారికే తెలియదు. ఎవరిని అడిగినా మాకు సంబంధం లేదంటూ దాటవేసే ధోరణిలో వ్యవహరిస్తున్నారు. కొన్ని వర్కుల విషయంలో టెండర్లు కాకముందే పనులు కానిచ్చి వారికి అనుకూలంగా ఉండే కాంట్రాక్టర్‌కే పనులను అప్పగిస్తారు. అనే అపవాదు ఉంది. శానిటేషన్ విభాగంలోనూ అదే పరిస్థితి దాపురించింది. ఇంటింటికీ తిరిగి రోజు విడిచి రోజు చెత్త సేకరణ చేయాలి. కానీ ఒక్కో కాలనీలో వారం రోజులు అయినా చెత్త సేకరణ చేయడం లేదని పలు కాలనీ వాసులు విమర్శిస్తున్నారు.

ఉన్నతాధికారులతో దర్యాప్తు చేయించాలి



బోడుప్పల్ కార్పొరేషన్‌లో బయటపడిన అవినీతిపై మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ విభాగం ఉన్నత స్థాయి అధికారులతో విచారణ జరిపించాలి. గతంలో జరిగిన ఆడిట్‌ను ప్రజలకు అందుబాటులో ఉంచాలి. కార్పొరేషన్‌లో అవినీతి రాజ్యామేలుతుందని అధికార పార్టీ కార్పొరేటరే ఫిర్యాదు చేశాడంటే బోడుప్పల్‌లో పాలన ఎలా సాగుతుందో అర్థం చేసుకోవాలి. ఐదు నెలల క్రితం ఏ కమిషనర్ ఉన్నారో వారిని కూడా ఈ అవినీతిలో విచారించాల్సిన బాధ్యత సీడీఎంఏ అధికారులపై ఉంది. బయటపడింది రూ.32 లక్షలే కానీ ఇంకా బయటకు రానిది ఎంతుందోతేలాలి. బిల్ కలెక్టర్లు ప్రజల నుంచి వసూళ్లు చేసిన అమౌంట్ కార్పొరేషన్‌లో బాధ్యుల కు అప్పగి స్తేనే వారికి మరుసటి రోజు బిల్లులను వసూళ్లు చేసే మిషన్ ఇస్తారు. అలాంటిది రూ.32 లక్షలు కార్పొరేషన్‌లో జమ చేయకుండా ఉంటే బిల్ కలెక్టర్లను ఇన్ని రోజులు ఎందుకు ప్రశ్నించలేదు? ఇందులో ఎవరెవరు భాగస్వాములుగా ఉన్నారో దర్యాప్తు జరిపించి చర్యలు తీసుకోవాలి.

ఎన్.సృజన సీపీఐ (ఎం) మేడిపల్లి మండల కార్యదర్శి

ఆశా వర్కర్లకు ఫిక్స్‌డ్ వేతనం ఇవ్వాలి



- ఆశా వర్కర్స్ యూనియన్ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి ఎం.రేవతి కళ్యాణి

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఆశావర్కర్లకు ఫిక్స్‌డ్ వేతనం ఇవ్వాలని, ఈఎస్ఐ, పీఎఫ్, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, పనిభారం తగ్గించాలని ఆశా వర్కర్స్ యూనియర్ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి ఎం.రేవతి కళ్యాణి కోరారు. మేరకు బుధవారం సమ్మె చేస్తున్న ఆశా కార్మికులు సమస్యలు పరిష్కరించాలని మంత్రి మల్లారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎం.రేవతి కళ్యాణి మాట్లాడుతూ ఆశా వర్కర్స్ యూనియన్ తెలంగాణ వచ్చినప్పటి నుంచి ఫిక్స్‌డ్ వేతనం కావాలని కోరుతున్నా, ప్రభుత్వం ఇప్పటివరకు పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా ఫిక్స్‌డ్ వేతనం అమలు చేయాలని, ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్, కీసర ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వేను తక్షణమే విడుదల చేయాలి

- బీహార్ తరహాలో అన్ని రాష్ట్రాల్లో ఓబీసీ కులగణన చేపట్టాలి
- ప్రజా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, సామాజిక తెలంగాణ పొలిటికల్ ఫ్రంట్ చైర్మెన్ దాసర అజయ్ కుమార్ యాదవ్

నవతెలంగాణ-సిటీబ్యూరో

సమగ్ర కుటుంబ సర్వే వివరాలను సీఎం కేసీఆర్ తక్షణమే విడుదల చేయాలని ప్రజా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, సామాజిక తెలంగాణ పొలిటికల్ ఫ్రంట్ చైర్మన్ డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే చేసి ఏండ్లు గడుస్తున్నా నేటికీ విడుదల చేయకపోవడం వెనుక కుట్రలు దాగి ఉందన్నారు. సీఎం కేసీఆర్ సమగ్ర కుటుంబ సర్వేను విడుదల చేయడానికి భయపడుతున్నారన్నారు. బీహార్ తరహాలో అన్ని రాష్ట్రాల్లో ఓబీసీ కుల గణన చేపట్టాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్, బీజేపీ, ప్రాంతీయ పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఓబీసీ కుల గణన చేపట్టాలన్నారు. బీహార్ రాష్ట్ర ప్రభుత్వం బీసీ కుల గణన చేపట్టి దేశానికి ఆదర్శంగా నిలించిందన్నారు. సీఎం నితీశ్ కుమార్, డిప్యూటీ సీఎం తేజస్వినీ యాదవ్‌ను అభినందించారు.

పీహెచ్‌సీ సమస్యలు పరిష్కరించాలని వినతి



నవతెలంగాణ-ఉప్పల్

రామంతాపూర్ డివిజన్‌లోని వెంకట్‌రెడ్డి నగర్‌లోని పీహెచ్‌సీలో మౌలిక వసతులు కల్పించాలని సీపీఐ(ఎం) నాయకులు ఎర్రం. శ్రీనివాస్ అన్నారు. బుధవారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో వెంకట్‌రెడ్డి నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. మౌలిక వసతులు లేకపోవడంతో రోగులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమస్యలను పరిష్కరించాలని డీఎంహెచ్‌వో శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. సమావేశంలో సీపీఐ(ఎం) కార్యదర్శి గౌస్, వెంకటేశ్వర్లు, బాలయ్య, శ్రీనివాస్, యాదగిరి పాల్గొన్నారు.

'రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలి'



నవతెలంగాణ-కాప్రా

మీర్‌పేట హౌసింగ్ బోర్డు కాలనీ డివిజన్ పరిధిలోని తిరుమలానగర్ కాలనీలో నిర్మిస్తున్న తార్‌రోడ్డు నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్ సూచించారు. బుధవారం రోడ్డును పరిశీలించి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు మల్లేష్‌గౌడ్, అమరేంద్రబాబు, మురళీకృష్ణ, రాజు, శంకర్‌రావు, రంగసాయి, శర్మ, స్థానిక నాయకులు సాయి కుమార్, శేఖర్‌గౌడ్, నరేందర్ పాల్గొన్నారు.

బీఎల్ఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో ఆరోగ్యశ్రీ ఆయుష్మాన్ భారత్ బీమా నమోదు



నవతెలంగాణ-కాప్రా

బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్టు అధినేత బండారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబాలకు రూ.5లక్షల ఆరోగ్యశ్రీ ఆయుష్మాన్ భారత్ బీమా నమోదు చేయించారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బీఆర్ఎస్ నాయకురాలు మణెమ్మ ఆధ్వర్యంలో జమ్మిగడ్డ, భగత్‌నగర్ కాలనీల్లో ఆయుష్మాన్ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మురళీ పంతులు, రమేష్, సత్తెమ్మ కాలనీవాసులు పాల్గొన్నారు.

బీజేపీ విధానాలతో సామాజిక న్యాయం సమాధి

- కేవీపీఎస్ జిల్లా కమిటీ సభ్యులు బాలయ్య, నామాల శీను



నవతెలంగాణ-ఉప్పల్

బీజేపీ విధానాలతో సామాజిక న్యాయం సమాధి అవుతుందని కేవీపీఎస్ మేడ్చల్ జిల్లా కమిటీ సభ్యులు బాలయ్య, నామాల శ్రీను అన్నారు. భారత రాజ్యాంగాన్ని పూర్తిగా రద్దు చేసి మనుస్మృతి ప్రవేశపెట్టడానికి ఆర్ఎస్ఎస్ కనుసన్నల్లో బీజేపీ సర్కార్ ప్రయత్నిస్తుందని ఆరోపించారు. బీజేపీ విధానాలను ప్రతిఘటించి రాజ్యాంగ లక్ష్యాలను, సామాజిక న్యాయాన్ని సాధించాలన్నారు. బుధవారం రామంతాపూర్ రాజేందర్ నగర్ చౌరస్తాలో కేవీపీఎస్ 25వ ఆవిర్భావ వేడుకలలో భాగంగా జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆత్మగౌరవం, సమానత్వం, కుల నిర్మూలనకు 1998 అక్టోబర్ 02న కేవీపీఎస్ ఏర్పడిందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అంటరానితనంపై వేలాది గ్రామాల్లో సర్వేలు నిర్వహించి దశల వారీగా పోరాటాలు చేసి ఎస్సీ, ఎస్టీ కమిషన్‌ను సాధించిందన్నారు. 30 శాతం ఉన్న దళిత గిరిజనులకు 4శాతం మాత్రమే నిధులు కేటాయిస్తే 2004 నుంచి 2013 వరకు పోరాటాలు చేసి జనాభా దామాషా ప్రకారం బడ్జెట్ కేటాయించేలా ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టాన్ని కేవీపీఎస్ సాధించిందన్నారు. చనిపోయిన దళితులను పూడ్చుకోవటానికి శ్మశాన స్థలం కోసం జీవో 1235ను సాధించిందన్నారు. 101 యూనిట్ల వరకు ఉచిత కరెంటు ఇవ్వాలని జీవో 342ను కేవీపీఎస్ సాధించిందని తెలిపారు. కులాంతర వివాహాల ప్రోత్సాహానికి జీవో 12 ప్రకారం రూ.2.50 లక్షలు చెల్లించేలా కేవీపీఎస్ ఉద్యమం చేసిందని పేర్కొన్నారు. కుల దురహంకార హత్యలకు వ్యతిరేకంగా సమరశీలంగా పోరాటం చేశామని వెల్లడించారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక దళితులపై 300రెట్లు దాడులు పెరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు. గోరక్షక దళాల పేరిట ఆర్ఎస్ఎస్, సంఘ పరివార్ శక్తులు దళితులను హత్య చేశారని వాపోయారు. ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టాన్ని నిర్వీర్యం చేయడానికి 2018లో బీజేపీ కుట్ర చేసిందన్నారు. ప్రజలు ఆగ్రహంతో తోక ముడిచిందని తెలిపారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో దళితులపై దాడులు రోజురోజుకి పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగం అమలులో ఉంటే అందరికీ రక్షణ కల్పిస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు, సామాజిక న్యాయాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత నేటితరంపై ఉందన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సమ్మెలతోనే ప్రతి సమస్యకూ పరిష్కారం

- సీఐటీయూ మండల కార్యదర్శి ఎన్. సబిత
- పెంచిన వేతనాలు,పెండింగ్ బిల్లుల సాధనకు మోకాళ్లపై నిలబడి నిరసన



నవతెలంగాణ-ఘట్కేసర్

ప్రతీ సమస్య సమ్మెలు ఉద్యమాలతో పరిష్కారం అవుతాయని సీఐటీయూ మండల కార్యదర్శి ఎన్. సబిత అన్నారు. పెంచిన వేతనాలు, పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని మధ్యాహ్న భోజనం కార్మికులు బుధవారం ఘట్‌కేసర్ మండల కేంద్రంలో మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మధ్యాహ్న భోజన కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె న్యాయమైందన్నారు. జీవో 8 ప్రకారం వేతనాలు ఏరియర్స్‌తో చెల్లించాలన్నారు. అప్పులు చేసి విద్యార్థులకు వంట సరుకులు తీసుకొచ్చి వండిపెట్టినప్పటికీ వేతనాలు పెండింగ్ ఉంచడం శోచనీయమన్నారు. అక్షయపాత్ర వంటి స్వచ్ఛంద సంస్థలకు మధ్యాహ్న భోజనాన్ని అప్పగి ంచి కార్మికులకు అన్యాయం చేయడానికి ప్రభుత్వం పూనుకుంటుందన్నారు. గుడ్లకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించి, గుర్తింపు కార్డులు, పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షు రాలు పుష్ప, కార్యదర్శి శ్రీనివాస్, ఉపాధ్యక్షురాలు ప్రేమలత, సంతోష, ధనలక్ష్మి, జ్యోతి, జాకేరా తదితరలున్నారు.

చీరలతో మహిళల కండ్లలో ఆనందం

- కార్మిక శాఖమంత్రి చామకూర మల్లారెడ్డి,
- పలు చోట్ల బతుకమ్మ చీరల పంపిణీ



శామీర్‌పేటలో బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్న మంత్రి మల్లారెడ్డి

నవతెలంగాణ-శామీర్‌పేట

బతుకమ్మ చీరలతో ఆడపడుచుల కండ్లలో ఆనందం కనిపిస్తుందని కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి అన్నారు. మూడుచింతలపల్లి మండల కేంద్రంలోని రైతువేదికలో, మండల పరిషత్తు కార్యాలయంలో బుధవారం మంత్రి మల్లారెడ్డి బతుకమ్మ చీరలు, స్పోర్ట్స్ కిట్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ హారిక మురళీగౌడ్, ఎల్లూభాయిబాబు, జెడ్పీటీసీ అనితలాలి, ఎఎంసీ వైస్ చైర్మెన్ శ్రీకాంత్ రెడ్డి, వైస్ ఎంపీపీ సుజాత, ఎంపీటీసీలు నాగరాజు, సాయిబాబా, సర్పంచులు ఆంజనేయులు, రవి, రామచంద్రయ్య , బాలమణి, విష్ణువర్ధన్ రెడ్డి, ఇస్తారి, కృపాకర్ రెడ్డి, బీఆర్ఎస్ అధ్యక్షులు మల్లేష్ గౌడ్, సుదర్శన్, ప్రధాన కార్యదర్శి అనిల్‌రెడ్డి, మండల రైతుబంధు కమిటీ అధ్యక్షుడు కంఠం కృష్ణారెడ్డి తదితరులున్నారు.

జవహర్‌నగర్‌లో..

బీఆర్ఎస్ పాలనలో సంక్షేమంలో స్వర్ణయుగంగా వర్ధిల్లుతుందని, బతుకమ్మ పండుగను ఎల్లలు దాటించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని మంత్రి మల్లారెడ్డి అన్నారు. బుధవారం కార్పొరేషన్ కార్యాలయంలో ఆడబిడ్డలకు బతుకమ్మ చీరల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మంత్రి మల్లారెడ్డి, మేయర్ మేకల కావ్య, డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ హాజరై ప్రారంభించారు. కార్యక్రమంలో కమిషనర్ రామలింగం, కార్పొరేటర్లు జిట్టా శ్రీవాణి శ్రీనివాస్‌రెడ్డి, ఆశాకుమారి, నాగరాణి వెంకటేష్ గౌడ్, సంగీ తారాజశేఖర్, రాజు కుమార్, కో ఆప్షన్ సభ్యులు, పార్టీ అధ్యక్షుడు కొండలుదిరాజ్, రెడ్డిశెట్టి మహేశ్, ఉద్యమకారులు సుధాకర్, బాలారాజ్, మహేశ్, మహిళలు పాల్గొన్నారు.

కీసరలో..

ఆడ బిడ్డల ఆత్మ గౌరవం కోసమే కేసీఆర్ బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్నారని మంత్రి మల్లారెడ్డి అన్నారు. బుధవారం దమ్మాయిగూడ మున్సిపాలిటీలో బతుకమ్మ చీరల పంపిణీ చేశారు. కార్యక్రమంలోఛైర్‌పర్సన్ వసుపతి ప్రణీతా శ్రీకాంత్ గౌడ్, వైస్ ఛైర్మెన్ నరేందర్ రెడ్డి , కౌన్సిలర్లు పావనిరెడ్డి, అనురాధ, శ్రీహరి గౌడ్ కో-ఆప్షన్ సభ్యురాలు వహీదాబేగం, మున్సిపల్ కమిషనర్ రాజమల్లయ్య, మేనేజర్ వెంకటేశం పాల్గొన్నారు.



జవహర్‌నగర్‌లో..



కీసరలో..

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



నవతెలంగాణ-కాప్రా

ఉప్పల్ నియోజకవర్గానికి 100 పడకల ఆస్పత్రి మంజూరు చేయించినందుకు బండారి లక్ష్మారెడ్డికి అభినందన తెలుపుతూ మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీష్‌రావు చిత్రపటాలకు ఏఎస్‌రావు నగర్ డివిజన్ నాయకులు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి తాడూరు శ్రీనివాస్, బేతాళ బాలరాజు మురళీ పంతులు, షేర్ మణెమ్మ, కుమారస్వామి, శోభారెడ్డి, సాంబశివరెడ్డి, శ్రీనివాస్ గౌడ్, శంకర్ బాబు, రాజశేఖర్ రెడ్డి, నాగరాజు, మొగులయ్య, సాంబయ్య, రమేష్ ఉన్నారు.

మెడికల్ సీట్లు పెంచిన ఘనత కేసీఆర్‌దే

- మంత్రి తన్నీరు హరీశ్‌రావు
- కండ్లకోయలో సీఎంఆర్ మెడికల్ కళాశాల ప్రారంభం



నవతెలంగాణ-మేడ్చల్

రాష్ట్రంలో నాలుగు రెట్లు మెడికల్ సీట్లు పెంచిన ఘటన సీఎం కేసీఆర్‌కే దక్కిందని ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు అన్నారు. బుధవారం మంత్రులు పట్నం మహేందర్‌రెడ్డి, మల్లారెడ్డిలతో కలిసి గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కండ్లకోయలో సీఎంఆర్ మెడికల్ కళాశాలను ప్రారంభించారు. సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ..ప్రయివేట్ మెడికల్ కళాశాలలో 50శాతం పేద విద్యార్థులకు ప్రభుత్వం సీట్లు కేటాయిస్తుందన్నారు. గతంలో 2850 ఎంబీబీఎస్ సీట్లు ఉంటే నేడు ప్రతి ఏటా 10వేల మంది డాక్టర్లను తయారు చేస్తుందని తెలిపారు. ఎంబీబీఎస్ చదవడానికి రష్యా, ఉక్రెయిన్, చైనా, ఫిలిఫైన్స్ దేశాలకు వెళ్లాల్సిన అవసరం లేదన్నారు. సీఎంఆర్ మెడికల్ కళాశాల ఏర్పాటుతో 500 పడకల ఆస్పత్రి అందుబాటులోకి రానుందని పేర్కొన్నారు. మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ.. పేదలకు వైద్య విద్యతోపాటు ఉచిత ఆరోగ్య సేవలు కల్పించడమే లక్ష్యంగా మెడికల్ కళాశాలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో మంత్రి మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, సీఎంఆర్ కళాశాల చైర్మెన్ గోపాల్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మీ శ్రీనివాస్‌రెడ్డి, జెడ్పీటీసీ శైలజరెడ్డి, ఎంపీపీ రజిత, మార్కెట్ కమిటీ చైర్మెన్ భాస్కర్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దయానంద్, వైస్ చైర్మెన్ ప్రభాకర్, కౌన్సిలర్లు, సీఎంఆర్ కళాశాల సిబ్బంది తదితరలున్నారు.

పేదల సంక్షేమమే ధ్యేయం : మంత్రి మల్లారెడ్డి



నవతెలంగాణ-మేడ్చల్

పేదల సంక్షేమ ధ్యేయంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. బుధవారం మేడ్చల్ మండల పరిషత్, మున్సిపల్ కార్యాలయంలో మేడ్చల్ మండలనికి చెందిన 40మందికి, మున్సిపాలిటీకి చెందిన 37 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం బతుకమ్మ చీరలు, 17 గ్రామ పంచాయతీలకు స్పోర్ట్స్‌కిట్‌లను అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్మెన్ శరత్ చంద్రారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మర్రి దీపికా నర్సింహరెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మెన్ దర్గా దయాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్ భాస్కర్ యాదవ్, ఎంపీపీ రజిత రాజమల్లారెడ్డి, జెడ్పీటీసీ శైలజ విజయానందారెడ్డి, వైస్ ఎంపీపీ వెంకటేష్, ఎంపీటీసీలు, సర్పంచులు, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-మల్కాజిగిరి

మల్కాజిగిరి మారుతి నగర్‌కు చెందిన రేవంత్ (లడ్డు) అమెరికాలో ఇటీవల హార్ట్ ఎటాక్ చనిపోయారు. వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత రావు బుధవారం కలిసి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రేమ్ కుమార్, సతీష్ కుమార్, గుండా నిరంజన్, సంతోష్ రాందాస్, పిట్లనాగరాజు, కోటేష్, కుమార్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



మేడ్చల్ జిల్లా కండ్లకోయలో నూతనంగా ఏర్పాటు చేసిన సీఎంఆర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ కళాశాల ప్రారంభోత్సవంలో మంత్రులు హరీష్ రావు , మల్లారెడ్డి , మహేందర్ రెడ్డితో కలిసి ప్రభుత్వ విప్, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్ఎంఎస్ఐడీసీ చైర్మెన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, గోపాల్ రెడ్డి, డా. భద్రారెడ్డి, మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. నవతెలంగాణ-దుండిగల్

కాంగ్రెస్ హయాంలోనే సుస్థిర పాలన



- టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడ్డి

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోని సుస్థిర పాలన సాధ్యమని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి అన్నారు. బుధవారం గాజుల రామారం డివిజన్ చిత్తారమ్మ దేవి ఆలయ ప్రాంగణంలో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జగద్గిరిగుట్ట డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ నాయకులు ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలన ప్రజా సమస్యలను తీర్చడం లేదని ప్రజలకే సమస్యగా మారుతుందని విమర్శించారు. అధికారులు సైతం బీఆర్ఎస్ నేతల, కార్యకర్తల కనుసన్నల లో పనిచేస్తున్నారని సామాన్య ప్రజల గోడు పట్టించుకునే నాధుడే ఈ పాలనలో కరువయ్యారని ఆరోపించారు. కాంగ్రెస్ హయాంలోనే పేద బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అందాయని ప్రస్తుతం బీఆర్ఎస్ కార్యకర్తలకు సంక్షేమ పథకాలు వర్తిస్తున్నాయని వ్యాఖ్యానించారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ చరిత్ర సృష్టించబోతుందని అందుకు కార్యకర్తలు కంకణబద్ధులై పని చేయాలని సూచించారు. మీకు అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. కనీస మౌలిక సదుపాయాలు అభివృద్ధికి నోచుకోని కాలనీలకు తాను అండగా ఉంటానని ప్రజా సమస్యలపై పోరాడి పరిష్కారం చేసే దిశగా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లాల్ మొహమ్మద్, కుత్బుల్లాపూర్ నియోజక వర్గం బీసీ సెల్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలుపునకు కృషి చేస్తాం : వెంకటేష్



- వ్యక్తి కంటే పార్టీ ప్రయోజనం ముఖ్యం

నవతెలంగాణ-మల్కాజిగిరి

నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలుపుకోసం సైనికుల వలే పనిచేసి వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించుకుటామని బి బ్లాకు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తమ్మట్ల వెంకటేశ్ యాదవ్ అన్నారు. బుధవారం మల్కాజిగిరి లోని శ్రీదేవీ ఫంక్షన్ హాల్లో జరిగిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం ఇరిగి నర్సింగరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరిస్తున్నారని వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి అవకాశాలు ఉన్నాయని తెలిపారు. పార్టీ అమలు చేయబోతున్న 6 గ్యారంటీ హామీలు ప్రజలకు చేరినాయని అన్నారు. అధిష్టానం మీద విశ్వాసం ఉంచకుండా జిల్లా అధ్యక్షుడు నందికంటి శ్రీదర్ పార్టీకి రాజీనామా చేయడంతో కార్యకర్తలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, పార్టీ ఎవరికి టికెట్ ఇచ్చిన కార్యకర్తలు సైనికుల పనిచేసి అభ్యర్థిని గెలిపించుకున్నామని పేర్కొన్నారు. కార్యకర్తలు, నాయకులు వ్యక్తి ప్రయోజనాలను పక్కన పెట్టి పార్టీ కోసం పనిచేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. రాష్ట్ర కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీపై చేస్తున్న విమర్శలు మానుకోవాలని తీవ్రంగా హెచ్చరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర మహిళా విభాగం ఎస్సీ సెల్ చైర్మెన్ కొండేపూడి క్రిష్ణ వేణి, అల్వాల్ ఏ బ్లాక్ అధ్యక్షుడు అశోక్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు సనాది శంకర్, నాయకులు శ్రీనివాస్, జీడీ సత్యనారాయణ, రాములు, రహీం, రాజమ్మ పాల్గొన్నారు.

రోడ్లను ఊడ్చుతూ ఆశావర్కర్ల వినూత్న నిరసన



- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్

నవతెలంగాణ-బాలానగర్

కూకట్‌పల్లి నియోజకవర్గం బాలానగర్ మండల కేంద్రంలోని నర్సాపూర్ చౌరస్తాలో తమ సమస్యలు పరిష్కరించాలని ఆశావర్కర్లు రోడ్లను ఊడుస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు. ఆశావర్కర్లు చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారం10వ రోజుకు చేరుకుంది. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ పాల్గొని మాట్లాడుతూ ఆశావర్కర్లు సమసల పరిష్కారం కోసం గత పదిరోజులుగా నివధిక సమ్మె చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం ఆశావర్కర్లను చిన్న చూపు చూస్తోందని, రాష్ట్ర ప్రభుత్వాని ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా సమస్యల పరిష్కారానికి తక్షణమే చర్యలు జరిపి వారి న్యాయపరమైన ప్రధాన సమస్యలను పరిష్కరించాలని రాజశేఖర్ పేర్కొన్నారు. తెలంగాణ వస్తే తమ జీవితాలు బాగుపడతాయని నమ్మిన ఆశావర్కర్లకు నిరాశలే మిగిలాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆశా వర్కర్లను కార్మికులుగా గుర్తించి వారికి ఫిక్స్ వేతనంగా రూ. 18 వేలు ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ కల్పించి ఆశాలకు వారి చదువులను బట్టి ఏఎన్ఎం అవకాశాలు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పెద్దమనసుతో ఆశా వర్కర్లు, యూనియన్ నాయకులతో చర్చలు జరిపి వారికి న్యాయం చేయాలని రాజశేఖర్ కోరారు. ఈ కార్యక్రమంలో సౌభాగ్యమ్మ, జీనా మౌనిక, సబియా, అనిత, పుష్పనిల, కనకదుర్గ, ఎం.మౌనిక, స్వాతి, స్రవంతి, సంతోషిని పాల్గొన్నారు.

పలు ప్రాంతాలలో శంకుస్థాపన



- ఎమ్మెల్యే మధవరం కృష్ణరావు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

ప్రజలకు కావలసిన మౌలిక సదుపాయాలు విషయంలో ఎటువంటి రాజీ పడకుండా పటిష్ఠ చర్యలు తీసుకుంటున్నామని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. బుధవారం కేపీహెచ్‌బీ, బాలాజీ నగర్ డివిజన్‌లోని పలు ప్రాంతాలలో రూ. 5 కోట్లతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు అయన పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ 45 రోజులుగా సాగిన పాదయాత్రలో అక్కడక్కడ పెండింగ్‌లో ఉన్న పనులు గుర్తించి ప్రజల నుంచి స్వీకరించిన వినతులను దృష్టిలో పెట్టుకుని వెంటనే నిధులు మంజూరు చేస్తూ పనులు పూర్తి చేసేందుకు శంకుస్థాపన నిర్వహిస్తున్నామన్నారు. నియోజకవర్గంలోని దాదాపు 95 శాతం పనులు ఇప్పటికే పూర్తి చేసామన్నారు. పెండింగ్‌లో ఉన్న సీసీ రోడ్డు, డ్రయినేజీ పనులు పూర్తయితే కూకట్‌పల్లి నియోజకవర్గంలో ఎక్కడ ఎటువంటి ఇబ్బంది ఉండదని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం కేవలం 10 సంవత్సరాల్లో ఎన్నో విజయాలు సాధించిందని, ఇందుకు నిదర్శనమే జాతీయ స్థాయిలో అన్ని రంగాల్లో ఉత్తమ రాష్ట్రంగా తెలంగాణ నిలుస్తుందన్నారు. ప్రపంచ వేదికలపై తెలంగాణ రాష్ట్రం పెట్టుబడులకు స్వర్గధామంగా మారిందన్నారు. కేటీఆర్ చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పగడాల శిరీష బాబురావు, మందడి శ్రీనివాసరావు డివిజన్ అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్ , కో ఆర్డినేటర్ సతీష్ అరోరా, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

డ్రయినేజీ పైప్ లైన్ పనులు ప్రారంభించిన కార్పొరేటర్



నవతెలంగాణ-బాలానగర్

కూకట్‌పల్లి సర్కిల్ బాలానగర్ డివిజన్ పరిధిలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా మెరుగైన వసతుల కల్పనే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి తెలిపారు. బుధవారం బాలానగర్ డివిజన్ పరధిలోని ఫూల్ భాగ్ కాలనీ పరధిలో రూ. 18 లక్షలతో నిధుల వ్యయంతో చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రయినేజీ పైప్ లైన్ పనులకు స్థానిక కార్పొరేటర్ వాటర్ వర్క్స్ మేనేజర్ అనిల్ కుమార్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి మహమ్మద్ ఖాజా, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ మందడి సుదకాకర్ రెడ్డి, మదర్ డైరీ డైరెక్టర్ సోమి రెడ్డి, కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు సభాపతి రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

గ్యాలరీ 78లో "ది రెసొనేటింగ్ నరేటివ్స్" పేరుతో 10 రోజుల వినూత్న కళా ప్రదర్శన



నవతెలంగాణ-సిటీబ్యూరో

మాదాపూర్‌లోని గ్యాలరీ 78 వేదికగా "ది రెసొనేటింగ్ నరేటివ్స్" పేరుతో 10 రోజుల కళాత్మక ప్రదర్శనను చేపట్టారు నలుగురు మహిళా ఆర్టిస్టులు. ఒకరు కళా రూపంలో వాస్తవిక జీవిత కథలను చెబితే మరొకరు పేయింటింగ్ రూపంలో విశ్వం అంతర్మథనాన్ని చెప్పే ప్రయత్నం చేశారు, టిష్యూ పేపర్‌తో సైతం మహిళల సాధికారత అంశాలను అతి సున్నితంగా రూపొందించిన కళారూపాలను కూడా ఇక్కడ తిలకించవచ్చు. ఈ సందర్భంగా ఈ ఆర్ట్ ఎగ్జిబిషన్ క్యూరేటర్ అమన్ ప్రీత్ కౌర్ మాట్లాడుతూ మానస ప్రియ, దీపాంజలి శేఖర్, సమీక్ష, పూణం బిస్వాస్ రూపొందిన 30 కళాకతులను ఈ నెల 10 వ తేదీ వరకు ఉదయం 11 నుంచి నుండి రాత్రి 7 గంటల వరకు వీక్షకుల ప్రదర్శనకు అందుబాటులో ఉంచామని తెలిపారు.

కమ్యూనిటిహాళ్లకు మాజీ కార్పొరేటర్ శంకుస్థాపన



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

సుభాష్ నగర్ 130 డివిజన్ పరిధిలోని మైత్రి నగర్, కుమ్మరి బస్తీ ప్రియాంక నగర్‌లలో కార్పొరేటర్ వినతి మేరకు ప్రభుత్వ విప్ బీఆర్ఎస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు రూ.30 లక్షలతో మూడు కమిటీ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేశారన్నారు. బుధవారం ఎమ్మెల్సీ రాజు ఆదేశాల మేరకు స్థానిక 130 డివిజన్ కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. అడిగిన వెంటనే స్పందించి నిధులు మంజూరు చేసినందుకుగాను ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుకు డివిజన్ ప్రజల తరపున మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు, బస్తీ కమిటీ సభ్యులు మహిళలు, డివిజన్ ప్రధాన కార్యదర్శి, మహిళా అధ్యక్షురాలు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సమస్యలు పట్టించుకోని పాలక వర్గం



- సురభి రవీందర్ రావు

నవతెలంగాణ-కూకట్‌పల్లి

శేరిలింగంపల్లి నియోజకవర్గం, మియాపూర్ పరిధిలో ఓంకార్ నగర్ సాయిబాబా గుడి వద్ద నుండి , బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి రవీందర్ రావు మార్పు కోసం బీజేపీ అనే నినాదంతో, ప్రజా సమస్యలపై నిర్వహించే పాదయాత్ర డివిజన్ అధ్యక్షులు మాణిక్ రావు అధ్యక్షతన ప్రారంభించారు. ఈ సందర్భంగా రవీందర్ రావు మాట్లాడుతూ.. ఓంకార్ నగర్, లక్ష్మి నగర్, పర్యటించి అక్కడ వున్న సమస్యలు గురించి తెలుసుకున్నారు. 30 ఏండ్లుగా 700 కుటుంబాలు, ఓంకార్ నగర్‌లో నివాసం వుంటున్నారు కానీ, ఎలాంటి మౌలిక సదుపాయాలకు నోచుకోలేదనీ ,కనీసం త్రాగు నీరు, మరుగుదొడ్లు, కరెంటు, రోడ్డు, డ్రయినేజీ ఎలాంటి వాటికి నోచుకోలేదనీ గత ప్రభుత్వాలు ఓటెయించుకున్నాయి గాని కనీసం వాళ్ళని తిరిగి కూడా చూడట్లేదన్నారు. సమస్యలపై ఎన్నిసార్లు వినతి పత్రాలు ఇచ్చిన, ఎన్నిసార్లు వెళ్లి కలిసిన కూడా చేస్తాము అని చెప్పి ఇప్పటివరకు సమస్యల వైపు తిరిగి కూడా చూడడం లేదని స్థానికులు చెప్తున్నారని తెలిపారు. ఎలక్షన్ సమయంలో ఓట్ల కోసం వచ్చి దొంగ హామీలు ఇచ్చి, కళ్ళ బొల్లి మాటలు చెప్పి ఓట్లు వేయించుకుని గెలిచిన తర్వాత పట్టించుకునే నాధులే లేరనీ బీజేపీ కార్యవర్గ సభ్యులు సురభి రవీందర్ రావుకి స్థానికులు తమ బాధను మొరపెట్టుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్, సిద్ధు, ప్రభాకర్, భాష , శివ, పాపయ్య, శ్యామ్, బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

బతుకమ్మ చీరల పంపిణీని వినియోగించుకోవాలి



నవతెలంగాణ-దుండిగల్

మేడ్చల్ మల్కాగిరి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి అధ్యక్షతన కమీషనర్ రామకృష్ణ రావు , కార్పొరేటర్లతో కలిసి బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ చేతుల మీదుగా, అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. ఇందులో భాగంగా మేయర్ మాట్లాడుతూ కార్పొరేషన్ పరిధిలో పది కేంద్రాలను ఏర్పాటు చేసి మొత్తం 10,348 చీరలను అందజేయడం జరుగుతుందని తెలిపారు. రేషన్ డీలర్లు, మున్సిపల్ సిబ్బంది సమన్వయంతో పంపిణీ జరుగుతుందని, చీర పొందుటకు ఆహార భద్రత గుర్తింపు కార్డు రేషన్ కార్డు ఏదైనా ఫోటో గుర్తింపు కార్డ్ తీసుకుని పంపిణీ కేంద్రాల వద్దకు చేరుకోగలరని తెలియజేశారు. కార్పొరేటర్లు విజయలక్ష్మి సుబ్బారావు, శ్రీరాములు, గాజుల సుజాత, శ్రీనివాస్ యాదవ్, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

అందుబాటులో లేని మచ్చా బోల్లారం కార్యాలయం..!



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

Please take notice that the above dispute is filed against you for recovery of Rs.1,07,484-00 the same is posted to Date: 17-10-2023 for your appearance before the office of DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR, RANGA REDDY DISTRICT: At: PRASHANTH NAGAR, I.E. KUKATPALLY: RANGA REDDY DIST, at 12-00 PM. If you fail to attend the office of Deputy Registrar of Chits/Arbitrator on that day the above dispute will be heard and decided exparte.

(BY THE ORDER OF DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR)
Sd/-
VADYALA SRINIVAS REDDY
Advocate (2241/2000) 9-6-64/1, ALIVELU NILAYAM, ROAD NO.3, D.B.NAGAR, OPP: SANTOSH NAGAR, HYDERBAD-59.
98488 72146
COUNSEL FOR THE DISPUTANT

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR RANGA REDDY DISTRICT PRESENT SRI. G. STHITA PRAJNA, MBA, LL.M., AT: PRASHANTH NAGAR, I.E. KUKATPALLY: RANGA REDDY DIST.
DISPUTE .NO: 834 OF 2022

BETWEEN:-
M/S. MOKSHAPRADA CHITS PVT. LTD., B.N.REDDY NAGAR, a company registered under the Companies Act. 1956, having its registered Office at H.No. 9-90/D, 9-6, Plot No. 2 (North), Above Canara Bank, Gayathri Nagar X Roads, Jillelaguda, Saroornagar, Ranga Reddy Dist., Telangana State-500097., rep by its Authorised Signatory. .....DISPUTANT

VERSUS

1. Sheela Reddy Pogu, W/o. Gnana Henry Prem Kumar, aged 54 years, R/o. Plot No. 81, HMT Bearings Officer's Colony, Sainikpuri, Hyderabad-500094., Occ: Teacher, Emp No. IISH0246, 0/o. Indus International School., 424 & 425, Kondakal Village, Near Mokilla, Shankarpally Mandal, Ranga Reddy-501203.
2. Mercy Margaret Sathuluri, W/o. Vemu Ratna Babu, aged 45 years, R/o. H.No.5-13/1, Raji Reddy Nagar, Dammaiguda, Keesara Mandal, Medchal-Malkajgiri District-500083., Occ: Senior Office Executive, 0/o. Haggai Institute., H.No. 5-33/6, Plot No. 47, 48 & 49, Raja Reddy Nagar, Dammaiguda Villege, Nagaram Post, Hyd-083.
3. Beula Maddirala, W/o. Ale Pandu Ranga, aged 47 years, R/o. Flat. No. 203, Kothari B.V. Residency, Dwaraka Nagar, Dammaiguda, Nagaram, Hyd-500083., Occ: Asst. Manager, Emp Code: 0014, 0/o. The Gideons International in India., Plot No. 140, Maithri Enclave, J.J. Nagar Colony, Yapral, Secunderabad-500087.
4. Uday Kumar Katika, S/o. K. Lalppa, aged 35 years, R/o. H.No. 12-1-87, Lalapet, Secunderabad-500087., Occ: Male Staff Nurse, 0/o. Aditya Hospitals Pvt. Ltd., 6-3-871/A, Behind Snehalatha Complex, Greenlands Road, Begumpet, Hyderabad-500016. ...OPPONENTS

Please take notice that the above dispute is filed against you for recovery of Rs. 1,80,343-00 the same is posted to Date: 17-10-2023 for your appearance before the office of DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR, RANGA REDDY DISTRICT: At: PRASHANTH NAGAR, I.E. KUKATPALLY: RANGA REDDY DIST, at 12-00 PM. If you fail to attend the office of Deputy Registrar of Chits/Arbitrator on that day the above dispute will be heard and decided exparte.

(BY THE ORDER OF DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR)
Sd/-
VADYALA SRINIVAS REDDY
Advocate (2241/2000) 9-6-64/1, ALIVELU NILAYAM, ROAD NO.3, D.B.NAGAR, OPP: SANTOSH NAGAR, HYDERBAD-59.
98488 72146
COUNSEL FOR THE DISPUTANT

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR RANGA REDDY DISTRICT PRESENT SRI. G. STHITA PRAJNA, MBA, LL.M., AT: PRASHANTH NAGAR, I.E. KUKATPALLY: RANGA REDDY DIST.
DISPUTE .NO: 1088 OF 2022

BETWEEN:-
M/S. MOKSHAPRADA CHITS PVT. LTD., SHAMSHABAD, a company registered under the Companies Act. 1956, having its registered Office at H.No. 9-90/D, 9-6, Plot No. 2 (North), Above Canara Bank, Gayathri Nagar X Roads, Jillelaguda, Saroornagar, Ranga Reddy Dist., Telangana State-500097., rep by its Authorised Signatory. .....DISPUTANT

VERSUS

1. Mounish Kumar Gosula, S/o. G. Venkataiah, aged 28 years, R/o. H.No. 302, Pramuka Plaza, Venkateshwara Colony, Behind Hayathnagar Police Station, Hayathnagar, Ranga Reddy District-501505., Occ: QA Engineer, Emp No. 103519, 0/o. Tower 1, 8-9th Floor GAR Corp - Laxmi Infobahn SEZ, ORR Service Road Kokapet Village Gandipet Mandal, Kokapet, Telangana - 075
2. Madhu Linghampally, S/o. L. Venkat Kishan, aged 50 years, R/o. Plot No.169,. SLBC, Bhagyanagar, Nalgonda Town & District-5008001., Occ: Junior Asst, Emp No. 01076400, 0/o. TSSPDCL., Divisional Engineer, Operation, Nalgonda-5008001.
3. Venkatesahwarlu Bommoju, S/o. Chinna Atchaiah, aged 41 years, R/o. H.No. 11-127/1/A14, Flat No. 302, 3rd Floor, Shanthi Nilayam, Srinagar Colony, Uppal, Hyderabad-500039., Occ: Nursing Orderly, Emp No. 137233, 0/o. ESIC Hospital, Sanath Nagar, Hyderabad-500018.
4. Veeraiah Vatte, S/o. V. Bixam, aged 44 years, R/o. H.No. 1-9-10/4, Gopalapuram,Suryapet Town & District-508213., Occ: Business, M/s. Veeresh Medical & General Stores., Nallabavi Road, Suryapet Town & District-508213. ...OPPONENTS

Please take notice that the above dispute is filed against you for recovery of Rs.3,87,820-00 the same is posted to Date: 17-10-2023 for your appearance before the office of DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR, RANGA REDDY DISTRICT: At: PRASHANTH NAGAR, I.E. KUKATPALLY: RANGA REDDY DIST, at 12-00 PM. If you fail to attend the office of Deputy Registrar of Chits/Arbitrator on that day the above dispute will be heard and decided exparte.

(BY THE ORDER OF DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR)
Sd/-
VADYALA SRINIVAS REDDY
Advocate (2241/2000) 9-6-64/1, ALIVELU NILAYAM, ROAD NO.3, D.B.NAGAR, OPP: SANTOSH NAGAR, HYDERBAD-59.
98488 72146
COUNSEL FOR THE DISPUTANT

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR RANGA REDDY DISTRICT PRESENT SRI. G. STHITA PRAJNA, MBA, LL.M., AT: PRASHANTH NAGAR, I.E. KUKATPALLY: RANGA REDDY DIST.
DISPUTE .NO: 1095 OF 2022

BETWEEN:
M/S. MOKSHAPRADA CHITS PVT. LTD., GAYATRINAGAR, a company registered under the Companies Act. 1956, having its registered Office at H.No. 9-90/D, 9-6, Plot No. 2 (North), Above Canara Bank, Gayathri Nagar X Roads, Jillelaguda, Saroornagar, Ranga Reddy Dist., Telangana State-500097., rep by its Authorised Signatory. .....DISPUTANT

VERSUS

1. Anand Kumar Rachuri, S/o. Chandra Mouli, aged 45 years, R/o.Plot No.28, Raji Reddy Nagar, Hastinapuram, Hyderabad-500070., Occ: Business,
2. Krishnaiah Kasula, S/o. Veeraiah, aged 62 years, R/o. Plot No. 254EP, Thirumala Nagar, Almasguda, Balapur Mandal, Ranga Reddy District.
3. Jyothi Rachuri, W/o. Anand Kumar Rachuri, aged 35 years, R/o. H.No. 6-68/2/1, Plot No. 1, Beside Raghavendra Hotel, Hastinapuram Central, Hyderabad-500070., Occ: Business,
4. Kiran Pola, S/o. P. Krisahna Murthy, aged 41 years, R/o. Plot No. 13/A, Sushma Sai Colony, Near Sushma Theatre, Vanasthalipuram, Hyderabad-500070., Occ: Business. ...OPPONENTS

Please take notice that the above dispute is filed against you for recovery of Rs. 1,27,282-00 the same is posted to Date: 17-10-2023 for your appearance before the office of DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR, RANGA REDDY DISTRICT: At: PRASHANTH NAGAR, I.E. KUKATPALLY: RANGA REDDY DIST, at 12-00 PM. If you fail to attend the office of Deputy Registrar of Chits/Arbitrator on that day the above dispute will be heard and decided exparte.

(BY THE ORDER OF DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR)
Sd/-
VADYALA SRINIVAS REDDY
Advocate (2241/2000) 9-6-64/1, ALIVELU NILAYAM, ROAD NO.3, D.B.NAGAR, OPP: SANTOSH NAGAR, HYDERBAD-59.
98488 72146
COUNSEL FOR THE DISPUTANT

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR RANGA REDDY DISTRICT PRESENT SRI. G. STHITA PRAJNA, MBA, LL.M., AT: PRASHANTH NAGAR, I.E. KUKATPALLY: RANGA REDDY DIST.
DISPUTE .NO: 1092 OF 2022

BETWEEN:-
M/S. MOKSHAPRADA CHITS PVT. LTD., SHAMSHABAD, a company registered under the Companies Act. 1956, having its registered Office at H.No. 9-90/D, 9-6, Plot No. 2 (North), Above Canara Bank, Gayathri Nagar X Roads, Jillelaguda, Saroornagar, Ranga Reddy Dist., Telangana State-500097., rep by its Authorised Signatory. .....DISPUTANT

VERSUS

1. Ramalaxman Reddy Reddy Gari, S/o. Maheshwar Reddy, aged 46 years, R/o. Flat No. 506, Swathi Residency, Gayatri Nagar, Karmanghat, Hyderabad-500079., Occ: Senior Branch Manager, 0/o. Shriram Raghavendra Chits (P) Ltd., Dilsuknagar Branch, Flat No. 210, II Floor, Sreeman Rama Towers, Chaitanyapuri, Hyderabad.
2. Karunakar Digulla, S/o. Balaswamy, aged 38 years, R/o. H.No. 9-303, New Gayatri Nagar, Jillelaguda, Hyderabad-500079., Occ: SGT Teacher, Emp No. 1754365, 0/o. UPS School Ummenthyal, Kondurg Mandal, Ranga Reddy District.
3. Ramachandra Rao Nagulapati, S/o. Yadagiri Rao, aged 44 years, R/o. H.No. Plot No. 12, Street No.6, GVR Colony, Thattiannaram, Ranga Reddy District-500068., Occ:Agent, 0/o. Shriram Raghavendra Chits (P) Ltd., Dilsuknagar Branch, Flat No. 210, II Floor, Sreeman Rama Towers, Chaitanyapuri, Hyderabad.
4. Saidulu Pagilla, S/o. Venklataiah Pagilla, 29 years, R/o. H.No. 3-47/1, Hanuman Nagar, Chaitanyapuri, Dilsuknagar, Hyderabad., Occ: Business, M/s. Techno Oversease Education Consultancy., # 102, Vijay Vihar Apartments, Beside DPS School, Vikasnagar, Dilsuknagar, Hyd. ...OPPONENTS

Please take notice that the above dispute is filed against you for recovery of Rs.1,00,704-00 the same is posted to Date: 17-10-2023 for your appearance before the office of DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR, RANGA REDDY DISTRICT: At: PRASHANTH NAGAR, I.E. KUKATPALLY: RANGA REDDY DIST, at 12-00 PM. If you fail to attend the office of Deputy Registrar of Chits/Arbitrator on that day the above dispute will be heard and decided exparte.

(BY THE ORDER OF DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR)
Sd/-
VADYALA SRINIVAS REDDY
Advocate (2241/2000) 9-6-64/1, ALIVELU NILAYAM, ROAD NO.3, D.B.NAGAR, OPP: SANTOSH NAGAR, HYDERBAD-59.
98488 72146
COUNSEL FOR THE DISPUTANT

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR RANGA REDDY DISTRICT PRESENT SRI. G. STHITA PRAJNA, MBA, LL.M., AT: PRASHANTH NAGAR, I.E. KUKATPALLY: RANGA REDDY DIST.
DISPUTE .NO: 1094 OF 2022

BETWEEN:
M/S. MOKSHAPRADA CHITS PVT. LTD., GAYATRINAGAR, a company registered under the Companies Act. 1956, having its registered Office at H.No. 9-90/D, 9-6, Plot No. 2 (North), Above Canara Bank, Gayathri Nagar X Roads, Jillelaguda, Saroornagar, Ranga Reddy Dist., Telangana State-500097., rep by its Authorised Signatory. .....DISPUTANT

VERSUS

1. Anand Kumar Rachuri, S/o. Chandra Mouli, aged 45 years, R/o.Plot No.28, Raji Reddy Nagar, Hastinapuram, Hyderabad-500070 Occ: Business,
2. Krishnaiah Kasula, S/o. Veeraiah, aged 62 years, R/o. Plot No. 254EP, Thirumala Nagar, Almasguda, Balapur Mandal, Ranga Reddy District.
3. Jyothi Rachuri, W/o. Anand Kumar Rachuri, aged 35 years, R/o. H.No. 6-68/2/1, Plot No.1, Beside Raghavendra Hotel, Hastinapuram Central, Hyderabad-500070., Occ: Business,
4. Naresh Kasula, S/o. Krishnaiah, aged 28 years, R/o. Plot No. 254EP, Thirumala Nagar, Almasguda, Balapur Mandal, Ranga Reddy District., Occ: Business. ...OPPONENTS

Please take notice that the above dispute is filed against you for recovery of Rs.1,63,412-00 the same is posted to Date: 17-10-2023 for your appearance before the office of DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR, RANGA REDDY DISTRICT: At: PRASHANTH NAGAR, I.E. KUKATPALLY: RANGA REDDY DIST, at 12-00 PM. If you fail to attend the office of Deputy Registrar of Chits/Arbitrator on that day the above dispute will be heard and decided exparte.

(BY THE ORDER OF DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR)
Sd/-
VADYALA SRINIVAS REDDY
Advocate (2241/2000) 9-6-64/1, ALIVELU NILAYAM, ROAD NO.3, D.B.NAGAR, OPP: SANTOSH NAGAR, HYDERBAD-59.
98488 72146
COUNSEL FOR THE DISPUTANT



ఆరు గ్యారెంటీలు ఆరు నూరైనా అమలు చేస్తామని కార్పొరేటర్ విజయ రెడ్డి అన్నారు. హాత్ సే జోడో యాత్రలో బుధవారం బంజారాహిల్స్ డివిజన్ పరిధిలోని సింగాడి కుంట బస్తిలో ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంగళవారం ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ఈ ప్రాంతంలో పర్యటించి వివిధ పనులకు శంకుస్థాపన చేసి తమ పార్టీ గురించి అసభ్యంగా మాట్లాడడం సమంజసం కాదన్నారు ఈ పార్టీలోనే ఆయన మంత్రి పదవి అనుభవించారన్న విషయాన్ని మర్చిపోవడం ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నానన్నారు. కాంగ్రెస్ వస్తుంది పేదల పక్షాన నిలుస్తుంది అని చెప్పారు. కష్టమొచ్చింది అనగానే మీకు కాంగ్రెస్ అండగా నిలుస్తుందని తెలిపారు.

నవతెలంగాణ-బంజారాహిల్స్



తెలంగాణ ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మెన్ బీ వెంకటయ్య ను కలిసి పూల బొకే అందించి శుభాకాంక్షలు తెలియజేస్తున్న బీఆర్ఎస్ గోషామహల్ నియోజకవర్గం నాయకులు, ఉద్యమకారులు అర్ వి మహేందర్ కుమార్ తదితరులు.

నవతెలంగాణ -సుల్తాన్ బజార్

నాణ్యత ప్రమాణాలు పాటించినప్పుడే సంస్థకు మనుగడ

- ఈస్ట్ హైదరాబాద్ అభివృద్ధిలో ఉప్పల్ దిక్సూచి
- మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్
- నాణ్యమైన వస్త్రాలకు నిలయం సీఎంఆర్ షాపింగ్ మాల్ : సినీనటి కృతి శెట్టి





నవతెలంగాణ-ఉప్పల్

నాణ్యమైన వస్త్రాలను అందించినప్పుడే సంస్థ మనుగడ ముందుకు సాగుతుందని పశుసంవర్ధ శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఉప్పల్ లో నూతనంగా ఏర్పాటు చేసిన సీఎంఆర్ షాపింగ్ మాల్‌ను స్థానిక ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారు లక్ష్మారెడ్డి, సినీనటి కృతి శెట్టితో కలిసి బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈస్ట్ హైదరాబాద్ అభివృద్ధిలో ఉప్పల్ దిక్సూచిగా మారిందన్నారు. అన్ని రకాల అభివృద్ధిలో ఉప్పల్ ప్రథమ స్థానంలో ఉంటుందని ఆయన తెలిపారు. సీఎంఆర్ అధినేత ఫౌండర్ వెంకటరమణ మాట్లాడుతూ ప్రపంచ స్థాయి వస్త్రం సౌరభం ఉప్పల్‌లోనే లభిస్తుందని ఆయన తెలిపారు. నాణ్యమైన వస్త్రాలను తక్కువ ధరకు అందించడమే సీఎంఆర్ ప్రత్యేకత అన్నారు. సీఎంఆర్ షాపింగ్ మాల్ లో సందడి చేసిన సినీనటి కృతి శెట్టి మాట్లాడుతూ నాణ్యమైన వస్త్రాలకు నిలయం సీఎంఆర్ షాపింగ్ మాల్ అన్నారు. అనంతరం వివిధ వస్త్రాలను వీక్షించి అధునాతన డిజైన్‌లను అందించిన సీఎంఆర్‌ను ఆమె అభినందించారు. ఉప్పల్ సీఎంఆర్ షాపింగ్ మాల్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన సినీనటి కృతి శెట్టి వీక్షించడానికి ఉప్పల్ ప్రజలు అధిక సంఖ్యలో విచ్చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మందముల్ల రజిత పరమేశ్వర్ రెడ్డి, సీఎంఆర్ మీనింగ్ ఇన్ మేనేజింగ్ డైరెక్టర్ బాలాజీ , బీఆర్ఎస్ నాయకులు ఫణి తదితరులు పాల్గొన్నారు

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- కార్వాన్ టు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రఫత్ తన్వీర్



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కార్వాన్ టు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రఫత్ తన్వీర్ అన్నారు. బుధవారం రహీంపుర బలరాం గల్లీలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆమె ఛాంబర్‌లో మాట్లాడారు. ఇటీవల వాతావరణ మార్పుల కారణంగా విష జ్వరాలు, డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ జ్వరాలతో రోగులు వస్తున్నారని వారికి రక్త పరీక్షలు నిర్వహించి మందులను అందిస్తున్నామన్నారు. ప్రజలు చుట్టుపక్కల ప్రాంతాల్లో నీరు నిలవకుండా చూసుకోవాలని సూచించారు. దోమలు దరిచేరకుండా చూసుకోవాలన్నారు. గర్భిణులు, చిన్నపిల్లలు, వద్దులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ప్రతీ మంగళవారం మహిళలకు ప్రత్యేకంగా ఆరోగ్య మహిళా కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. 18 ఏండ్లు నిండిన మహిళలు సాధారణ రక్తహీనత, అయోడిన్ లోపం, అధిక బరువు, మధుమేహం, అధిక రక్తపోటు, విటమిన్ లోపం, మూత్ర సంబంధిత ఇన్ఫెక్షన్లు, నెలసరి సమస్యలు, సంతాన లేమి, మోనోపాజ్, గర్భాశయ ముఖ ద్వార, రొమ్ము, ఓరల్ క్యాన్సర్, థైరాయిడ్, ఫోలిక్ యాసి డ్, ఒబెసిటీ, వంటి దీర్ఘకాలిక రుగ్మతలకు చికిత్స అందిస్తున్నారు. ప్రతీ మంగళవారం మహి ళలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను ఉచితంగా మందులను అందిస్తున్నామన్నారు. గర్భిణులకు పౌష్టికాహారం కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ ద్వారా తల్లి, పుట్టబోయే బిడ్డకు పోషకాహారం, ఐరన్ సిరప్, ఖర్జూరం వన్ కిలో, ప్రోటీన్ 1 కిలో, నెయ్యి 500 ఎంఎల్, పోషక విలువలతో కూడిన సామాగ్రి కేసీఆర్ న్యూట్రిషన్ కిట్టులో ఉంటాయని చెప్పారు. గర్భిణులు ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రసవం అయితే కేసీఆర్ కిట్టు, మగ శిశువు పుడితే రూ. 12 వేలు, ఆడ శిశువు పుడితే రూ. 13 వేలు, తల్లి బిడ్డకు అవసరమైన 14 రకాల వస్తువులతో కూడిన కేసీఆర్ కిట్ అందుతుందని వారికి చెప్పారు. తమ ఆరోగ్య కేంద్రంలో అన్ని రకాల రక్త పరీక్షలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు

నియోజకవర్గం సమగ్ర అభివృద్ధికి కృషి



- ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్
- రూ. 32 లక్షలతో బాయమ్మ గల్లిలో డ్రయినేజీ పైప్ లైన్ పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-అంబర్‌పేట

అంబర్‌పేట నియోజకవర్గం సమగ్ర అభివద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. బుధవారం నల్లకుంట డివిజన్ పరిధిలోని బాయమ్మ గల్లీలోని బ్రాహ్మణ హాస్టల్ లైన్‌లో రూ. 32 లక్షల నిధులతో చేపట్టనున్న డ్రయినేజీ పైప్‌లైన్ పనులకు కార్పొరేటర్ అమతతో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే వివిధ శాఖల అధికారులతో కలిసి అక్కడి ప్రాంతాల్లో పాదయాత్రగా పర్యటించి ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బస్తీలో చెట్ల కొమ్మలు బాగా పెరిగిపోయి వీధుల్లో అసౌకర్యం కలుగుతోందని స్థానికులు ఆయన దృష్టికి తీసుకురాగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే అధికారులను అక్కడికక్కడే ఆ సమస్యను పరిష్కరించ వల్సిందిగా ఆదేశించారు. అధికారులు వెంటనే సంబంధిత సిబ్బందిచే వీధుల్లో బాగా పెరిగిన చెట్ల కొమ్మలను తొలగింపజేశారు. దాంతో ఎమ్మెల్యే కి బస్తీ ప్రజలు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమాలలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు మేడి ప్రసాద్, స్థానిక అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

బతుకమ్మ చీరలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

గోల్నాక లోని ఏకే ప్లాజా వద్ద ఏర్పాటు చేసిన బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ కార్పొరేటర్లు కన్నె ఉమా రమేష్ యాదవ్, దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్, పద్మ వెంకట రెడ్డి, మాహలక్ష్మి రామన్ గౌడ్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముందస్తుగా మహిళలందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ బతుకమ్మ పండుగ రాష్ట్ర ఆత్మగౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు. రాష్ట్రంలోని ఆడబిడ్డలందరూ బతుకమ్మ పండుగ నాడు కొత్త చీరలు ధరించాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ పథకాన్ని ప్రారంభించారని, ఇది ఆడపడుచులకు సర్కార్ ఇచ్చే సారె అని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.





సదరం క్యాంప్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ -సుల్తాన్ బజార్

దివ్యాంగుల కోసం నాంపల్లి ఏరియా ఆస్పత్రిలో సదరం క్యాంప్ ను నాంపల్లి ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ ప్రారంభించారు. బుధవారం నాంపల్లి ఏరియా ఆస్పత్రిలో దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్ అందించేందుకు సదరన్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులు ఈ సదరం క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సదరం సర్టిఫికెట్‌తో ప్రభుత్వం అందించే పింఛన్, బస్సు పాస్ సౌకర్యం లాంటివి పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్ హిల్స్ కార్పొరేటర్ ఆరిఫ్ రిజ్వాన్, మల్లేపల్లి కార్పొరేటర్ జాఫర్ ఖాన్, విధాన పరిషత్ డీసీహెచ్ఎస్ డాక్టర్ సునీత, ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సునీత. ఆర్ ఎం ఓ డాక్టర్ రమ. ఆర్థోపెడిక్ డాక్టర్ అబ్దుల్ రాహు, హైదరాబాద్ కలెక్టరేట్ సదరం సూపర్డెంట్ ఇన్‌చార్జ్ రాములు, ఫెసిలిటీ మేనేజ్మెంట్ ఇన్‌చార్జ్ ఎం సదానంద్, వై శ్రీనివాస్ , సదరం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు



దంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- కింగ్ కోఠి క్లస్టర్ డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ పద్మజ

నవతెలంగాణ -సుల్తాన్ బజార్

విద్యార్థులు దంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కింగ్ కోఠి క్లస్టర్ డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ పద్మజ అన్నారు. బుధవారం రోహిణి ఫౌండేషన్, ఆర్‌బీఎస్ కే కింగ్ కోఠి క్లస్టర్ సంయుక్త ఆధ్వర్యంలో తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ లో ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 450 మంది విద్యార్థులకు దంత, రక్తహీనత పరీక్షలు నిర్వహించారు. రక్తహీనత ఉన్న విద్యార్థినీలను గుర్తించి వారికి పోషకాహార లోపాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారికి ఐరన్, ఫోలిక్ యాసిడ్ మందులు, డెంటల్ కిట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రమేష్, రోహిణి ఫౌండేషన్ చైర్మెన్ డాక్టర్ సి.హెచ్ సంపత్ రెడ్డి, డాక్టర్ హారిక, డాక్టర్ సోఫియా, పి. నర్మదా, ఫర్హాన్, ఫార్మసీ అలేఖ్య, కష్ణవేణి, సుధాకర్, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు ప్రోత్సాహం అందిస్తాను



- ఎమ్మెల్యే ముఠా గోపాల్
- క్రీడాకారులకు కిట్ల పంపిణీ

నవతెలంగాణ - ముషీరాబాద్

క్రీడాకారులకు తన వంతు ప్రోత్సాహం అందజేస్తానని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. భోలక్‌పూర్ డివిజన్ ఘంటసాల ప్లే గ్రౌండ్ లో గల జీహెచ్ఎంసీ ఇండోర్ స్టేడియంలో వాలీబాల్, క్రికెట్, బాక్సింగ్ కిట్ల పంపిణీ కార్యక్రమం బుధవారం జరిగింది ఈ కార్యక్రమానికి ఆయన హాజరై క్రీడాకారులకు కిట్లను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వం క్రీడాకారులకు పెద్దపీట వేస్తుందన్నారు. ముషీరాబాద్ నియోజకవర్గంలో అన్ని జీహెచ్ఎంసీ స్పోర్ట్స్ మైదానాల్లో నిత్యం క్రీడలు ఆడే క్రీడాకారులకు అవసరమైన అన్ని సదుపాయాలను సమకూర్చేందుకు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ స్పోర్ట్స్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ గౌడ్, ప్లే గ్రౌండ్ వాలీబాల్ కోచ్ ఆంజనేయులు, బీఆర్ఎస్ యువజన నాయకుడు ముఠా జై సింహా, బీఆర్ఎస్ నాయకులు ముచ్చకుర్తి ప్రభాకర్, షరీఫుద్దీన్, రాజేష్, అనిల్, జనార్ధన్ గౌడ్, శంకర్ గౌడ్, కల్యాణ్, ప్రవీణ్, కరాటే కోచ్ షఫీ, చాంద్ పాషా, రహీం తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే

ముషీరాబాద్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే ముఠా గోపాల్ ప్రారంభించారు. బుధవారం నియోజకవర్గంలోని కవాడిగూడ డివిజన్‌లో సీసీ రోడ్డు పనులను, దోమలగూడలో వ్యాయామశాల, ఎంసీహెచ్ కోటర్స్ పార్క్ ప్రహరి పనులను స్థానిక కార్పొరేటర్ రచన శ్రీ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చకచక జరుగుతున్నాయన్నారు. త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు ముఠా జై సింహా, డివిజన్ అధ్యక్షులు వల్లాల శ్యామ్ యాదవ్, ప్రధాన కార్యదర్శి సాయి, లక్ష్మీ గణపతి దేవాలయ చైర్మెన్ ముచ్చకతి ప్రభాకర్, పోతుల శ్రీకాంత్, కరిక కిరణ్, రాజశేఖర్ గౌడ్, బీజేపీ నాయకులు వెంకటేష్, పరిమల్ తదితరులు పాల్గొన్నారు



స్టాఫ్ నర్స్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి



- నర్సింగ్ అభ్యర్థుల డిమాండ్

నవతెలంగాణ-ముషీరాబాద్

స్టాఫ్ నర్స్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని నర్సింగ్ అభ్యర్థులు డిమాండ్ చేశారు. ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద బుధవారం వారు మహాధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో నర్సింగ్ అభ్యర్థులు మాట్లాడుతూ. ఎం.హెచ్.ఎస్.ఆర్.బి విడుదల చేసిన 5204 పనర్స్ పోస్టులతో పాటు ఆర్థిక శాఖ ద్వార ఆమోదం పొందిన 1227 పోస్టులను కలిపి మొత్తంగా 7031 పోస్టులను భర్తీ చేయాలన్నారు. ఒక్కటే సిలబస్, ఒకటే పరీక్ష విధానం ఉంది, కాబట్టి మరొకసారి నోటిఫికేషన్ ఇవ్వడం వల్ల ఆర్థికంగా, మానసికంగా ఇబ్బందులకు గురికాకుండా ఉంటుంది అని తెలిపారు. 2017 లో మొదటిగా 1197 పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వడం జరిగిందని.. తర్వాత వాటికి మరికొన్ని పోస్టులను కలిపి మొత్తంగా 3311 పోస్టలను భర్తీ చేశారని తెలిపారు. 1827 పోస్టుల నోటిఫికేషన్ ఇస్తే 5204 పోస్టులకు సెలక్ట్ అయిన వాళ్ళు 1827 పోస్టుల్లో జాయిన్ అవుతే ఖాళీలు ఏర్పడతాయన్నారు. ఇలా జరగకూడదనుకుంటే 7031 మొత్తం పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు. ఈ ధర్నాలో వెంకటేష్, సంతోష్, గోవర్ధన్, సూర్యకుమార్, నిర్మల, తబిత, అనిత, స్రవంత మీనాక్షి, భావని, రజిన్యి నర్సింగ్ అభ్యర్థులు పాల్గొన్నారు



'అంగన్వాడీ టీచర్ల సమస్యల పరిష్కారానికి కృషి'

నవతెలంగాణ - ముషీరాబాద్

అంగన్వాడీ టీచర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని బీజేపీ సీనియర్ నాయకులు డీఎస్ రెడ్డి అన్నారు. బుధవారం ఇందిరా పార్క్ లో అంగన్వాడీ టీచర్లను కలిసి వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీల పట్ల ప్రభుత్వం కక్షపూరితన్న వ్యవహరిస్తుందని అన్నారు. అంగన్వాడి టీచర్లతో ప్రభుత్వం పనులు చేయించుకుంటూ వారి సమస్యలను విస్మరించడం సరికాదన్నారు

'దోభి ఘాట్' వాసుల సమస్యల పరిష్కారానికి చర్యలు



- కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్

నవతెలంగాణ-ముషీరాబాద్

దోభి ఘాట్ ప్రాంత వాసుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్ అన్నారు. ముషీరాబాద్ నియోజకవర్గం గాంధీనగర్ డివిజన్‌లోని ధోభి ఘాట్ ప్రాంత వాసుల విజ్ఞప్తి మేరకు వారి సమస్యల పరిష్కారానికై జీహెచ్ఎంసి, వాటర్ వర్క్స్ అధికారులతో కలిసి ఆ ప్రాంతంలో కార్పొరేటర్ బుధవారం పర్యటించారు. అశోక్ నగర్ నాలాకు ఆనుకొని ఉన్న బస్తీ కారణంగా తరచూ సివరేజీ ఓవర్ ఫ్లో తో మురికి నీరు ఇండ్లలోకి చేరడం వల్ల తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని స్థానికులు కార్పొరేటర్‌కు వివరించారు. స్థానికుల విజ్ఞప్తి మేరకు నూతన సివరేజీ పైప్ లైన్, నూతన షాబాద్ బండలతో ఫ్లోరింగ్ ఏర్పాటు చేయాలని అధికారులను కార్పొరేటర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ మేనేజర్ కష్ణ మోహన్, జీహెచ్ఎంసీ ఏఈ అబ్దుల్ సలామ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ మహేష్, బీజేపీ నగర యువ నాయకులు ఎ.వినయ్ కుమార్, ఓబీసీ మోర్చ అసెంబ్లీ కన్వీనర్ ఎం.ఉమేష్, రహమత్ ఆలి, ఆనంద్ రావు, జీహెచ్ఎంసి సిబ్బంది జగన్, రాము, స్థానికులు మల్లికార్జున్, నగేష్, జహంగీర్, పలువురు బస్తి మహిళలు పాల్గొన్నారు.

మంత్రి సమక్షంలో నాయకుల బుజ్జగింపు..!



- పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉండాలి : మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

నవతెలంగాణ-అంబర్‌పేట

అధికార పార్టీ నాయకుల బుజ్జగింపుల పర్వం ప్రారంభమైంది. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడడానికి ముందే అంబర్‌పేట్ నియోజకవర్గంలో అసమ్మతులు చల్లార్చేందుకు నగర మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ రంగంలోకి దిగారు. బుధవారం తన నివాసంలో అంబర్‌పేట నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ అసమ్మతి నేతలతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. అసమ్మతి నేతలు లేవనెత్తిన అంశాలను ఆయన క్షుణ్ణంగా విన్నారు. కొన్ని తెలుసు అంటూ మరికొన్ని వింటూ పరిష్కారానికి చొరవ తీసుకుంటానని హామీ ఇచ్చారు. మంత్రి కేటీఆర్ ప్రత్యేక సమయం తీసుకోని మీకు న్యాయం జరిగేలా చూస్తారని భవిష్యత్తులో పార్టీలో మరిన్ని అవకాశాలు కల్పిస్తారని అసమ్మతి నేతలను మంత్రి సముదాయించారు. నియోజకవర్గానికి చెందిన ఇన్‌చార్జ్ ఎడ్ల సుధాకర్ రెడ్డి, కార్పోరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్, మాజీ కార్పోరేటర్ కె. పద్మావతిరెడ్డి, గరిగంటి శ్రీదేవి పులిజగన్, సీనియర్ నాయకులు కె.దుర్గా ప్రసాద్ రెడ్డి, గరిగంటి రమేష్, ఎక్కాల కన్నా, బద్దుల ఓం ప్రకాష్. డాక్టర్ శిరీష యాదవ్, దూసరి శ్రీనివాస్ గౌడ్ లు ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ పై వ్యతిరేకత వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. నాలుగేండ్లలో ఎమ్మెల్యే తమతో వ్యవహరించిన తీరును మంత్రి తలసానికి వారు వివరించారు. ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ పట్ల అధిష్టానం పునరాలోచించాలని వారు కోరారు. దీనిపై మంత్రి స్పందిస్తూ పార్టీ అధిష్టానం నిర్ణయానికి అందరం కట్టుబడి ఉండాలని పార్టీ పటిష్టతకు కషి చేయాలన్నారు. త్వరలో మీ భవిష్యత్తు కోసం సీఎం కేసీఆర్ మంత్రి కేటీఆర్ చొరువ తీసుకుంటారాని మంత్రి వారికి ప్రతిపాదించారు. బీజేపీకి అవకాశం ఇవ్వోద్దని మరోసారి అంబర్ పేట నియోజకవర్గంలో బీఆర్ఎస్ జెండాను ఎగరవేయాలని సూచించారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు తోలుకునూరి కష్ణ గౌడ్, గిరిధర్ గౌడ్, మురళికష్ణ. నగేష్ గౌడ్ తదితరులు పాల్గోన్నారు.



దళిత చైతన్యానికి ఆద్యుడు గుర్రం జాషువా

నవతెలంగాణ -సుల్తాన్ బజార్

ఆధునిక తెలుగు కవులలో స్థానం పొందిన కవి గుఱ్ఱం జాషువా అని కవి సంధ్య సంపాదకుడు ఆచార్య శిఖామణి అన్నారు. సమతా సాహితి వేదిక ఆధ్వర్యంలో మహాకవి గుర్రం జాషువా 120వ జయంతి వేడుకలు సంస్థ అధ్యక్షురాలు కాకుమాను శశి శ్రీ అధ్యక్షతన పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆచార్య శిఖామణి పాల్గొని గుఱ్ఱం జాషువా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సామాజిక ప్రయోజనాల కోసం అనేక రచనలు చేశారని పేర్కొన్నారు. తక్కువ కులంగా భావించబడ్డ కులంలో జన్మించినందు వల్ల అనేక అవమానాలు ఎదుర్కొన్నాడని తెలిపారు. దళితుల చైతన్య చైతన్యం కోసం అనేక కవితలు రాశారని తెలిపారు.

ఉద్యోగులకు ఆరోగ్య పథకం అమలు చేయాలి



- జిల్లా కార్యవర్గ సభ్యులతో డాక్టర్ ముజీబ్ అత్యవసర భేటీ

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఉద్యోగులకు ఆరోగ్య పథకం కార్డు అమలు చేయాలని టీఎన్జీవోస్ యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎస్.ఎం.హుస్సేని(ముజీబ్) ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. బుధవారం నాంపల్లి గృహకల్ప కార్యాలయంలో జిల్లా కార్యవర్గ సభ్యులతో ఆయన అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీఆర్సీ, ఐఆర్‌తో పాటు పలు అంశాలపై చర్చించి తీర్మానించారు. అనంతరం డాక్టర్ ముజీబ్ మాట్లాడుతూ పెండింగ్‌లోని ఉద్యోగుల డీఏ వెంటనే విడుదల చేయాలని, ఆర్థిక శాఖలో పెండింగ్ బిల్లులను క్లియర్ చేయాలని కోరారు. ఉద్యోగుల సహకార సంఘాన్ని ఏర్పాటు చేయాలన్నారు. బతుకమ్మ వేడుకలు నిర్వహించాలని, డాక్టర్ కల్పనా కాంటే బదిలీపై తదుపరి చర్యలు తీసుకోవాలని తీర్మానం చేశారు. తెలంగాణ రాష్ట్ర వక్ఫ్‌బోర్డులో క్లిష్టమైన సమస్యలను, పెన్షన్ చెల్లింపు కార్యాలయ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని ఆయన విజ్ఞప్తి చేశారు. డైరీ 2024, స్పోర్ట్స్ మీట్స్‌పై చర్చించామని డాక్టర్ ముజీబ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఎస్.విక్రమ్ కుమార్, అసోసియేట్ ప్రెసిడెంట్ కె.ఆర్.రాజ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ పి.వర్ధరాజు, ఉమర్ ఖాన్, కుర్రాడి శ్రీనివాస్, మహ్మద్ అబ్దుల్ ముజీబ్, ఈగ నరేష్ కుమార్, సభ్యులు సుజాత, ఖలీద్ అహ్మద్, బొలిగిద్ద శంకర్, శ్రీధర్ నాయుడు, ముఖీం ఖురేషి పాల్గొన్నారు.



కలబంద గుజ్జుతో...

కలబంద ఆరోగ్యానికి చాలా ఉపయోగకారి... దీన్ని చర్మ సంరక్షణతో పాటు ఆరోగ్యానికి కూడా ఉపయోగిస్తారు. కాలాలతో సంబంధం లేకుండా కలబందను ఉపయోగించి అద్భుత ప్రయోజనాలు పొందవచ్చు. అవేంటంటే...

→ చర్మాన్ని సూర్యరశ్మి నుంచి కాపాడుకోవడానికి, కాంతివంతంగా ఉంచుకోవడానికి కలబంద గుజ్జు చాలా ఉపయోగ పడుతుంది. ఇది మంచి కూలింగ్ ఏజెంట్‌గా పని చేస్తుంది. ప్రస్తుతం కాస్మెటిక్ రంగంలో కలబందకు మంచి డిమాండ్ ఉంది. ఫేస్ మాయిశ్చర్‌గా, కేశాల సంరక్షణ కోసం బాగా ఉపయోగపడుతుంది. బట్టతలను నివారి స్తుంది. మొటిమలను తొలగిస్తుంది.

→ చర్మం ముడతలు పడటాన్ని నిరో ధిస్తుంది. కంటికింద నలుపును పోగొడు తుంది. ప్రెగ్నెన్సీ అనంతరం వచ్చే ముడత లను తొలగిస్తుంది. సోరియాసిస్, గజ్జి తది తర చర్మ సంబంధిత వ్యాధులను అరికడుతుంది.

→ అధిక బరువు తగ్గాలనుకునే వారు వ్యాయామంతో పాటు కలబంద రసాన్ని తరచుగా తీసుకుంటే మంచి ఫలితం ఉంటుంది. కలబంద శరీర అవయవాల చుట్టూ ఉండే కొవ్వును కరిగిస్తుంది. ఈ కలబంద రసం జీర్ణక్రియలు పెంచటానికి చక్కగా పనిచేస్తుంది. కప్పు వేడినీళ్లల్లో కలబంద రసం, అల్లం ముక్క వేసుకుని బాగా వేడిచేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని ప్రతిరోజూ సేవిస్తే మంచి ఉపశమనం లభిస్తుంది.

→ గ్రీన్ టీలో యాంటీ ఆక్సిడెంట్స్ అధికంగా ఉంటాయి. అధిక బరువును తగ్గించుటలో గ్రీన్ టీ దివ్యౌషధంగా సహాయపడుతుంది. అలానే గ్రీన్ టీలో కలబంద రసం వేసుకుని వేడిచేసి ఉదయాన్నే, రాత్రివేళ తీసుకుంటే ఆరోగ్యానికి చాలా మంచిదని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.

స్వీట్లు అంటే ఇష్టపడని వారుండరు.. ఇంట్లో చేసుకునే స్వీట్లతో పాటు వెరైటీ స్వీట్ల కోసం షాపులకు వెళ్లి, మరీ తెచ్చుకుంటుంటారు. ఇలా కాకుండా ఇంట్లోనే స్వీట్లను వెరైటీగా చేసుకుంటే ఇంకా బాగుంటుంది కదా.. అందుకే ఈ వారం వెరైటీ స్వీట్లను ఎలా తయారు చేసుకోవాలో చూద్దాం...!

తియ్యగా... వెరైటీగా...

ద్రాక్ష హల్వా

కావలసిన పదార్థాలు : నల్లద్రాక్షలు - వంద గ్రాములు, మైదా - పావుకేజీ, చక్కెర - పావుకేజీ, జీడిపప్పుల ముక్కలు - టేబుల్ స్పూను, బాదం ముక్కలు - టేబుల్ స్పూను.

తయారు చేసే విధానం : ముందుగా మైదాపిండిలో కొద్దిగా నీళ్ళు పోసి ముద్దలా కలపాలి. కలిపిన ముద్దలో మూడు కప్పుల నీళ్ళు పోసి పూర్తిగా నీళ్ళలో కలిసేలా బాగా కలిపి పక్కన పెట్టాలి (మైదా పాలుగా అవ్వటానికి). అరగంటకి కలిపిన మైదాలో నీళ్ళు పైకి తేరుకుంటాయి. తేరుకున్న నీరు తీసేస్తే, అడుగున మైదా పాలు వుంటాయి. ద్రాక్షలో గింజలు తీసి మిక్సిలో వేసి జ్యూస్‌లా చేసి ఉంచాలి. ఇప్పుడు స్టవ్ మీద మందపాటి గిన్నె పెట్టి చక్కెర, కొద్దిగా నీళ్ళు పోసి పాకం పట్టాలి. తీగ పాకం వచ్చాక మైదా పాలు, ద్రాక్ష జ్యూసు వేసి కలపాలి. మాడిపోకుండా కలుపుతుండాలి. ఇది గట్టిపడి ముద్దలా అవుతుంది. తర్వాత నెయ్యి వేసి కలపాలి. మైదాపాలు, ద్రాక్ష రసం, చక్కెర, నెయ్యి బాగా కలిసి ముద్దలా అయి గిన్నె అంచుల నుంచి విడిపోయినట్లు అవుతుంది. అలా అయినపుడు దింపేసి, ఒక ప్లేటుకి నెయ్యి రాసి దానిలోకి తయారయిన హల్వాను వేసి సమంగా సర్ది, జీడిపప్పు ముక్కలు, బాదం ముక్కలు అద్దుకోవాలి. చల్లారక ముక్కలుగా కట్ చెయ్యాలి.



పనీర్ జిలేబీ

కావలసిన పదార్థాలు : పాలు - ఒక లీటరు, బొంబాయి రవ్వ - రెండు చెంచాలు, మైదా - ఒక చెంచా, నిమ్మరసం - ఒక చెంచా, మిల్క్ పౌడర్ - మూడు చెంచాలు, యాలకుల పొడి - ఒక చెంచా, బేకింగ్ పౌడర్ - చిటికెడు, నెయ్యి - ఒక చెంచా, చక్కెర - ఒకటిన్నర కప్పు, నీళ్లు - ఒకటిన్నర కప్పు, నూనె - వేయించడానికి సరిపడా.

తయారు చేసే విధానం : మూడు నాలుగు చెంచాల పాలలో బొంబాయి రవ్వ వేసి ఉంచాలి. మిగతా పాలను స్టౌ మీద పెట్టాలి. కాగిన తరువాత నిమ్మరసం వేయాలి. పాలు విరిగిపోయిన తర్వాత ఓ పల్చని గుడ్డలో వేసి గట్టిగా కట్టి, దానిమీద బరువు పెట్టాలి. నీరంతా పోయి గట్టి పదార్థం మిగులుతుంది. దీనిని మెత్తగా అయ్యేవరకూ చేతితో బాగా మెదపాలి. తర్వాత దీన్ని ఓ గిన్నెలో వేసి... పాలలో నానబెట్టిన బొంబాయి రవ్వ, మిల్క్ పౌడర్, నెయ్యి, యాలకుల పొడి వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని కొద్దికొద్దిగా తీసుకుని, అరచేతుల మధ్య ఉంచుకుని మెదుపుతూ, సన్నగా పొడుగ్గా చేసుకోవాలి. తర్వాత వీటిని జిలేబీ చక్రాల్లా చుట్టాలి. ఎక్కడా పగుళ్లు లేకుండా చూసుకోవాలి. అన్నిటినీ అలా చేసుకున్న తర్వాత నూనెలో డీప్ ఫ్రై చేసుకుని పక్కన పెట్టుకోవాలి. తర్వాత గిన్నెలో చక్కెర వేసి, నీళ్లు పోసి స్టౌ మీద పెట్టాలి. లేత పాకం అయ్యాక... వేయించుకున్న జిలేబీలను వేయాలి. పాకం బాగా పీల్చుకున్న తర్వాత వేరే గిన్నెలోకి మార్చుకుని తినొచ్చు.



స్వీట్ క్యారెట్ క్రాకర్స్

కావలసిన పదార్థాలు : క్యారెట్ తురుము - ఒకటిన్నర కప్పు, చక్కెర - ముప్పావు కప్పు, మైదాపిండి - ఒక కప్పు, నీళ్లు - అరకప్పు, చీజ్ తురుము - అరకప్పు, కోడిగుడ్లు - రెండు.

తయారు చేసే విధానం : క్యారెట్ తురుమును గిన్నె వేసి అందులో నీళ్లు పోసి స్టౌ మీద పెట్టాలి. క్యారెట్ బాగా ఉడికిన తర్వాత నీటిని ఒంపేసి తురుముని ఆరబెట్టాలి. చల్లారిన తర్వాత క్యారెట్, కోడిగుడ్డు సొన, చీజ్, చక్కెర కలిపి మిక్సీ జార్‌లో వేసి మెత్తగా బ్లెండ్ చేసుకోవాలి. దీన్ని ఓ గిన్నెలోకి తీసుకుని, కొద్దికొద్దిగా మైదాపిండి వేసి కలుపుతూ ఉండాలి. చపాతీ పిండిలా అయ్యేవరకూ బాగా కలుపుకుని పక్కన పెట్టేయాలి. అరగంట తర్వాత కొద్దికొద్దిగా మిశ్రమాన్ని తీసుకుని, ఉండలు చేసుకుని, చపాతీల్లా ఒత్తాలి. వీటిని నాలుగు వైపులా చాకుతో కోసేసి, చిన్న చిన్న క్యూబ్స్‌లా కట్ చేసుకోవాలి. మైక్రో ఓవెన్ ఉంటే 350 డిగ్రీల వద్ద పదిహేను నుంచి ఇరవై నిమిషాల పాటు బేక్ చేసుకోవాలి. లేకపోతే నూనెలో డీప్ ఫ్రై చేసుకోవచ్చు.




ఫ్రూట్ హల్వా

కావలసిన పదార్థాలు : అరటిపండు ముక్కలు - పావుకప్పు, పైనాపిల్ ముక్కలు - పావుకప్పు, యాపిల్ ముక్కలు - అరకప్పు, బొంబాయి రవ్వ - అకటిన్నర కప్పు, నీళ్లు - మూడున్నర కప్పులు, చక్కెర - పావుకప్పు, నెయ్యి - నాలుగు చెంచాలు, యాలకుల పొడి - అరచెంచా, జీడిపప్పు, కిస్‌మిస్ - గుప్పెడు.

తయారు చేసే విధానం : స్టౌ మీద కడాయి పెట్టి చెంచాడు నెయ్యి వేయాలి. వేడెక్కాక జీడిపప్పు, కిస్‌మిస్‌లను వేయించి పక్కన పెట్టుకోవాలి. తర్వాత బొంబాయి రవ్వను కూడా వేసి పచ్చి వాసన పోయే వరకూ వేయించి తీసేయాలి. తర్వాత మరో చెంచా నెయ్యి వేసి పండ్ల ముక్కలన్నిటినీ వేసి దొరగా వేయించాలి. వీటిని చల్లారబెట్టి మెత్తగా గ్రైండ్ చేయాలి. తర్వాత స్టౌ మీద గిన్నె పెట్టి నీళ్లు, చక్కెర వేయాలి. మరుగుతున్నప్పుడు రవ్వ వేయాలి. ఉండలు కట్టకుండా కలుపుతూ సన్నని మంట మీద ఉడికించాలి. రవ్వ మెత్తబడిపోయిన తర్వాత పండ్ల గుజ్జును కూడా వేయాలి. ఉండలు రాకుండా బాగా కలుపుతూ ఉడికించాలి. నీళ్లన్నీ ఇగిరిపోయి దగ్గరగా అయ్యాక మిగతా నెయ్యి, జీడిపప్పు, కిస్‌మిస్ వేసి కలపాలి. చివరగా యాలకుల పొడి చల్లి దించేసుకోవాలి. కావాలంటే కాస్త ఫుడ్ కలర్ కూడా వేసుకోవచ్చు.



జుట్టు తెల్లబడకుండా...



వయసు పెరిగే కొద్దీ వెంట్రుకలు తెల్లబడటం ప్రారంభమవుతుంది. కానీ ప్రస్తుత కాలంలో చిన్న వయసులోనే జుట్టు రంగు మారటం వల్ల చాలా మంది రంగు వేయటం ప్రారంభిస్తున్నారు. కానీ కొన్ని ఆహార పదార్థాలను ప్రణాళికలో కలుపుకుంటే రంగు వేసుకోవలసిన అవసరమే ఉండదు. ఆరోగ్యకరమైన ఆహారం ద్వారా జుట్టు తెల్లబడటాన్ని నివారించవచ్చు. అవేంటంటే...

పచ్చని ఆకుకూరలు : పచ్చని ఆకుకూరలు తలపై చర్మం పునరుద్దపరిచే విటమిన్ 'బి' లను కలిగి ఉంటాయి. సాధారణంగా ఎర్రరక్తకణాల ఉత్పత్తికి, వెంట్రుక అన్ని భాగాలకు రక్తం పంపిణి చేయటానికి తలపై చర్మానికి విటమిన్ 'బి-6', విటమిన్ 'బి-12' లు అవసరం. మన జుట్టు నల్లగా ఉండటానికి లేదా సహజ రంగులో ఉండటానికి విటమిన్ 'బి-2' పై ఆధారపడి ఉంటుంది.

సాల్మన్ చేప : దీనిని జుట్టు తెల్లబడకుండా ఆపే ఆహార పదార్థాలలో ఇది ఒకటి. వెంట్రుకల ఆరోగ్యానికి కావలసిన హార్మోన్‌లను స్రవించుటకు సాల్మన్ చేపలో ఉండే సెలీనియం ఎంతో ఉపయోగపడుతుంది. వారంలో రెండు లేదా మూడు సార్లు సాల్మన్ చేపను తింటే మంచి ఫలితం ఉంటుంది.

గుడ్లు : జుట్టు తెల్లబడకుండా ఉండటానికి విటమిన్ 'బి-12' సహకరిస్తుంది. ఇది గుడ్డులో లభిస్తుంది. నిజానికి ఫ్రీరాడికల్‌లు మన వెంట్రుకలను తెల్ల రంగులోకి మార్చుతాయి. కావున రోజు తినే ఆహార పదార్థాలలో ఒక గుడ్డును తినటం వలన జుట్టు తెల్లబడటాన్ని కొంత వరకు నివారించవచ్చు.

ఐక్య పోరాటానికి తలొంచిన సర్కార్

(మొదటిపేజీ తరువాయి)

ఇచ్చారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ అంగన్‌వాడీ ఆయాలకు రూ.లక్ష, టీచర్లకు రూ.2 లక్షలు చెల్లిస్తామనీ, 65 ఏండ్లలోపు రిటైరయ్యే అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలకు వీఆర్‌ఎస్ వర్తింప చేస్తామనీ, తెలంగాణ రాష్ట్ర రెండవ పీఆర్సీలో ప్రభుత్వ ఉద్యోగులకు ప్రకటించిన ఐదు శాతం ఐఆర్‌ను అందరికీ వర్తింపచేస్తామని మంత్రులు హామీ ఇచ్చారు. దానితో పాటు సమ్మెకాలపు వేతనాన్ని కూడా చెల్లిస్తామని స్పష్టం చేశారు. ప్రమాదబీమా గురించి ఐసీడీఎస్ మంత్రి సత్యవతి రాథోడ్‌తో చర్చించి, వేతనాల పెంపు అంశాన్ని ముఖ్యమంత్రి కే చంద్రశేఖరరావు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యేలా ప్రయత్నిస్తామంటూ స్పష్టమైన హామీలు ఇచ్చారు. మరికొన్ని సమస్యల పరిష్కారానికి కొంత గడువు కావాలని అభ్యర్థించారు. దీనికి జేఏసీ నేతలు సానుకూలంగా స్పందించారు. అనంతరం సుందరయ్య పార్కు వద్ద జరిగిన భారీ బహిరంగసభలో జేఏసీ నేతలు పాల్గొని మాట్లాడారు. మంత్రులతో జరిగిన చర్చల సారాంశాన్ని వివరించారు. 24 రోజులు సమ్మె అనంతర విజయాలను వారికి వివరించారు. సంఘటిత శక్తితో సాధించలేనిది ఏదీ లేదంటూ వారిలో ఉత్తేజాన్ని నింపారు. సమ్మెను విరమిస్తున్నట్టు ప్రకటించారు. భవిష్యత్ పోరాటాలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో శ్రామిక మహిళ సమన్వయ కమిటీ (సీఐటీయూ) కన్వీనర్ ఎస్ రమ, సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు కే ఈశ్వరరావు, కార్యదర్శి టీ వీరారెడ్డి, ఏఐటీయూసీ జాతీయ నాయకురాలు బీవీ విజయలక్ష్మి పాల్గొన్నారు.

గరీబోళ్లపై నిర్బంధాన్ని ఆపాలి

- కంది పేదలకు ఇండ్ల స్థలాలివ్వాలి
- పట్టాలిచ్చే వరకు పోరు ఆగదు
- తహసీల్దార్ కార్యాలయం ముట్టడి

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

నిలువ నీడలేని పేదలు వేసుకున్న గుడిసెల్ని కూల్చేసి నిర్బంధం ప్రయోగించడం అన్యాయమని ప్రజాసంఘాల ఐక్య పోరాట వేదిక కన్వీనర్ ఎస్.వీరయ్య, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు జి.నాగయ్య, ఆర్.వెంకట్రాములు అన్నారు. సంగారెడ్డి జిల్లా కంది మండల కేంద్రంలోని 615 సర్వే నెంబర్ ప్రభుత్వ భూమిలో నిరుపేదలు గుడిసెలు వేసుకున్నారు. పట్టాలివ్వాలని కోరుతూ దరఖాస్తు చేశారు. పేదలు సాగిస్తున్న ఇండ్ల స్థలాల పోరాటానికి మద్దతుగా నిలిచేందుకు బుధవారం ఎస్.వీరయ్య, జి.నాగయ్య, ఆర్.వెంకట్రాములు భూ పోరాట క్షేత్రానికి వచ్చారు. గుడిసెలేసిన పేదల్ని కలిసి మద్దతు తెలిపారు. ఇండ్ల స్థలాలు సాధించే వరకు పోరాటం చేద్దామని, ప్రజా సంఘాలు, సీపీఐ(ఎం) అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పేదలు గుడిసెలేసుకున్న ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నిరుపేదలు నిలువ నీడ లేక అద్దె కొంపల్లో ఉంటూ కిరాయిలు కట్టలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. పేదలపై కేసులు పెట్టి జైల్లో పెడతామంటూ భయభ్రాంతులకు గురి చేయడం అప్రజాస్వామిక చర్య అన్నారు. 615 సర్వే నెంబర్‌లో ఉన్న ప్రభుత్వ భూమిని బీఆర్‌ఎస్ నాయకులు, పెత్తందారులు ఎకరాల కొద్దిగా ఆక్రమించి నిర్మాణాలు చేస్తున్నా ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి ప్రయివేట్ కార్యాలయాలు, భవనాలు నిర్మిస్తున్న పెద్దలపై ఎలాంటి చర్యలూ తీసుకోని రెవెన్యూ, పోలీసు యంత్రాంగం పేదలేసుకున్న గుడిసెల్ని మాత్రం కూల్చేసి నిర్బంధాన్ని కొనసాగించడం దారుణమన్నారు. కంది మండలంలో నిర్మించిన డబుల్‌బెడ్‌రూం ఇండ్లను ఇతర మండలాలకు చెందిన వారికి ఇవ్వడం సరైంది కాదన్నారు. కందిలో నివాసముంటున్న పేదల్ని గుర్తించి ఇండ్లు, ఇండ్ల స్థలాలివ్వాలని డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు మాట్లాడుతూ.. పేదలకు ఇండ్ల స్థలాలు దక్కే వరకు తమ పార్టీ అండగా ఉండి పోరాడుతుందన్నారు. కబ్జాలకు గురవుతున్న ప్రభుత్వ భూముల్ని స్వాధీనం చేసుకుని పేదలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం వందలాది మంది పేదలు కంది తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఇండ్ల స్థలాలి వ్వాలని అధికారుల్ని నిలదీశారు. వ్యక్తిగత దరఖాస్తుల్ని తహసీల్దార్‌కు అందజే శారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం సంగారెడ్డి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బి.రామచంద్రం, ఎం.నర్సింహులు, కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షు లు అతిమేల మాణిక్యం, నాయకులు కృష్ణ, రాజు, పేదలు పాల్గొన్నారు.

కేసీఆర్‌కు అధిష్టానం మోడీనే


(మొదటిపేజీ తరువాయి)

మధ్య పొత్తు కుదిరిందని, సీట్ల సర్దుబాటు కూడా జరిగిందని వ్యాఖ్యానించారు. ఎంఐఎం ఎటువైపో తేల్చుకోవాలని కోరారు. బీఆర్‌ఎస్ ఏడు స్థానాల్లో, బీజేపీ తొమ్మిది స్థానాల్లో, ఎంఐఎం ఒక స్థానంలో పోటీ చేసేలా అవగాహన కుదిరిందని చెప్పారు. బుధవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మాణిక్‌రావు ఠాక్రే, కార్యదర్శి మన్సూర్ అలీఖాన్, మాజీ ఎంపీలు అంజన్‌కుమార్‌యాదవ్, మల్లు రవి, పొన్నం ప్రభాకర్, వార్‌రూమ్ ఇంచార్జి రోహన్‌గుప్తాతో కలిసి రేవంత్ విలేకర్లతో మాట్లాడారు. బీఆర్‌ఎస్‌కు మద్దతుపై ఎంఐఎం పునరాలోచించుకోవాలని విజ్ఞప్తి చేశారు. బీజేపీ, బీఆర్‌ఎస్ ఒక్కటే...మోడీ, కేసీఆర్‌ది ఫెవికాల్ బంధంల వారిది గల్లీలో కుస్తీ, ఢిల్లీలో దోస్తీ అని ఎద్దేవా చేశారు. అలాంటి వారికి అసదుద్దీన్ ఎలా మద్దతు ఇస్తారంటూ ప్రశ్నించారు. ఎంఐఎం ఎవరివైపు నిలబడుతుంది...బీజేపీతో దోస్తీ కడుతున్న బీఆర్‌ఎస్‌తోనా? బీజేపీ, బీఆర్‌ఎస్‌ను ఓడించాలంటున్న కాంగ్రెస్‌తోనా స్పష్టం చేయలని డిమాండ్ చేశారు. బీఆర్‌ఎస్, బీజేపీ ఫెవికాల్ బంధం గురించి నిజామాబాద్ సాక్షిగా మోడీ బయటపెట్టారని వ్యాఖ్యానించారు. బీఆర్‌ఎస్ అంటే బీజేపీ రిస్తేదార్ సమితి అని ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ ముందే చెప్పారని గుర్తు చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని సర్వేలు పేర్కొంటున్న నేపథ్యంలో ప్రభుత్వ వ్యతిరేక ఓటును చీల్చి కేసీఆర్‌ను గెలిపించేందుకే ప్రధాని మోడీ తెలంగాణలో పర్యటిస్తున్నారని విమర్శించారు. పదేండ్లలో విభజన హామీల్లో ఏ ఒక్క హామీ నెరవేర్చే ప్రయత్నం చేయలేదని బీజేపీ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ఏర్పాటు ప్రక్రియను మోడీ అపహాస్యం చేశారన్నారు.

ఢిల్లీ లిక్కర్ స్కాంలో కవితను అరెస్టు చేయొద్దని కేసీఆర్ అడిగిన విషయాన్ని కూడా మోడీ చెప్పాల్సిందని ఎద్దేవా చేశారు. బీఆర్‌ఎస్ ఆదేశాలతోనే బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిని మార్చారని ఆరోపించారు. బీఆర్‌ఎస్ దోపిడీలో బీజేపీకి వాటాలు వెళుతున్నాయి కాబట్టే మోడీ చర్యలు తీసుకోవడం లేదన్నారు. కేసీఆర్ అవినీతిపై ఈడీ, సీబీఐ, ఐటీ విచారణ చేయడం లేదని విమర్శించారు. కేసీఆర్‌కు నీళ్లు అంటే.. కవిత కన్నీళ్లు గుర్తొస్తాయనీ, నిధులు అంటే దోపిడీ సొమ్ము, నియామకాలు అంటే కొడుకును సీఎం చేయడం గుర్తొస్తాయని విమర్శించారు. కేసీఆర్ కొల్లగొట్టిన సొమ్ములతోనే మోడీకి ఆయన దర్బారులో సన్మానం చేశారని విమర్శించారు. ఇదంతా కనిపించే ఒకవైపు మాత్రమేననీ, మరి ఎన్నికల కోసం పంపించిన కనిపించని వేల కోట్ల సంగతేంటని ప్రశ్నించారు. బీఆర్‌ఎస్ దోపిడీపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిజామాబాద్ సభలో మోడీ వ్యాఖ్యలతో కేసీఆర్ అధిష్టానం నరేంద్రమోడీ అని స్పష్టత వచ్చిందన్నారు. బండారం బయటపడిందనే కాంగ్రెస్‌పై బీజేపీ, బీఆర్‌ఎస్ ఆరోపణలు చేస్తున్నారన్నాయని చెప్పారు. వాళ్లిద్దరూ కాంగ్రెస్‌ను ఉమ్మడి శత్రువుగా భావిస్తున్నారని చెప్పారు. మోడీ చెప్పింది నిజమో, కాదో కేసీఆర్ చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజల దృష్టిని మరల్చడానికే నాపై హరీశ్‌రావు ఆరోపణలు చేస్తున్నారని వ్యాఖ్యానించారు. వాళ్ళు జైలుకెళ్లే టైం వచ్చిందనే తనపై ఆరోపణలు చేస్తున్నారని చురకలు అంటించారు. కొడంగల్‌లో పదేండ్లు నేను చేసిన అభివృద్ధి... ఐదేండ్లలో వాళ్లు చేసిన అభివృద్ధిపై చర్చ పెడదామని సవాలు విసిరారు. కోస్గి, కొడంగల్, మద్దూరులకు ఆస్పతులు తీసుకొస్తే వాటిని వాళ్లు ఇప్పటికీ పూర్తి చేయలేదన్నారు. నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే బస్‌డిపో కోసం 5 ఎకరాలు కొని ఇచ్చామన్నారు. బిల్లా, రంగాలు ఇద్దరూ కొడంగల్ రావాలి. కొడంగల్ అభివృద్ధిపై చర్చకు తాను సిద్ధమని హరీశ్‌రావుకు రేవంత్ సవాలు విసిరారు.

భూసేకరణ నోటిఫికేషన్‌కు ముందు విధిగా గ్రామసభ : హైకోర్టు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



షెడ్యూల్ ఏరియాల్లో భూసేకరణ నోటిఫికేషన్లను రద్దు చేస్తూ హైకోర్టు తీర్పు చెప్పింది. షెడ్యూల్ ప్రాంతాల్లో భూసేకరణకు ప్రాథమిక నోటిఫికేషన్ జారీకి ముందు విధిగా గ్రామసభ అనుమతి పొందాలన్న నిబంధనను అధికారులు అమలు చేయలేదని తప్పుపట్టింది. షెడ్యూల్ ఏరియా భూసేకరణ చట్టంలోని సెక్షన్ 41(3) ప్రకారం గ్రామసభ తప్పనిసరని తీర్పు చెప్పింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మణుగూరు, సమితి సింగారం గ్రామాల్లో రైల్వేలైన్ నిమిత్తం చేపట్టిన భూసేకరణకు గ్రామసభ అనుమతి పొందకపోవడాన్ని తప్పుపట్టింది. అదే విధంగా మేడారంలో వీఐపీ గెస్ట్ హౌస్ నిర్మాణం నిమిత్తం చేపట్టిన భూసేకరణ నోటిఫికేషన్, దిండి ప్రాజెక్టు నిమిత్తం నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట మండలం మన్నేవారిపల్లిలోని ఒక తండాలో భూసేకరణకు ఇచ్చిన ప్రాథమిక నోటిఫికేషన్‌ను కూడా రద్దు చేసింది. ఈ మేరకు జస్టిస్ ఎం.సుధీర్‌కుమార్ ఇటీవల వేర్వేరు తీర్పులు చెప్పారు. షెడ్యూల్ ప్రాంతాల్లో గ్రామసభ అనుమతి లేకుండా భూసేకరణ ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేయడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన వేర్వేరు పిటిషన్లను అనుమతిస్తూ తీర్పు చెప్పారు.

అసత్య ఆరోపణలు

(మొదటిపేజీ తరువాయి)

ఉద్యోగుల నివాసాలతో సహా వివిధ ప్రదేశాలలో ఢిల్లీ పోలీసుల ప్రత్యేక విభాగం మంగళవారం దాడులు నిర్వహించింది. చాలా మందిని విచారించారు. చీఫ్ ఎడిటర్ ప్రబీర్ పుర్కాయస్థ, అమిత్ చక్రవర్తిలను అరెస్టు చేశారు. మాకు ఎఫ్ఐఆర్ కాపీని ఇవ్వలేదు. మాపై మోపిన నేరాలేమిటో చెప్పలేదు. జప్తు చేసేందుకు అవసరమైన మెమోలు ఇవ్వలేదు. స్వాధీనం చేసుకున్న సమాచారం విలువ ఎంతో చెప్పలేదు. ఎలాంటి నిబంధనలు పాటించకుండా న్యూస్‌క్లిక్ ప్రాంగణం, ఉద్యోగుల నివాసాల నుండి ఎలక్ట్రానిక్ పరికరాలు స్వాధీనం చేసుకున్నారు. కార్యకలాపాలను కొనసాగనివ్వకుండా మమ్మల్ని నిరోధించే ప్రయత్నంలో మా కార్యాలయాన్ని కూడా మూసివేశారు" అని న్యూస్‌క్లిక్ ఆ ప్రకటనలో తెలిపింది. "మా వెబ్‌సైట్‌లో చైనా అనుకూల ప్రచారానికి పాల్పడ్డామనే అభియోగంపై చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం (ఉపా) కింద కేసు నమోదు చేశారని తెలుసుకున్నాము. పాత్రికేయుల స్వాతంత్ర్యాన్ని గౌరవించడం తెలియని, హేతుబద్ధమైన విమర్శలను దేశద్రోహంగా లేదా దేశ వ్యతిరేక ప్రచారంగా పరిగణించే కేంద్ర ప్రభుత్వ దుర్మార్గ చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నాము" అని ఆ ప్రకటన పేర్కొంది. "2021 నుండి ప్రభుత్వానికి చెందిన వివిధ సంస్థలను ఉపయోగించి వరుస చర్యలతో న్యూస్‌క్లిక్‌ను ప్రభుత్వం లక్ష్యంగా ఎంచుకుంది. మా కార్యాలయాలు, ఉద్యోగుల నివాసాలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, ఢిల్లీ పోలీసుల ఆర్థిక నేరాల విభాగం, ఆదాయపు పన్ను శాఖ దాడులు నిర్వహించాయి. పరికరాలు, లాప్‌టాప్‌లు, ఎలక్ట్రానిక్ వస్తువులు, ఫోన్లు మొదలైన వాటిని గతంలోనే స్వాధీనం చేసుకున్నారు. ఈ-మెయిల్స్‌ను, సమాచార మార్పిడులను మైక్రోస్కోప్‌లో విశ్లేషించారు. బ్యాంక్ స్టేట్‌మెంట్లు, ఇన్వాయిస్‌లు, చేసిన ఖర్చులు, న్యూస్‌క్లిక్ ఆదాయ వనరులను ఎప్పటికప్పుడు ప్రభుత్వ సంస్థలు పరిశీలిస్తున్నాయి. మా సంస్థకు చెందిన డైరెక్టర్లను, ఇతర వ్యక్తులను ప్రభుత్వ ఏజెన్సీలు గంటల తరబడి విచారించాయి" అని వివరించింది. "ఎన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ గత రెండు సంవత్సరాలుగా మనీ లాండరింగ్‌కు పాల్పడుతోందని ఆరోపిస్తూ న్యూస్‌క్లిక్‌పై ఈడీ ఫిర్యాదు దాఖలు చేయలేకపోయింది. ఐపీసీ కింద న్యూస్‌క్లిక్‌పై నేరారోపణ చేస్తూ ఢిల్లీ పోలీసులకు చెందిన ఆర్థిక నేరాల విభాగం ఛార్జ్‌షీట్ దాఖలు చేయలేకపోయింది. ఆదాయపుపన్ను శాఖ న్యాయస్థానాల ఎదుట తన చర్యలను సమర్థించుకోలేకపోయింది. గత కొన్ని నెలలుగా ప్రబీర్ పుర్కాయస్థను ఈ సంస్థలు కనీసం విచారణకు కూడా పిలవలేదు" అని న్యూస్‌క్లిక్ తెలిపింది. "న్యూస్‌క్లిక్‌కి సంబంధించిన సమాచారం, పత్రాలు, సమాచార మార్పిడికి సంబంధించిన వివరాలు తన వద్ద ఉన్నప్పటికీ ఆరోపణలను ప్రభుత్వం రుజువు చేయలేకపోయింది. న్యూయార్క్ టైమ్స్‌లో వచ్చిన ప్రేరేపిత, బూటకపు కథనాన్ని అడ్డు పెట్టుకొని క్రూరమైన ఉపా చట్టాన్ని అమలు చేయడానికి, సంస్థ కార్యాలయాన్ని మూసివేయడానికి పూనుకుంది. దేశ వాస్తవ చిత్రాన్ని నిర్భయంగా, స్వతంత్రంగా అందించే గొంతులను నొక్కేయాలని ప్రయత్నిస్తోంది. రైతులు, కార్మికులు, వ్యవసాయ కార్మికులు, ఇతర అణగారిన వర్గాల తరపున మాట్లాడే వారిని అణచివేయడంలో భాగంగానే మాపై దాడి జరిగింది" అని న్యూస్‌క్లిక్ పేర్కొంది. "న్యూస్‌క్లిక్ ఒక స్వతంత్ర వార్తా వెబ్‌సైట్. మా వార్తలు, వ్యాసాలు ఎప్పుడూ వృత్తిపరంగా అత్యున్నత ప్రమాణాలపై ఆధారపడి ఉంటుంది. న్యూస్‌క్లిక్ ప్రత్యక్షంగా కానీ లేదా పరోక్షంగా కానీ ఏదైనా చైనా సంస్థ లేదా ఆ దేశ అధికారుల ఆదేశానుసారం ఎటువంటి వార్తలను, సమాచారాన్ని ప్రచురించదు. న్యూస్‌క్లిక్ తన వెబ్‌సైట్‌లో చైనా అనుకూల ప్రచారం చేయదు. న్యూస్‌క్లిక్ తన వెబ్‌సైట్‌లో పొందుపరచిన వార్తలు, వ్యాసాలకు సంబంధించి నెవిల్లే రాయ్ సింఘమ్ నుండి ఆదేశాలు తీసుకోదు. న్యూస్‌క్లిక్‌కు అందిన నిధులన్నీ సక్రమమైన బ్యాంకింగ్ పద్ధతుల ద్వారా చేరుతున్నవే. ఈ వివరాలన్నింటినీ చట్ట ప్రకారం, ఆర్‌బీఐ నిబంధనల మేరకు ఢిల్లీ హైకోర్టు ఆదేశానుసారం అధికారులకు అందజేశాము" అని తెలిపింది. "న్యూస్‌క్లిక్ వెబ్‌సైట్‌లో ఇప్పటివరకూ ప్రచురించిన అన్ని వార్తలు, వ్యాసాలు ఇంటర్నెట్‌లో అందుబాటులో ఉన్నాయి. వీటిని ఎవరైనా చూడవచ్చు. చైనా అనుకూల ప్రచారంగా భావించే ఒక్క కథనాన్ని కానీ, వీడియోను కానీ ఢిల్లీ పోలీసుల ప్రత్యేక విభాగం ప్రస్తావించలేదు. ఢిల్లీ అల్లర్లు, రైతుల నిరసనలు వంటి ఘటనలపై ప్రత్యేక విభాగం వేసిన ప్రశ్నల తీరు చూస్తుంటే ఈ వ్యవహారం వెనుక దురుద్దేశం, హానికరమైన ఉద్దేశం ఉన్నట్లు అర్థమవుతోంది" అని విమర్శించింది. కోర్టులు, న్యాయ ప్రక్రియలపై తమకు పూర్తి విశ్వాసం ఉన్నదని, రాజ్యాంగం మేరకు పత్రికా స్వేచ్ఛ కోసం, తమ జీవితాల కోసం పోరాడతామని న్యూస్‌క్లిక్ స్పష్టం చేసింది.



ఈ దాడులపై జోక్యం చేసుకోండి

న్యూఢిల్లీ : దేశంలో పత్రికా స్వేచ్ఛపై జరుగుతున్న దాడుల పట్ల మీడియా సంస్థలు ఆందోళన వ్యక్తం చేశాయి. ఈ విషయంలో జోక్యం చేసుకోవాలంటూ భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్‌కు బుధవారం లేఖ రాశాయి. పాత్రికేయుల ఫోన్లు, లాప్‌టాప్‌లను ఇష్టానుసారం స్వాధీనం చేసుకోకుండా నిలువరించేందుకు నిబంధనలను, జర్నలిస్టుల విచారణకు సంబంధించి మార్గదర్శకాలను రూపొందించడంలో సాయపడాలని విజ్ఞప్తి చేశాయి. చట్ట విరుద్ధంగా వ్యవహరించే ప్రభుత్వ సంస్థలు, అధికారుల్లో జవాబుదారీతనం ఉండేలా చూడాలని కోరాయి. పాత్రికేయులు చట్టానికి అతీతులని తాము భావించడం లేదని, చట్టానికి లోబడి తమను విచారించాలని మాత్రమే కోరుతున్నామని తెలిపాయి. ప్రధాన న్యాయమూర్తికి రాసిన లేఖపై 16 పాత్రికేయ సంఘాలు సంతకాలు చేశాయి. దేశంలోని పలువురు పాత్రికేయులు నేడు ప్రతీకార ప్రమాదాన్ని ఎదుర్కొంటూ విధులు నిర్వర్తిస్తున్నారని ఆ లేఖలో జర్నలిస్టు సంఘాలు తెలిపాయి. న్యూస్‌క్లిక్ పోర్టల్ పాత్రికేయులు, ఉద్యోగుల నివాసాలపై జరిగిన దాడులను, వారి నుండి ఎలక్ట్రానిక్ పరికరాలను స్వాధీనం చేసుకున్న వైనాన్ని వివరించాయి. 'పత్రికలకు వ్యతిరేకంగా ప్రభుత్వ సంస్థలు పలు సందర్భాలలో అధికార దుర్వినియోగానికి పాల్పడిన విషయం మీకు తెలిసిందే. న్యూస్‌క్లిక్ పాత్రికేయులపై నిర్దిష్టత లేని నేరారోపణలు చేశారు. వాటితో సంబంధం లేని ప్రశ్నలు అడిగారు. ఉపా కింద అరెస్టయిన జర్నలిస్టులు బెయిల్ పొందడానికి ముందు నెలల తరబడి జైళ్లలో మగ్గాల్సి వస్తోంది. సిద్ధిక్ కప్పన్ అనే పాత్రికేయుడు బెయిల్ పొందడానికి ముందు 28 నెలలు జైలులో గడిపారు. ప్రభుత్వ చర్యలు ఇలాగే కొనసాగితే వాటిని సరిదిద్దే పరిస్థితే ఉండదు' అని వివరించాయి. ఈ లేఖపై వివిధ నగరాలకు చెందిన ప్రెస్‌క్లబ్‌లు, మీడియా సంస్థలు సంతకాలు చేశాయి.

జ్యోతి సురేఖకు స్వర్ణం



- నీరజ్ చోప్రాతోపాటు 4x400మీ. పరుగులోనూ పసిడి

భారత్ ఖాతాలో రికార్డు పతకాలు



హాంగ్జౌ: 19వ ఆసియా క్రీడల్లో భారత్‌కు పతకాల పంట పండుతోంది. ఈసారి 100 పతకాలపై గురి పెట్టిన భారత్ ఆ ఫీట్‌ను అందుకొనే దిశగా దూసుకెళ్తోంది. ఈ క్రమంలో తొలి రోజు నుంచి పతకాలు కొల్లగొడుతోంది. గురువారం భారత్‌కు మరో 12 పతకాలు దక్కాయి. దీంతో భారత్‌కు దక్కిన పతకాల సంఖ్య 81కు చేరింది. తాజాగా ఆర్చరీ మిక్స్‌డ్, జావెలిన్, 4x400మీ. పరుగులో స్వర్ణ పతకాలు దక్కాయి. దీంతో భారత్ 18స్వర్ణ, 31రజత, 32కాంస్యాలతో నాల్గో స్థానంలో నిలిచింది. అదే క్రమంలో ఇండోనేషియా వేదికగా జరిగిన 18వ ఆసియా క్రీడల్లో దక్కిన అత్యధిక(70) పతకాల రికార్డు (16స్వర్ణ, 23రజత, 31కాంస్య) తాజాగా బ్రద్దలైంది. గురువారం జరిగిన పురుషుల జావెలిన్ త్రో ఫైనల్లో నీరజ్ చోప్రా ఈటెను 88.88మీటర్ల దూరం విసిరి పసిడి పతకాన్ని చేజిక్కించుకున్నాడు. మరో త్రోయర్ కిషోర్ కుమార్ జెనా నాలుగో ప్రయత్నంలో ఈటెను 87.54 మీటర్ల దూరం విసిరి రెండో స్థానంలో నిలిచి రజత పతకాన్ని సొంతం చేసుకున్నాడు. ఇక జపాన్‌కు చెందిన జావెలిన్ త్రోయర్ డీన్ రొడెరిక్ జెంకీ తన ఈటెను 82.68 మీటర్ల దూరం విసిరి మూడో స్థానంలో నిలిచి కాంస్యం దక్కించుకున్నాడు.

జ్యోతి సురేఖ-ఓజాస్‌కు స్వర్ణం..

ఆసియా క్రీడల్లో ఆంధ్రప్రదేశ్ ఆర్చర్ వెన్నం జ్యోతి సురేఖ అద్భుత ప్రదర్శనతో అదరగొట్టింది. బుధవారం జరిగిన మిక్స్‌డ్ విభాగంలో ఓజాస్ దియోతలేతో కలిసి బరిలోకి దిగిన జ్యోతి సురేఖ బంగారు పతకాన్ని సాధించింది. ఆర్చరీ మిక్స్‌డ్ ఈవెంట్ ఫైనల్లో ఫేవరెట్ దక్షిణ కొరియా ఆటగాళ్లను ఒక్క పాయింట్ తేడాతో ఓడించారు. ఫైనల్లో సురేఖ-ఓజాస్ 159-158 పాయింట్ల తేడాతో సో చయివాన్-జూ జహివూన్ (కొరియా)పై ఉత్కంఠ విజయం సాధించారు.

4x400మీ. రిలే పరుగులోనూ..

పురుషుల 4x400మీటర్ల రిలే పరుగులో భారత్‌కు బంగారు పతకం దక్కింది. దాంతో పసిడి పతకాల సంఖ్య 18కి చేరింది. అలాగే మహిళల 4x400 మీటర్స్ రిలేలో కూడా భారత్‌కు రజతం దక్కింది. 35 కిలోమీటర్ల రేసు వాక్ మిక్స్‌డ్ టీమ్‌లో కాంస్యం పతకం లభించింది.

ఫైనల్‌కు హాకీజట్టు..

హాకీ ఫైనల్లోకి పురుషుల జట్టు ప్రవేశించింది. బుధవారం జరిగిన తొలి సెమీఫైనల్లో భారత్ 5-3గోల్స్ తేడాతో దక్షిణ కొరియాను చిత్తుచేసింది. సెమీఫైనల్ మ్యాచ్‌లో హార్దిక్ సింగ్ మన్‌దీప్ సింగ్, లలిత్ ఉపాధ్యాయ్, అమిత్ రోహిదాస్, అభిషేక్ తలా ఒక గోల్ చేశారు. దక్షిణ కొరియా కేవలం మూడు గోల్స్ మాత్రమే చేయగలిగింది. దాంతో ఆసియా క్రీడల్లో భారత హాకీజటుట 11సార్లు ఫైనల్‌కు చేరినట్లయ్యింది. శుక్రవారం జరగనున్న ఫైనల్‌లో చైనా లేదా జపాన్‌తో భారత్ తలపడనుంది. నేడు చైనా-జపాన్ జట్ల మధ్య రెండో సెమీస్ జరగనుంది.

అవినాష్, హర్మిలాన్‌కు రజతాలు..

పురుషుల 5వేల మీటర్ల పరుగు పందెం ఫైనల్లో భారత్ అథ్లెట్ నాయబ్ సుబేదార్ అవినాష్ సాబిల్ రెండో స్థానంలో నిలిచి రజత పతకం సొంతం చేసుకున్నాడు. బహ్రెయిన్‌కు చెందిన బాలివ్ బిర్హాణి యెమతా, అడ్మాసు దవిత్ ఫికాడు వరుసగా బంగారు, కాంస్య పతకాలు నెగ్గారు. ఇక మహిళల 800 మీటర్ల ఫైనల్ ఈవెంట్‌లో కూడా భారత్‌కు రజత పతకం దక్కింది. భారత అథ్లెట్ 25 ఏళ్ల బెయిన్స్ హర్మిలాన్ 2 నిమిషాల 3.75 సెకన్ల టైమింగ్‌తో రేసును పూర్తిచేసి రెండో స్థానంలో నిలవడం ద్వారా రజత పతకాన్ని సొంతం చేసుకుంది. శ్రీలంక అథ్లెట్ దిస్సనాయక ముదియన్‌సేలాకు బంగారు పతకం, చైనా అథ్లెట్ వాంగ్ చున్‌యూకు కాంస్య పతకం దక్కాయి.

లవ్లీనాకు రజతం

మహిళల 75కిలోల విభాగం ఫైనల్లో లవ్లీనా బోర్గోహైన్ నిరాశపరిచింది. ఉత్కంఠభరితంగా సాగిన ఫైనల్లో 26ఏళ్ల లవ్లీనా చైనా బాక్సర్ లీ-క్యుయాన్ చేతిలో ఓటమిపాలైంది. తొలిరౌండ్ పూర్తయ్యేసరికి 3-2పాయింట్లతో ఆధిక్యతలో ఉన్నా.. ఆ తర్వాత రెండు రౌండ్‌లలోనూ ఆశించినస్థాయిలో రాణించలేక పోయింది. దీంతో ఫైనల్లో ఓడిన లవ్లీనాకు రజత పతకం దక్కింది.

వన్డే ప్రపంచకప్ సంగ్రామం షురూ..!

ఇంగ్లండ్ x న్యూజిలాండ్ మ్యాచ్‌లో ప్రారంభం



అహ్మదాబాద్: ఐసిసి వన్డే ప్రపంచకప్ సంగ్రామం నేటినుంచి ప్రారంభం కానుంది. టోర్నీ ప్రారంభానికి ముందు జరిపే వేడుకలను ఈసారి నిర్వహించడం లేదని భారత క్రికెట్ కంట్రోల్‌బోర్డు(బిసిసిఐ) వెల్లడించింది. దీంతో గత వన్డే ప్రపంచకప్ ఫైనలిస్ట్ జట్లయిన ఇంగ్లండ్-న్యూజిలాండ్ జట్ల మధ్య అహ్మదాబాద్‌లో జరిగే తొలి మ్యాచ్‌తో మెగా టోర్నీ ఆరంభం కానుంది. ఇక బుధవారం రాత్రి సంప్రదాయబద్ధంగా కెప్టెన్స్ డే ఈవెంట్‌ను నిర్వహించారు. అహ్మదాబాద్‌లోని గుజరాత్ క్రికెట్ అసోషియేషన్ క్లబ్ హౌస్‌కు చెందిన బాంక్వెట్ హాల్‌లో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో 10జట్ల కెప్టెన్లు పాల్గొన్నారు. అలాగే బాలీవుడ్‌కు చెందిన ప్రముఖులు పాల్గొన్నారు. గురువారం జరిగే తొలి మ్యాచ్‌లో డిఫెండింగ్ చాంపియన్ ఇంగ్లండ్‌తో న్యూజిలాండ్ తలపడనుంది. అహ్మదాబాద్ వేదికగా ఆ మ్యాచ్ జరగనుంది. ఇంగ్లండ్ జట్టు దుర్భేధ్యఫామ్‌లో ఉండగా.. న్యూజిలాండ్ జట్టు గాయాలతో సతమతమౌతోంది. న్యూజిలాండ్ కెప్టెన్ కేన్ విలియమ్సన్, టిమ్ సౌథీలు జట్టుకు దూరమయ్యే అవకాశాలు ఉన్నాయి. ఆ ఇద్దరూ ప్రస్తుతం గాయాలతో ఇబ్బందిపడుతున్నారు. 2015, 2019 వన్డే ప్రపంచకప్ టోర్నీల్లో న్యూజిలాండ్ జట్టు ఫైనల్‌కు చేరింది. మరోవైపు ఇంగ్లండ్ జట్టు మాత్రం మేటి బ్యాటర్లతో బలంగా కనిపిస్తోంది. బెన్ స్టోక్స్‌తో పాటు జోస్ బట్లర్, జానీ బెయిర్‌స్టో, లివింగ్‌స్టోన్, జో రూట్, డేవిడ్ మలన్, హ్యారీ బ్రూక్ లాంటి హార్డ్ హిట్టర్లతో ఆ జట్టు బలీయంగా ఉంది. ఐపిఎల్‌లో ఆడిన అనుభవం వారికి అనుకూలించే అవకాశాలున్నాయి. 2019 వన్డే ప్రపంచకప్ ఫైనలో ఇంగ్లండ్ బౌండరీల ఆధారంగా ట్రోఫీని తొలిసారి ముద్దాడింది.

టిక్కెట్ల కోసం నన్ను అడగొద్దు.. ప్లీజ్ విరాట్ కోహ్లి ట్వీట్

న్యూఢిల్లీ : 'ప్రపంచకప్ 2023 టికెట్ల కోసం నన్ను అడగొద్దు.. మీ ఇండ్లలోనే మ్యాచ్‌ను చూసి ఎంజాయ్ చేయండి.. ప్లీజ్' అని టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి పోస్ట్ చేశారు. 2011లో భారత్ వన్డే ప్రపంచకప్‌కి ఆతిథ్యమిచ్చింది. అప్పుడు ఎంఎస్ ధోనీ సారథ్యంలో టీమిండియా కప్ కైవసం చేసుకుంది. మళ్లీ 12 ఏళ్ల తర్వాత ప్రపంచకప్‌కి భారత్ ఆతిథ్యం ఇస్తుంది. భారత్ హాట్ ఫేవరేట్‌గా బరిలోకి దిగుతోంది. సొంత గడ్డపై కప్ అందుకోవాలని ఎదురుచూస్తోంది. ఇక అక్టోబర్ 5వ తేదీ నుంచి నవంబర్ 19 వరకు ప్రపంచకప్ వార్ జరగనుంది. అక్టోబర్ 8న చెన్నై వేదికగా ఆస్ట్రేలియాతో జరిగే మ్యాచ్‌తో భారత్ మెగా టోర్నీ వేటను ప్రారంభించనుంది. అక్టోబర్ 14న అహ్మదాబాద్ వేదికగా పాకిస్థాన్‌తో భారత్ తలపడనుంది.

లాంగ్ పెండింగ్ ప్రమోషన్స్ వెంటనే ఇవ్వాలి

- మా వాటా మాకు రావాల్సిందే..
- అతి పెద్ద సమస్య కుల వ్యవస్థను నిర్మూలించాలి : తెలంగాణ రాష్ట్ర ఎలక్ట్రిసిటీ ఎస్సీ అండ్ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు
- టీఎస్ఎస్‌పీడీసీఎల్ కార్యాలయం ఎదుట ధర్నా

నవతెలంగాణ-సిటీబ్యూరో

విద్యుత్ సంస్థల్లో పని చేస్తున్న అర్హులందరికీ వెంటనే లాంగ్ పెండింగ్ ప్రమోషన్స్ ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర ఎలక్ట్రిసిటీ ఎస్సీ అండ్ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. విద్యుత్ యాజమాన్యాల వైఖరికి నిరసనగా బుధవారం హైదరాబాద్‌లోని తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ ప్రధాన కార్యాలయం ఎదుట నల్ల బ్యాడ్జీలు ధరించి ధర్నా చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు శ్యామనోహర్, రమేశ్ మాట్లాడుతూ.. ప్రమోషన్ల విషయంలో విద్యుత్ యాజమాన్యాలు మొండి వైఖరి వీడాలన్నారు. అర్హులైన జేఎల్ఎం కేడర్ నుంచి సీజీఎం స్థాయి వరకు వెంటనే ప్రమోషన్స్ ఇవ్వాలని కోరారు. కోర్టు కేసు పేరుతో రివర్షన్ ఇచ్చిన తెలంగాణ ఉద్యోగులందరికీ తిరిగి ప్రమోషన్స్ ఇవ్వాలన్నారు. మెరిట్ కమ్ సీనియార్టీపై ఇచ్చిన ఆర్డర్లను రద్దు చేయాలన్నారు. అమలులో ఉన్న కాన్సిక్వెన్షియల్ సీనియార్టీనే కొనసాగించాలన్నారు. 85వ రాజ్యాంగ సవరణ ప్రకారం వచ్చిన హక్కులకు భంగం కలిగిస్తున్న కాలం చెల్లిన క్యాచ్ ఆఫ్ రూల్‌ను అమలు చేయాలనే కుట్రను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఆర్టిజన్లకు ఏపీఎస్ఈబీ రూల్స్ వర్తింపజేయాలని కోరారు.

దేశానికి అతి పెద్ద సమస్య కుల వ్యవస్థ అని, దాన్ని నిర్మూలించాలని పిలుపునిచ్చారు. ప్రధాని మోడీ బీసీ అయి ఉండి కూడా బీసీ జనగణన చేయడం లేదన్నారు. లౌకికత్వం, సోషలిజాన్ని ప్రధాని మోడీ తీసేశారని చెప్పారు. ప్రమోషన్లలో రిజర్వేషన్లు అమలు చేయాలని కోరారు. ఎస్సీ, ఎస్టీల ప్రమోషన్లను తీసేయడానికి బీసీ ఉద్యోగులు కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. తమ హక్కులను దొడ్డి దారిన తీసేయాలని చూస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఎస్సీ, ఎస్టీలకు ప్రమోషన్లు వస్తే ఓర్వలేకపోవడం సరికాదన్నారు. ఎవరి భిక్ష అవసరం లేదని, తమ వాటా తమకు రావాల్సిందేనని డిమాండ్ చేశారు. విద్యుత్ యాజమాన్యాల విధానాలకు ఉద్యోగులు బలవుతున్నారని చెప్పారు.

తెలంగాణ ఉద్యమంలో ఆర్టిజన్ల పాత్ర మరువలేనిదని, వారిని పర్మినెంట్ చేయాలన్నారు. ఈ ధర్నా శాంపిల్ మాత్రమే అని, సమస్యలు పరిష్కారం కాకపోతే భవిష్యత్‌లో విద్యుత్ సౌధలో మరో కార్యక్రమానికి సిద్ధమవుతామని తెలిపారు. విద్యుత్ యాజమాన్యాలు తమ డిమాండ్లను పెడచెవిన పెడితే సీఎం కేసీఆర్‌కు మెమోరాండం అందజేయడం, అఖిలపక్ష నేతలకు మెమోరాండం సమర్పణ, వారితో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేస్తామని తెలిపారు.

అలాగే కార్పొరేట్ ఆఫీసుల ఎదుట రిలే నిరాహార దీక్షలు, ఆ తర్వాత తదుపరి కార్యాచరణ ప్రకటిస్తామని హెచ్చరించారు. ఈ ధర్నాలో అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రయ్య, టీఎస్ఎస్‌పీడీసీఎల్ ప్రెసిడెంట్ ఆనంద్‌బాబు, ఎన్‌పీడీసీఎల్ ప్రెసిడెంట్ ఆనందం, కుమారస్వామి, జెన్‌కో ప్రెసిడెంట్ నాగరాజు, రమేష్, ట్రాన్స్‌కో ప్రెసిడెంట్ శరబంద్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నవచిత్రం

అన్ లిమిటెడ్ కామెడీ



ట్రైలర్‌ని చూసినప్పుడు మీరు ఎలా నవ్వుకున్నారో.. రెండు గంటల ముప్పై నిమిషాల రన్‌టైమ్ మొత్తం సిచ్యువేషనల్ కామెడీని చూసి ప్రేక్షకులు నవ్వుతూనే ఉంటారు. రత్నం కృష్ణ ఈ కథ నెరేట్ చేసినప్పుడు కథ మంచి విజువల్-కామెడీ డ్రామాగా రూపొందే అవకాశం ఉందని నమ్మాను.

\- కిరణ్ అబ్బవరం

కిరణ్ అబ్బవరం, నేహా శెట్టి ప్రధాన పాత్రలు పోషించిన చిత్రం 'రూల్స్ రంజన్' ఈనెల 6న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. ఈ నేపథ్యంలో బుధవారం కథానాయకుడు కిరణ్ అబ్బవరం మీడియాతో పలు విశేషాలను షేర్ చేసుకున్నారు. 'టైటిల్‌ని బట్టి ఇది రూల్స్‌కి సంబంధించినది అనుకోవద్దు.. ఇది పూర్తి వినోదాత్మక చిత్రం. ఈ సినిమా నుంచి అన్ లిమిటెడ్ కామెడీని ప్రేక్షకులు ఆస్వాదిస్తారు. మనో రంజన్ ఒక అమాయకపు వ్యక్తి. 'రాజా వారు రాణి గారు'లో కాస్త సాఫ్ట్‌గా నటించాను. అతని ఇంటి చుట్టుపక్కల చాలా జాగ్రత్తగా, ఆప్యాయంగా కొంతమంది పిల్లలు పెరుగుతారు. వారికి అన్ని సుఖాలు, సౌకర్యాలు ఉన్నాయి. మనో రంజన్ ఆ విధమైన పెంపకం ఉన్న వ్యక్తి. తనపై ఎవరైనా నిందలు వేసినా ఎలా స్పందించాలో తనకు తెలియదు. అతను కొన్ని పరిస్థితులను ఎదుర్కొన్నప్పుడు, తనను కంట్రోల్ చేసే వ్యక్తులపై రూల్స్ పెడతాడు. సినిమాలో అది అత్యంత వినోదాత్మకమైన భాగం. అంతా సజావుగా సాగిపోతున్న టైంలో అతని జీవితంలోకి ఓ అమ్మాయి ప్రవేశిస్తుంది. మనోరంజన్ రూల్స్ రంజన్‌గా ఎలా మారతాడు? అతని జీవితం ఎంత వినోదాత్మకంగా సాగుతుంది అనేది సినిమాలో చూస్తాం' అని కిరణ్ అబ్బవరం అన్నారు.

సరికొత్త హర్రర్ థ్రిల్లర్ సిరీస్



'రాజు గారి గది' సిరీస్ సినిమాలతో ప్రేక్షకుల్ని హర్రర్ కామెడీతో ఆకట్టుకున్న దర్శకుడు ఓంకార్ ఈసారి 'మాన్షన్ 24' అనే సరికొత్త హర్రర్ వెబ్ సిరీస్‌తో రాబోతున్నారు. హాట్ స్టార్స్ స్పెషల్స్‌గా డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో ఈ వెబ్ సిరీస్ స్ట్రీమింగ్ కానుంది. వరలక్ష్మి శరత్ కుమార్, అవికా గోర్, బిందు మాధవి, నందు, మానస్, అయ్యప్ప పి.శర్మ, రావు రమేష్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

ఈ సిరీస్ ట్రైలర్ లాంచ్ హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది. ఈ వేడుకలో దర్శకుడు అనిల్ రావిపూడి అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా దర్శకుడు ఓంకార్ మాట్లాడుతూ, 'వెబ్ సిరీస్ అంటే టీవీ ప్రోగ్రాంకు ఎక్కువ, సినిమాకు తక్కువ అనే ఇంప్రెషన్ ప్రేక్షకుల్లో ఉంది. అయితే ఇప్పుడు ట్రెండ్ మారుతోంది. కొద్ది రోజుల్లోనే ఓటీటీ రీచింగ్ మరింత పెరుగుతుంది. అలాంటి రైట్ టైమ్‌లో నేను ఈ వెబ్ సిరీస్‌తో ఎంట్రీ ఇస్తున్నాను. ఇందులోని ఆరు ఎపిసోడ్స్ కంటిన్యూగా చూసేంత ఇంట్రెస్టింగ్‌గా ఉంటాయి. ప్రతి ఎపిసోడ్ ఒక హుక్ పాయింట్‌తో ఎండ్ అవుతుంది. ఫ్యామిలీ అంతా కలిసి చూడొచ్చు' అని తెలిపారు. 'అన్నయ్య ఓంకార్‌తో వెబ్ సిరీస్ చేసే అవకాశం కల్పించిన డిస్నీ ప్లస్ హాట్ స్టార్‌కు బిగ్ థ్యాంక్స్. ఈ వెబ్ సిరీస్‌తో కూడా అన్నయ్య తనకంటూ ఓ మార్క్ క్రియేట్ చేసుకోవాలని కోరుకుంటున్నా' అని హీరో అశ్విన్ బాబు అన్నారు. వరలక్ష్మి శరత్ కుమార్ మాట్లాడుతూ, 'ఈ సిరీస్‌లో నాకు మంచి క్యారెక్టర్ ఇచ్చారు. ఈ వెబ్ సిరీస్‌లో నటించడం హ్యాపీగా ఉంది. హర్రర్ థ్రిల్లర్ కథకు మంచి మ్యూజిక్ చాలా అవసరం. అలాంటి సౌండింగ్ ఇచ్చారు మ్యూజిక్ డైరెక్టర్ వికాస్. నాకు ట్రైలర్ బాగా నచ్చింది' అని అన్నారు.

కంటెంట్ ఉన్న కమర్షియల్ సినిమా



సుధీర్‌బాబు

సుధీర్ బాబు, హర్షవర్ధన్ కాంబోలో రూపొందిన యూనిక్ యాక్షన్ థ్రిల్లర్ 'మామా మశ్చీంద్ర'. శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్ఎల్‌పిపై నిర్మాతలు సునీల్ నారంగ్, పుస్కుర్ రామ్ మోహన్ రావు నిర్మించిన ఈ చిత్రం తెలుగు, హిందీ భాషల్లో రూపొందింది. ఈ ద్విభాషా చిత్రాన్ని సృష్టి సెల్యులాయిడ్ సోనాలి నారంగ్, సృష్టి సమర్పిస్తున్నారు. ఈనెల 6న సినిమా విడుదలౌతున్న నేపథ్యంలో హీరో సుధీర్ బాబు మీడియాతో ముచ్చటించారు.

"మనం' చూసినప్పుడు ఎంత కొత్తగా అనిపించిందో.. ఈ సినిమా చూసినప్పుడు కూడా అలాంటి కొత్త అనుభూతిని ఇస్తుంది. ఈ కథలో ట్రిపుల్ రోలే బాగా నన్ను ఎగ్జైట్ చేసింది. ఈ మూడు పాత్రలకు మూడు డిఫరెంట్ యాసలు ఉంటాయి. ఒక పాత్ర తెలంగాణ, మరొకటి ఉత్తరాంధ్ర, ఇంకొ పాత్రకు రాయలసీమ యాస ఉంటుంది. ప్రతి పాత్రకు వేరియేషన్ ఉంది. ఈ చిత్రం మెంటల్‌గా, ఫిజికల్‌గా ఒక ఛాలెంజ్. కంటెంట్ ఉన్న కమర్షియల్ సినిమా ఇది. ఫ్యామిలీ అంతా కలిసి హాయిగా చూడొచ్చు. చాలా మలుపులు, ట్విస్ట్‌లు ఉంటాయి. ఇది మల్టీ లేయర్స్ ఉన్న కథ. సెంట్రల్ లేయర్ పరశురాం పాత్ర. పరశురాం జీవితంలో ఒక సంఘటన జరుగుతుంది. ఆ సంఘటనలో జైలుకి కూడా వెళ్తాడు. బయటికి వచ్చిన తర్వాత తన జర్నీ ఎలా ఉంటుంది? తన పాత్ర మిగతా పాత్రలపై ఎలాంటి ప్రభావాన్ని చూపుతుంది?, తన జీవితాన్ని మార్చింది ఎవరు? ఇలా చాలా కోణాల్లో కథ ఆసక్తికరంగా సాగుతుంది. నేను చేసిన ఈ మూడు పాత్రల్లో దుర్గా పాత్రలో చాలా ఫ్రెష్ నెస్ కనిపిస్తుంది. పరశురాం పాత్ర కథలో చాలా కీలకం. ఆ పాత్రతో సినిమా అంతా కనెక్ట్ అవుతారు. అలాగే డిజే పాత్రలో వేరియేషన్ చూపించడం కూడా ఒక సవాల్‌గా అనిపించింది. కృష్ణ బయోపిక్‌లో నటించే అవకాశం వస్తే తప్పకుండా చేస్తాను. అలాగే పుల్లెల గోపీచంద్ బయోపిక్ ఖచ్చితంగా ఉంటుంది. ప్రస్తుతం 'మా నాన్న సూపర్ హీరో' డబ్బింగ్ స్టేజ్‌లో ఉంది. అలాగే నా కెరీర్‌లో బిగ్గెస్ట్ ప్రాజెక్ట్ 'హరోం హర' కూడా జరుగుతోంది'.

బృందావనివే..యవ్వనివే..

యువ కథానాయకుడు ఆనంద్ దేవరకొండ 'గం..గం..గణేశా' మూవీతో మరో హిట్ అందుకునేందుకు రెడీ అవుతున్నారు. యాక్షన్ కామెడీ జోనర్‌తో ఈ సినిమాను హై-లైఫ్ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై కేదార్ సెలగంశెట్టి, వంశీ కారుమంచి నిర్మిస్తున్నారు. ఉదయ్ బొమ్మిశెట్టి ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. తాజాగా ఈ సినిమా నుంచి 'బృందావనివే...' లిరికల్ సాంగ్‌ను హీరోయిన్ రష్మిక మందన్న రిలీజ్ చేశారు. ఆనంద్ గత సూపర్ హిట్ ఫిల్మ్ 'బేబి'లోని 'ప్రేమిస్తున్నా..' సాంగ్ కూడా రష్మికనే విడుదల చేశారు. ఆ సాంగ్ కంటే ఈ పాట బిగ్ హిట్ కావాలని బెస్ట్ విషెస్ తెలిపారు. చేతన్ భరద్వాజ్ కంపోజ్ చేసిన ఈ పాటకు వెంగి సుధాకర్ లిరిక్స్ అందించారు. సిధ్ శ్రీరామ్‌తో కలిసి చేతన్ భరద్వాజ్ ఈ పాట పాడారు. 'బృందావనివే యవ్వనివే నీవే, నా మనసే నీ వశమే రా, ప్రేయసివే ఊర్వశివే నీవే, ఆరాధనమైనావే...' అంటూ మంచి లవ్ ఫీల్‌తో బ్యూటీఫుల్ మెలొడీగా ఆకట్టుకుంటోందీ పాట. ఈ సినిమా త్వరలో విడుదల కానుంది.



ఆనంద్ దేవరకొండ, ప్రగతి శ్రీ వాస్తవ

మరో అద్భుతమైన పాట

'స్పార్క్ లైఫ్' సినిమాతో విక్రాంత్ హీరోగా తెలుగు తెరకు పరిచయం కాబోతోన్నారు. ఈ సినిమాతో హీరోగా మాత్రమే కాకుండా.. కథా రచన, స్క్రీన్ ప్లేను కూడా అందిస్తున్నారు.

ఈ మూవీలో మెహరీన్, రుక్సార్ ధిల్లాన్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. డెఫ్ ఫ్రాగ్ ప్రొడక్షన్స్ మీద ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. రీసెంట్‌గా ఈ మూవీ చిత్రీకరణ పూర్తయింది. ఈ సైకలాజికల్ థ్రిల్లర్ నవంబర్ 17న థియేటర్లోకి రాబోతోంది.

'యమా ఆనందం..' అనే పాటతో ఈ మూవీ మ్యూజికల్ ప్రమోషన్స్ ప్రారంభించింది చిత్రయూనిట్. తాజాగా సెకండ్ సింగిల్ 'ఇది ఇది మాయ'ను రిలీజ్ చేసి మళ్లీ శ్రోతలను కట్టిపడేసేందుకు చిత్రయూనిట్ రెడీ అయింది.



విక్రాంత్, మెహరీన్

బుధవారం ఈ పాటను రిలీజ్ చేశారు. అనంత శ్రీరామ్ సాహిత్యం, శ్రేయా ఘోషాల్, హేషమ్ అబ్దుల్ వాహబ్ ద్వయం గాత్రం ఈ పాటకు స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచింది. విక్రాంత్, మెహరీన్‌ల మీద చిత్రీకరించిన ఈ పాటలో వీరిద్దరి కెమిస్ట్రీ అద్భుతంగా పండినట్టుగా కనిపిస్తోంది.

సమాజానికి ఉపయోగపడే డర్టీ ఫెలో

ఒక తండ్రి తన కొడుకుని సరైన మార్గంలో పెట్టకపోతే ఆ కొడుకు విచ్చల విడిగా సమాజానికి హానికరంగా మారితే, ఆ తండ్రి తీసుకొనే నిర్ణయం ఏమిటి...

తండ్రి కొడుకుల మధ్య జరిగే యాక్షన్ ఎంటర్టైనర్ సినిమానే 'డర్టీ ఫెలో'. భద్ర కాళీ సమర్పణలో రాజ్ ఇండియా ఎంటర్టైన్మెంట్స్ పతాకంపై శాంతి చంద్ర, దీపిక సింగ్, మిస్ ఇండియా 2022 సిమ్రితి హీరో, హీరోయిన్లుగా ఆడారి మూర్తి సాయి దర్శకత్వంలో జి.యస్. బాబు నిర్మిస్తున్న చిత్రమిది.



దీపిక సింగ్, శాంతి చంద్ర, సిమిత్రి

ఈ సినిమా షూటింగ్ పూర్తి చేసుకుని సెన్సార్‌కి వెళ్లిన సందర్భంగా చిత్ర యూనిట్ ఏర్పాటు చేసిన మీడియా సమావేశానికి ముఖ్యఅతిథిగా వచ్చిన హీరో శ్రీకాంత్ టీజర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,'ఈ సినిమా కాన్సెప్ట్ నాకు బాగా నచ్చింది. ఆడారి మూర్తి సాయి ఈ సినిమాను చాలా బాగా తీశాడు. టీజర్ కూడా చాలా బాగుంది' అని చెప్పారు.

సినిమా టైటిల్ కంప్లీట్ నెగిటివ్‌గా ఉన్నా సమాజానికి మంచి మెసేజ్ ఇచ్చేలా ఉంటుంది. నాసిక్, అరకు, వైజాగ్ వంటి ప్రదేశాల్లో రెయిన్ సీజన్‌లో కూడా చాలా కష్టపడి చేశాం' అని హీరో, నిర్మాత శాంతి చంద్ర అన్నారు. చిత్ర దర్శకుడు ఆడారి మూర్తి సాయి మాట్లాడుతూ, 'అందరూ సపోర్ట్ చేయడం వలన ఈ సినిమా చాలా బాగా వచ్చింది. ప్రేక్షకులు మెచ్చే అన్ని అంశాలు ఈ సినిమాలో ఉన్నాయి' అని తెలిపారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

బిజినెస్

ఐపీఓ నిధుల సమీకరణలో మందగమనం

ప్రథమార్థంలో 26% క్షీణత

- ఇష్యూకు వచ్చిన 31 కంపెనీలు..



ముంబయి : భారత్‌లో ఇన్షియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపీఓ) ద్వారా సమీకరించే నిధులు మందగించాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ కాలంలో 31 కంపెనీలు రూ.26,300 కోట్ల నిధులు సమీకరించాయి. 2022-23 ఇదే ప్రథమార్థం (హెచ్1)లో కేవలం 14 కంపెనీలు ఇష్యూకు రావడం ద్వారా రూ.35,456 కోట్ల కోట్ల నిధులను పొందాయి. 2022-23 హెచ్1లో లిస్టింగ్ తేది.. ముగింపు ధర ఆధారంగా సగటు లిస్టింగ్ లాభం 11.56 శాతంతో పోల్చితే గడిచిన హెచ్1లో 29.44 శాతానికి పెరగడం విశేషం. ప్రైమ్ డేటాబేస్ రిపోర్ట్ ప్రకారం.. గడిచిన ప్రథమార్థంలో ఐపిఒకు వచ్చిన భారత కంపెనీలు గత సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే నిధుల సమీకరణలో 26 శాతం పతనం చోటు చేసుకుంది. "గత ఆరు నెలల్లో బహుళ రంగాలకు చెందిన కంపెనీలు ఐపిఒ మార్కెట్‌కు వచ్చాయి. బ్యాంకింగ్, ఫైనాన్స్, బీమా (బీఎఫ్ఎస్ఐ) రంగానికి చెందిన కంపెనీలు కేవలం రూ. 1,525 కోట్ల నిధులను సమీకరించాయి. మొత్తం నిధుల్లో వీటి వాటా 6 శాతంగా ఉంది." అని ప్రైమ్ డేటాబేస్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రణవ్ హల్దియా పేర్కొన్నారు. బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఇన్సూరెన్స్ సంస్థలు గతేడాది ఇదే కాలంలో సేకరించిన నిధులలో 61 శాతం వాటాను కలిగి ఉన్నాయి.

మెటాలో మరోసారి కోతలు

- ఉద్యోగుల్లో ఆందోళన

వాషింగ్టన్ : టెక్ దిగ్గజం మెటాలో మరోమారు ఉద్యోగుల తొలగింపులు ఉండొచ్చని రిపోర్టులు వస్తోన్నాయి. ఆర్థిక మాంద్యం ప్రభావంతో ఫేస్‌బుక్, వాట్సాప్, ఇన్‌స్టా మాతృసంస్థ అయినా మెటా ఖర్చు తగ్గింపులో భాగంగా ఉద్యోగులపై వేటు వేయనుందని సమాచారం. మంగళవారం జరిగిన సంస్థ అంతర్గత సమావేశాల్లో ఉద్యోగుల తొలగింపు అంశంపై చర్చకు వచ్చిందని రిపోర్టులు వస్తున్నాయి. మెటాకు చెందిన 'ఫాస్ట్' యూనిట్‌లోని 600 సిబ్బందిని ఇంటికి పంపించనున్నారని సమాచారం. ఈ విషయమై వారికి ఒక్కటి, రెండు రోజుల్లో సమాచారం అందించనున్నారని తెలుస్తోంది. ఈ ఏడాది ప్రారంభంలోనూ దాదాపు 10 వేల మంది ఉద్యోగులను ఇంటికి పంపనున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. ఏప్రిల్‌లో నాలుగు వేల మందిని ఇంటికి పంపిన మెటా.. మిగిలిన 6వేల మంది ఉద్యోగులకు మే నెల చివర్లో ఉద్వాసన పలికింది. తాజాగా మరోమారు వేటుకు సిద్ధం కావడంతో టెక్ ఉద్యోగుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది.

డయాబెటిస్ రోగులకు లూపిన్ మద్దతు

ముంబయి : ప్రముఖ ఔషద ఉత్పత్తుల కంపెనీ లూపిన్ డయాబెటిస్ రోగులకు మద్దతును అందిస్తున్నట్లు తెలిపింది. పేషెంట్ సపోర్ట్ ప్రోగ్రాం 'హమ్‌రహి' పేరుతో మధుమేహం నిర్వహణలో నూతన శకానికి నాంది పలుకుతున్నట్లు పేర్కొంది. దేశంలో 7.7 కోట్ల మంది మధుమేహం భారిన పడ్డారని తెలిపింది. 2045 నాటికి ఇది 13.4 కోట్ల కేసులు నమోదవుతాయని అంచనా వేసింది. హమ్‌రహిలో ప్రోగ్రాంలో ఆరోగ్య సంరక్షణ నిపుణుల మార్గదర్శకత్వంలో వ్యక్తిగతీకరించిన (కస్టమైజ్డ్) డైట్ కౌన్సెలింగ్, మందుల సహాయం తదితర మద్దతును అందించనున్నట్లు పేర్కొంది. రోగులకు ఖచ్చితమైన ఇన్సులిన్ ఇంజెక్షన్, నైపుణ్యాలను అందించడం ద్వారా వారి రక్తంలో చక్కెర స్థాయిలను సమర్థవంతంగా నిర్వహించగలుగుతారని పేర్కొంది. ఇందుకోసం తమ టోల్‌ఫ్రీ నెంబర్, కస్టమర్ కేర్‌ను సంప్రదించవచ్చని లుపిన్ ప్రెసిడెంట్ ఇండియా రీజియన్ ఫార్ములేషన్స్ రాజీవ్ సిబల్ తెలిపారు.

7న మింత్రా బిగ్ ఫ్యాషన్ ఫెస్టివల్

న్యూఢిల్లీ : ఇ-కామర్స్ సంస్థ మింత్రా అక్టోబర్ 7 నుంచి బిగ్ ఫ్యాషన్ ఫెస్టివల్‌ను నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ తెలిపింది. నాల్గవ ఎడిషన్‌లో 6000 కన్నా ఎక్కువ బ్రాండ్‌లు 23 లక్షలకు పైగా ఉత్పత్తుల ఎంపికను అందిస్తున్నట్లు పేర్కొంది. ఈ దఫా పండగ కార్నివాల్ సమయంలో 80 లక్షల వినియోగదారులు కొనుగోళ్లు చేస్తారని అంచనా వేసింది. మెట్రోయేతర నగరాలలోని వినియోగదారుల కోసం పలు కీలక బ్రాండ్‌ల నుంచి 5 లక్షలకు పైగా కొత్త ఉత్పత్తులను జోడించినట్లు పేర్కొంది.

హైదరాబాద్‌లో ఆఫీసు స్పేస్‌కు డిమాండ్

నైట్ ఫ్రాంక్ రిపోర్ట్

హైదరాబాద్ : దేశంలోనే అత్యధిక కొత్తగా కట్టిన కార్యాలయాలను పూర్తి చేసిన నగరంగా హైదరాబాద్ నమోదయ్యిందని నైట్ ఫ్రాంక్ ఇండియా తెలిపింది. ప్రస్తుత ఏడాది సెప్టెంబర్‌తో ముగిసిన త్రైమాసికం (క్యూ3)లో నగరంలో 29 లక్షల చదరపు అడుగుల ఆఫీస్ స్పేస్ లావాదేవాలు జరిగాయని ఇండియా రియల్ ఎస్టేట్ క్యూ3-2023 రిపోర్ట్‌లో వెల్లడించింది. గడిచిన త్రైమాసికంలో 53 లక్షల ఆఫీసు స్పేస్ నిర్మాణం పూర్తయ్యిందని పేర్కొంది. దేశంలోని ఎనిమిది మార్కెట్‌లలో డెలివరీ చేయబడిన ఆఫీస్ స్పేస్‌లో 46శాతం హైదరాబాద్ వాటా ఉందన్నారు. సగటు లావాదేవీ అద్దె నెలకు చదరపు అడుగుకి రూ.65.3గా ఉందని పేర్కొంది.

కొత్త విక్రేతలకు మీషో అవకాశాలు

జీఎస్‌టీయేతర సదుపాయం

హైదరాబాద్ : ఇ-కామర్స్ వేదిక మీషో దేశంలోని లక్షలాది మంది కొత్త విక్రేతలకు విస్తృత అవకాశాలు కల్పిస్తున్నట్లు ఆ సంస్థ తెలిపింది. ఆన్‌లైన్‌లో హద్దులు లేని అవకాశాలు అందించడానికి జీఎస్‌టీయేతర విక్రేతల కోసం ప్లాట్‌ఫామ్‌ను రూపొందించామని.. 2023 అక్టోబర్ 1 నుంచి విక్రయాలను ప్రారంభించుకోవచ్చని పేర్కొంది. ఇ-కామర్స్ సంస్థలు ఇటీవల జీఎస్‌టి కౌన్సిల్‌కు చేసిన వినతితో ఇప్పుడు రూ.40 లక్షల వరకు టర్నోవర్ కలిగిన సంస్థలు ఈ సదుపాయాన్ని ఉపయోగించుకోవచ్చని తెలిపింది. 2027 నాటికి కోటి మంది అమ్మకందారులను డిజిటలైజ్ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు మీషో తెలిపింది.

నేటి ఛలో డైరెక్టరేట్ తాత్కాలికంగా వాయిదా

- జీవో 142 రద్దు పోరాట కమిటీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గురువారం తలపెట్టిన ఛలో డైరెక్టరేట్‌ను తాత్కాలికంగా వాయిదా వేసినట్టు జీవో 142 రద్దు పోరాట కమిటీ తెలిపింది. ఈ మేరకు బుధవారం ఆ కమిటీ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు కె.యాదానాయక్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఛలో డైరెక్టరేట్ పిలుపు నేపథ్యంలో రాష్ట్ర ప్రజారోగ్య సంచాలకులు డాక్టర్ గడల శ్రీనివాసరావు బుధవారం మధ్యాహ్నం 3 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు సంయుక్త సమావేశం నిర్వహించి జీవో 142కు సంబంధించిన పూర్తి వివరాలపై చర్చించినట్టు తెలిపారు. పూర్తి అనేక్జర్స్ ఇచ్చేందుకు డీహెచ్ అంగీకరించినట్టు తెలిపారు. క్యాడర్లకు సంబంధించిన సలహాలు, సూచనలను యూనియన్లు, అసోసియేషన్ల తరపున జీవో 142 రద్దు పోరాట కమిటీ లెటర్ హెడ్‌పై 15వ తేదీలోపు సమర్పించాలని డీహెచ్ సూచించినట్టు చెప్పారు. దీంతో కమిటీలోని నాయకులందరి ఏకాభిప్రాయం మేరకు ఛలో డైరెక్టరేట్‌ను తాత్కాలికంగా వాయిదా వేసినట్టు వివరించారు.

ఈడీకి సుప్రీంకోర్టు మొట్టికాయలు



న్యూఢిల్లీ: అరెస్టులపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ)కి సుప్రీంకోర్టు బుధవారం మొట్టికాయ లేసింది. కేసుల దర్యాప్తు సమయంలో ఈడీ కక్ష సాధింపు చర్యలకు పాల్పడకూడదనీ, చట్ట ప్రకారం వ్యవహరించాలని హెచ్చరించింది. మనీలాండరింగ్ కేసులో గురుగ్రామ్ కంపెనీకి చెందిన రియల్టీ గ్రూప్ ఎం3ఎం డైరెక్టర్లు బసంత్ బన్సాల్, పంకజ్ బన్సాల్‌ల అరెస్టులను మంగళవారం కొట్టివేసిన సుప్రీంకోర్టు ఈడీపై ఆగ్రహం వ్యక్తంచేసింది. ఈ తీర్పు బుధవారం నోట్ చేయబడింది.

తమ అరెస్టులను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌లను పంజాబ్, హర్యానా హైకోర్టు కొట్టివేయడంతో .. వారు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. జూన్ 14న బన్సాల్‌ను విచారణకు రావాల్సిందిగా సమన్లు జారీ చేశారని, అదే రోజు ఈడీ నమోదు చేసిన మరో కేసులో అరెస్టు చేశారని సుప్రీంకోర్టు పేర్కొంది. ఈడీ ప్రతి చర్యా పాదర్శకంగా, ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలని సుప్రీంకోర్టు పేర్కొంది. కానీ, ఈ కేసులో దర్యాప్తు సంస్థ తన అధికారాలను, విధులను అనుసరించడంలో విఫలమైందని వాస్తవాలు నిరూపించాయని పేర్కొంది. ఈడీ కక్ష సాధింపు చర్యలకు పాల్పడకూడదని, చట్టబద్ధంగా వ్యవహరించాలని ఆదేశించింది. ప్రశ్నలకు నిందితులు సమాధానం ఇవ్వకపోవడంతో అరెస్టు చేయడం సరికాదని హెచ్చరించింది. మనీలాండ రింగ్ చట్టం కింద వారు నేరానికి పాల్పడ్డారని చెప్పేందుకు కచ్చితమైన ఆధారాలను సేకరించి అరెస్టు చేయాలి తప్ప సమన్లకు సరిగా స్పందించలేదని ఎవరినీ అరెస్టు చేయకూడదని పేర్కొంది. అరెస్టు సమయంలో అందుకు గల కారణాలను కూడా నిందితులకు లిఖితపూర్వకంగా అందించాలని సుప్రీంకోర్టు పేర్కొంది. ఈడి మాజీ ప్రత్యేక న్యాయమూర్తి సుధీర్ పర్మార్, అతని మేనల్లుడు రూప్ కుమార్ బన్సాల్ (రియల్టీ సంస్థలో మూడో భాగస్వామి) లంచం ఆరోపణ కేసులో బన్సాల్ సోదరులను ఈడి అరెస్ట్ చేసింది. దీంతో రూప్ కుమార్ బన్సాల్, బసంత్ బన్సాల్‌లపై సుధీర్ పర్మార్ అభిమానం చూపుతున్నట్లు విశ్వసనీయ సమాచారం ఉందని ఈడి కోర్టుకు తెలిపింది.

స్పీకర్‌కు ఉద్వాసన

- అమెరికా చరిత్రలో తొలిసారి



న్యూయార్క్ : అమెరికా ప్రతినిధుల సభ స్పీకర్ కెవిన్ మెకార్థీని పదవి నుంచి దించేశారు. ఆయనకు వ్యతిరేకంగా రిపబ్లికన్ పార్టీ నేత మ్యాట్ గేజ్ అవిశ్వాస తీర్మానం తీసుకొచ్చారు. దీనిపై ఓటింగ్ చేపట్టి మెకార్థీని తొలగించారు. ఇలా ఓ స్పీకర్‌ను బలవంతంగా పదవి నుంచి తొలగించడం అమెరికా చరిత్రలోనే తొలిసారి చోటుచేసుకుంది. సుదీర్ఘ ఓటింగ్ ప్రక్రియ తర్వాత ఈ ఏడాది జనవరిలోనే మెకార్థీ స్పీకర్ పదవి చేపట్టారు. 10 నెలలు కూడా తిరగకుండానే అమెరికా ప్రతినిధుల సభ ఆయనకు ఉద్వాసన పలకడం గమనార్హం.

ఆ ఒప్పందమే కారణమా?

గతేడాది జరిగిన మధ్యంతర ఎన్నికల్లో అమెరికా కాంగ్రెస్ (పార్లమెంటు) ఎగువసభ సెనెట్‌ను అధికార డెమోక్రటిక్ పార్టీ కైవసం చేసుకొంది. కానీ, ప్రజాప్రతినిధుల సభలో మెజారిటీ సాధించలేక పోయింది. దిగువసభలోని మొత్తం 435 సీట్లకు డెమోక్రాట్లు 213 సీట్లు గెలిస్తే, ప్రతిపక్ష రిపబ్లికన్లు అంతకు తొమ్మిది సీట్లు ఎక్కువగా 222 సీట్లతో మెజారిటీ పక్షంగా నిలిచారు. అయినప్పటికీ సభాపతిని ఎన్నుకోవడానికి రిపబ్లికన్లు ఆపసోపాలు పడ్డారు. పార్టీలో అంతర్గత విభేదాల కారణంగా రిపబ్లికన్ల మధ్య అంత సులువుగా ఏకాభిప్రాయం కుదరలేదు. నాలుగు రోజుల పాటు ఏకంగా 15 దఫాలు ఓటింగ్ నిర్వహించగా.. చివరకు కెవిన్ మెకార్థీ స్పీకర్‌గా ఎన్నికయ్యారు. అయితే, ఆ సమయంలో మెకార్థీ.. పదవిని చేజిక్కించుకోవడం కోసం పార్టీ నేతలతో ఓ ఒప్పందం చేసుకున్నారు. తన ఉద్వాసనకు ఒక్క రిపబ్లికన్ సభ్యుడు డిమాండ్ చేసినా అవిశ్వాస తీర్మానంపై ఓటింగ్‌కు సమ్మతిస్తానన్న అన్నారు. ఇప్పుడదే ఒప్పందంతో మెకార్థీపై రిపబ్లికన్ నేత మ్యాట్ గేజ్ అవిశ్వాసం తీసుకొచ్చారు. దీనిపై ఓటింగ్ చేపట్టి మెకార్థీని తొలగించారు.

దేశంలో 20 నకిలీ వర్సిటీలు

అమాయక విద్యార్థులను మోసం చేస్తున్నారంటూ యూజీసీ లేఖలు

న్యూఢిల్లీ: దేశంలో 20 నకిలీ విశ్వవిద్యాలయాలు నడుస్తున్నాయని యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) తెలిపింది. వీటిలో అత్యధిక వర్సిటీలు దేశ రాజధాని ఢిల్లీలో కొనసాగుతున్నాయని వివరించింది. ఆంధ్రప్రదేశ్, కర్నాటక, కేరళ, మహారాష్ట్ర, పుదుచ్చేరి, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో బూటకపు యూనివర్సిటీలు కార్యకలాపాలు సాగిస్తున్నాయి. ఈ మేరకు ఆయా యూనివర్సిటీల వైస్ ఛాన్సలర్లకు యూజీసీ ఓ లేఖ రాసింది. 1956వ సంవత్సరపు యూజీసీ చట్టంలోని సెక్షన్ 2(ఎఫ్) లేదా సెక్షన్ 3 ప్రకారం వాటిని యూనివర్సిటీలుగా పరిగణించలేమని ఆ లేఖలో స్పష్టం చేశారు. ఈ సంస్థలు యూనివర్సిటీ పేరిట చలామణి అవుతూ అమాయకులైన విద్యార్థులను మోసం చేసి, డిగ్రీలు ఇస్తున్నాయని తెలిపింది. 'మీ మోసపూరిత చర్య కారణంగా అనేక మంది విద్యార్థులు ఇబ్బంది పడడం ఆందోళన కలిగిస్తోంది' అని ఆ లేఖలో నకిలీ యూనివర్సిటీలను తూర్పార పట్టింది.

నకిలీ వర్సిటీలలో ఎనిమిది రాజధాని ఢిల్లీలోనే ఉన్నాయి. ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ అండ్ ఫిజికల్ హెల్త్ సైన్సెస్ రాష్ట్ర ప్రభుత్వ యూనివర్సిటీ (అలీపూర్), కమర్షియల్ యూనివర్సిటీ లిమిటెడ్ (దర్యాగంజ్), యునైటెడ్ నేషన్స్ యూనివర్సిటీ, ఒకేషనల్ యూనివర్సిటీ, ఏడీఆర్-సెంట్రిక్ జ్యూరిడికల్ యూనివర్సిటీ, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్, విశ్వకర్మ ఓపెన్ యూనివర్సిటీ ఫర్ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్, రోహిణిలోని ఆధ్యాత్మిక్ విశ్వవిద్యాలయ సంస్థలు దేశ రాజధానిలోనే కార్యకలాపాలు సాగిస్తున్నాయి.

నకిలీ యూనివర్సిటీల జాబితాలో క్రైస్ట్ న్యూ టెస్టామెంట్ డీమ్డ్ యూనివర్సిటీ (గుంటూరు), బైబిల్ ఓపెన్ యూనివర్సిటీ ఆఫ్ ఇండియా (విశాఖపట్నం), బడగాన్వీ సర్కార్ వరల్డ్ ఓపెన్ యూనివర్సిటీ ఎడ్యుకేషన్ సొసైటీ (బెల్గాం), సెయింట్ జాన్స్ యూనివర్సిటీ (కిషనట్టం), రాజా అరబిక్ యూనివర్సిటీ (నాగపూర్), శ్రీ బోధి అకాడమీ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ (పుదుచ్చేరి), గాంధీ హిందూ విద్యాపీఠ్ (అలహాబాద్), నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ ఎలక్ట్రో కాంప్లెక్స్ హోమియోపతి (కాన్పూర్), నేతాజీ సుభాష్ చంద్రబోస్ యూనివర్సిటీ (అలీఘర్), భారతీయ శిక్షా పరిషత్ (లక్నో), ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆల్టర్నేటివ్ మెడిసిన్, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆల్టర్నేటివ్ మెడిసిన్ అండ్ రిసెర్చ్ (పశ్చిమ బెంగాల్) ఉన్నాయి.

వెయ్యిసార్లు దాడులు చేసినా..

- ఒక్కపైసా కూడా గుర్తించలేకపోయారు : కేజ్రీవాల్



న్యూఢిల్లీ: ఆప్ నేత సంజయ్ సింగ్‌కు మద్దతుగా మోడీ ప్రభుత్వంపై ఆ పార్టీ అధ్యక్షుడు, ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ బుధవారం విరుచుకుపడ్డారు. కేంద్రం వెయ్యిసార్లకు పైగా సోదాలు జరిపినా అక్రమ సంపాదన కింద ఒక్క పైసాను కూడా గుర్తించలేక పోయారని అన్నారు. ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసుకు సంబంధించి ఆప్ నేత సంజయ్ సింగ్ నివాసంలో బుధవారం ఉదయం నుండి సోదాలు జరుపుతున్న సంగతి తెలిసిందే. " గత ఏడాది కాలంగా చూస్తున్నాం. మద్యం కుంభకోణం పేరుతో కేంద్రం హడావిడీ చేస్తోంది. వెయ్యికి పైగా దాడులు నిర్వహించగా.. ఒక్క పైసా కూడా రికవరీ కాలేదు" అని అన్నారు.

ఏడాది కాలంగా కేంద్రం 'స్కామ్' అని ఆరోపిస్తూనే ఉన్నారని..తాను విచారణ చేసానని.. స్కామ్ జరగలేదని అన్నారు. సంజయ్ సింగ్ నివాసంలోనూ ఏమీ గుర్తించలేదని అన్నారు. వచ్చే ఎన్నికల్లో కేంద్రానికి ఓడిపోతామనే భయం పట్టుకుందని ఎద్దేవా చేశారు. దీంతో ఓడిపోయే (అధికార) పక్షం చివరి ప్రయత్నంగా ఈ దాడులు కనిపిస్తున్నాయని అన్నారు. ప్రతిపక్షనేతలతో పాటు ప్రత్యర్థులను, విమర్శకులను వేధించేందుకు మోడీ ప్రభుత్వం దర్యాప్తు సంస్థలను ప్రయోగిస్తోందని మండిపడ్డారు. న్యూస్ క్లిక్ కార్యాలయంపై దాడులు కూడా ఇందులో భాగమేనని పేర్కొన్నారు. " నిన్న జర్నలిస్టులపై దాడులు చేశారు. ఈ రోజు సంజయ్ సింగ్ వంతు.. ఎన్నికల వరకు ఆగండి...దాడులు ఇంకా తీవ్రతరం కావచ్చు' అని అన్నారు.

భూకుంభకోణం కేసులో లాలూకు బెయిల్



న్యూఢిల్లీ: భూ కుంభకోణం కేసులో రాష్ట్రీయ జనతాదళ్ (ఆర్‌జేడీ) అధ్యక్షుడు లాలూ ప్రసాద్ యాదవ్‌కి ఢిల్లీ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఇదే కేసుకు సంబంధించి ఆయన భార్య రబ్రీదేవి, కుమారుడు, బీహార్ ఉప ముఖ్యమంత్రి తేజస్వీయాదవ్‌లకూ బెయిల్ జారీ చేసింది. ప్రత్యేక సీబీఐ జడ్జి గీతాంజలి గోయల్ బుధవారం బెయిల్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. 2004-2009 మధ్య లాలూ కేంద్రమంత్రిగా ఉన్న సమయంలో రైల్వేలో ఉద్యోగాలు ఇప్పించేందుకు కొందరు అభ్యర్థుల నుంచి భూములు తీసుకున్నారంటూ లాలూతో పాటు మరో 15 మందిపై గతేడాది మేలో సిబిఐ కేసు నమోదుచేసిన సంగతి తెలిసిందే. ఇదే కేసులో ఈ ఏడాది జులై 3న సీబీఐ చార్జిషీట్ దాఖలు చేసింది. రైల్వేలోని వివిధ జోన్‌లలో గ్రూప్ డి పోస్టుల్లో పలువురిని నియమించినట్లు పేర్కొంది. ఈ ఏడాది సెప్టెంబరు 22న ఈ కేసులో విచారణకు హాజరుకావాలని నిందితులకు సమన్లు జారీ చేసింది.

లఖింపూర్ ఖేరీ ఘటనపై
జార్ఖండ్‌లో రైతులు, కార్మిక సంఘాలు నిరసన

రాంచీ : రెండేండ్ల క్రితం యూపీలోని లఖింపూర్ ఖేరీలో రైతుల హత్యకు వ్యతిరేకంగా జార్ఖండ్ రాజధాని రాంచీలో ట్రేడ్ యూనియన్ సభ్యులు, రైతులు నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో బ్లాక్ డేగా పాటించారు. ప్రధాన నిందితుడైన కేంద్ర మంత్రి అజయ్ మిశ్రాను తొలగించి, ప్రాసిక్యూట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఏడాది ఆగస్టు 24న న్యూఢిల్లీలో సంయుక్త కిసాన్ మోర్చా, కేంద్ర కార్మిక సంఘాలు, సమాఖ్యల ఉమ్మడి వేదిక తరపున రైతులు, కార్మికుల అఖిల భారత జాయింట్ కన్వెన్షన్ ఈ పిలుపునిచ్చింది. "మంత్రి, అతని కుమారుడు ఆశిష్ మిశ్రా తేనీ మారణకాండకు సూత్రధారులు. ఈ దాడిలో నలుగురు రైతులు నక్షత్ర సింగ్, గుర్విందర్ సింగ్, లవ్‌ప్రీత్ సింగ్, దల్జీత్ సింగ్, ఒక జర్నలిస్ట్ రమణ కశ్యప్ మరణించారు.

48 గంటల్లో 59 మంది మృతి

మహారాష్ట్రలోని రెండు ప్రభుత్వ ఆస్పత్రుల్లో దారుణం

- ఉన్నత స్థాయి విచారణకు సీఎం ఆదేశం

ముంబయి : మహారాష్ట్ర ప్రభుత్వ ఆస్పత్రుల్లోన మృత్యు ఘంటికలు మోగుతున్నాయి. గత 48 గంటల్లో రెండు ఆస్పత్రుల్లో మొత్తం 59 మరణాలు నమోదయ్యాయి. నాందేడ్‌లోని శంకర్‌రావ్ చవాన్ ఆస్పత్రిలో 35, ఔరంగాబాద్‌లోని ఘాటి ఆస్పత్రిలో 24 మంది మరణించారు. ఈ ఘటనలపై మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే స్పందించారు. నాందేడ్, ఘాటి మరణాలను తీవ్రంగా పరిగణించారు. ఉన్నత స్థాయి విచారణకు ఆదేశించారు. మందుల కొరత, వైద్యులు అందుబాటులో లేకపోవడం వల్లే నాందేడ్, ఘాటిలో మరణాలు జరిగాయని ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను ఆయన కొట్టిపారేశారు. "దర్యాప్తు కమిటీ కనుగొన్న తర్వాత దోషులు శిక్షించబడతారు. మేము ఈ సంఘటనలను తీవ్రంగా పరిగణిస్తున్నాం. ఔరంగాబాద్‌లోని నాందేడ్, ఘాటిలోని ఆస్పత్రులను సందర్శించి నివేదిక సమర్పించడానికి మంత్రి, కార్యదర్శి, అధికారుల బందాన్ని పంపాము"అని షిండే చెప్పారు.

అయితే, మందుల కొరత, వైద్య సిబ్బంది అందుబాటులో లేకపోవడం వల్లనే 16 మంది చిన్నారులు సహా 35 మంది మృతి చెందారని కాంగ్రెస్ మాజీ ముఖ్యమంత్రి అశోక్ చవాన్ ఆరోపించారు. "మరో 70 మంది పరిస్థితి విషమంగా ఉంది. తెలియని కారణాల వల్ల మందుల సరఫరా మరియు వైద్యుల నియామకం నిలిచిపోయి చాలా మంది ప్రాణాలను బలిగొన్నాయని మాకు తెలిసింది. రాష్ట్ర ప్రభుత్వం బాధ్యతగా నిర్ణయించి, వ్యవస్థను మెరుగుపరచాలి" అని ఆయన అన్నారు.

రాష్ట్ర ప్రజారోగ్య శాఖ ఔషధాల కొనుగోలుకు 40 శాతం కమీషన్ డిమాండ్ చేయడంతో మందుల సరఫరా కాంట్రాక్టు నిలిచిపోయిందని మహారాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు నానా పటోలే ఆరోపించారు. థానే మునిసిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలోని సివిక్ ఆస్పత్రిలో ఇంతకుముందు 17 మంది మరణించారనీ, అయితే అలాంటి విషాదాల నుంచి ఇప్పటివరకు గుణపాఠం నేర్చుకోలేదని ఆయన అన్నారు. "రాష్ట్రంలో ప్రజారోగ్య వ్యవస్థ అవినీతి వ్యాధితో బాధపడుతున్నది. మొత్తం వ్యవస్థ వెంటిలేటర్‌పై ఉంది. ప్రభుత్వాస్పత్రుల్లో సరిపడా వైద్యులు, సిబ్బంది లేకపోవడంతో పాటు మందుల కొరత కూడా ఉన్నది. ఆస్పత్రుల్లో పరికరాలు పనిచేయక నిరుపయోగంగా ఉన్నాయి. ప్రధాన నగరాల్లో ఆరోగ్య సేవల పరిస్థితి ఇలా ఉంటే గ్రామీణ ఆస్పత్రుల పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించుకోవచ్చు. రాష్ట్ర ప్రభుత్వంపై ఐపీసీ 302 కింద నేరపూరిత హత్య కేసు నమోదు చేయాలి" అని పటోల్ డిమాండ్ చేశారు. ఎంఎన్ఎస్ చీఫ్ రాజ్ థాకరే కూడా ట్రిపుల్ ఇంజన్ ప్రభుత్వం సామాన్య ప్రజలకు ప్రజారోగ్యం అందించడంలో విఫలమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

రెండేండ్లుగా విచారణ

- 201 మంది సాక్షుల్లో నిలిచింది నలుగురు మాత్రమే
- లఖింపూర్ ఖేరీ ఘటనలో లేని పురోగతి

న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన యూపీలోని లఖింపూర్ ఖేరీ ఘటనకు రెండేండ్లు గడిచాయి. ఇందులో ఇప్పటికీ విచారణ కొనసాగుతున్నది. 2021లో తీసుకొచ్చిన వివాదాస్పద మూడు వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా జరిగిన నిరసనలో ఎనిమిది మంది మరణించడం దేశవ్యాప్త ఆగ్రహజ్వాలలను రేకెత్తించింది. భారతదేశంలో అత్యధిక జనాభా కలిగిన రాష్ట్రంగా కొన్ని నెలల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనుండగా, కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి అజయ్ కుమార్ మిశ్రాకు చెందిన కారు నిరసన చేస్తున్న రైతుల పైకి ఎక్కించటంతో నలుగురు రైతులు, ఒక స్థానిక జర్నలిస్టు (మరో ముగ్గురు వ్యక్తులు గుంపు చేతిలో మరణించారు) మరణించారు. ఇది దర్యాప్తును పర్యవేక్షించడానికి సుప్రీంకోర్టును ప్రేరేపించింది. మంత్రి కుమారుడు ఆశిష్ మిశ్రా ఈ సంఘటనకు సంబంధించిన ప్రధాన కేసులో కీలక నిందితుడిగా పేర్కొనబడ్డారు. హత్యకు గురైన మరో ముగ్గురితో సంబంధం ఉన్న రెండో కేసు సైతం ఉన్నది. ఇందులో ఒక సంవత్సరం పాటు జైలులో కూడా గడిపారు.

రెండేళ్లు గడిచినా ఈ కేసు విచారణలో పురోగతి కనిపించటం లేదు. ఉన్నత స్థాయి విచారణ స్థానిక కోర్టు ఆధ్వర్యంలో సాగుతున్నది. ఈ కేసులో జనవరి 12న విచారణ ప్రారంభించిన అదనపు జిల్లా న్యాయమూర్తి సునీల్ కుమార్ వర్మ ముందు 171 మంది ప్రాసిక్యూషన్ సాక్షులలో నలుగురు మాత్రమే తమ వాంగ్మూలాలను నమోదు చేయటం గమనార్హం. దాదాపు 30 మంది సాక్షుల జాబితాను డిఫెన్స్ సమర్పించింది. 2021లో హత్యకు గురైన రైతు గుర్విందర్ సింగ్ తండ్రి జగ్జీత్ సింగ్ ఆ రోజు కోర్టుకు హాజరైన ప్రాసిక్యూషన్ తరపు మొదటి సాక్షి. అప్పటి నుంచి మరో ముగ్గురు సాక్షులు కోర్టు ముందు నిలువగా, ఐదో సాక్షి వాంగ్మూలం కొనసాగుతున్నది.



దేశంలో, రాష్ట్రంలో ప్రతిపక్షం బలోపేతం కావాలి

ఆదర్శనేత దేవేందర్‌గౌడ్

- 'అంతరంగం' పుస్తకావిష్కరణలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

దేశంలో, రాష్ట్రంలో ప్రతిపక్షం బలోపేతం కావాలని మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు వ్యాఖ్యానించారు. అప్పుడే ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుందని చెప్పారు. చట్టసభల్లో చర్చకు అవకాశం ఇచ్చి, పటిష్టమైన చర్చల ద్వారా ప్రభుత్వాలను నిలదీయాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రజల ఆస్తులను ధ్వంసం చేస్తే నష్టం ప్రజలకేనని చెప్పారు. ఈచర్యలు ప్రజాస్వామ్యాన్ని బలహీనపరుస్తాయని చెప్పారు. బుధవారం హైదరాబాద్‌లోని ఒక హోటల్‌లో మాజీ మంత్రి, రాజ్యసభ సభ్యులు తూళ్ల దేవేందర్‌గౌడ్ తన రాజకీయ అనుభవాలతో కూడిన ' అంతరంగం ' పుస్తకంతోపాటు రాజ్యసభ, అసెంబ్లీల్లో చేసిన ప్రసంగ పాఠాల పుస్తకాలను ఆవిష్కరించారు. ముఖ్యఅతిథిగా హాజరైన వెంకయ్యనాయుడు మాట్లాడుతూ రాజకీయాల్లో శత్రువులు ఉండరనీ, ప్రత్యర్థులు మాత్రమే ఉంటారని అభిప్రాయపడ్డారు. అప్పట్లో మాకు ఇందిరాగాంధీని రాజకీయ ప్రత్యర్థిగా మాత్రమే చూశామని అన్నారు. అలాగే కమ్యూనిస్టులను సిద్ధాంత ప్రత్యర్థులుగా మాత్రమే పరిగణించామన్నారు. అప్పట్లో సభల్లో అర్థవంతమైన చర్చలు జరిగాయనీ, ఇప్పుడు దారుణంగా పడిపోయాయని గుర్తు చేశారు. కులం, మతం, వర్గం, ప్రాంతాల పేరిట గొడవలు పడాల్సిన అవసరం లేదన్నారు. దీనిమూలంగా ఐక్యత దెబ్బతింటుందని వ్యాఖ్యానించారు. సభల్లో రాజకీయాలకు అతీతంగా వ్యవహరించాలనీ, ప్రజాసమస్యలపై చర్చించాలని చెప్పారు. దేవేందర్‌గౌడ్ ఆదర్శ నేత అని అభినందించారు. ఆయన రాసిన పుస్తకాలను అందరూ చదవాలని పేర్కొన్నారు. ప్రజల తీర్పును అందరూ గౌరవించాలని కోరారు. పదవీ విరమణ మాత్రమే చేశాననీ, పెదవీ విరమణ చేయాలని అభిప్రాయపడ్డారు. పత్రికలు ప్రజాస్వామ్యాన్ని కాపాడటంలో కీలకంగా ఉండాలని చెప్పారు. పత్రికలు అద్దంలా ఉండాలనీ, ప్రజల అభిప్రాయాలకు దర్పణంగా కనిపించాలని వివరించారు. ఎన్టీఆర్, నర్రా రాఘవరెడ్డిలను ఈసందర్భంగా వెంకయ్యఆయుడు గుర్తు చేశారు. రాజ్యసభ సభ్యులు కేఆర్ సురేశ్‌రెడ్డి మాట్లాడుతూ దేవేందర్‌గౌడ్ సభల్లో స్టేట్స్‌మెన్‌లా వ్యవహరించారని ప్రశంసించారు. అప్పటికి, ఇప్పటికీ సభల్లో విలువలు ఘోరంగా పడిపోతున్నాయని వివరించారు. మంత్రి దేవేందర్‌గౌడ్ సమర్థవంతం పనిచేశారని చెప్పారు. అంతరంగం పుస్తక రచయిత, మాజీ హోంమంత్రి తూళ్ల దేవేందర్‌గౌడ్ మాట్లాడుతూ రాజ్యసభ, శాసనసభల్లో చేసిన ప్రసంగాల ఆధారంగా మూడు పుస్తకాలు, రాజకీయాలు, ఇతర అంశాలపై అంతరంగం పుస్తకం రాసినట్టు చెప్పారు. నాడు ప్రజాస్వామ్యయుతంగా సభను నడిపించారనీ, ఇప్పుడు అవి కరువు అవుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమానికి దేవేందర్‌గౌడ్ కుమారుడు విజయేందర్ అధ్యక్షత వహించగా, సీనియర్ జర్నలిస్టు విక్రమ్ పూలే వందన సమర్పణ చేశారు. దేవేందర్‌గౌడ్ భార్య వినోద, కుమారుడు వినయేందర్, వీరేందర్, ఇతర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఎన్నికల కోసమే ఎన్టీఆర్ జపం

- జూనియర్ స్పందించకపోతే పట్టించుకోను : బాలకృష్ణ వ్యాఖ్యలు

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

తెలంగాణలో ఎన్నికలు వస్తున్నాయని కొందరు ఇప్పుడు తన తండ్రి ఎన్టీఆర్ జపం చేస్తున్నారని సినీ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యాఖ్యానించారు. బుధవారం హైదరాబాద్‌లోని ఎన్టీఆర్‌భవన్‌లో తెలంగాణ టీడీపీ కార్యకర్తలతో భేటి అయ్యారు. ఇందులో టీడీపీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ తదితర నేతలు సైతం పాల్గొన్నారు. ఈసందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ చంద్రబాబు అరెస్టుపై సినిమావాళ్ల స్పందించకపోవడాన్ని పట్టించుకోబోనని అన్నారు. త్వరలో తెలంగాణలో ఎన్నికలు ఉన్నాయనీ, ఈ సమయంలో ఏపీలో జరిగిన పరిణమాలు, చంద్రబాబు హయాంలో చేసిన అభివృద్ధి కలిసి వస్తుందన్నారు. బాబు నిజాయితీ గురించి అందరికీ తెలిసిందేనని అన్నారు. రాజకీయ కక్షతోనే ఆయనపై అబద్ధపు కేసులు పెట్టారని వివరించారు. రిమాండ్‌లోకి తీసుకున్నాక సెక్షన్‌లు చెబుతున్నారని చెప్పారు. ప్రతిఒక్కరూ బాబు అరెస్టుని ఖండిస్తున్నారని పేర్కొన్నారు. ఇంతకాలం తెలంగాణలో టీడీపీ అజ్ఞాతంలో ఉందనీ, ఇప్పుడు మళ్లీ చైతన్యం వస్తున్నదని అభిప్రాయపడ్డారు. రాజకీయ లబ్దికోసం కాకుండా తెలుగువారి గౌరవం కోసం పనిచేద్దామని అన్నారు. కేసులు, అరెస్టులకు భయపడేది లేదన్నారు. న్యాయవ్యవస్థపై మాకు నమ్మకం ఉందన్నారు. ప్రజాక్షేత్రంలోనే తేల్చుకుంటామని వివరించారు. తెలంగాణలో అంతా మసిపూసి మారేడుకాయ చేస్తున్నారని వివరించారు. పార్టీ పునర్వైభవానికి ప్రతిక్షణం పోరాడతామనీ, పొత్తుల గురించి చంద్రబాబు నిర్ణయిస్తారని వివరించారు. తెలంగాణలో టీడీపీ లేదు అన్న వారికి మేమేంటో చూపిస్తామని అన్నారు. ఏపీలో ఒక సైకో పరిపాలన నడుస్తున్నదన్నారు. ప్రజాసంక్షేమం గాలికి వదిలి ప్రతిపక్ష నాయకులను ఇబ్బందిపెట్టే రాజకీయం అక్కడ జరుగుతున్నదన్నారు. 17ఏ సెక్షన్ పాటించకుండా చంద్రబాబును ఎలా అరెస్టు చేస్తారనేదే మా ప్రశ్న అని అన్నారు. ఈ విషయంలో కేంద్రం హస్తం ఉందో, లేదో అవగాహన లేదన్నారు. అనవసరంగా ఎవరిపైనా నిందలు వేయమని చెప్పారు.

ఎన్నికల నేపథ్యంలో మరో తాయిలం

- బ్రిజేశ్‌కుమార్ ట్రిబ్యునల్‌కు కృష్ణాజలాల నీటివాటా సమస్య

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

ఎన్నికల నేపథ్యంలో కేంద్రంలోని మోడీ సర్కార్ వరుసబెట్టి తాయిలాలను ప్రకటిస్తున్నది. ఇందుకు కేంద్ర క్యాబినెట్‌లో పలు నిర్ణయాలు చేసి నమ్మబలికే ప్రయత్నం చేస్తున్నది. దాదాపు తొమ్మిదేండ్లుగా పెండింగ్‌లో పెట్టిన అనేక అంశాలను ఎన్నికల తరుణంలో ముందుకుతెచ్చి పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నది. కృష్ణా జలాలపై తెలంగాణ ఏర్పాటైన నెల రోజులకే సీఎం కేసీఆర్ లేఖ రాసినా పట్టించుకోని బీజేపీ ప్రభుత్వం, నాలుగైదు రోజుల్లో ఎన్నికల షెడ్యూల్ రానున్న నేపథ్యంలో ఫైలును కదిలించింది. ఇటీవల మహబూబ్‌నగర్, నిజామాబాద్ జిల్లాల్లో పర్యటించిన ప్రధాని మోడీ పలు హామీలను గుప్పించారు. పసుపు బోర్డును మంజూరు చేస్తున్నట్టు ప్రకటించారు. అలాగే బుధవారం ఢిల్లీల్లో కేంద్ర మంత్రివర్గం కృష్ణా జలాల నీటివాటా సమస్యను తేల్చడానికి ప్రస్తుతం అమల్లో బ్రిజేశ్‌కుమార్ ట్రిబ్యునల్‌కు అప్పగించింది. త్వరలోనే టర్మ్ ఆఫ్ రెఫరెన్స్(మార్గదర్శకాలు) వెలువరిస్తామని ప్రకటించింది.